Vol. V
No. 3

15th March, 1979.
(Thursday)
24 Phalgun, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions	.. 321
Short Notice Questions and Answers.	.. 345
Written Answers to Questions.	.. 349
No Confidence Motion Against the Council of Ministers.	.. 368
Announcement :	
re : Programme for filing Nominations to various Railway Users Consultative Committees.	.. 422
Matters Under Rule 329 :	
re : (1) News items in the *Hindu* about Medical and Health Dept. not knowing the whereabouts of 800 State Government Doctors.	.. 422
re : (2) Strike by the Auto-rickshaw Drivers.	.. 425
re : (3) Resignationby the Panchayat Raj Minister	.. 425
re : (4) Closure of Colleges in Vizag due to Clashes between Students.	.. 426
Calling Attention to Matters of Urgent Public Importance :	
re : (1) The Murder of Sri Dasari Narsimha Reddy Sarpanch, Khammapalli, Narasampet Taluq, Warangal District.	.. 428
re: (2) Delay in setting up of Steel Plant at Visakhapatnam.	.. 430
re : (3) Forcible collection of Betterment Tax for the Lands under the Musi Project, in Nalgonda District.	.. 434
Annual Financial Statement (Budget) for 1979-80 : Demands for Grants.	.. 436
Minor Irrigation, Multipurpose River Projects, Irrigation, Compensation and Assignment to Local Bodies and Panchayat Raj Institutions.	.. 436

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1979.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twenty-Fifth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 15th March, 1979

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in The Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Levy Prices of Sugar Fixed by Union Govt in State

289—

*2341 Q.-Sarvasri K. Govinda Rao (Anakapalli) and Ch. Rajeswara Rao (Sirisilla) :—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Scale Industries be pleased to state :

(a) whether it is a fact that the levy price of sugar fixed by the Union Government for State is far less than other States;

(b) if so, what are the levy prices fixed by the Union Government for each State; and

(c) the steps taken by the Government for the enhancement of the levy price?

వాణిజ్యం, ఎగుమతి అభివృద్ధి, చక్కెర పరిశ్రమ, లఘు పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె.వి నరసప్ప) :—(ఎ), (బి) (సి):—16-8-78 తేది నుండి చక్కెరపై కంట్రోలు ఎత్తివేసిన కారణంగా చక్కెరపై ఎట్టి లెవీగాని లేదు. కాబట్టి ధరను నిర్ణయించే విషయం ఉత్పన్నం కాదు,.

*An asterik before the name indicates confirmation by the Member.

Non-Payment of Statutory Price to the Sugar Cane Growers by Certain Sugar Mills

290—

*3811 Q-Sarvasri M. Venkaiah Naidu (Udayagiri) M. Omkar (Narsampet) Ch. Vithal Reddy, (Narsapur), Poola Subbaiah (Markapuram) D. Chinna Mallaiah (Indurthi) and A. Bal Reddy :—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Scale Industries be pleased to state :

(a) whether it is a fact that certain sugar mills are paying sugar-cane growers the statutory price of Rs. 71/- per tonne; and

(b) if so, the action taken, by the Government against the defaulters and to enforce the decision?

వాణిజ్యం, ఎగుమతి అభివృద్ధి, చక్కెర పరిశ్రమ, లఘుపరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె.వి. నరసప్ప) :— (ఎ) చక్కెర మిల్లులు చెల్లించవలసిన చట్టబద్ధమైన కనిష్ట చెరకు ధర టన్ను ఒక్కంటికి రూ. 100. అంతేకాని రూ. 71 కాదు. ప్రభుత్వానికి ఎట్టి ఫిర్యాదులు ఇంతవరకు అందలేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. ఓంకార్ :—రూ. 100 అంటున్నారు, బాగుంది. అసలు రు. 71 చెల్లించడానికే పెద్ద గోల. రు. 100 ఖచ్చితముగా చెల్లించేటట్లు చూస్తే చాలా సంతోషం. చెల్లించడం లేదని వీరికి విజ్ఞాపనలు రాలేదని అంటున్నారు. మిల్లులకు పెద్దఎత్తున సదుపాయాలు కలుగచేస్తున్నారు. మా ప్రశ్న వచ్చిన తరువాత అయినా విచారణ జరిపించారా. ఇంతకు ముందు తక్కువ పే చేసినట్లయితే తిరిగి ఆ అన్యాయముగా పే చేసిన దానికి న్యాయముగా పే చేయవలసిన రు. 100 రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుగా పే చేయించే దానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె.వి. నరసప్ప :—మినమమ్ స్టాట్యుటరీ ప్రయిస్ రు. 100 ఫిక్స్ చేశారు. కండసారీ మిల్లుల వారికి కేన్ సరిగా సప్లయి కాదనే భావముతో వారికి కొన్ని రాయితీలు ఇవ్వబడ్డాయి. పెద్ద ఫ్యాక్టరీల వారు మాత్రమే రు 100 ఇస్తున్నారు ఈ కండసారీ మిల్లుల వారు రు. 71 ఇవ్వడం లేదని కొన్ని కంప్లయింట్సు వచ్చాయి. వీరు రు. 71 ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వబడ్డాయి. వీటిపైన ప్రతి జిల్లాలోను కొంతమంది ఆఫీసర్సును ఎక్కువ చేసి స్పెషల్ ఇన్ వెస్టిగేషన్ చేస్తున్నాము. దొరికితే లాండు రెవెన్యూ రికవరీ ఆక్టు క్రింద బుక్ చేయమని కూడా ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

శ్రీ యం. ఓంకార్ :—కండసారీ చక్కెర మిల్లుల వారు మాత్రం రు. 71 చెల్లించడానికి అంగీకరించారు. ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ మిల్లుల వారు చెల్లించలేదని ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ రికవరీ ఆక్టు క్రింద వారి దగ్గర నుంచి వసూలు చేసి ఇవ్వడానికి ఈ ఆర్డర్సు ఎప్పటిలోగా అమలులోకి వస్తాయి

(శ్రీ) కె.వి. నరసప్ప :—పోయిన నెలలో ఆదేశాలు ఇవ్వబడ్డాయి. ప్రతి తాలూకాలో ఉన్నటువంటి కందసారి మిల్లులను చెక్ చేసి ఎక్కడయినా రేటు ఇవ్వకపోతే రిపోర్టు చేయాలి. కలక్టరు ద్వారా మాకు రిపోర్టు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వబడ్డాయి. మేము కూడా శ్రద్ధగా చూస్తున్నాము. కనీస ధర రు. 71/ ఇవ్వడానికి పిలు లేదంటున్న వారిని బుక్ చేయమని కూడా చెప్పాము.

(శ్రీ) పూల సుబ్బయ్య :—అసలు రు. 70 ఇవ్వని వారికి ప్రభుత్వం రాయితీలు ఇచ్చింది అ రాయితీలు ఉపయోగించుకుంటూనే రు. 70 రైతాంగానికి ఇవ్వడం లేదు. ఫిర్యాదులు రాలేదని అన్నారు. ఇప్పుడు గౌరవనీయ సభ్యులు విఠల్ రెడ్డిగారు మెదక్ విషయములో రైతులకు అన్యాయము జరిగిందని రు. 60, రు. 65 కూడా ఇవ్వడం లేదని చెపుతున్నారు. ఇక్కడే ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. వారు దీనిపైన ఏమి చర్య తీసుకుంటారు. ఈ కాందసారి ఫ్యాక్టరీలు రు. 71 చెల్లించకపోతే అవి ప్రభుత్వం తీసుకుంటుందని కూడా చెప్పారు. ఈ సందర్భంలో కఠిన చర్యలు తీసుకొని రూ. 71 ఇప్పించేట్లుగా చూస్తారా?

(శ్రీ) కె.వి. నర్సప్ప :—రూ. 71 ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిన తరువాత జిల్లాకు 2, 3 తహసిల్దార్లను ఎక్స్‌టార్గా అప్పాయింటు చేయడం జరిగింది. వారు ఏమను తీసుకుంటున్నారు. కొన్ని కేసెస్ మా నోటీసుకు వచ్చాయి. మిల్లులు వారు స్టాప్ చేసేస్తున్నారు. మాకు గిట్టడం లేదనే నిర్ణయం తీసుకొని మూసేస్తున్నారు. ఆ ఇన్‌ఫర్మేషన్ మాకు వచ్చింది. వాటి మీద ఇన్‌వెస్టిగేషన్ చేస్తున్నాము. వారికి ఎందుకు ఇవ్వకుండా పీసు చేస్తున్నారు. ఏమి చేయాలనే విషయాలు అన్నీ పరిశీలిస్తున్నాము.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు :—మిల్లుల వారు సరయిన ధర చెల్లిస్తున్నారా లేదా అని కనుక్కోవడం కోసమని ప్రత్యేకంగా తహసిల్దార్లను వేశాము. అంటున్నారు. స్పష్టముగా పత్రికలలో వచ్చింది—మెదక్ జిల్లాలో, అదే విధంగా తెలంగాణాలో కొన్ని ప్రాంతాలలో ఫలానా ఫలానా మిల్లులు చెల్లించడం లేదని వచ్చింది వీరికి సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తేనే వీరు ఇలా చేశారు. మనము రాయితీలు ఇస్తున్నాము. ముందు అలాంటి రిపోర్టు వచ్చిన తక్షణమే కనీసం అటువంటి మిల్లులకు రాయితీలు ఆపేస్తారా ?

(శ్రీ) కె.వి. నర్సప్ప :—చెల్లించనివారికి రాయితీలు ఆపేయమని ఆదేశాలు ఇవ్వబడ్డాయి. కొన్ని కన్‌ఫషన్స్ ఇచ్చి వారిని ఎంకరేజ్ చేస్తోంటే వారేమీ చేయడం లేదు. కాబట్టి అటువంటివారికి రాయితీలు ఇవ్వవద్దని చెప్పడం జరిగింది.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి :—నేను కాందసారి షుగర్ ఫ్యాక్టరీలవారు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 71 ఇవ్వడంలేదని — ఆ వివరాలు మంత్రిగారికి లెటర్ వ్రాయడం కూడా జరిగింది. ఇప్పటికి జిల్లాలలో రూ. 71. కాకుండా రు. 60 ఇస్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికయినా కనీసం రూ. 71 చెల్లించని మిల్లులవారు ఉంటే ప్రత్యేకముగా అధికారులను పంపించి ఈ కనీస ధర రూ. 71 రైతులకు ఇప్పించే దానికి చర్యలు తీసుకుంటారా?

(శ్రీ కె. బి. నరసప్ప :—ఇప్పుడే చెప్పాను. చర్యలు తీసుకున్నాము వాటిని ఏఱనులో పెట్టా . దానికి రి ఏఱను ఏమిటంటే వారు మిల్లులు కోఱ్ చేస్తున్నారు. అట్లా ఎప్పుడయితే కోఱ్ చేశారో, వారికి కన్సెషన్స్ లేకుండా చేశాము.

(శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—రూ. 71 చెల్లించలేదని రైతులు ముందుకు వస్తే వారికి ఇప్పించడానికి చర్యలు ప్రభుత్వము వారు తీసుకుంటారా?

(శ్రీ కె. బి. నరసప్ప :—రిపోర్టులు వచ్చిన వెంటనే ల్యాండు రెవెన్యూ రికవరీ ఆక్టు క్రింద చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

(శ్రీ కొరటాల సత్యనారాయణ :—చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీవారు తమకు పంజాబ్ నేషనల్ బ్యాంకులో డబ్బు లేకపోయినా చెక్కులు రైతాంగానికి ఇచ్చి దాదాపు 5. 6 వారాలు వారిని ఏడిపించిన విషయము అందరికీ తెలుసు. కంప్లయింట్స్ కూడా ఉన్నాయి. గత సంవత్సరం బకాయి ఉన్నారు. మరల ఈ సంవత్సరం కూడా డబ్బు ఇవ్వకుండా ఈ విధంగా డబ్బులేకుండానే చెక్కులు ఇవ్వడం వల్ల రైతులు చాలా అసౌకర్యం పడుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటోంది?

(శ్రీ కె. బి. నరసప్ప —ఈ విషయం ముందుగా తెలుసు. వారు మద్రాసు హైకోర్టులో రిట్ వేశారు. The entire subject is subjudice—ఏమీ చేయడానికి లేదు. కలక్టరుకు ఆదేశాలు ఇవ్వబడ్డాయి. వీరు సరయిన రేటు ఇస్తున్నారా లేదా అనే విషయాలు మేము వాచ్ చేస్తున్నాము.

Relief Given to the Khandasari Sugar Units by Central and State Govts. in 1971.

291—

*3861 Q.Sarvasri A. Lakshminarayana (Miryalguda), K. Satyanarayana, M. Omkar (Narsampet), N. Raghava Reddy (Nakrekal), and Ch. Rajeshwara Rao (Sirisilla):—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Scale Industries be pleased to state:

(a) the concessions and relief given to the Khandasari Sugar Units by the Central and State Government in 1978;

(b) whether it is a fact that the cane price of Rs. 110/- per tonne is not being paid to the cane growers by the said Khandasari units; and

(c) if so, the steps taken by the Government in this regard?

వాణిజ్యం, ఎగుమతి అభివృద్ధి, చక్కెర పరిశ్రమల, లఘుపరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె.బి. నరసప్ప):—(ఎ) టన్ను ఒక్కంటికి రూ. 10ల చొప్పున చెరకు కొనుగోలు పన్ను తీసివేయబడింది.

(బి) కొనుగోలు పన్ను బకాయిలను రెండు వార్షిక వాయిదాలలో చెల్లించడానికి వ్యవధి మంజూరు చేయబడింది.

(సి) చెరకు ధర బకాయిలు చెల్లించడానికి 1979, సెప్టెంబరు వరకు, వ్యవధి మంజూరు చేయబడింది.

(డి) కేంద్రప్రభుత్వం ఖండసారి యూనిట్ల పీడ అడ్వాన్సుకు కింద తీసివేసింది

(ఇ) ఖండసారి యూనిట్లు చెల్లించవలసిన చెరకు ధర టన్నుకు రూ. 71 చొప్పున నిర్ణయించబడింది. ఇది రికవరీ రేటు దిగుబడి పరిమితమైనంతవరకు. పైన దిగుబడి అధికమయ్యే కొద్దీ ధర అధికమవుతుంది. యూనిట్లు 1979, మార్చి వరకు పనిచేసినపుడు మాత్రమే పైన పేర్కొన్న రాయితీలు లభ్యమవుతాయి.

(ఎ) టన్నుకు రూ. 71 చొప్పున ఖండసారి యూనిట్లు చెరకు ధర చెల్లించాలి. ఇది రికవరీ రేటు దిగుబడికి పరిమితం అయివుంటుంది.

(సి) పై రీతిగా ఖండసారి యూనిట్లు చెరకు ధర చెల్లించేటట్లు చూడటానికి చక్కెరశాఖ డైరెక్టరు చర్య తీసుకొంటున్నారు. 8-40 a. m.

శ్రీ కె. గోవిందరావు:— తాసిల్దారుకు రెవెన్యూ ఏకచరి యాక్ట్ క్రింద అధికారాలు యిచ్చిన మాట వాస్తవమే కావచ్చు. కాని అమలు జరగడం లేదు. అందుచేత ఎప్పుడైతే మనం నిర్ణయించిన ధర యివ్వడంలేదో అది యిప్పించడం కోసం ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా?

శ్రీ కె.వి. నరసప్ప:—ప్రత్యేక చర్యలు తీసుకోవానికి ఆలోచిస్తున్నాము. వారు కోఆపరేట్ చేయనప్పుడు ఏమి చేయాలని మేము ఆలోచిస్తున్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్:— మామూలుగా చక్కెర ఫాక్టరీలు టన్నుకు 120 రూపాయలు యివ్వాలి. ఇస్తున్నాయి. మిరియాలగూడ చక్కెర ఫాక్టరీ గురించి చేవరు స్టేట్‌మెంట్ వచ్చింది. మెదక్ జిల్లాను చివరన్న చెరకుకు తప్ప 120 రూపాయలు చొప్పున టన్ను 1కి ధర చెల్లిస్తున్నారు అన్నారు. 110 రూపాయలు చెల్లించడం అనేది చాల మినిమమ్, అది అట్లా ఉండగా 71 రూపాయలు నిర్ణయించారు. ఖండసారి ఫాక్టరీలకు కన్‌సెషన్స్ చాలా ఎక్కువ ఉన్నాయి. ఎలక్ట్రిసిటి చార్జి తగ్గించారు. మొలాసిస్ మీద పన్ను తగ్గించారు. అటువంటి పరిస్థితులలో-యిప్పటికే ఆఖరుకావచ్చినది. ఇంతకాలం అయినప్పటికి ఈ రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్లుగా ఎందుకు చేయలేకపోతున్నది? కనీసం నిర్ణయించిన ధర చెల్లించకుండా ఉంటున్నటువంటి ఈ సందర్భంలో యిప్పటివరకు ఎన్ని ఫాక్టరీలకు అమలు జరిగేటట్లుగా చేశారు.

శ్రీ కె.వి. నరసప్ప:— అమలు చేయాలని ఆదేశాలు యివ్వబడినాయి. కొంత జాప్యం జరుగుతున్నది. 120 రూపాయలు యివ్వాలి అనుకొన్నాము. అడ్‌హాక్ రేట్ ఫిక్స్ ఆవ్ చేయాలి అనుకున్నాము. ఇంతకంటే ఎక్కువ యివ్వ నక్కరలేదని సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఆర్డర్స్ వచ్చినాయి. ఇవ్వాలని ప్రయత్నం చేసినప్పటికి ఆర్థిక యిబ్బంది వల్ల 120 రూపాయల కన్న ఎక్కువ పీలు లేకుండా ఉన్నది. పోయిన సంవత్సరం 120 రూపాయలు, అడ్‌హాక్ ప్రైస్

యిచ్చి 10 రూపాయలు ట్రాన్స్ పోర్టు చార్జెస్ కూడా యిచ్చే వాళ్ళం. అప్పటి పరిస్థితి వేరు, యిప్పటి పరిస్థితి వేరు. ఆర్థిక పరిస్థితి మూలంగా యివ్వవలసిన వారికి కూడా యివ్వలేకుండా పోతున్నాము.

(శ్రీ) పి. వెంకట్రావు: 71 రూపాయలు యివ్వమన్నారు. అది యివ్వడం లేదని వాదన. బాక్ వర్డు ఏరియాస్ ఉన్నాయి. రికవరి ఫాక్టర్ వారికి తక్కువ. పండే టన్నేజ్ తక్కువ. యావరేజ్ 15,20 టన్నుల కన్న ఎక్కువ కావడం లేదు ఎంప్లాయిమెంట్ ప్రాబ్లెమ్ వున్నది. దీనిని సేవ్ చేయడం కోసం 110 రూపాయలు యివ్వవలసిన అగత్యం. గవర్నమెంట్ సైడ్ నుంచి ముందుకు వస్తారా? ఫాక్టరి సైడ్ నుంచి ముందుకు వస్తారా? కనీసం వచ్చే సంవత్సరానికి ఏమైనా ప్రపోజల్స్ ఆలోచన చేయడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ) కె.వి. నర్సప్ప:— గిట్టుబాటు ధర యివ్వాలని మాకు కూడ కోరిక వున్నది. అది యివ్వడానికి వీలు లేకుండా పోతున్నది. వారు ఫిక్స్ చేసిన రేట్ యివ్వాలని చెపుతున్నారు. ఈ బడ్జెట్ సెషన్ అయిన తరువాత ఆర్థిక యిబ్బందులు తొలగితే ఈ విషయాలు చర్చించదలచుకొన్నాము.

(శ్రీ) గొతు లచ్చన్న:—కేంద్రప్రభుత్వం యింతకంటె ఎక్కువ యివ్వవద్దు అన్నారని మంత్రిగారు తెలిపారు. కేంద్రప్రభుత్వం యొక్క ఆర్డరు కాపి మాకు అందచేయగలరా?

(శ్రీ) కె.వి. నర్సప్ప:— చేస్తాము.

(శ్రీ) గొతు లచ్చన్న:—సాయంత్రంలోగా యిస్తే ఏదైనా మేము ప్రయత్నం చేస్తాము.

(శ్రీ) కె.వి. నర్సప్ప:—ప్రయత్నం చేస్తాము.

(శ్రీ) గొతు లచ్చన్న:— సాయంత్రంలోగా ఆర్డరుకాపి యిప్పించడానికి ప్రయత్నం కావాలా?

(శ్రీ) కె.వి. నర్సప్ప:— సెక్రటేరియట్‌లో సెర్చ్ చేయాలి. ఎంత త్వరగా వీలు అయితే అంత త్వరగా యిస్తాము.

(శ్రీ) గొతు లచ్చన్న:— ఆ ఆర్డరు సెర్చ్ చేయవలసిన స్థితిలో పడి పోయిందా ?

(శ్రీ) కె.వి. నర్సప్ప:— ఎవరినైనా పంపించి వేపరు తెప్పించాలి.

(శ్రీ) గొతు లచ్చన్న:— సాయంత్రానికి తెప్పించవచ్చు. సెక్రటేరియట్ హైదరాబాద్‌లోనే వున్నది.

Mr. Speaker :—You will get it tomorrow.

(శ్రీ) వి. రంగారావు :—మంత్రిగారు ఆర్డరు ఇచ్చారు అని చెపుతున్నారు. చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరి వారు రైతులకు చెక్కులు ఇస్తే చెక్కులు మారడం లేదు. బ్యాంకులో డబ్బు లేకుండా చెక్ ఇస్తే ఫోర్జరి క్రింద వస్తుంది. క్రిమినల్ కేసు అవుతుంది. అటువంటి మారని చెక్కులు ఇచ్చినందుకు ప్రభుత్వం వారిమీద క్రిమినల్ చర్యలు తీసుకుంటారా ? ప్రొసిక్యూషన్ యాక్షన్ తీసుకుంటారా ?

(శ్రీ) కె.వి. నరసప్ప :—తీసుకుంటున్నాము. వారి స్టాక్ సీజ్ చేయడం జరిగింది. ఆ ఫాక్టరి పైన యాక్షన్ తీసుకుంటున్నాము. ప్రాసిక్యూషన్ విషయం ఇంకా ఆలోచించలేదు. రాబట్టడానికి ప్రయత్నంచేస్తున్నాము.

(శ్రీ) సిహెచ్ విఠల్ రెడ్డి :—మంత్రిగారి నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. 71 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాని రైతులకు 50, 60 రూపాయలు ఇస్తున్నారు. ఇటువంటి రైతులు వచ్చి 71 రూపాయలు ఇవ్వడం లేదు అని చెప్పినట్లయితే వెంటనే 71 రూపాయలు రైతుకు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తారా? 71 రూపాయలు చెల్లించని ఖండసారి ఫాక్టరి ఉన్నట్లయితే వాటికి రాయితీలు ఇవ్వమని స్పష్టంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది దానిని అమలు జరిపేటందుకు చర్యలు తీసుకుంటారా?

(శ్రీ) కె.వి. నరసప్ప :—చర్య తీసుకుంటాము. అమలు జరపాలని ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ :—చల్లపల్లి షుగర్స్ వారు చేసినది ఫోర్జరి క్రిమినల్ ప్రొసీడింగ్స్ ఎందుకు ఫాలో కారు అని ప్రశ్న. పెదవడ్లపూడి ఖండసారి ఫాక్టరి రెండు సంవత్సరాలుగా రైతులకు లక్ష, 71 వేల రూపాయలు బకాయిలు యివ్వాలి. వారు అనేక పెటిషన్స్ పెట్టారు. మంత్రిగారికి చెప్పారు. ఇంతవరకు ఏ చర్య తీసుకోబడలేదు. ఇప్పటికి ఆ రైతాంగం డబ్బురాక అవస్థలు పడుతున్న స్థితి వున్నది. ఈ చర్యలు తీసుకోడానికి అవసరమైన రెవెన్యూ రికవరి యాక్టు వున్నది. అని చెపుతున్నారు అది అమలు జరపరు. చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా తీసుకుంటారా?

(శ్రీ) కె. వి. నరసప్ప :— చల్లపల్లి షుగర్స్‌కు సంబంధించి సెపరేట్ ప్రశ్న వేస్తే డిటెయిల్స్ చెపుతాను. వారి పైన యాక్షన్ తీసుకోమని కలెక్టరుగారికి ఆదేశాలు యివ్వబడినాయి. పెదవడ్లపూడి విషయం చెప్పారు, దాని విషయం నేను కనుక్కొని గౌరవ సభ్యులకు చెపుతాను.

(శ్రీ) సిహెచ్ రాజేశ్వరరావు:—ఇన్ని ప్రశ్నలు వచ్చినప్పటికి సమాధానంలో లాండ్ రెవిన్యూ రికవరీన్ యాక్టు క్రింద చర్య తీసుకుంటున్నాము అన్నారు. లాండ్ రెవిన్యూ రీకవరి యాక్టు క్రింద డిఫాల్డ్ అయిన పారిశ్రామిక వేత్తలు అందరి దగ్గరనుంచి రైతులకు ఎన్ని లక్షలు, ఎన్ని వేలు యివ్వాలో వెంటనే లెక్కలు చూసి వారి మూవబుల్ ప్రాపర్టీస్ ఎటాచ్ చేసి వచ్చే ఏప్రిల్ మానం ఆఖరులోగా యిచ్చేట్లు ఖచ్చితమైన చర్య తీసుకుంటారా? ఎందుకంటె వారు పెట్టుబడి పెట్టాలి. రైతులకు అవసరం. మళ్ళీ వాయిదా వేయడానికి వీలు లేదు. కాల పరిమితి పెట్టి అవసరం అంటే అదనపు ఆఫీసరులను వేసి వారి ప్రాపర్టీస్ ఎటాచ్ చేసి డబ్బు రైతులకు యిప్పిస్తారా?

(శ్రీ) కె. వి. నరసప్ప:—గౌరవ సభ్యులు చేసిన సూచన బాగా వున్నది. ఆమలు పెట్టే దానికి ప్రయత్నం చేస్తాము.

(శ్రీ పూల సుబ్బయ్య — ఎంతమంది రైతులకు ఎన్ని కంపెనీలు బకాయిలు ఉన్నాయనేది కూకు లేబిల్ మీద పెట్టాలి. అప్పుడు గ్రావిటి మంత్రిగారు అర్థం చేసుకుంటారు. సెంట్రల్ గవర్నమెంట్ ఏదైతే నిర్ణయించినదో అది యివ్వక పోతే బకాయిలు ఉండి ఫాక్టరీ ఆడించకపోతే తీసుకుంటాము అన్నారు ఆ రేటు యివ్వకపోయే వారు ఉండరు, ఆడకపోతే ప్రభుత్వం తీసుకోవాలి. అటు వంటి వాటిపైన నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నారా? రైతులకు బకాయిలు వెనువెంటనే యిప్పించాలి. దానికి కేంద్ర ప్రభుత్వం యిచ్చిన యిన్‌స్ట్రక్షన్స్ తీసుకోండి. మీ యొక్క గుడ్ ఆఫీసెస్ ఉపయోగించండి. చట్టంలో ఉండే నిబంధనలను వెంటనే అమలు జరుపుతారా?

(శ్రీ కె. బి. నరసప్ప:—తగు చర్యలు తీసుకుంటున్నాము. ఎంత త్వరగా పీలు అయితే అంత త్వరగా వారు చెప్పినట్లు డిపెయిల్స్ తెప్పించే చర్య తీసుకుంటాము.

(శ్రీ పూల సుబ్బయ్య :— రైతులకు కంపెనీల బకాయిలు లేబిల్ మీద పెట్టండి.

8-50 a. m (శ్రీ కె. బి. నరసప్ప:— అంతా తయారు చేసి లేబిల్ పైన పెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

Reservation of Jobs for Local Candidates in Industrial establishments

292—

*3580 Q.-Sri Kasu Venkata Krishna Reddy (Narsaraopet)—Will the Minister for Labour & Employment be pleased to state:

(a) whether it is a fact that the Government are contemplating comprehensive policy on reservation of jobs for local candidates in industrial establishment, suspending the earlier orders in this regard; and

(b) if so, when the policy is likely to materialise?

The Minister for Labour (Sri G. Venkat Swamy):—(a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ప్రశ్నలో 'ఎ'కి లేదు అన్నారు. పారిశ్రామిక సంస్థలలో స్థానిక అభ్యర్థులకు ఉద్యోగాలను ప్రత్యేకించుటకు, యీ విషయంలో ఇంతకు ముందున్న ఉత్తర్వులను నిలుపుదల చేసి, ఒక సమగ్ర విధానమును యీ ప్రభుత్వం సంకల్పిస్తున్న విషయం వాస్తవమేనా? అని ప్రశ్న వేస్తే—లేదు అని సమాధానం చెప్పారు, దీనినిబట్టి ఇంతకుముందు వున్న ఉత్తర్వు యథాగథంగా వున్నట్లుగా భావించవచ్చునా?

(శ్రీ జి. వెంకటస్వామి :—మీకు తెలుసు, ఇంతకుముందు ఎన్నోసార్లు యీ కొశ్చన్‌కు రిప్లయ్ ఇచ్చాను, పది కి మీ అనే జి.ఓ ఇస్యూ చేయబడింది. దానివలన ఆక్కడనే ముఖ్యమంత్రిగారు డిక్లేర్ చేశారు—విత్‌డ్రా చేస్తున్నట్లు. మళ్ళీ, ఏదయితే పాత పద్ధతి వుండెనో, అదే జారీ చేయడం జరుగుతున్నది.

Implementation of Schemes of A.P. Khadi & Village Industries Board in Villages

293—

*3773 Q.—Sarvasri Nallapareddi Sreenivasul Reddy (Venkatagiri) and Omkar:—Will the Minister for Rural Development be pleased to state:

(a) whethar it is a fact that the A.P. Khadi & Village Industries Board has taken a decision to adopt some villages in the State to implement its programme intensively;

(b) if so, the schemes that are being implemented by the said Board;

(c) whether it is also a fact that Venkatagiri in Nellore district has been adopted by the said Board; and

(d) the Schemes that are being implemented at Venkatagiri.

గ్రామీణ అభివృద్ధిశాఖామంత్రి (శ్రీ పి. కేపావతారం):— (ఎ) అవునండి.

(బి) ఈ క్రింది గ్రామీణ పరిశ్రమలలోని వృత్తికారులకు సహాయం ఇవ్వబడుతుంది:

1. పప్పులు, కాయధాన్యముల ప్రాసెసింగు.
2. గ్రామీణ తోళ్ల పరిశ్రమ.
3. గ్రామీణ కుమ్మరి పరిశ్రమ.
4. గ్రామీణ మానె పరిశ్రమ.
5. బెల్లం, ఖండసారి.
6. వంటకు ఉపయోగపడిన మానె, సబ్బు పరిశ్రమ.
7. తేనెటీగల పెంపకం.
8. నార పరిశ్రమ.
9. సున్నం పరిశ్రమ.
10. వడ్రంగం, కమ్మరం.
11. మిథెన్ గ్యాస్,
12. తాటి బెల్లం.

(సి) అవునండీ.

(డి) వెంకటగిరి పట్టణంలో, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సహాయంతో ఈ క్రింది పథకాలకు వెంకటగిరి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించింది:

పరిశ్రమ	సంఖ్య
1. వడ్రంగం.	2
2. కమ్మరం.	1
3. కుమ్మరి.	6
4. చర్మకారులు.	11
5. సవర్ ఘనీ.	1
6. సున్నం.	11
మొత్తం..	32

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, ఒక్కొక్క నియోజక వర్గంలో ఒక్కొక్క గ్రామాన్ని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు వారు దత్తత స్వీకరించారు, కాని, కార్యక్రమం ఇంతవరకూ ప్రారంభం కాలేదు. బ్యాంకులు ముందుకు రాకపోవడంలేదని ఖాదీ బోర్డు వారు అంటున్నారు అందువలన, మంత్రిగారు యీ నేషనలైజ్డ్ బ్యాంక్సుతోను, కమర్షియల్ బ్యాంక్సు వారితోను రాష్ట్రస్థాయిలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి, ఆ బ్యాంకుల వారందరితో మాట్లాడి, వెంటనే యీ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా? వెంకటగిరిలో ఎప్పట్లోగా అనుకున్న కార్యక్రమం ప్రారంభించి, యీ ఇండస్ట్రీస్ అన్నిటిని స్టార్ట్ చేస్తారు?

(శ్రీ పి. శేషావతారం:—అధ్యక్షా, ఖాదీ బోర్డు వారు ప్రతి శాసన సభ్యుని, లోకసభ సభ్యుని, రాజ్యసభ సభ్యుని, శాసనమండలి సభ్యుని ఒక్కొక్క గ్రామం దత్తత తీసుకోవలసినదిగా కోరడం జరిగింది ఆ ప్రకారంగా, వారు ఎన్నిక చేసిన గ్రామాలను ఖాదీబోర్డు బ్యాంకుల యొక్క సహాయ తో, ఖాదీ కమిషన్ యొక్క సహాయంతో, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, శాసనసభ్యుల యొక్క సహాయంతో ఆ గ్రామాలలో వుండే యావన్మంది వృత్తి కార్మికులు, కళాకారులకు పూర్తి సహాయం. ఏ మేరకు అవసరమో అది అందించే ఏర్పాటు చేసినది. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసే ముందే, మొత్తం స్టేట్‌లో వుండే యావన్మంది బ్యాంకర్సును ఆహ్వానించి, వారి సమ్మతి పుచ్చుకుని, వారి అనుమతితో, వారి సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది జనవరి 16వ తేదీన ఇది ప్రారంభించాము, మొత్తం ఆంధ్రప్రదేశంలో 20 దళాలుగా విభజించి యీ కార్యక్రమం ప్రారంభించాము, ఒక దళ జరిగింది. రెండవ దళ చివరిభాగం వచ్చేవ్వటికి, ఖాదీ బోర్డులో వుండే ఉద్యోగులు కొంతమంది సహాయనిరాకరణ కార్యక్రమం ప్రారంభించారు. దానితో, ఇది తాత్కాలికంగా కొంత వెనకబడింది. శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లు యీ బ్యాంకులవారు అన్నిచోట్లా సహాయం బాగానే చేస్తున్నారు. కృష్ణాజిల్లాలో మాత్రం కొంతమటుకు కొరవడింది సహాయ నిరాకరణ చేసిన ఉద్యోగులు వున్నచోట కొంత వెనుకబడింది. కాని తిరిగి ఆ ఉద్యోగులంతా వారి సమ్మె విరమించుకున్నారు ఇప్పుడు వారు కూడా పనిలో పడ్డారు. బ్యాంకర్సు తరపునుంచి ఎక్కడెక్కడయితే లోట్లు వున్నాయో మేము వారందరినీ కూడా కాంటాక్టు చేశాము, వారిని కోరాము,

తిరిగి ఎక్కడ వెలితి వుంటే అక్కడ దానిని భర్తీ చేయడానికి కావలసిన చర్యలు తీసుకున్నాము. వెంకటగిరి విషయంలో గాని, ఇతరచోట్లగాని, యీ నెలాఖరులోగా అంటే, మార్చి నెలాఖరులోగా మొత్తం, గూడూరు ఎంథర్‌డేశంలోని అన్నిచోట్ల, యీ అనుకున్న కార్యక్రమం అంతా నిర్విఘ్నంగా, సంపూర్ణంగా అమలుజరుపబడుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ పం. ఓంకార్ :— అంగట్లో అన్ని వున్నాయిగాని, అల్లుడి నోట్లో మాత్రం శని వుంది అన్నట్లు-స్కీమ్సు బాగానే ఉన్నది, మేము దక్షత గ్రామాన్ని ఎన్నుకున్నాము. దాని గత అనుభవం దృష్టిపెట్టుకుంటే ఖాదీ బోర్డులో కమీషన్స్. పర్సెంటేజెస్ యిస్తే తప్ప స్కీమ్సు నుంజూరు కాని పరిస్థితి వున్నదనేది వాస్తవం. ఈ ఆరోపణ వున్నది. దాని దీనిపై ఏమి యాక్షన్ తీసుకున్నట్లు లేదు. అధికారులు రావడం, ఆఫీసు కెట్టడం తప్ప ఆ కక్కడ జరుగుతున్న దేమీ లేదని నా ఇన్‌ఫర్‌మేషన్, మీ అంతరంగిక యిబ్బందులు ఎట్లా ఉన్నప్పటికి మీ స్టాఫ్ నుండి, ఖాదీ మండలి నుండి త్వరగా మంజూరు చేయించి. బ్యాంకులనుండి త్వరగా అప్పులు వచ్చేందుకు చర్యలు తీసుకుంటారా ? పరింగల్లు జిల్లాలో బ్యాంకులు ముందుకు రావడం లేదని నాకు తెలిసింది. దానిపై ఏమి నిర్ణయం తీసుకున్నారు ?

(శ్రీ పి. శేషావతారం :—గతం సంగతి సరే, ఇప్పుడు యీ కార్యక్రమంలో ఆర్టిజాన్స్ ఖాదీబోర్డు చుట్టూ తిరిగే పని లేదు. ఖాదీ బోర్డు అగ్రిమాలకు వెళ్లి, ఆర్టిసాన్స్ తలుపు తట్టి, వారికి ఏ మేరకు సహాయం అవసరమో అది అందజేస్తుంది. దీనికి సంబంధించి, ఐడెంటిఫికేషన్, డాక్యుమెంటేషన్ ఫోటోస్ తీసి కూడా ఇవ్వడానికి అయ్యే సమస్త ఖర్చులు మేమే పెట్టుకుని చేస్తున్నాం. కాకపోతే, బ్యాంకులవారు ఎక్కడయినా పూర్తిగా సహాయం చేయలేకపోతే, వాటిలో వుండే లోటును, వెనకవెళ్లి, భర్తీచేసి, వాటియొక్క సహకారంతో పూర్తిచేస్తున్నాం. ఇది ఒక స్ట్రగుల్. ఈ కార్యక్రమం ఇక కుంటుపడడం జరగదు. సంపూర్ణంగా జరుగుతుంది. మార్చి నెలాఖరుకు అందరికి అందజేయడం జరుగుతుంది. వరంగల్లు జిల్లాలో, నేను యీ మధ్యన వెళ్ళినప్పుడు చూశాను. ఇంచుమించు సంగంపైగా అక్కడ ఐడెంటిఫికేషన్ కార్యక్రమం పూర్తిచేయబడిందని అక్కడి ఉద్యోగులు చెప్పారు. అటువంటి లోటు ఏదయినావుంటే, నాదృష్టికి తీసుకువస్తే, తప్పకుండా, వెనువెంటనే ఆ కార్యక్రమాన్ని భర్తీచేసే పూచీ నేను తీసుకుంటానని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(శ్రీ జి. సుందరరామయ్య :—అధ్యక్షా, ఖాదీ బోర్డు స్కీము ఫార్మేషన్‌లోనే అవకతవకలున్నాయి. అందువలన, బేసిక్‌గా వున్న యీ అవకతవకలవలన బ్యాంకులు ముందుకు రావడం లేదని తెలుస్తున్నది, ఉదాహరణకు కుట్టుపని వుంది. ఆ ఆర్టిజాన్‌కు కుట్టడానికి కావలసిన సామాను ఉంటుందనుకోండి, అదే సామాను తిరిగి కొంటాము అని అంటే, దాని వలన ఏమిటి ఉపయోగం? ఇటువంటి అవకతవకలు వున్నప్పుడు బ్యాంకులు ఎట్లా ముందుకు వస్తాయి? ఈ అవకతవకలు వెంటనే సవరిస్తారా ?

(శ్రీ) పి. శేషావతారం :—మేము మొట్టమొదట బ్యాంకర్సు, ఖాదీ గ్రామోద్యోగులు అందరూ కలిసిన సంయుక్త సమావేశంలో వారికి ఇచ్చివరకు వున్న పని ముట్లకు తిరిగి లోన్ ఇచ్చే ప్రపక్తి లేదని స్పష్టంగా చెప్పాము. ఏది అదనంగా అవసరమో అది యిస్తున్నాం. బ్యాంకర్సుతో కూర్చుని సవివరంగా సాధకబాధకాలు చర్చించి, అనవసరమైన పూర్తిగా థారిషాట్ చేసి, వారి సహకారంతో యిది ప్రారంభించాము. అందువలన, లొసుగులు లేవు. చాలా పర్ ఫెక్టుగా నడుస్తున్నది.

(శ్రీమతి జి. ధనసూర్యావతి :—దివి తాలూకాలో, ఘంటసాలలో దత్తత తీసుకున్నారు. ఇంతవరకూ ఏమీ అమలు జరపలేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) పి. శేషావతారం :—మొత్తం మార్చినెలాఖరు నాటికి ఒక్క గ్రామం కూడా మిగలదు. అన్నీ కవర్ అవుతాయి.

(శ్రీ) బి. నిరంజనరావు :—మంత్రిగారు యీ పథకం వెనకాల ఉన్నారు కాబట్టి, వారికి అభినందనలు, అయితే, ఇందులో కలెక్టర్సును ఇన్ వాల్వ్ చెయ్యలేదు, రెండవది యూ యస్. ఎఫ్. డి. ఏ. క్రింద బ్యాంకుస్ కొన్ని విలేజెస్ ఎడాప్టు చేసుకున్నవి, అదేవిధంగా, యీ స్కీము క్రింద ఆ జిల్లాలో వున్న జాతీయం చేయబడిన బ్యాంక్సు ఏవీ గ్రామాలను ఎడాప్టు చేసుకుంటారో నిర్దుష్టంగా తెలియజేస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తారా?

9-00 a.m.

(శ్రీ) పి. శేషావతారం :— బాంకుల ప్రతినిధుల సమావేశంలో స్పష్టంగా ప్రతి జిల్లాకు ఏ లీడ్ బాంకులు ఈ కార్యక్రమం పూర్తి చేయడానికి బాధ్యత వహించాలో నిర్ణయించడం జరిగింది. ఆ బాంకు బ్రాంచి ఒక గ్రామంలో లేక పోతే మరొక బ్యాంకు బ్రాంచి ఉంటే వారికి ఈ పని అప్పగించి వారిచేత పని చేయించే పూచీ కూడా వారు తీసుకున్నారు. కృష్ణా జిల్లాను ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకువారు తీసుకున్నారు. వారికి అన్ని గ్రామాలలోను బ్రాంచీలు లేవు. అందువల్ల అక్కడక్కడ కుంటుపడింది. దానిపై స్టేటు బాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్ర బాంకుల ద్వారా సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. పని పూర్తి అవుతుంది,

(శ్రీ) పి. వెంకట్రావు :— స్కీము ఎంత మంచిదో అంత చెడ్డ వస్తున్నది. దత్తత చేసే ముందు కొన్ని రెగ్యులర్ స్కీములు తీసుకున్నారు. వేరే లీడ్ బ్యాంకు తీసుకున్నారు కనుక వాటికి కూడా ఇవ్వవలసిన అవసరం లేదని మిగతా వారు ఓచెన్ చేసిన సేవింగ్స్ ఎకౌంట్సు కూడా క్లోజప్ చేస్తున్నారు. ఎస్.బి.ఐ. వారు ముందుకు రావడం లేదు.

(శ్రీ) పి. శేషావతారం :— ఒక్కొక్క బ్యాంకు ఒక జిల్లాకు బాధ్యత తీసుకోవాలి అన్నాం కాని అదే బ్యాంకుకు అన్ని చోట్ల శాఖలు కలిగి వుండడం జరుగదు. అక్కడ ఏ శాఖ ఉంటుందో దానివల్ల చేయించే బాధ్యత తీసుకోవడం జరిగింది. దత్తత తీసుకోకముందు శాంక్షను చేసిన లోన్సు విషయమై సంబంధం లేదంటున్నారని చెప్పారు. నా దృష్టికి తెచ్చారు కనుక ఆ సంగతి కనుక్కుంటాను.

శ్రీ జ్ఞాన ప్రకాష్ (దర్శీ) :—నియోజన్ కే అంతర్గత ప్రత్యేక గ్రూప్ ఎస్ సీ కో ఇస్ స్కీమ్ కే లిఏ ఎక్ ఎగ్ జాన్ ఎడాప్ట్ కరనే కే లిఏ కహా గయా థా। మాలూమ్ నహీ కి విలేజెస్ ఎడాప్ట్ హుఏ యా నహీ హుఏ। ఇస్కే అలావా వేక్ వాలే ఔర్ లోన్ లేనే వాలోం కో ఎక్ మీటింగ్ హోనీ చాహిఏ తాకి మాలూమ్ హో కి కౌనసీ స్కీమ్ లిఏ జాఏంగే।

శ్రీ పి. శేషావతారం :— వారు అడిగినది నాకు తెలిస్తే చెబుతాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—తెలుసుకోవలసిన బాధ్యత వారికి ఉంది. ముఖ్యమైన ప్రశ్న అడిగారు.

మిస్టర్ స్పీకర్ :— మీరు ట్రాన్స్‌లేట్ చేయండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— మేమెందుకు చేస్తాం ? పార్లమెంటులో తెలుగులో చెప్పినా ట్రాన్స్‌లేట్ చేస్తున్నారు. హిందీలో అడిగితే ట్రాన్స్‌లేట్ చేయకపోతే ఎట్లా ?

శ్రీ ఎమ్. స్వరాజ్యం :— మాతృభాషలో చెబితే మా పరిస్థితి అట్లాగే ఉంటున్నది. దానికి కూడా ట్రాన్స్‌లేషను పెట్టించండి.

KHADI AND VILLAGE INDUSTRIES IN THE STATE

294—

*2821 Q.—Sri Poola Subbaiah (Markapur) :—Will the Minister for Rural Development be pleased to state :

(a) whether the Central Government has given a directive to the State Government to reserve certain areas of production to Khadi and Village Industries in the State ;

(b) if so, which are the areas reserved ;

(c) whether there is any proposal to liberalise the differential interest rate also ; and

(d) if so, in which manner ?

గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రి (శ్రీ పి. శేషావతారం) :—(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) లేదండీ.

(డి) పై (సి) సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. సుబ్బయ్య :—మేము స్టేటు బ్యాంకువారిని సిండికేటు బ్యాంకు వారిని అడిగితే ప్రభుత్వ గారంటీ ఉంటే తప్ప మేము ఏ స్కీము దత్తత తీసుకోము అన్నారు స్పష్టంగా చెప్పారు ఇన్‌స్టిట్యూషన్స్ ఏమిటో భోగట్టా ఏదైనా ఉంటే శాసన సభ్యులకు అందచేస్తారా? దత్తత ఇచ్చిన తరువాత అమలు చేయకపోతే నిర్దిష్టమైన పరిష్కార మార్గం మంత్రివర్యులు చెబుతారా?

శ్రీ పి శేషావతారం :—వారు ఎవరిని అడిగినారో తెలియదు.

శ్రీ పి. సుబ్బయ్య :—బ్యాంకు మేనేజర్లను.

(శ్రీ పి. శేషావతారం :—మేము రాష్ట్రంలోని అన్ని బాంకుల అధిపతులను పిలిచి సమావేశం పెట్టాము. రెండు రోజుల సమావేశం జరిగింది. ప్రతి విషయం చర్చించాము. వారి సంపూర్ణమైన సహకారం ఉంది. డిఫరెన్షియల్ రేట్ ఆఫ్ ఇంటరెస్టు 4 శాతం ఇంటరెస్టుకు గుణాత్మకమైన ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఆ ప్రకారం చాలా బాగా చేస్తున్నారు. ఏ ఏ బాంకు ఎంతెంత చేసినది వివరాలతో నావద్ద బ్రహ్మాండమైన స్టేటుమెంటు ఉంది.

(శ్రీ పి. సుబ్బయ్య :—శాయంటు మీటింగులో జరిగిన ప్రొసీడింగ్సు ఏమిటి? ఏ ఏ అంశాలపై నిర్దుష్టమైన చర్యలు తీసుకున్నారు? కాపీ శాసన సభ్యులకు సప్లయి చేస్తారా?

(శ్రీ పి. శేషావతారం :—బాంకులపై ఏదో ఆధిపత్యం ఉన్నట్లు వారు భావిస్తున్నారు. అదేమీ లేదు. వారి సహకారం మనం కోరాము. తప్పకుండా మంచి కార్యక్రమం, చేస్తాం అన్నారు.

(శ్రీ పి. సుబ్బయ్య :—ఎవరిని అడిగారు అన్నారు. ఎవరిని అడుగుతాం అక్కడ? బ్యాంకు మేనేజర్లను మాకు ఎలాంటి ఇన్స్ట్రక్షన్స్ రాలేదని అన్నారు. మీరు చేసిన నిర్ణయాలు అందచేస్తే దానిని ఆధారంగా చేసుకుని మేము అడుగుతాము. అంతా బాగున్నదంటే ఎట్లా?

(శ్రీ పి. శేషావతారం :—ప్రకాశం జిల్లాలో ఏ ఏ గ్రామాలు శాసన సభ్యులు ఎన్నిక చేసారో, ఏ ఏ గ్రామాలలో ఏ ఏ బ్యాంకు సహాయం చేసాయో సమాచారం అందచేస్తాను. ప్రకాశం జిల్లాకు ఏ బ్యాంకు బాధ్యత వహిస్తాము అన్నారో అదికూడా ఇస్తాను మీరు అడిగితే ఇవ్వరు. మేము బ్యాంకు అధిపతులకు చెబితే తప్ప ఇవ్వరు. మేము అడిగినా ఇవ్వరు. హయ్యర్ అథార్టీస్ చెబితే ఇప్పిస్తారు.

(శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—ప్రతి శాసన సభ్యుడు ఒక గ్రామం ఎన్నిక చేసుకోవాలని సలహా ఇచ్చారు. దాని ప్రకారం ఎన్నిక చేసారు. వెనుకబడిన ప్రాంతాలలో ఆర్టిజాన్స్ తక్కువ స్థాయిలో ఉన్నారు. 10-12 కంటె లేరు. అదనంగా మరొక గ్రామం ఎంపిక చేయడానికి చర్య తీసుకుంటారా?

(శ్రీ పి. శేషావతారం :—ప్రస్తుతానికి ఖాదీబోర్డు ఉన్న తక్కువ సిబ్బందితో పెద్ద కార్యక్రమం తీసుకుంటున్నది. సుమారు 25 వేల మంది కళాకారులను రెండు మాసాలలో గుర్తింపు చేసి సహాయం చేస్తున్నాము. మొత్తం ఇప్పుడిచ్చిన లెక్కల ప్రకారం చూస్తే శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు మొత్తం 428 మంది ఉన్నారు, వారితో మార్చి నెలాఖరుకు అన్ని గ్రామాలు పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నాం. మరొక గ్రామం ఇవ్వాలి అన్నారు. మార్చి వెళ్ళిన తరువాత రెండు గ్రామాలు ఇస్తాము.

11-10 a.m.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి :—బ్యాంకర్స్ దగ్గరకు పోతే గవర్నమెంటు దీనికి ఎందుకు షూరిటీ తీసుకోదని అంటున్నారు. అందువల్ల గవర్నమెంటు షూరిటీ యివ్వడానికి ముందుకు వస్తుందా ? దత్తత తీసుకోవడం అంటే డల్ హౌసీ డాక్ట్రిన్ ఆఫ్ లాప్స్ జ్ఞాపకము వస్తున్నది.

(శ్రీ పి. శేషావతారం :—జనార్ధనరెడ్డిగారికి ఖాదీ బోర్డు కార్యక్రమాల మీద వున్న గౌరవానికి నా అభినందనలు. వారికి ఆర్టిజాన్స్‌పట్ల ఇంతటి గౌరవం వుందని అనుకోలేదు. తాతాలనాడు ఏదో జరిగింది. కనాడు మంచి చేసుకోకూడదనే భావము వారికి వుండడం విచారకరం.

(శ్రీమతి మల్లు స్వరాజ్యం :—యమ్. యల్. ఏలు ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలని ఖాదీ బోర్డు వారు ప్రకటించారు. దాని తరువాత ఏ బ్యాంక్ అప్పు యివ్వడంలేదు. మంత్రిగారు అంతా బాగా వుందంటున్నారు. త్వరలో అప్పు అందచేయడానికి సిద్ధముగా వున్నారా?

(శ్రీ పి. శేషావతారం : —నల్గొండ జిల్లాలలో యించుమించు చాల బాగా చేశారు. నేను మొన్ననే నల్గొండకు వెళ్లాను. జిల్లా కలెక్టరు వివరంగా చెప్పారు. వారు అనుకొన్న కోటా పూర్తి చేశారు. ఒక్క గ్రామమే కాకుండా, దాని చుట్టుపట్ల వున్న 2,3 గ్రామాలను కూడ తీసుకుని ఎక్కువమందికి సహాయం చేశారు. గ్రామీణ బ్యాంక్ వారు వీరికి స్వయంగా సహకరించారు. ఒక వైపు మత కలహాలు, రెండవ వైపు నక్సలైట్స్ వెడద గ్రామాలలోకి ఉద్యోగులు వెళ్లడానికి భయపడే పరిస్థితులలో ప్రశంసనీయంగా పని చేశారు.

Compensation for the Lands Acquired for Nagarjuna Fertiliser Factory, Kakinada

295—

*2287-(Z. Q. Sarvasri G. Lachanna (Sompeta) and K.B. Siddaiah (Puttur) :—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact, that lands under the occupation and enjoyment of small farmers of Vakalapudi and Valasapakala villages of Kakinada Taluk, East Godavari District have been acquired for the location of the Nagarjuna Fertiliser Factoty ;

(b) if so, the extent of land proposed for acquisition and the number of small farmers involved , and

(c) the compensation fixed for this land?

ముఖ్యమంత్రి (డాక్టర్ యం. చెన్నారెడ్డి) :—(ఎ) అవునండీ.

(బి) వలస పాకల గ్రామంలో 7-8 ఎకరాలు, వాకలపూడి గ్రామంలో 317.14 ఎకరాలు సేకరించారు. వలస వాకలలో 34 మంది వాకలపూడి గ్రామంలో 44 మంది రైతుల నుండి ఆ భూమి సేకరించారు.

(సి) ఆ రైతులకు నష్టపరిహారం క్రింద రూ. 3,37,807.85 పైసలు మొత్తం చెల్లించారు.

(శ్రీ గొ'తు లచ్చన్న :—రైతుల పునరావాసము కొరకు వేరే భూమి గురించి ప్రభుత్వానికేమైనా రిప్రజెంటేషన్ జరిగిందా? దాని మీద ప్రభుత్వం జిల్లా కలెక్టరుకు ఆదేశాలు పంపించారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :-సర్వసాధారణంగా అల్టర్ నేటివ్ భూమికి మొదట ప్రిఫరెన్స్ యివ్వబడింది. ఆ ఫ్యాక్టరీలో ఆ కుటుంబాలలోని ఒక సభ్యునికయినా సమయం వచ్చినపుడు ఉద్యోగం యివ్వడానికి కూడ ఏర్పాటు చేయబడింది.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :—నాగార్జున ఫేర్టిలైజర్స్ ఫ్యాక్టరీకి ఏవో కొన్ని యిబ్బందులు వచ్చినట్లు, డ్రాప్ చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమైనాయి. అది నిజమా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—అదేమీ లేదని పత్రికలలో వచ్చింది.

(శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—రాజ్యసభలో కేంద్ర మంత్రి బహుగుణగారు చెబుతూ షా వాలెస్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఒప్పందము వుంది. షా వాలెస్ కంపెనీ ఇన్వెస్టుమెంటు విషయంలో వెనుకంజ వేయడం వల్ల ఈ స్కీముకు యిబ్బంది వచ్చినట్లు మంత్రిగారు రాజ్యసభలో చెప్పారు.

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—దానిని అధిగమించడానికి ప్రయత్నములు చేస్తున్నాం. షా వాలెస్ కంపెనీ పెట్టడానికి వెనుకకు పోవడంలేదు. మార్కెటింగ్‌లో వారి నిష్పత్తి ఎక్కువ కావాలని చెప్పినపుడు ఆల్టర్ నేటివ్స్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వముతో సహా ఆలోచన చేస్తున్నాము.

Providing of Jobs in Bharat Heavy Plates & Vessels Factory and Hindustan Zink Factory at Visakhapatnam

296—

*2282 (Y)Q. Sri S. Alwardas (Visakhapatnam):—Will the Chief Minister be pleased to state:

(a) the number of families whose lands were acquired for the Bharat Heavy Plates and Vessels Factory and the Hindustan Zinc Factory at Visakhapatnam:

(b) whether at least one member from each of these families got a job in these factories: and

(c) if not, the steps that the Government are taking to see that at least one member from each such families is employed in these factories?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:-(ఎ) విశాఖపట్నంలోని మెస్సర్సు భారత్ హెవీ ప్లేట్ వెసల్సు లిమిటెడు కోసం 2384 కుటుంబాల భూములు, హిందుస్థాన్ జింకు లిమిటెడుకై 199 కుటుంబాలు భూములు సేకరించబడ్డాయి.

(బి) విశాఖపట్నంలోని మెస్సర్సు భారత్ హెవీ ప్లేట్స్ వెసల్సు లిమిటెడు భూసేకరణకు గురి అయిన కుటుంబాలకు చెందిన 2881 మంది వ్యక్తులకు ఉద్యోగ వసతిని కల్పించింది.

మెస్సర్సు హిందుస్థాన్ జింకు లిమిటెడు శాశ్వత ప్రాతిపదికపై 73 మందికి యాదృచ్ఛిక ప్రాతిపదికపై 90 మంది వ్యక్తులకు వివిధ విభాగాలలో ఉపాధి కల్పించింది.

మిగిలిన 86 మంది వక్తులకు ఉపాధిని కల్పించడానికి కృషి చేయబడుతున్నది తొందరలోనే వారికి ఉద్యోగాలు కల్పించగలదని ఆశించబడుతున్నది.

(సి) నిర్వాసితులైన ప్రతి కుంటుంబం నుండి కనీసం ఒకవ్యక్తికైనా ఉపాధి కల్పించబడేటట్లు చూడడానికి మెస్సర్సు భారత్ పెపీ ప్లేట్స్ వెసల్సు, మెస్సర్స్ హిందుస్థాన్ జింకు లిమిటెడు వారితో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నది.

(శ్రీ) యస్. అళ్వార్ దాస్ :—ఇందులో రెండు విషయాలున్నాయి. ఇప్పుడు ప్రభుత్వానికి ఆ ఫ్యాక్టరీ దగ్గరనుంచి వచ్చిన లెక్కలు సరియైనవి కావేమో అనుకొంటున్నాను. నాకు తెలిసినవారు చాలా కుటుంబాలకు ఇంతవరకు ఎంప్లాయిమెంటు దొరకకుండా వుండిపోయారు. అందుచేత ప్రభుత్వం కలెక్టరు ద్వారా గాని, మరి క ఏజన్సీ ద్వారా గాని వాస్తవంగా దీనివల్ల ఎంతమంది భూములను పోగొట్టుకున్నారు. వారందరికి ఉద్యోగాలు దొరికినవా లేదా ? ఎప్పుడు యిస్తారనేది కనుక్కోవాలి. 2. ఫామిలీ అనగానే కొడుకు, కొడుకు యొక్క కొడుకు అని యిస్తున్నారు. కొడుకులు లేనివారికి కుమార్తె కొడుకుకు అయినా ఎవరో ఒకరికి ఆ కుటుంబములో యిస్తే బ్రతుకుతారు. అట్లా చేయిస్తారా ?

డా. యం. చెన్నారెడ్డి :—భారత పెపీ ప్లేట్స్ అంట్ వెసెల్స్ ఫ్యాక్టరీలో 892 ఎకరాలు తీసుకొన్నచోట 234 మంది డిస్ప్లేస్డ్ అయినారు. అటువంటిచోట 203 మంది అప్పాయింట్ చేయడం జరిగింది. ఒక కుటుంబములో ఎక్కువమంది వుండేవారి విషయం అడిగారో లేక ఒక్కొక్క కుటుంబములో ఒకరికి దొరకలేదని గౌరవ సభ్యులు చెబుతున్నారో తెలియదు. అటువంటి సమాచారమేదైనా వుంటే యిస్తే తప్పకుండా పేరిపై చేయించి వారికి తగిన విధంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

(శ్రీ) యస్. అళ్వార్ దాస్ :—కొడుకుయొక్క కొడుకు లేనపుడు కుమార్తె కొడుకుకు అయినా యిస్తారా అని అడిగాను. ఎకరాలు లెక్క చెబుతున్నారు. అది ఆసిటీలో వుంది. అందుచేత ప్లాట్స్ వేసి 400, 500, 800 గజాల చొప్పున కొనుక్కున్న వందలాది మంది అక్కడ వున్నారు. వారంతా ఎంతో ఆశతో చూస్తున్నారు. సరియైన లెక్కలు కంపెనీ యివ్వలేదని చెబుతున్నాను.

డా. యం. చెన్నారెడ్డి :—892 ఎకరాలు, డిస్ప్లేస్డు పెర్సన్స్ 234 అన్నాను. ఆ భూములు తరువాత ఎవరికోగాని అమ్ముకొన్నారా, ఎవరికి ఎన్ని గజాలు అనే విషయాలు లెక్కలోకి రావు. 234 కుటుంబాలు అని చెప్పాను. గౌరవ సభ్యులు చెప్పినట్లు డైరెక్టుగా కొడుకులు కనుక లేకపోతే వారికి సంబంధించిన కుమార్తె కొడుకుకు అయినా ఉద్యోగము యిప్పించే పాలసీని అనుసరిస్తాము.

(శ్రీ) కె. గోవిందరావు :— ముఖ్యమంత్రిగారు యిచ్చిన లెక్కలు సరికావు అనుకుంటున్నాను. చాలమంది డిస్ప్లేస్డ్ పెర్సన్స్‌కి యివ్వలేదని కంప్లైయింట్స్ వస్తున్నాయి. ఆ సమాచారం దృష్ట్యా ప్రభుత్వం పునరాలోచన చేసి సరియైన లెక్కలు తెప్పించి వారికి ఉద్యోగాలు వచ్చేవిధంగా చూస్తారా ?

డా॥ యం. చెన్నారెడ్డి :— ఈ లెక్కలు సరియైనవి కావనే అభిప్రాయం గౌరవ సభ్యులకు వున్నట్లయితే వారు అందచేసినా మంచిదే ప్రభుత్వము కూడ స్వయంగా కలెక్టరును విచారణ చేయాలని అంటుంది. ఇటువంటి సందర్భాలు వున్నాయా లేదా అంశే వుంటే వుండవచ్చు. దానిని కరెక్టు చేయడానికి ప్రభుత్వం సిద్ధముగా వుంది.

శ్రీ యన్. యస్. యన్. రెడ్డి :— ఆ లెక్కలు కంపెనీ ఏర్పరచినవి. పి. వి. చలపతిరావు, యం.యల్.సి. 14 రోజులు నిరాహారదీక్ష చేసినపుడు ఫారెస్ట్ పేపీ పేట్స్ అండ్ వెజిటేబుల్స్ వారితో చర్చలు జరిగినపుడు చాలమందికి ఫలానా వారికి ఉద్యోగాలు యివ్వలేదని చెప్పడం జరిగింది. పేపీ పెజెల్స్ కాకుండా జింక్ ప్లాంటుకు అక్వైర్ చేసినవారికి కూడ చాలమందికి ఉద్యోగాలు యివ్వడం జరగలేదు. తరువాత వందలమందికి రిక్రూట్ చేశారు. సుసీలాబాయి కుమారి డి. రాంసీరాణి, గ్రాడ్యుయేట్ ఆమెను రెండుసార్లు జింక్‌ప్లాంటులో ఇంటర్‌వ్యూ చేసి ఉద్యోగము యివ్వలేదు. జింక్ ప్లాంట్‌లో 4 వేలు, 5 వేలు అంచము పుచ్చుకుని ఉద్యోగాలిస్తున్నారు. భూముల ఎవరినుంచి అక్వైర్ చేశారో వారికి ఉద్యోగాలు యిచ్చే ఏర్పాటు చేస్తారా ? వారికి ఎందుకు యివ్వడంలేదో పరిశీలించి ఉద్యోగాలు యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

డా. యం. చెన్నారెడ్డి :— జింక్ ప్లాంట్‌కి సంబంధించి 815 ఎకరాలు, 199 మంది డిస్‌ప్లేస్డు అయినారు. దానిలో 163 మంది, దానిలో 73 మంది పెర్మనెంట్, 90 మంది తాత్కాలికంగా రిహెబిలిటేట్ అయినారు. గౌరవ సభ్యులు అనుకొంటున్నట్లు ఆది కంపెనీ యిచ్చిన సమాచారం కాదు. డిస్ట్రిక్ట్ అథారిటీ యిచ్చిన సమాచారము. గౌరవ సభ్యులు ఏవో పేర్లు చెప్పారు. వారు లిఖితపూర్వకముగా యిస్తే కనుక్కొంటాను. పర్మనెంటు పాలసీ కూడా డిస్‌ప్లేస్డు పెర్సన్స్‌కి ప్రయారిటీ యిప్పించే దానిలో రెండవ అభిప్రాయం లేదు. చేయించడానికి సిద్ధముగా వున్నాము.

Dacoities in Nellore Dist. during Nov. and December, 1978

297-

*3635 Q. Sri M. Venkaiah Naidu (Udayagiri):—Will the Chief Minister be pleased to state :

(a) whether it has come to the notice of the Government that dacoities have been committed in large scale in Nellore district during the months of November and December, 1978 ;

(b) the number of robberies and thefts that have been committed and the value of money robbed; and

(c) the steps tsken by the Government to recover the money and to catch the dacoits.

డా. ఎం. చెన్నారెడ్డి :—

(ఎ) లేదండీ.

(బి) 1978, నవంబరులో మూడు దొంగతనాలు జరిగినాయి. రూ. 6,200 ల మొత్తం అపహరించబడింది. అందులో రూ. 4,000 ల మొత్తం తిరిగి స్వాధీనం చేసుకొన్నారు 1978. డిశంబరులో ఒక బండి పోటు, ఒక దోపిడీ. రెండు తీవ్రమైన దొంగతనాలు జరిగినాయి రూ. 18,605 ల మొత్తం అపహరించబడింది. అందులో రూ. 6,528 ల మొత్తం తిరిగి స్వాధీనపరచుకొనడం జరిగింది.

(సి) దోపిడీలు దొంగతనాలతో స్థానికులకు సంబంధం ఉన్నట్లు కనుగొన్నారు. 1978, డిశంబరులో జరిగిన బండిపోటు దొంగతనంలో బిట్రగుంట సెటిల్‌మెంటుకు చెందిన ఎరుకుల జి కొండా ఏసుబుకు చీరాలలోని ఎరుకుల సెటిల్‌మెంటుకు చెందిన మరో ఏడు మందికి సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నారు ఈ విషయంలో కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు స్వయంగా దర్యాప్తు జరుపుతున్నారు.

9-20 a.m.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఇది ఇన్‌కంప్లీట్, అన్ కరెక్ట్ ఇన్ఫర్మేషన్, నెల్లూరు జిల్లాలో 1978 నవంబర్, డిసెంబరు నెలల్లో ఉదయగిరి తాలూకా కొర్రపల్లి, గూడూరు తాలూకా ఇందూరు, ఆత్మకూరు తాలూకా కావలి ఎడవల్లి గ్రామాలలో రాత్రి లారీల మీద దోపిడి ముఠా వచ్చి టపాకాయలు పేల్చి గ్రామస్థులను భయపెట్టి మూడు గ్రామాలను దోచుకున్నారు. ఉదయగిరి తాలూకా కొర్రపల్లిలో 91 వేల రూపాయల విలువగల నగలు తీసుకు వెళ్ళారు. ముఖ్యమంత్రిగారు 18,605 అని 6,200 రూపాయలని చెబుతున్నారు వారు చెప్పేది కోవ్వూరు తాలూకాలో జరిగినది కావచ్చు. నేను ఎస్.పి. గారితో కూడా మాట్లాడాను. ఒక్క ఉదయగిరి తాలూకాలో 82 వేలు జరిగింది. బిట్రగుంట గ్యాంగుకు, కడప జిల్లాలో పులివెందల వారికి సంబంధం వున్నట్లు పోలీసులు చెబుతున్నారు లారీల మీద దోపిడి జరిగితే జరగ లేదని ముఖ్యమంత్రిగారు చెప్పడం అన్యాయం కొంతమంది దొరికారని చెబుతున్నారు. నగలు మాత్రం దొరకలేదు. దానిని విచారించటానికి ఇక్కడ నుండి సి.ఐ.డి. వారిని పంపుతారా ?

డాక్టరు ఎం. చెన్నా రెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పిన సమాచారం నవంబరు, డిసెంబరు నెలలలోది అయితే నావద్దకు వచ్చి రిపోర్టులో అది లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఐ చెక్ ది ఇన్ఫర్మేషన్ అండ్ ఐ విల్ గెట్ ఇట్ ఫర్ జామినేషన్.

(శ్రీ కె. బి. సిద్దయ్య :— ఇలాంటి బండిపోటు దొంగతనాలు నెల్లూరు జిల్లాలోనే కాకుండా చిత్తూరు జిల్లాలో కూడా జరుగుతున్నట్లు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్నట్లు తెలుస్తున్నది కనుక అటువంటి వాటిని నివారించటానికి గట్టి చర్యలు తీసుకుంటారా?

డాక్టరు ఎం.చెన్నా రెడ్డి : తప్పకుండా, ప్రభుత్వం చర్యలు తీసుకోటానికి పోలీసు సిబ్బందిని ఉపయోగిస్తుంది.

Ganja Seized In Dharmavaram And Modugulagudem Villages

298—

*3354 Q.–Sarvasri M. Yarraiah Reddy (Bhadrachalam):—M. Omkar, A. Lakshminarayana, and Smt. M. Swarajyam (Tungathurthy:—Will the Minister for Excise be pleased to state:

(a) whether it is a fact that in the last week of December' 1978 Rs. Ten lakhs worth of Ganja was seized in Dharmavaram and Modugulagudem villages of Warangal Dist; and

(b) the steps taken by the Government to stop the production and transportation of Ganja?

(శ్రీ ఎం భాగారెడ్డి (ఆబ్కారిశాఖా మంత్రి తరపున).—

(ఎ) అవునండీ.

(బి) వరంగల్లు జిల్లాలో చట్ట వ్యతిరేకంగా గంజాయిని సాగుచేయకుండా చర్యలు తీసుకోవలసిందని ఆ జిల్లా కలెక్టరును కోరడం జరిగింది. గంజాయి దొంగ రవాణా జరుగకుండా చూసే నిమిత్తం ఆబ్కారీ అధికార్లు గట్టి నిఘా ఏర్పాట్లు చేశారు.

(శ్రీ ఎం. ఎర్రయ్య రెడ్డి :—గంజాయి పంటను భూస్వాములు అక్కడ వున్న లంబాడివారితో పెంచుతున్న సంగతి ప్రభుత్వానికి తెలియదా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—తెలియగానే ఆఫీసర్లు బుక్ చేశారు.

(శ్రీ ఎం. ఓంకార్ :—10 లక్షల విలువగల గంజాయి పట్టుపడ్డ తరువాత ఏమి చర్యలు తీసుకున్నారు? భూస్వాములు వెనుక వుండి లంబాడీలను ముందు పెట్టి వారితోటలలో సాగు చేస్తున్నారు. ఈ బిజినెస్ రెగ్యులర్‌గా జరుగుతున్నది. అటువంటి భూస్వాముల మీద ఏమి చర్య తీసుకున్నారు?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—రెయిడ్ చేసి 21 ఎకరాలలో గంజాయి పంట పట్టుకోవడం జరిగింది. 57 మందిని అరెస్టు చేశారు. కేసెస్ ప్రాసిక్యూట్ చేయబడ్డాయి.

Increase of Special Parole Period to Prisoners

299—

* 3673 Q.—Sri N. Raghava Reddy (Nakrekal) :—Will the Minister for Home be pleased to state :

(a) whether the Government will consider to increase the existing special parole period being given to the prisoners from 15 days to one month :

(b) whether the Government are aware that out of 15 days parole period. five days are being spent for applying and getting extension of the parole ; and

(c) The steps taken so far by the Goverrment to amend the Jail Manual?

The Minister for Home (Sri M. M. Hashim) :—(a) No need Sir. Under the Suspension of sentence on Parole Rules, 1957,

Government shall decide the period of release on parole of prisoners on the merits of each case, though such period shall not ordinarily exceed two weeks except in special circumstances.

(b) Rules do not provide for extension of parole as a matter of course. However, Government have been taking a liberal view and granting extensions in deserving cases after obtaining. as quickly as possible. the reports of the District Officials on the genuineness of the request, the need for extension and possible adverse reaction from the Law and Order point of view, if any, if extension is granted.

(c) Does not arise.

Sri M. Omkar.—Whether the Hon'ble Minister is aware that inspite of the orders passed by the Minister for Home, they are not complied with in the Secretariat. If so. what action is being taken there on. There is a demand that suitable amendments must be brought out in the existing Jail Manual. Will the Hon'ble Minister consider this?

Sri M.M. Hashim:—Sir, with regard to delay in the secretariat it has been brought to my notice and I have taken action on it Definitely there will be no complains in future.With regard to the amendments in the jail manual, we are examining them.

Sri Gowthu Lachanna:—Sir, with regard to the issue of orders for perole,the concerned people in secretariat are following a procedure which is in the statutory book saying that even after the perol order is passed by the minister, the report of the local police should be taken into consideration. In view of this, will the Minister be pleased to consider to amend this statutory procedure.

Sri M.M, Hashim : —This is being examined.

Sri Poola Subbaiah : —I request the Minister to take note that he should give perol on the basis of long stay of the prisoner in the jail and his application for perol should be given number one priority. This should be considered. The moment the application is filed for perol within one month he shoud be given an order of perol. Will the Minister consider and amend the existing procedure if necessary.

Certain Irregularities in Implementing the Record of Rights in Lands Act

300—

*3931-J-Q.-Sri Ch. Rajeswara Rao:—Will the Minister for Revenue be pleased to state: 9-30 a.m.

(a) whether the Government are aware of the rampant corrupt practices that are going on in an organised manner in the villages in the name of implementing the Record of Rights in Lands Act;

(b) whether this Records of Rights in Lands Act creates any new righ to confer the right of ownership; and

(c) if not, whether the Government will undertake measures for wide publicity to educate the agriculturists and to dispel and expose the bankrupt propaganda of the lower revenue officers who are misleading the agriculturists by saying that they can create or confer new rights under this act?

రెవెన్యూశాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్దనరెడ్డి):—

(ఎ), (బి) లేదండి.

(సి) హక్కుల రికార్డు నియమావళి క్రింద రికార్డు చేయు అధికారి ఒక నోటీసును నమూనా II లో జిల్లా గెజిటులో ప్రచురించవలెను. ఆ నోటీసులో గ్రామంలోని భూముల హక్కులపు సంబంధించిన రికార్డును తయారు చేయదలచినట్లు తన ఉద్దేశము ప్రకటించవలెను. అంతేకాక, ఏ భూములలో నైనా ఎట్టి హక్కునైనను క్లెయిము చేయు వ్యక్తులు అందరిని అట్టి హక్కుకు సంబంధించిన భూముల వివరములు తెలుపు ఒక వివరణను అందచేయవలసినదని కూడా ఆ నోటీసులో కోరవలెను. ఆ నోటీసును ఈ క్రింది రీతిగా కూడా ప్రచురించవలెను:

(1) గ్రామ చావడిలో అంటించడము ద్వారా లేక గ్రామ చావడి లేనట్లయితే గ్రామంలో స్పష్టంగాకనిపించు మరేదేని ప్రముఖ స్థలంలో అంటించడం ద్వారా;

(2) గ్రామంలో దండోరా వేయడం ద్వారా;

(3) సదరు గ్రామంపై అధికార పరిధిగల తహసీల్దారు కార్యాలయం లోని నోటీసు బోర్డుపైన అంటించడం ద్వారా;

(4) గ్రామం ఏ పంచాయతి సమితిలో ఉన్నదో ఆ సమితి కార్యాలయ నోటీసు బోర్డుపైన అంటించడం ద్వారా;

పై విషయాల దృష్ట్యా, ప్రచారం కోసం మరే విధమైన చర్యలు తీసుకొనవలసిన అవసరంలేదు.

శ్రీ యం. ఓంకార్:— అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలు వున్నవి. యాక్టులోను రూల్సులోను చెప్పింది ఏమంటే యింతవరకు నెగ్లెక్ట్ చేయబడినటువంటివారు ఆయా భూములపైన వున్నటువంటి యాజమాన్యపు హక్కును యీసారి రికార్డు ఆఫ్ రైట్సు తయారు చేయడం ద్వారా న్యాయంకలగజేయబడుతుందని. దాని ప్రకారము చేసేబదులు మళ్ళీ వెనుకటి మాదిరి పరిస్థితి వుంది. 1955లో ఖాస్రాపహాణి చేసినప్పుడు మాత్రం హక్కు అందులో భద్రపరచబడినది. ఈనాడు దానికి భిన్నంగా జరుగుతున్నది. ఒకసారి వారి దృష్టికి తేవడం జరిగింది.

ఖమ్మం జిల్లా కలక్టరు కమీషనరు ఆఫ్ సర్వే అండ్ సెటిల్‌మెంటు ల్యాండు రికార్డ్సు వారికి అడిగారు 10, 12 ఏండ్ల క్రితం గాని భూములు కబ్జా చేసుకొని వారి స్వాధీనములో వుంచుకొని ఖరీదుదారులు అన్యాయపడ్తున్నారు. కాని వారి పేర రిజిస్ట్రేషను జరుగలేదు. అటువంటి కేసులను మనం ఏ రకంగా నమోదు చేయాలి? హక్కుదారుల నుండి చేయడమా? లేక వారి నుండి ఏమైనా ఫీజు తీసుకోవడమా అంటే దానికి వారు ఒక రిప్లయి యిచ్చారు. ఆ రిప్లయి ఆర్ ఓ ఎక్ నెం. 7/78 తేది 27-2-1978. దానిని ఏమన్నారంటే వారిని ఖబ్జాదారులుగా నమోదు చేయాలి, భూమి పట్టాదారుల అనే ఖానాలో నమోదు చేయకూడదు అని, ఖబ్జాదారుల ఖానాలో నమోదు చేసి తదనంతర ప్రాపర్ వే లో వారి రిజిస్ట్రేషను వగైరా చేయించుకున్న తరువాత ఎక్కించాలన్నారు. దానిని మారుస్తా, పరిశీలిస్తాం అని లోడ భూమి శిస్తు గురించి బిల్లు వచ్చినప్పుడు మంత్రిగారు హామీ యిచ్చారు. ఇప్పుడు ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? కావాలంటే యిది యిస్తాను.

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—ఇవ్వమనండి. గత పర్యాయం వారు చెప్పారు. అప్పుడు నాకు ఏమీ డీటేల్డ్‌గా యివ్వలేదు. ఇప్పుడు యివ్వమనండి, పరిశీలన చేస్తామ.

(శ్రీ యం. ఓంకార్:— అప్పుడు నెంబరు నోటు చేసుకన్నారు. పరిశీలిస్తామని. కావాలంటే కాపీ యిస్తాను.

(శ్రీ పి సుబ్బయ్య:— రైతాంగానికి వారు చెప్పినటువంటిది ఒకటి తప్ప ఏదీ కూడ చెప్పబడలేదు. రెవిన్యూ ఇనస్పెక్టర్సును పంపించి భూమిపైన ఎవరైతే వున్నారో వారికి సంబంధించి ఆ సంబంధిత ఫారమ్‌లో ఆ ఖానా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదు. తద్వారా యిబ్బందులు పోతాయి గదా. వారి ప్రకటనలు అన్నీ కష్టపడే రైతాంగం దృష్టికి రావడం లేదు. అందుకని ఆ కార్యక్రమం చేపడుతారా?

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— అటువంటి ప్రపోజలు లేదు.

(శ్రీ పి సుబ్బయ్య:— ప్రపోజలు లేకపోవచ్చు. ఆలోచన చేయండి. గ్రామసీమలలో తాలూకా ఆఫీసులలో పెట్టామంటే, పబ్లిష్ చేశామంటే రైతులు ఎంతవిద్యావంతులో తమకు తెలుసు. అందుకని ఆ ప్రపోజలు లేదనేదానికంటే తిరిగి ఆలోచన చేసి రైతులకు మేలు చేయడానికి మంత్రిగారు ఆలోచిస్తారా?

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— అటువంటి డిఫికల్టీస్ వున్నట్లు ఒక సుబ్బయ్య గారే చెబుతున్నారు. రైతాంగం నుండి యింతవరకు అటువంటిది ఏమీ రాలేదు తరువాత చూద్దాము.

(శ్రీ పి. శ్రీరామమూర్తి :—కంప్లీటుగా రికార్డు తయారు అయ్యేంత వరకు, సెటిల్ కానప్పుడు, సంవత్సరాల తరబడి సాగు చేసుకుంటున్నవారిని అక్రమంగా రెవిన్యూ అధికారులు తొలగిస్తున్నారు. సెటిల్ అయ్యేంతవరకు వారికి పొసెషనులో వుంచేదానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—రికార్డు ఆఫ్ రైట్సు తయారు చేసేదానిలో అక్రమంగా డబ్బు తీసుకుంటున్నారనేది ప్రశ్న.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—ఖరీదు చేసినటువంటి రైతులు చాలా మంది వున్నారు. రికార్డు ఆఫ్ రైట్సు తయారు చేసే సందర్భములో తహసిల్దార్లు, నయబ్ తహసిల్దార్లు, గ్రామాలలోకి వెళ్ళి మీకు పట్టాలు చేసి యిస్తామని చెప్పి ఎకరానికీ అయిదారు వందలు వసూలు చేస్తున్నారు. రిజిస్ట్రేషను అవసరము లేదు. రికార్డు ఆఫ్ రైట్సు ప్రకారం పట్టాలు అయిపోతాయని చెబుతున్నారు. గ్రామాలలో విపరీతంగా లక్షల రూపాయలు కాజేస్తున్నారు. దానిని గమనించి స్పష్టంగా ఆదేశాలు యివ్వాలి. రిజిస్ట్రేషను అయ్యేవరకు పట్టాలు కావు. చట్టం సంగతి తెలియకుండా రికార్డు ఆఫ్ రైట్సులో పేరు వ్రాస్తామని చెప్పడముతో వేల రూపాయల లంచాలు ఇస్తున్నారు. దానిని ఆపడానికి కఠినమైన చర్యలు ఏమి తీసుకుంటున్నారో తెలుపాలి. ప్రశ్నలో స్పష్టంగా వుంది. ఈ చట్టం క్రింద తాము కొత్త హక్కులు కల్పించగలమని లేదా ప్రదానం చేయగలమని అధికారుల దివాళాకోరు ప్రచారాన్ని అరికట్టి బట్టబయలు చేసేందుకు రైతులకు విషయాలు తెలిసే విధంగా విస్తృత ప్రచారం గావించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ? అని.

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి :—గ్రామాలలో చిన్న రెవిన్యూ అధికారులు ఆ భూతకల్పనలు చేసి కొత్త పట్టాలు యిస్తామని వసూలు చేస్తున్నారని వారు చెప్పారు. నేను యిన్వెస్టిగేషన్సు యివ్వలేదు అన్నారు. రైతులకు యివ్వాలా అధికారులకు యివ్వాలా, ఆఫీసర్లకు యివ్వవలసిన యిన్వెస్టిగేషన్సు యిచ్చాము. ప్రజలను ఏడ్యుకేట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారన్నప్పుడు తొందరగా తీసుకోబోతున్నాం. గతసారి రాజేశ్వరరావుగారు దృష్టికి తెచ్చారు. రేడియో ద్వారా, కరపత్రాలద్వారా, దండోరా పద్ధతులద్వారా రైతులను ఏడ్యుకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—ఇదివరకు వేల రూపాయలు కాజేశారు, దానిగురించి ఏమిచర్య తీసుకుంటారు ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—వార్నియమనండి. చర్య తీసుకుంటాము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—లాస్టు క్రైము పన్ను ఏ విధంగా చెల్లించాలి; పన్ను రసీదు ఏ ఫార్మ్‌లో వుండాలి అనే దాని గురించి పి. ఏ. సి. లో చర్చకు వచ్చింది. కమిటీవారు అన్ని డిటేల్స్ ఎక్స్‌ప్లేన్ చేశారు, యిన్వెస్టిగేషన్సు యిచ్చామన్నారు. గ్రామస్థుల కార్యక్రమములో రేడియో ద్వారా ప్రచారం చేయించమని మేము చెప్పాము. ఆ విధంగా, మేము చెప్పిన తరువాత, ప్రచారం చేశారు. దానివల్ల చాలా సత్ఫలితాలు వచ్చాయి. రికార్డు ఆఫ్ రైట్సు గురించి రోజుకు 10, 12 సార్లు ఆ విధంగానే ప్రచారం చేస్తే రైతులను మోసం, దగా చేయడానికి అస్కారం వుండదు.

9-40 a.m.

శ్రీ ఎమ్. రామిరెడ్డి :—మహబూబ్‌నగర్ జిల్లా కంప్లయింటు సెల్ గ్రీవెన్సెస్ కమిటి మీటింగులను జిల్లా కలెక్టరు ఆపుచేసారు. జిల్లా కలెక్టరుమీద

నేను ఇదే ఆరోపణ చేసాను. నేను చీఫ్ మినిస్టరుగారికి లెటరు వ్రాసాను. చీఫ్ మినిస్టరు గారు ఎంక్వయిరీకి రెవిన్యూ సెక్రటరీకి వ్రాసారు. రైతులను ఎడ్వకేట్ చేయడానికి నేను కరపత్రాలు వేసాను. తహసిల్దారు, డిప్యూటి కలెక్టర్లతో లంచాలు ఇవ్వవద్దని చెప్పించాను. ఆ జిల్లా కలెక్టరు కంప్లయింటు సెల్‌ను రద్దు చేసినందుకు మంత్రిగారు చర్య తీసుకుంటారా ?

బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాల పథకం అన్నారు. మరి అవి సరిగా ఇవ్వలేదు. ఇచ్చిన స్థలాలకు లెవిలింగు లేదు. రూ. 125 కోట్లతో ఇళ్ల నిర్మాణం కొరకు ఒక బృహత్తర పథకాన్ని ఆలోచిస్తున్నామని చెపుతూ వచ్చారు. అన్నీ ఆలోచనలే కాని అచరణ మాత్రం లేదు. అదే విధంగా సెప్టెంబరు 15వ తారీఖు నాడు వారు చెప్పారు. ఏమిటంటే ఈ ఆంధ్ర దేశంలో "I will establish a Medical University What has happend. to that ? Has it taken a shape of G. O. ? ఇంకో మాట చెప్పారు. జూలై 26న పబ్లిక్ సెక్టర్ అండర్ టేకింగ్సుకి అన్నిటికి ఒ ఏ యస్ ఆఫీసర్సును వేస్తున్నామని అన్నారు. "I will establish a separate cadre for Public Sector Units. ఇంతవరకు దానికి రూపము రాలేదు ఇంకో మాట చెప్పారు. సెప్టెంబరు 17న. "I am going to evolve a new administrative system under which no file will be dealt with by more than 2 officers and which will be an integrated system." ఈ సిస్టం ఎక్కడికి పోయింది, ఎక్కడ అదృశ్యమయిందని చెప్పి నేను అడుగుతున్నాను. సెంట్రల్ 10-10 a. m.

యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ వల్ల ఎంతకు న్యాయం జరగడం లేదని జూలై ఫస్టు నాడు చెప్పారు. "I will establish separate U. G. C. for the Universities in the State" అది ఏ పయినా ని నేను అడుగుతున్నాను అదే విధంగా, మన దగ్గర ఎన్నో స్వచ్ఛంధ సేవా సంస్థలు ఉన్నాయి వాటి కొరకు నేను ఒక బిల్లు తెస్తాను అన్నారు. ఆ బిల్లును మేము ఇంత వరకూ చూడలేదు. ఇంకోమాట ఏమి చేప్పారు అంటే దేవాలయాల క్రింద ఉన్న భూములు వ్యర్థముగా ఉన్నాయి. వాటిని అమ్మినట్లయితే రూ. 200 కోట్లు వస్తాయి. వాటితో పెద్ద బ్రహ్మాండమైన పారిశ్రామిక అభివృద్ధి సాధించే మార్గం ఉందని చెప్పారు. ఇంతవరకు చెప్పారే తప్ప దానికి ఆచరణ రూపము రాలేదు. ఇవి ప్రభుత్వం తరపు ను డి వచ్చిన వాగ్దానాలు, కాని వేటికి రూపము లేదు.

ఇక మంత్రివర్గం-ఈ మంత్రివర్గం గురించి నేను ఇంకముందు చెప్పాను, Peter Principle come to operation for the ministers. ఈ పీటర్ ప్రిన్సిపుల్ అంటే ఏమిటో జై పాల్ రెడ్డి తెలుగులో మాట్లాడినా అర్థం కావడం లేదు అని చెప్పే సభ్యులు ఉన్నాడు. ఏమిటంటే అందరు సర్పంచులుగా చాలా సమర్థులుగా వుంటారు. They would be super competent. But most of the people who would have super-competence as Surpanches, competent as Samithi Presidents have now raised to ministerial incompetence. అందుకనే ఈ సంవత్సరం తర్వాతే ఈ ప్రభుత్వ యంత్రాంగంలో ఎంత అసమర్థత ఉందో మనకు అర్థమవుతుంది అంటే కాదు. This Ministry was struck by what is known in Public Administration Parkinson's disease. ఏమిటయ్యా ఈ డిసీజు 2/3rd incompetence 1/3rd jealousy. ఏమిటంటే 2/3 ఇన్ కాంపిటెన్సు, ఒకరంటే ఒకరికి పడదు కాబట్టి మిగతా 1/3 తెలిసి ఇరిగేషన్ డిపార్టుమెంటు తీసుకుంటే ముగ్గురు మంత్రులు ఉన్నారు. This is an empire. This is an irrigation Empire. వారి పాపమేమో గాని వారికి ఇంజనీర్లను మార్చే అధికారం లేదు. They are not having any power. అందుకని చెపుతున్నాను. This ministry is suffering from injelitisis. ఈ పీటర్స్ ప్రిన్సిపుల్ అప్లయి అవుతుంది కాబట్టి రాష్ట్ర మంత్రులు ఎప్పుడు టూర్ చేసినా-ఆ మంత్రి తన స్వంత జిల్లాలోనో, అవసరం అయితే స్వంత తాలూకాలోనే తిరగడం తప్ప రాష్ట్ర స్థాయిలో తిరగడం లేదు. మరి ముఖ్యమంత్రిగారికి పరిపాలనా అనుభవం లేదని కాని సామర్థ్యం లేదని కాని నేను చెప్పడంలేదు. కాని ఈ అనుభవం మాకు అక్కరకు రావడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అక్కరకు రావడంలేదని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ముఖ్యమంత్రి గారిని నేను కలుసుకునేందుకు ప్రయత్నము చేయలేదనుకోండి. ఎంతోమంది మిత్రులు, సభ్యులు కలవడానికి ప్రయత్నము చేసినప్పుడు కష్టమయి పోయింది.

He has become increasingly inaccessible He is living in an ivory tower.

Sri P. Govardhana Reddy (Mungoda):—Who said to you sir?

Sri S. Jaipal Reddy :—Mr. Govardhana Reddy, Mark Antony, can reply later.

Dr. M. Chenna Reddy :—Brutus himself would Answer.

Sri S. Jaipal Reddy :—This is moderan age, Sir. The Brutus has become Mark Antony.

I would like to recall, Sir, according to Caesar, Brutus was a honest man and Mark Antony was not.

Dr. M. Chenna Reddy :—Why do you suspect about your own honesty?

Sri S. Jaipal Reddy :—Inspite of denials, these rumours persists in the streets. ముఖ్యమంత్రిగారికి అనుభవం ఉన్నా కూడా ఒకవదంతి, ఒక వార్త బజార్లలో, వీధులలో ఉంది. అది ఏమిటంటే వారి దగ్గరకు వచ్చిన ఫైలు తిరిగిరాదని. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు డిసై చేశారు. As I told earlier, inspite of denials these rumours persist in the streets. దీనికి కారణం ఏమిటో కూడా ముఖ్యమంత్రిగారు తెలవు ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు ఎక్కువసందు వారు రాజ్‌భవన్‌లో ఉన్నారు. వారికి ఆగ్రహం రాకూడదని నేను సవినయముగా మనవి చేస్తున్నాను. ఇది నేను కోపముతో చేప్పే మాట కాదు. I am saying with more in anguish than in anger.

(Mr. Speaker in the Chair)

ఏ ముఖ్యమంత్రికి లేనిది వీరికి ఇప్పుడు సైరన్ మౌంటెడ్ ఎస్కార్టు కారు అవసరం ఎందుకు వచ్చిందని నేను మనవి చేస్తున్నాను. అదేవిధముగా వారి ఇంటిలో ఫర్నిషింగ్సుకి చాలా లగ్జూరియస్ ఉందని చెపుతున్నారు. వారిని చూసి మన సిక్స్త్ ఫింగర్‌గా అప్పాయింటు కాబడిన డైరక్టరు జనరలుగారు వారి ఆఫీసులో ఒక్క కార్పెట్‌కు 14 వేలు ఖర్చు పెట్టారని నేను ఆరోపిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి ఇంటిలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు గెస్ట్‌హౌస్ డిపార్టుమెంటు వారించి ఒకటి ఉంది. అది ఇంతకు ముందు ఎప్పుడూ లేదు. దానిగురించికూడా చెప్పాలి. ముఖ్యమంత్రిగారి ఇంటిలో ఒక పియమ్‌టిఎక్స్ ఎక్సేంజి ఉంది. ఇది ఎందుకు అవసరం అయిందో వారు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు, వారి ప్రభుత్వం, వారి మంత్రివర్గం, వారి పార్టీ ప్రజలకు ఎంతదూరంగా ఎన్నియోజవాల దూరంగా వెళ్ళిపోయిందో మనము అర్థం చేసుకోవడానికి వారి షష్టిపూర్తి ఉత్సవం ఏ విధంగా జరిగిందో దానివిబట్టి మనం అర్థం చేసుకోవచ్చు. దీని గురించి చర్చ చాలా జరిగింది. మరల నేను

చెప్పడం చర్విత చరణం అవుతుంది; పునశ్చరణ అవుతుంది. కాని ఇది ప్రజా స్వామిక పద్ధతులలో కాకుండా మర్మయుగపు రాజుల వైభోగాన్ని జ్ఞప్తికి తెచ్చే పద్ధతిలో జరిగిందని సభ్యులందరు చెప్పారు. అయితే ముఖ్యమంత్రిగారు అది కొంచెము అతిగా జరిగిందని యిక ముందు జరగదని చెప్పారు. కాని ఒక అనుమానం మాత్రము పత్రికలలో పోవడము లేదు. ఆ సందర్భములో ముఖ్యమంత్రి గారికి యెన్నో బహుళాకృతులు బహుమానాలు, పారితోషికాలు విలువయినవి వచ్చాయని చెపుతున్నారు. పార్లమెంటులో ఇది వచ్చినప్పుడు ఈ విషయం ఇన్‌కమ్‌టాక్స్ డిపార్టుమెంటు చూస్తుందని యూనియన్ మినిస్టర్ ఆఫ్ ఫైనాన్స్ చెప్పారు. సరే అది పెర్సనల్ విషయం. కాని ఈ గిఫ్టు విషయములో ఎన్నోరకాల పదంతులు ఉన్నాయి. ఆ పదంతులు నిజమని నేను అనడంలేదు. కాని ముఖ్యమంత్రిగారు ఆ పదంతుల విషయములో ఉన్న స్పష్టత తేల్చవలసిన అవసరం ఉంది కాబట్టి వారు స్వయముగా He must invite judicial enquiry into all these things. Then only the cloud, would disappear.

Sri Ch Parasurama Naidu —Point of order, Sir, My friend Mr. Jaipal Reddy in his exubarant speech, trying to find allegations on the Bazar Varthalu and Suspicion.

Is it proper in this debate to make charges and allegations on the basis of Bazar Varthalu and Suspicion? Unless the Hon'ble Member is Satisfied personally as to what he is alleging or stating is correct, he should not make such a speech.

మిస్టర్ స్పీకర్ :-బజారు వార్తలు అయితే వాటివిలువ వాటికే ఉంటుంది. There is no point in your point of order. You please continue your speech.

Sri P. Govardhana Reddy :—Mr. Jaipal Reddy is unnecessarily levelling allegations. The Hon'ble Member must speek properly.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :-ముఖ్యమంత్రిగారి పట్ల గౌరవంచేత పదంతలు వార్తలు అని చెపుతున్నాను. నన్ను స్వయంగా ఆరోపణలు చేయమని ఆహ్వానించినట్లయితే నాకు అభ్యంతరం లేదు. సభా సాంప్రదాయం కొరకు ఆ విధంగా మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రిగారి స్వంత కార్యాలయంలో ముగ్గురు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్సు, ఇదివరకు ఆ సాంప్రదాయం లేదు. ఎందుకు అవసరం అయినదని అడుగుతున్నాను. పరిపాలనకు వచ్చినప్పుడు ఈ సెక్రటరీస్, ఎమ్. డి.లు, కలెక్టర్లు, వీరికి ప్రిక్వెంట్ ట్రాన్స్‌ఫర్స్, నెల నాటికి ఈ సెక్రటరి ఉంటాడని గ్యారంటీ లేదు. గవర్నమెంట్ డెయిరిలో. టెలిఫోన్ డైరక్టరిలో వ్రాసిన పేర్లు వారు ఉంటారనే నమ్మకము లేదు. లా అండ్ ఆర్డర్ గత సంవత్సరం ఎంత లా అండ్ ఆర్డర్ ఉన్నదో అసెంబ్లీలో ఉన్న అందరికి తెలుసు. ఇది రమేజాబీ ఉదంతంతో మొదలు అయింది. సబ్జిమండి, బోధన్, నల్గొండ, ఆదోనిలో మత కల్లోలం జరిగింది. 20 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లేని మత కల్లోలం ఈ ఒక సంవత్సరంలో ఎందుకు జరిగింది. వారు స్పష్టంగా చెప్పాలి. మైనారిటి వర్గాల ప్రభుత్వం చెపుతున్నప్పుడు ఎందుకు యిది జరిగిందో చెప్పాలి.

ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు, హోమ్ మంత్రిగారు ఒప్పుకున్నారు, కమ్యూనలు ఫోర్సెస్ విషయంలో కమ్యూనల్ క్రైమ్స్ విషయంలో పార్టిపక్షాలు పరిపూర్ణ సహకారం యిచ్చాయని. మేము సంపూర్ణ సహకారం యిచ్చినప్పటికి యిటువంటి మత కల్లోలాలు జరుగుతున్నాయి. లా అండ్ ఆర్డర్ ఎందుకు మెయిన్ టెయిన్ చేయలేకపోతున్నారో ఆ ప్రదేశం గురించి మనవి చేయాలి, లా అండ్ ఆర్డర్ కింద వచ్చినప్పుడు చెపుతాను: క్రైమ్ రేటు మన రాష్ట్రంలో 1977 తో పోల్చుకున్నప్పుడు 1978 లో 20 పర్సంట్ పెరిగింది.

I will give you the specific statistics. Murders in Andhra Pradesh has increased by 9.3%. Similarly, Decoits by 42%; Robberies by 22.5%: House breakings by 6%; Ordinary thefts by 15%; Roiting by 60%; Hurt cases by 29.7%: Cheating cases by 11%; Kidnapping cases by 66%. These are all the statistics of increase in the Crime rate. This is the achievement we got in the last one year. Regarding Rapes-Sir, I will leave the matter to my young and brilliant friend Mr. Venkaiah Naidu and he will speak on that.

Mr Speaker:—Has he specialised in rapes.

Sri S. Jaipal Reddy:—He is a lawyer. Therefore, he has specialised on criminal side including rapes. మైనారిటీలకు జరిగిన అన్యాయం, హరిజనుల గురించి చెప్పవలసిన అవసరం లేదు. గౌరవ సభ్యుడు మసాల ఈరన్నగారికి జరిగిన అన్యాయం, జరిగిన అన్యాయానికి బాగారెడ్డిగారు రాజీనామా చేశారు. బాగారెడ్డిగారు చాల పెద్దమనిషి. I respect that gentleman, ఈ మంత్రివర్గంలో కొద్ది మంది పెద్ద మనుష్యులలో వారు ఒకరు. కాని ఈ విషయంలో పోరపాటు చేశారు, వారు రాజీనామా యిచ్చినారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రాజీనామాలు చూస్తూనే ఉన్నాము. We have been observing the resignations in the State of Andhra Pradesh. రాజీనామా వల్లనే ఈ సమస్య పరిష్కారం కాదు. కాని ఈ బస్‌లో జరిగిన యిన్సిడెంట్ నేను ఆరోపిస్తున్నాను. This incident in the Bus was a frame up one against Mr. Errannaa. You may ask as to how I know about it. Here is the Transport Minister. He is very innocent man. He went on reading the note given to him. ఆ నోట్‌లో ఏమి వున్నది? మసాల యిూన్న తగాదాకోరు జగడమాడే మనిషి. మన పోలీసు డిపార్ట్‌మెంట్ క్రిమినల్స్ విషయంలో ఏమి చేయలేదు It is very good on M.L.A's. మొత్తం ప్రవాళారు. ఈ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వ యంత్రాంగానికి ఆ ఎమ్.ఎల్.ఏ. వారినులవల్ల ఎంత ప్రేమ, ఎంత అభిమానం, ఎంత గౌరవం ఉన్నదో ఈ ఉదంతంవల్ల తెలుస్తుందని మనవి చేస్తున్నాను. మన అసెంబ్లీ సమావేశంలో ఈ సమావేశంలోనే కాదు, ఈ సంవత్సరం సమావేశంలో వచ్చిన ప్రదర్శనల పరంపరలు. Demonstations of Polytechnic students I.T.I. students, Engineering College students, Work-charged employees, municipal workers, Hut-dwellers, etc.There was even the demonstrations

of University students. They came all the way to the Assembly. There was also demonstration of Social Welfare Hostle students. పాలిటెక్నిక్ స్టూడెంట్స్ స్ట్రైయిక్, ఐ.టి.ఐ. వారి డిమాండ్స్, ఆయుర్వేదిక్ కాలేజి స్టూడెంట్స్ డిమాండ్స్. ఇంజనీరింగ్ కాలేజి వారి డిమాండ్స్, వర్క్-చార్జ్డ్ ఎంప్లాయిస్ స్ట్రైక్. 12 రోజులు అవుతున్నది. వేల మంది అసెంబ్లి ముందుకు వచ్చి డిమాన్స్ట్రేషన్. మునిసిపల్ వర్కర్స్ డిమాన్స్ట్రేషన్. There was a big demonstration of social welfare hostle students. కలకత్తాలో బ్లాక్‌హోల్ అని అన్నారు. అంతకంటె చెడ్డ బ్లాక్‌హోల్ మన సోషల్ వెల్‌ఫేర్ హిస్టరీలో మన ఎస్ జి.ఓ లు ఉన్నారు. వారు స్ట్రైయిక్‌కు వచ్చారు. ఇవి మన ప్రభుత్వం యొక్క విజయాలు, ఘనతలు అని మనవి చేస్తున్నాను.

Sri P. Govardhana Reddy:—Why this is happening? Because there is no Government in the Centre.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—కేంద్రంలో ఇందిరాగాంధి ప్రభుత్వంలో ఉంటే ఇక్కడ ఇంతవరకు ఈప్రభుత్వం ఉండేది కాదు, ఆ ప్రమాదంతో పోల్చుకున్నప్పుడు judging by that standard, there is no Government in Centre.

1-30 a.m. అదే గనుక మీ ప్రమాణం అయినప్పుడు, నిజంగా ఢిల్లీలో ప్రభుత్వం లేదు అధ్యక్షా, ఎక్కడ చెప్పినా, యూ బలహీన వర్గాలు అనే ఊతపదం లేనిదే వారు ఏమీ చెప్పలేరు. హరిజనులు, గిరిజనులు, వెనుకబడినవారు, ఆర్థికంగా వెనుకబడిన వారు, మైనారిటీ వర్గాలు, స్త్రీలు—యూ విధంగా ఇదొక శ్లోకం వలె వీరు వల్లిస్తూ ఉంటారు వీరికి ఏమి చేశారు అని నేను అడుగుతున్నాను. ఈ సంవత్సరంలో—ముఖ్యమంత్రి గారు ప్రకటించారు – అవసరమైతే, ఇరిగేషన్ పవర్ ప్రాజెక్టులపై కేటాయింపులు తగ్గించి అయినాసరే, వీళ్ళకు నేను పెంచుతాను–అన్నారు. పెంచారా ?

మీ లాండ్ ఎసైన్‌మెంటు ఎంతవరకు వచ్చింది? మీరు చెప్పారు–రెండు లక్షల ఎకరాలపై చిల్లర మిగులు భూమి వచ్చింది, మేము రెండు లక్షల మందికి పంచాము అన్నారు. ఒక్కొక్క బెనిఫిషియర్‌కి ఒక్కొక్క ఎకరం చొప్పున–అని, ఈ రెండు లక్షల ఎకరాలలో ఎసెన్షీ భూమి ఎంత? అన్‌కల్టివబుల్ లాండ్ ఎంత? ఆ విషయం గమనించారా? అది కూడా తెలియజెయ్యాలి.

ఇంక, మీ కేటాయింపుల విషయానికి వచ్చేటప్పటికి— 1978-79 లో సోషల్ అండ్ కమ్యూనిటీ సర్వీసెస్ కొరకు ప్లాన్ ఔట్‌లే — 68.27 కోట్లు. '79-80 వచ్చేటప్పటికి — the figure got reduced. This is a question I pose to the Finance Minister which he was not able fo answer.

ఇంక, హరిజన వెల్‌ఫేర్, '78-79లో దీనికి ఎలాట్‌మెంట్ ఎంత ? 6.80 కోట్లు, అండర్ ప్లాన్ ఔట్ లే. అది 3.7 కోట్లకు రెడ్యూస్ చేయబడింది-'79-80 లో. అదేవిధంగా బాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించి వచ్చేప్పటికి— 78-80లో 2.52 కోట్లు వుంటే, '79-80 లో అది 2.35 కోట్లకు రెడ్యూస్

చేయబడింది. ఇది బలహీనవర్గాల పట్ల మీకు వున్న తిగుగులేని ద్వేషకు ద్రుష్టాంతమని నేను మనవిజేస్తున్నాను.

ఇంక, మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత సంవత్సరంలో ఆర్థికరంగంలో బ్రహ్మాండమైన వైఫల్యం మనకు కనబడుతుంది. '73-74 నుంచి 78-79వరకు మన యాన్యువల్ ప్లాన్ ఔట్ లే ప్రోగ్రెసివ్‌గా ఇంక్రీజ్ అవుతూ వచ్చాయి. '78-74లో మన ప్లాన్ ఔట్ లే 59 కోట్లు, అది '78-79 వచ్చేప్పటికి 477 కోట్లకు ఇంక్రీజ్ అయింది. ఈ సంవత్సరం చెరిగింది ఎంత. '78-79లో 477 కోట్లు వుంటే, అది 450 కోట్లకు రెడ్యూస్ అయింది. The Pian outlay has been reduced. The average all India growth rate is 3.5%. The growth of Andhra Prodesh is only 1.4%. This is a challenge that I have thrown at the Government. Let them contradict it The growth rate of Andhra Pradesh during 1978-79 has been reduced to 1.4%. This is the illustrative example of the stagnant economy of Andhra Pradesh. No additional land has been brought under the plough.

ఇంక, మన గంగారెడ్డి గారి డిపార్టుమెంటు చూస్తే— 7 కోట్లు ఎక్సయిజ్ ఎరియర్స్ వున్నాయి. కలెక్ట్ చేయవలసినది, ప్లానింగ్ కమిషన్ చెప్పింది— The budget deficit of Andhra Pradesh is 75 crores. It has expressed grave concern at the growing deficit of Andhra Pradesh budget.

ఇంక, ఇరిగేషన్ పొటెన్షియాలిటికి వచ్చేప్పటికి మనం 11 అండ్ ఆడ్ లాక్ హెక్టర్స్ పొటెన్షియాలిటికి క్రియేట్ చేసుకుంటే— మనం యుటిలైజ్ చేయగలిగింది— 6 లాక్ హెక్టర్స్ మాత్రమే. అదేవిధంగా Public distribution system has been thrown out of gear. సిమెంటు షార్టేజ్ బజారులో వుంది. కాని, ఫ్యాక్టరీస్‌లో మాత్రం సిమెంటు వుంది, ఎందుకు యీ షార్టేజ్ వచ్చిందంటే— ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది యీ డిస్ట్రిబ్యూషన్ మొత్తం యస్.టి.సి కి ఇవ్వాలని, I am not opposed to take over of distribution by the S.T.C. కాని, యీ టేకోవర్ వేరుమీద ఏమి చేశారు? ప్రతి టన్నుకు మూడు రూపాయలు రేటు పెంచారు. మన ఆంధ్రదేశంలో సంవత్సరానికి పన్నెండు లక్షల టన్నుల సిమెంటు డిస్ట్రిబ్యూషన్ అవుతున్నది. That means S.T.C. will get a commission of Rs. 36 lakhs every year. Why this commission . Why should the people suffer for take over of cement distribution by S.T.C.

ఈ యస్.టి.సి చైర్మన్, రామయ్య చౌదరి, Is he a financial wizard? Is a great interesting find of this Government. He is very interesting and revealing discovery. Nobody knew him earlier. రామయ్య చౌదరి గారి నియామకం గురించి ముఖ్యమంత్రిగారు వెలువిచ్చాలి.

ఇంక, అర్బన్‌సీలింగు గురించి, ఈ అర్బన్ సీలింగులోని లీగల్ డిఫికల్టీస్ గాక-ఎన్నివందల, వేల ఎకరాలు అమ్ముడుపోయినవి ? దీని వెనక జరిగిన కార్యక్రమమేమిటి ? ఎన్ని ఎకరాలకు పర్మిషన్ ఇచ్చారు ? ప్రభుత్వం ఆ విషయము

చెప్పాలి, అయితే, పరిస్థితి ఇంత గంభీరంగా వున్నప్పటికి—There are some silver linings in this dark cloud. What are the silver linings ? ఈ సంవత్సరంలో మనకు స్టీల్ ప్లాంట్ విశాఖపట్నంలో ధృవపరచబడినది. ఈ సంవత్సరం రామగుండంలో సూపర్ థర్మల్ స్టేషన్ వచ్చింది. ఈ సంవత్సరంలో జీవీనగర్—నడికూడి రైల్వేలైను వచ్చింది. The only achievements of the Government of Andhra Pradesh are the gifts of Central Janata Government.

అధ్యక్షా, ఇంక అవినీతికి, ఈ సంవత్సరంలో రెండు విషయాలు బ్రహ్మాండంగా వెలిగినవి, ఒకటి క్రైమ్, రెండు - కరప్షను. నేను ఈ కరప్షను గురించి వేగ్‌గా చెప్పడం కంటే - ఎవరిపైనా నేను నిందారోపణ చేయకుండా ఒక విషయం మనవిజేస్తాను. ములుగు తాలూకాలో గొల్లపల్లి విలేజ్-సర్వే నెం. 70. This land belongs to one Nawab Afzalali Khan అతనిది పట్టా, కాని. ఇది రాష్ట్రప్రభుత్వం ఆధీనములో ఉన్నది. ఇది వంద ఎకరాల పట్టా, వంద సంవత్సరాల నుంచి ప్రభుత్వం దీనపైన ఫారుస్టు పెంచింది. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. ఆనాడు వుండిన ఫారెస్టు మినిస్టర్ గారు ఇబ్రహీం అలి అన్సారిగారు ఈ నవాబ్ అఫ్జలాలి ఖాను వారికి పట్టా నామినల్‌గా ట్రాన్స్‌ఫర్ చేస్తూ, చెట్లు కొట్టడానికి కూడా అధికారం ఆ నాడు ఆ మంత్రిగారు ఇచ్చారు. ఇచ్చినప్పుడు, మా పార్టీ నాయకులు అయ్యన్నపాత్రుడిగారు, శ్రీరాములుగారు, మిగతావారంతా కూడా యీ సమస్య లేవనెత్తినప్పుడు, ఆ నాడు మన ముఖ్యమంత్రి మినిస్టర్ ఇచ్చిన ఆర్డర్ను నేను కాన్సిల్ చేస్తున్నాను, అన్నారు ఇది ఫారెస్టు లాండ్, ఫారెస్టు వెల్తు. ఆ లాండ్‌పై దాదాపు 50 లక్షలపైన విలువ గలిగిన ఫారెస్టు వెల్తువున్నది. అందుచేత I am cancelling the order of the Minister అన్నారు. నాకు విశ్వసనీయమైన వర్గాల ద్వారా తెలుస్తున్నది ఏమిటంటే ఫారెస్టు మినిస్టరు వర్గీకృత్వం ద్వారా ఒక ఆర్డరు వెళ్లిందని ఆ నవాబు అఫ్‌జల్ అలీ ఖాను ఏ సీతారామారావుకు అమ్మినారో ఆ సీతారామారావుకు ఫారెస్టు కొట్టుకోడానికి అనుమతి—

1-4a.m.

శ్రీ నిజాం వలీ:—అది అబద్ధం. రుజువు చేయడానికి సిద్ధపడాలి.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—నాకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది అన్నాను.

శ్రీ నిజాం వలీ:—అటువంటివి అన్నీ ఇక్కడ చెప్పడానికి వీలు లేదు. వాస్తవాలు చెబితే వినడానికి సిద్ధంగా ఉన్నాం. అంతేకాని ఇష్టం వచ్చినట్లు పలికితే వినడానికి సిద్ధంగా లేము.

Sri S. Jaipal Reddy:— You don't know the language.

(interruptions)

Sri Nizamvali:—You can't understand.

(interruptions)

Sri S. Jaipal Reddy:—The whole thing must go off the record.

Mr. Speaker:— Yes.

Sri M. Venkaiah Naidu:— What isthis?

Sri S. Jaipal Reddy:—He does not know. He is an M.L.A for the first time. మొట్టమొదటిసారిగా ఎమ్.ఎల్.ఏ. గా వచ్చిన వారికి మంత్రి పదవి ఇస్తే ఇదే ఇబ్బంది. సర్పంచ్ కావలసిన వాడు—

(సభలో అనేక మంది సభ్యులు ఇరు వైపులా లేచి మాట్లాడ ప్రయత్నించగా అధ్యక్షుల వారు గంట మోగించిరి)

(శ్రీ పి. శ్రీరామమూర్తి:—ఆన్ ఎ పాయంట్ ఆఫ్ ఆర్డర్, సర్— నోకాన్ఫిడెన్సు తీర్మానానికి తమరు అనుమతి ఇచ్చారు. చర్చకు వచ్చింది. కాని రూలు 305 ప్రకారం మంత్రులపై ఎలిగేషన్సు ఏమైనా ఉంటే తమకు ముందుగా రిపోర్ట్ గా ఇచ్చి తమరు అంగీకరించిన తరువాత సభలో చెప్పాలి. పర్సనల్ వెండెట్టా మీద మంత్రి పేరు చెప్పి ఇక్కడ చెప్పడానికి ఎవరికీ అధికారం లేదు.

Mr. Speaker :—No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also the Minister concerned :

Provided that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation. Apart from that I would like to tell that unless you are prepared to substantiate your allegations you should not make any allegations. You have made a very serious allegation against the Forest Minister.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—ఎంప్లైర్ గవర్నమెంట్-మినిస్టర్ మాత్రమే కాదు.

మిస్టర్ స్పీకర్ :— ఫారెస్టు మినిస్టర్ అట్లా ఆర్డరు ఇచ్చారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది అన్నారు.

This is a serious allegation made against the Forest Minister. Unless you intimate to me that you are going to make such allegation you should not mention it according to the rules. Therefore please avoid hereafter such things.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఈ రూలు నోకాన్ఫిడెన్సు మోషనుకు వర్తించదు.

I will give you the rulings later on. Anyway I stand by my allegation. I will be happy to stand contradicted but I should be contradicted in a conclusive and clinching fashion and not through shouting of semi-civilised people.

Mr. Speaker :- Mr. Jaipalreddy I request you to have a decent debate.

Sri S. Jaipal Reddy :—I have not said that he has taken this or that. I said that Forest Minister also appears to have passed an order and the entire Government appears to be a party to it. On the contrary he chose to call the names then. I will call him names much more effectively that he can.

Mr. Speaker :- Everybody is capable of calling names and all those things. We want a decent and orderly debate. Therefore please avoid all such allegations.

Sri S. Jaipal Reddy :- The members on the other side are interested in pleasing the Chief Minister by interrupting me.

Dr. M. Chenna Reddy :- And whom does the hon. Member wants to please by speaking like this.

Sri S. Jaipal Reddy :- I want to please the people.

శ్రీ బి రామారావు (జగ్గయ్యపేట) :— point of order సర్ - గౌరవ సభ్యులు మరొక గౌరవ సభ్యుని సర్పంచ్‌గా ఉండే వారు మంత్రి అనారు అన్నారు. దానిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యంలో ఒక గౌరవ సభ్యుడు మరొక గౌరవ సభ్యుని ఆ విధంగా అనే హక్కు లేదు.

Mr. Speaker :- There is no point of order.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:-అదేవిధంగా-నేను ఎవరిపైన ఆరోపణచేయకుండా అదే ములుగు తాలూకాలో ఎల్బాక గ్రామంలో 284 ఎకరాలకు పట్టా ఉంది. ప్రవేటు ఫారెస్టు. ప్రభుత్వ ఆధీనంలో ఉంది. దానిని ఇప్పుడు అదే అప్లల్ అలీ ఖాను మూడు వేల ఎకరాలుగా మార్చి కొంత మంది ప్రవేటు పర్సన్స్‌కు, ఇంక్లూడింగ్ వన్ మిస్టర్ పటేల్, ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తెలుస్తున్నది. ఇంతవరకు ఆర్డర్లు వెళ్లలేదని తెలుస్తున్నది. They are in the process of issue. If the no confidence motion will prevent the final issue, I will be very happy. ఆబిడ్స్‌లో యూనివర్శిటీ ఈవినింగ్ లా కాలేజి ఉండే చోట 14 ఎకరాలున్నది బాబా ఖాన్ ఎస్టేట్ అని. This estate was sought. to be acquired by the Water Works Department. I am told that it has now been released by the Government for sale to a private party. The Government should clarify in the matter.

Sri Munsi Abdul Azeez :—The allegation that a particular property was about to be acquired by the Water Works Department and later that acquisition was given up is false. The acquisition proceedings sta and again it is being renotified.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—తమ అనుమతితో ఒక విషయం సభ దృష్టికి తెస్తున్నాను. నేము కొన్ని విషయాలు చెబుతున్నప్పుడు వారికి వినే ఓపిక లేకపోతే వారు చెప్పేది వినడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు. నిజమో అబద్ధమో వారు కాంట్రడిక్ట్ చేయవచ్చును. మధ్య మరొక సభ్యుడు లేచి కాంట్రాడిక్ట్ చేయడానికి అవకాశం ఇస్తే ఎట్లా ?

Mr. Speaker :—I have not given consent to raise anything there. Please resume your seat.

(శ్రీ ఎస్. నరసింహారెడ్డి :— ఆయన ఎవరు జవాబు చెప్పడానికి ? మంత్రా ?

(శ్రీ పి. చిన్న (విజయవాడవెస్టు) :—వారు చెప్పేది వారుకూడా ఆచరిస్తే మంచిది.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—వారు స్పష్టీకరణ చేశారు. వారికి ఏ విధంగా తెలిసిందో తెలియదు. ఈ విషయం ముఖ్యమంత్రి స్పష్టీకరించాలని మనవిచేస్తున్నాను. నేను చేసిన ఆరోపణ తప్పు అతే మీ అందరికంటే సంతోష పడతానని మనవిచేస్తున్నాను.

హోటల్స్ విషయం. వీరప్పగారు. కౌన్సిల్‌లో ఈ చార్జి వచ్చింది. 5 లక్షలు పే చేశారని. దానిమీద యింత వరకు ప్రభుత్వం యింక్వయిరీకి ఒప్పుకొన లేదు. ఆర్థిక మంత్రిగారు ఒప్పుకొన్నారు. కాబినెట్ వెనక్కు వెళ్లింది, వారితో బాటు కాబినెట్‌కూడ వెనక్కు వెళ్ళింది దాని విషయంలో స్పష్టికరించాలి ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తలో సాలార్ జంగ్ మ్యూజియం ముందు ఒక బ్రిడ్జి కట్టాలని ప్రపోజలు వచ్చింది. 5 లక్షల ఖర్చుతో కూడన బ్రిడ్జి. రాష్ట్రపతి సంజీవరెడ్డి గారు ప్రారంభోత్సవం చేశారు. One Mr. Moosa Khadri was the lowest tenderer వారి టెండరు యాక్సెప్ట్ చేయలేదు. జాయింట్ సెక్రటరీని ఎంక్వయిరీకి పంపించారు. జాయింట్ సెక్రటరీ చెప్పారు Mr. Moosa Khadri is the lowest tenderer. Therefore, his tender must be accepted. Then the Board of Chief Engineers was appointed consisting of C. E. (R & B), C. E. (P. H.) & C. E. (Genl.) వారు యింక్వయిరీ చేసి చెప్పారు. Moosa Khadri's tender must be accepted. కాని ప్రభుత్వం ఏమి చెప్పింది. tenders must be recalled. ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వును ఆధారం చేసుకొని ఈ టెండరును రీకాల్ చేశారు. Now he has gone to the Court. కోర్టు స్టేలో ఉంది, ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేయలేదు. 6 నెలలయ్యేటప్పటికి All the tenders will become invalid because of escalation of priees. దాన్ని గురించే స్పష్టీకరించాలి, కింగ్‌కోఠిని అక్వైర్ చేసి అక్కడ హాస్పిటల్ పెట్టాలని అనుకొన్నారు. ముస్లిమ్ ఎడ్యుకేషన్ సొసైటీ దానిని అడిగింది. I do not want to go into the merits of the claim in this matter. ఇటివల ఒక కమిటీని వేశారు డా. బజాజ్ అధ్యక్షతన.

He is a close associate of Birlas. కింగ్ కోరిని బిర్లాస్ ఇన్స్టిట్యూట్ కోసము తీసుకొంటారని ఒక వార్త వచ్చింది. దాని విషయములో ముఖ్యమంత్రిగారు శలవిచ్చాలి. ఈ సంవత్సరంలో ఇంతవరకు మునిసిపాలిటీలకు ఎన్నికలు లేవు. కో-ఆపరేటివ్స్‌కి ఎన్నికలు లేవు. పంచాయతీలకు ఎన్నికలు లేవు. అంటే ఆ పార్టీకి లోకల్ బాడీస్ మీద, కోఆపరేటివ్స్ మీద, డెమక్రసీ మీద ఎంత బ్రహ్మ్మాండమైన విశ్వాసము వుందో తెలిసిపోతున్నది. వారికి విశ్వాసం లేదని తెలుసు కాని ఈనాడు వీరికి ప్రజాస్వామ్యము మీద విశ్వాసము లేదని వీరికి ఏ ప్రజలు అయితే ఓటు చేశారో, ఏ బలహీనవర్గాలు, హరిజనులు, ముస్లిములు ఓటు చేశారో వారికి కూడ తెలిసినది. ఏమ్.యల్.ఏ లు ఏమి అనుకుంటున్నారనేది కాదు. ప్రజాస్వామ్యానికి ఈ ప్రభుత్వం పట్ల విశ్వాసము పోయిందని మనవి చేస్తున్నాను. ఈనాడు జరుగుతున్న ప్రదర్శన నిదర్శనమని మనవిచేస్తున్నాను.

రైతుల సంగతి చెప్పవలసిన పని లేదు. ఈ సంవత్సరంలో The most affected segment of the year are the farmers. ఇప్పుడున్నంత దీన స్థితిలో ఎప్పుడూ లేదు. ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసమును పోగొట్టుకున్నది కాబట్టి ఏ బలహీనవర్గాల విశ్వాసముతో ప్రభుత్వానికి వచ్చారో వారి విశ్వాసమును పోగొట్టుకున్నారు కాబట్టి వీరు ప్రభుత్వములో వుండడానికి వీలులేదు. This Government must go with lock stock and barrel. With these words. I take leave.

(శ్రీ నిహెచ్. శ్యామలరావు(చీపురుపల్లి):—అధ్యక్షా, మొన్న గౌరవ సభ్యుడు రైపాల్ రెడ్డిగారు లేచి అవిశ్వాస తీర్మానమును ప్రవేశపెడుతున్నామని చెప్పినవుడు నేను అనుకున్నాను ఇది ఏదో ప్రతిపక్షాలవారు ఒక కొత్త సాంప్రదాయాన్ని నెలకొల్పుతున్నారేమో, పత్రికలలో చూసిన వార్తలనుబట్టి వారు వారి ప్రతిపక్షాల మీద విశ్వాస తీర్మానము అని ప్రకటించారు. అది ఈ శాసనసభ ద్వారా అవిశ్వాస తీర్మాన రూపములో ప్రకటించడానికి అనుమతిని కోరుతున్నారు, తద్వారా సత్సంప్రదాయాన్ని నెలకొల్పుతున్నారేమో అనుకున్నాను. తీరా చూస్తే అవిశ్వాస తీర్మానమనేది చెన్నారెడ్డిగారి నాయకత్వం మీద అని తెలిసిన తరువాత వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దీనిని ఎందుకు అభినందిస్తున్నానని అడగవచ్చు. ఈ అవిశ్వాస తీర్మానము మీద 8 గంటలపాటు మనము చర్చించబోతున్నాము. చర్చించినా ఒరిగేది ఏమీ వుండదు, అవిశ్వాస అనే దానిలోని ఆ పోయి విశ్వాస తీర్మానముగా మారిపోతుంది. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాకు చక్కటి అవకాశమును యిచ్చారు. ఈ ఏడాది కాలములో ఏమి చేశాము. ఏమి సాధించాము. ఆ ఘన విషయాలను మాకు మేము చెప్పుకుంటే ఆత్మస్తుతి అవుతుంది. ప్రతిపక్షాలవారు చేసిన విమర్శలకు సమాధానము యివ్వడంద్వారా ఘన విజయాలను మరొకసారి ప్రజలకు చెప్పుకొనడానికి సదవకాశాన్ని ప్రతిపక్షాల వారు కల్పించినందుకు వారిని అభినందిస్తున్నాను. ("చప్పట్లు") ప్రజాస్వామ్య భారతదేశములో అవిశ్వాస తీర్మానాలు అనేవి కొత్త ఏమీ కాదు. అది ప్రతిపక్షాల హక్కు. ఆ హక్కును ఎవ్వరూ కాదనే పరిస్థితి లేదు. ఆ రోజున మన

భారతదేశానికి ఫుట్బాల్‌లుగా సోపలిజానికి చాంపియన్‌గా, అలీన విధానానికి మూల పురుషుడిగా, కల్లోలిత ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన శాంతి దూతగా విశ్వవిఖ్యాతి కీర్తినార్జించిన నెహ్రూ ప్రభుత్వము మీద అవిశ్వాస తీర్మానమును ఆ రోజున ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాలకు వున్న హక్కును నినియోగించుకొన డానికి ఎవరికి అభ్యంతరం లేదు కాని 30 సంవత్సరాల తరువాత కూడా పరిణితి చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థలో అవిశ్వాస తీర్మానమును ప్రవేటించడములో ప్రతి పక్షాలు యింకా క్రింది స్థాయిలో వున్నవని చెప్పడానికి చాల విచారిస్తున్నాను.

అవిశ్వాసాన్ని ప్రకటించే హక్కు ప్రతిపక్షం వారికి సంక్రమించింది. దానిని 11-00 a.m.
వారు వ్యవేమన మార్గంలో ఉపయోగించుకొంచే ఎవరికి అభ్యంతరం లేదు. దేశంలో విపరీతమైన పరిస్థితులు ఏర్పడినప్పుడో, లేక ఈ ప్రభుత్వము దేశంలో వున్న ప్రజల తాలూకు హక్కులను హరించినప్పుడో, అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలి నవ్వుడో అవిశ్వాసాన్ని ప్రవేటించవచ్చు. కాని ఆటువంటివి ఏవీ లేని పరిస్థితుల్లో ఇది ఎందుకు తెచ్చినట్లు? ఈ రోజు వారు మొత్తంగా చేసే ఎలిగేషన్స్ "అతివిశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది" అని చెప్పటం తప్ప సైనిఫిక్ ఎలిగేషన్ ఒక్కటీలేదు, ఇలాంటి పరిస్థితిలో అవిశ్వాసాన్ని ప్రవేటించటం 8 గంటల కాలాన్ని ప్రజాధనాన్ని వృథా చేయడం తప్ప మరొకదానికి కాదని మనవి చేస్తున్నాను. నిరుద్యోగ సమస్య గురించి, దేశంలోని లా అండ్ ఆర్డరు పరిస్థితి గురించి, మత కల్లోలాల గురించి ప్రతి పక్ష సభ్యులు సవివరంగా మనవి చేశారు. అధ్యక్షా, ఒక విషయం అడుగుతాను ఈ రోజు మతకల్లోలాలు ఒక్క మన రాష్ట్రంలోనే వున్నాయా? శాంతిభద్రతలు ఒక్క మన రాష్ట్రంలోనే నశించిపోయాయా అని అడుగుతున్నారు. ఏడవ ఫైనాన్స్ కమీషన్ మన రాష్ట్రంలో క్రైమ్స్ చాలా తక్కువగావున్నాయి. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే లా అండ్ ఆర్డర్ ఆంధ్రప్రదేశ్‌లో సవ్యంగా వున్నది అని చెప్పిన సత్యము గౌరవ సభ్యులకు తెలుసు. ఈ రాష్ట్రంలో క్రైమ్స్ పెరిగాయని, డెకాయిట్స్ పెరిగాయని, చేస్ పెరిగాయని చెప్పారు. అధ్యక్షా, నేనొక విషయం మనవి చేస్తాను భారతదేశానికి రాజధానిగా పరిగణింపబడుతున్న ఢిల్లీ నగరంలో చోప్రా బిడ్డలకు, పాలు గాచే 16 సంవత్సరాల పసివారికి మానభంగం, ప్రాణ భంగం కల్గికే ఢిల్లీ ప్రభుత్వం రక్షణ కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి ఆక్కడ పెట్టుకొని ఇక్కడ లా అండ్ ఆర్డరు లేదని చెప్పటం సిగ్గు చేటు, అది యావత్ జాతికి అవమానకరమైన విషయమని ప్రతిపక్ష సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు వీరన్నగారి విషయం మాట్లాడుతూ హరిజనులకు అన్యా యాలూ, ఆక్రమాలూ జరుగుతున్నయని అంటున్నారు. వీరన్నగారిపై మాకంచే వారికి ఎక్కువ సానుభూతి వుందని చెప్పటం పొరబాటు. ఇది రాజకీయమైన ధోరణిలో చేసున్న విమర్శ, సృష్టించిన ఉద్యమం తప్ప అందులో యదార్థం లేదని మందరకూ తెలుసు. వాని గురించి హౌస్ కమిటీ వేయటం జరిగింది పొరబాటు జరిగితే హౌస్ కమిటీ విచారణ జరిగి తరువాత చర్యతీసుకోవటంజరుగుతుంది. ఈ రోజు ఈ ప్రభుత్వానికి హరిజనులపట్ల ఎంత విశ్వాసం వున్నదో చేసిన చట్టాలవల్ల, కేటాయించిన ఎమౌంట్ వల్ల నిరూపణ అవుతున్నది. ఆ విధంగా రెండుపార్లు

ఈ ప్రభుత్వం నిరూపించుకొన్నది, భారతదేశంలో ప్రథమంగా పంచాయితీరాజ్ చట్టంలో విప్లవకరమైన మార్పులు తీసుకువచ్చి 14 పర్సంట్ సర్పంచ్, 14 పర్సంట్ సమితి అధ్యక్షుల, ఒక జిల్లా పరిషత్తు అధ్యక్షులు 8 పర్సంట్ మునిసిపల్ అధ్యక్షుల పదవులు హరిజనులకు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది, పరిపాలనా వ్యవస్థలో ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరగటం తప్పనిసరి; అయితే గోరంతలను కొండంతలుగా చేసి రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవటం దానిని ప్రజలు విశ్వసించరు, దానిని వారు పట్టించుకోరు అని మనవిచేస్తున్నాను. ఏమైనా ప్రతిపక్షంవారు ఈ ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించారు. ఈ సందర్భంలో ఒక కథ గుర్తుకు వస్తున్నది ఒక వ్యక్తి లైటు వెలుగులో ఒక ఉంగరాన్ని వెతుకుతున్నాడు. పదిమంది చుట్టూచేరి ఏం వెతుకుతున్నావని అడిగారు. ఉంగరం పోయింది వెతుకుతున్నాను అని ఆ వ్యక్తి చెప్పగా చుట్టూచేరిన పది మంది కూడా వెతకటం ప్రారంభించారు. ఉంగరం దొరకలేదు. చివరకు ఒకాయనకు విసుగొచ్చి అసలు నీ ఉంగరం ఎక్కడ పోయింది అని అడిగాడు. ఆ వ్యక్తి అక్కడెక్కడో చీకట్లో పడిపోయింది అని సమాధానమిచ్చాడు. అక్కడ చీకట్లో పోతే ఇక్కడ వెలుతురు వుంది కనుక ఇక్కడ వెతుకుతున్నాను అని సమాధానం చెప్పాడు ఆతని వెర్రిని చూసి నవ్వుకుంటూ చేరిన వాళ్ళంతా వెళ్ళిపోయారు. అట్లావుంది ప్రతిపక్షాల వారి స్థితి ఈనాడు. ప్రజలవద్దకు వెళ్ళి, ఓటర్ల దగ్గర చావుదెబ్బ తిని ఈ వెలుగులోనికి వచ్చి ఇక్కడ ఈ అసెంబ్లీ వెలుగులో అవిశ్వాసం ప్రకటిస్తున్నారు. ఈ సంవత్సరంలోనే మూడు బై ఎలక్షన్స్‌లో ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చి ఈ ప్రభుత్వం పట్ల తమ విశ్వాసం ప్రకటించిన తరువాత కూడా ఇప్పుడు వీరు అవిశ్వాసాన్ని ప్రకటించటం.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమయత్‌నగర్):—లక్షమంది ఓటర్లకు ఓట్లు లేవని చెప్పటంవల్ల గెలిచారు.

శ్రీ సి. హెచ్. శ్యామలరావు:—ఈ అవిశ్వాస తీర్మానంవల్ల వారియొక్క ఆంతర్యం చెప్పకయే ఆర్థమవుతోంది. మాపట్ల వారికి విశ్వాసమే వుంటే వారు ఇటువైపు వచ్చివుండేవారు. విశ్వాసం వున్నవారు ఇటువైపు వచ్చేశారు, యింకా రాబోతున్నారు. వారికి మా ప్రజల విశ్వాసం వున్నా, ప్రజలకు విశ్వాసం వున్నా ఈ వైపే వుండేవారు. ప్రజల విశ్వాసంతో ఇక్కడకు వచ్చి అధికారం స్వీకరించిన ఈ ప్రభుత్వంపై వీరు అవిశ్వాసాన్ని ప్రకటించటం పనిలేని మంగలి పిల్లి తలగొరగటం.....

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—ఆ పని ఢిల్లీలో మీవారు చేస్తున్నారు.

శ్రీ సి. హెచ్. శ్యామలరావు:—అసలు ఎందుకు మామీద ఈ అవిశ్వాసం? పార్టీ దృష్టిలో కాకుండా పరిపాలనా దృష్టిలో చూడండి. వర్గ దృష్టితో కాకుండా వాస్తవిక దృక్పథంతో చూడండి. ఈ సంవత్సరంలో ఈ ప్రభుత్వం సాధించిన ఘన విజయాలు ఇంతకు ముందు వున్న ఏ ప్రభుత్వాలు సాధించాయో చెప్పగలరా అని అడుగుతున్నాను. అయితే ఒక్కసారిగా దేశంలో వున్న అన్ని

గ్రామాలకూ బస్సులు వేయాలంటే, దేశంలో వున్న అన్ని సమస్యలను ఒక్కసారి తీర్చాలంటే చేతిలో మంత్రదండం వుంటేనే చేయగలరు. మనకు వున్న వనరులను, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాస్తవంగా ఆలోచిస్తే ఒక్కసారిగా సాధించటం సాధ్యం కాదు. ఈ సంవత్సర కాలంలో చెన్నారెడ్డి గారి నాయకత్వం క్రింద వున్న ప్రభుత్వం సాధించిన ఘనవిజయాలు ఇంతకుముందు ఏ ప్రభుత్వమూ సాధించలేదని చెప్పగలను ఇకముందు కూడా ఏ ప్రభుత్వమూ సాధించలేదనేది కూడా నిర్వివాదాంశము బలహీన వర్గాల వారి ఓట్లతో ఇక్కడకు వచ్చి, వారి సంక్షేమం కోసం కట్టుబడిఉన్నామని చెప్పే మీరు ఏమి సాధించారు అని అడుగుతున్నాను. కనులుండి చూడలేని వారికి చెప్పుకుండి వినలేనివారికి ఏమిచేసినా, ఏమి చెప్పినా తెలుసుకోలేరు. హరిజన గిరిజనులకు, వెనుకబడిన వారికి, ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన అనే పదానికి చెన్నారెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ప్రాధాన్యతనిచ్చి పని చేస్తున్నదని అందరూ దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు ఆంధ్ర దేశంలో చిరకాలంగా, దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా వున్న అంతరాష్ట్ర నదీజలాల వివాద సమస్యను ఈ ప్రభుత్వం పరిష్కరించటం చరిత్రలో సువర్ణాక్షరాలలో లిఖించబడదా అని అడుగుతున్నాను. వుంటుందో వుండదో అనుకొంటున్న ఉక్కుఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వంతో గట్టిగా పట్టుబట్టి సంప్రదించి వచ్చి తీరుతుంది అని చెప్పిన ఘనత ఈ చెన్నారెడ్డిగారి ప్రభుత్వానికి దక్కుతుందా లేదా అని అడుగుతున్నాను. ఇంతకు ముందు వున్న ప్రభుత్వాలు రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని ఒకపక్కన చెప్పుతూ మరోపక్కన శిస్తు, కమ్యూటియల్ టాక్సు, లెవీ అంటూ రైతు నడుం విరగగొట్టి రైతును చావుదెబ్బ కొడితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం సమావేశంలోనే శిస్తును తీసివేయటానికి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొన్న ఘనత ఈ ప్రభుత్వానిదా దక్కుతుందా లేదా అని అడుగుతున్నాను కేవలం ఉపన్యాసాలు చెప్పటం గాదు ఆదర్శాలు వల్లించటంకాదు. రైతుల పట్ల చేసిన ఈ నిర్ణయాలు చరిత్రాత్మకమైనవి, వాటిని ఎవరూ కాదటానికి వీలు లేదు. ఈనాడు ఆర్థిక, సాంఘిక, విద్యావైద్య వైజ్ఞానిక సాంస్కృతిక సారస్వతకళా క్రీడా రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందనేది నిర్వివాదాంశమైన విషయమని మనవి చేస్తున్నాను. ఇన్ని ఘన కార్యాలు సాధించినందుకా ఆ విశ్వాసం? ప్రజలందరూ మా వెనుక తండోప తండాలుగా వచ్చి వారి స్వాగతాన్ని, వారి విశ్వాసాన్ని ప్రకటిస్తున్నందుకా మామీద అవిశ్వాసం? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మంత్రులను విమర్శించారు మా మంత్రులను మేమే విమర్శిస్తున్నాము. ఎక్కువగా ప్రతి పక్షం వారి పనులే చేస్తున్నారు. మా పనులను చేయటంలేదు, ప్రతి పక్షాలవారికే అవకాశాలు ఇస్తున్నారు, వారి పనులే చేస్తున్నారు అని మేమే మా మంత్రులను విమర్శిస్తున్నాము వారు ఎన్నిపనులు చేయలేదని అడుగుతున్నాను సర్పంచ్‌లుగా, సమితి అధ్యక్షులుగా .....

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ:—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇక్కడ బేస్‌లెస్‌గా ఏదీ చెప్పరూడదని మీరు రూలింగ్ ఇచ్చారు. ముఖ్యమంత్రి

గారు ప్రతిపక్షాల వాని పనులే చేస్తున్నారని సభ్యులు చెప్పారు ఏ పనులు చేశారు, ఎన్ని పనులు చేశారు, ఎవరికి చేశారు అనేది ఇక్కడ చెప్పకపోతే వాటికి నిలువదు వాని ఇక్కడ వివరించాలి.

మిస్టర్ స్పీకర్ :— దీంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు.

శ్రీ యం వి. ఎస్. సుబ్బరాజు — అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వము వున్నప్పటికీ ప్రజలు ప్రభుత్వం గాని పార్టీల ప్రభుత్వం అని చెప్పడం అవివేకంగా కనిపిస్తుంది.

11.10 a.m.

(ఇంటరప్షన్)

శ్రీమతి మల్లు స్వరాజ్యం :— వారు మంది బలాన్ని ప్రయోగించి చర్చ జరగనివ్వడం లేదు.

మిస్టరు స్పీకరు :— అందుకే మీ సహకారం కోరుతున్నాను.

శ్రీ సీహెచ్. శ్యామలరావు :— ఈ ప్రతిపక్షాలకు సంబంధించి భారత దేశములోనే ఒక కొత్త సాంప్రదాయాన్ని సృష్టించిన ఘనత యీ ప్రభుత్వానికి దక్కింది. మన రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులకు కేబినెట్ హోదా యిచ్చి ప్రతిపక్షములోవారికి డిప్యూటీ స్పీకరు పదవి యిచ్చి ప్రతిపక్షములో వున్నవారికి ప్లానింగ్ కమిటీ చైర్మన్ పదవి, పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో చైర్మన్ పదవి యిచ్చి ప్రతిపక్షాలను గౌరవించినటువంటి ఘనత యీ ప్రభుత్వానికి దక్కింది

(ఇంటరప్షన్స్)

ప్రజల మీద మాకు నమ్మకం వుంది. ప్రజా స్వామ్యం మీద నమ్మకం వుంది. ప్రతిపక్షాల మీద నమ్మకం వుంది అయితే ప్రజ చేత ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యులను శ్రీమతి ఇందిరాగాంధీ గారి నాయకత్వాన్ని గద్దె దించినటువంటి దౌర్జన్యకరమైనటువంటి స్థితి యీ దేశంలో వుంది.

(ఇంటరప్షన్స్)

ప్రతిపక్షాలవారిని గౌరవిస్తున్నాం ప్రజలపట్ల అందరికి విశ్వాసం వుంది

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్ ఎన్. ఎన్ రెడ్డి (విశాఖపట్నం II) — రాజీపడాలి

శ్రీ ఎన్. అమ నాథరెడ్డి :— ఉన్నది చెబుతున్నారు.

(Interruptions) (Bell)

Mr. Speaker :— Please have patience. I request the Hon'ble Minister also not to get into emotions.

శ్రీ సీహెచ్. శ్యామ రావు — ఏ విధంగా చూచినా మా ఇందిరా గాంధీ గారి పార్టీ చెన్నారెడ్డిగారి నాయకత్వములో వున్న ప్రభుత్వం అన్ని విషయాలలో

అటు అభివృద్ధి కార్యక్రమాలు యిటు సాంప్రదాయాలు నెక్ ఎనిమిలో ఒక ఉన్నతమైనటువంటి స్థాయిని ఏర్పరచిన ఈ అశ్వాస తీర్మానం ఎందుకు తెచ్చారో నాకు అర్థం కావడంలేదు గౌరవనీయ ప్రతిపక్షాల నిష్ణాతులు మాకు ఎంతో సూచనలు ఉండి. వారిలో చాలామంది అనుభవజ్ఞులు వున్నారు పెద్దలు వున్నారు. ఇంకనే పతి చానికి విమర్శ కారికు బిరుదు ఇవ్వాలనేది లేకుండా మేము చేస్తున్న బృహత్తర కృషికి మీ అనుభవాన్ని జోడించండి మీ అమూల్యమైన సలహాలు యిచ్చి మా కార్యక్రమంలో తోడ్పడండి. మా అమూల్యమైన హస్తముతో మీ హస్తం కలపండి మీరు మేమూ చేయి చేయి కలిపి విజ్ఞానుల కోరకు విద్యార్థుల కోరకు శ్రమజీవుల కోరకు సుభావముతో సాహ్యవాదముతో శాంతిమార్గాన విప్లవాలను ఎదిరిద్దాం విధ్వంసకులను అరికడుదాము, అసమానతలను రూపుమాపే సమాజ త్వమును తొలగిద్దాం, అదే సమానత్వం సాధిద్దాం, రండి మాతో సహకరించండి అని మిమ్ములను హృదయపూర్వకంగా కోరుతూ మీ అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. వెంకయ్య నాయుడు —అధ్యక్షా, శాసనసభలో ఎవరైనా సభ్యులు గాని మంత్రి గాని బ్యాడ్జి పెట్టుకొని రావచ్చా?

మిస్టరు స్పీకరు —బాగా రావచ్చు, బంగారంలాగా రావచ్చు.

శ్రీ పి. ఉపేంద్రరెడ్డి —ఇదివరలో స్పీకరుగారు రూలింగు యిచ్చారు. రాకూడదు. You can enquire it Previously there was a Ruling We are not allowed to come.

Mr. Speaker:- It is a badge for having participated in some Conference, and not a Party Badge. సిద్ధప్పగారు ఏదో కాన్ఫరెన్సుకు వెడితే ఇచ్చిన బ్యాడ్జి పార్టీ బ్యాడ్జీ కాదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పారవాడ) —అధ్యక్షా, ఒంతపరుచుకొని హాస్యకథా కాక్షేపము విన్నాము.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :—శ్యామలరావుగారిది హాస్యకథ అయితే ఇప్పుడు భాస్కరరావుగారు వచ్చారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—కోఆపరేటివ్ మినిస్టరుగారు ఆ వాక్యం సహించలేకపోతే ఎట్లా? అసలు యీ రోజు నోకాన్ఫిడెన్సు మోషను మీద చర్చ. ఇప్పుడు కురుక్షేత్ర సంగ్రామములో మన కర్తవ్యం నెరవేర్చవలసిన సందర్భములో అర్జునుడికి వచ్చిన సందేహంలాంటిదే నాకు వచ్చింది.

మిస్టరు స్పీకరు —మీరు విషాదయోగములో వున్నారా?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—వారు నిరాశాయోగములో వున్నారు. అటుప్రక్కన వున్నవారు కురువృద్ధులు, స్నేహితులు, పితుల, బంధమిత్రులు, ఇప్పుడు వారు మొత్తం కట్టకట్టుకుపోండి అనే పద్ధతిలో ప్రవర్తించడం ఏంత

మంచి పని? అందుచేత కర్తవ్యపాలనకొరకు— ప్పుడైతే ధర్మానికి హాని జరుగుతుంటో, అవినీతి అక్రమం ఎప్పుడైతే పెరుగుతాయో వాటిని అరికట్టడానికి ప్రయత్నం కొద్దో గొప్పో ఎవరి శక్త్యానుసారము వారు చేయాలి. మేము చేస్తున్నది అదే. ప్రభుత్వములో వున్న కేవలం కరప్షన్ గురించి నేను ప్రస్తావించాలనుకోవడం లేదు. ప్రొద్దున నుండి సాయంత్రం వరకు అనేక సందర్భాలలో ఇటువంటి విషయాలు అన్ని చెబుతూ వచ్చాము. ఎవరో చెప్పినట్లు గొంగలితో తింటూ వెంట్రుకలు లెక్కబెడితే ఎట్లా? ఇందుగలడు అందుగలేడను సందేహం వలదు, ఎందెందు వెదికినా అందందే కలడు దానవాగ్రణి అంటే మీరు కాదు, వించే పెద్దలకు మనవి చేస్తున్నాను. ఇది ఇవాళ వున్న విషయం. అందుచేత ఈ రకమైనటువంటి పరిస్థితులగురించి నేను మాట్లాడం లేదని మనవి చేస్తున్నాను. ఈ రోజు అసలు ఇందులో వున్న ముఖ్య అంశం ఏమిటి? మాకు కష్టం కలిగినటువంటి కారణం ఏమిటి? శాసనసభ్యులకు అగౌరవము, అమర్యాద కలిగినప్పుడు ఘోరం జరిగినప్పుడు, చరిత్రలో కని వినీ ఎరుగనటువంటి దుస్సంఘటనలు జరిగినప్పుడు వాటిని వ్యతిరేకించాలనే దృష్టితో మా పార్టీ తరపున ప్రధానంగా నో కాన్ఫిడెన్స్ మోషను మీద మేము సంతకం చేయడం జరిగిందనే విషయం మళ్ళీ మనవి చేస్తున్నాను. ఎందుకంటే విషయాలు అనేవి వచ్చాయి శాసనసభలో. చర్వితచరణంగా జరిగినవి చెప్పడం నాకు యిష్టంలేదు కాని స్పష్టమైనటువంటి విషయం ఒకటి వుంది. తమకు తెలుసు. దుండగులు ఒక గదిలో ప్రవేశించి లోపల వున్న మనుష్యులను కొట్టిన వృత్తాంతం మీకు తెలుసు. శేషశయనరెడ్డిగారి అనుభవం బాగుంది. ఆయువు వుంది. బయట పడ్డాడు. శాసన సభ్యుల హాస్టల్‌లో జరిగిన విషయం. అదే రకంగా ఓంకారుగారుకూడ. అపస్మారక వుండి వంద ఏండ్లు ఆయుస్సు వుండి అతను బయటపడ్డాడు. ఏమి జరుగుతుందో తెలియదు, ఈ రకమైనటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు యింత ఘోరం, యింత దుండగం జరిగినప్పుడు వాటిని అరికట్టలేని పరిస్థితి ఏర్పడినప్పుడు శాసన సభ్యులకు సహితం రక్షణలేని పరిస్థితి ఏర్పడినప్పుడు యీ ప్రభుత్వం ఏని చేయలేదని చెప్పడానికి యిది చేయడం జరిగింది. మంచి చేయకున్నా రక్షణ చేయకున్నా చెడ్డ చేసిన ఘటనల గురించి మనవి చేస్తాను. తోటకూరి వెంకటప్పయ్య గారి విషయం. ఈరన్నగారి విషయం చూడండి. వెంకటప్పయ్యగారి విషయములో ఎడ్వకేటు జనరల్‌గారు యిక్కడికి వచ్చారు. మేము ప్రశ్నలు వేశాము. చాలా స్పష్టంగా బయట పడింది. వారి యింటిని సోదా చేయడానికి సెక్షను 15,16 క్రింద జాండెడ్ లేబరు యార్టు క్రింద వెళ్లారు. ఆ సెక్షన్సు క్రింద ఆ అధికారం లేదని ఆరోజు మేము చెప్పాము. ఆ సెక్షను కాదు యింకొక సెక్షనుగా

11 20 a.m. భావించాలి, పురస్కరించకపోవడం యిర్రెగ్యులారిటీ అని వారు చెప్పారు. ఇంతేకాదు, సబ్ ఇనస్పెక్టరు వెళ్ళినప్పుడు 103, 165 సెక్షనులు, క్రిమినల్ ప్రొసీజరు కోడు ఉహరించారు. సెక్షను 103 డిస్ట్రిక్టు మెజిస్ట్రేట్ స్వయంగా వెళ్ళినప్పుడే వర్తిస్తుందని అనిలేదు కనుక అది వర్తించదని, అది ఇన్‌ఎప్లికబుల్ అని చెప్పాము. సెక్షను 165 ప్రకారం సబ్ ఇనస్పెక్టరు స్థానికంగా ఉన్న మనిషి మాత్రమే వెళ్ళాలని, అతను వెళ్ళకుండా ఇంకొకతను పర్సనల్‌గా

ఎందుకు ఎంక్వయిరీ చేస్తున్నాడో, సర్చి చేస్తున్నాడో రీజన్స్ రికార్డు చేయాలని, లోకల్ పీపుల్ ను సాక్షులుగా తీసుకొని వెళ్లాలని, చెప్పాము ఈ రకంగా చేయలేదు కనుక ఆ సెక్షనును వయొలెట్ చేసారని మేము మనవి చేశాము. అయితే ఏ సెక్షను క్రింద మనిషిని తీసుకొని వచ్చి బంధించి దాడిచేయడానికి ప్రయత్నం చేశారో అవన్నీ పొరపాటు అని చెప్పడానికి ప్రయత్నం చేశాను. దీనికి ఎప్పీలేటు అథారిటీ ఎవరు? అడ్వకేటు జనరల్ సమర్థుడు అడ్వకేటు జనరల్ కాగానే చెప్పారు హయర్ జుడిషియల్ ఫోరమ్ ఎప్పీలేటు అథారిటీ అని ఆయన చెప్పారు శాసన సభ్యుల హక్కులకు భంగం కలిగినప్పుడు శాసనసభ పక్షం మేము చూడడం మా హక్కులకు కర్తవ్యం, ధర్మం. ఈ శాసన సభ అటు వంటి రక్షణ కల్పించలేకపోయిందని మా బాధ. దానిని గురించి ఏమీ చేయలేని నిస్సహాయపరిస్థితిలో ఇది ఉంటే బాగాలేదని విచారం. అది ఇంకొకమారు వ్యక్తం చేయడమే ఈరోజున చేస్తున్నపని. శాసన సభ్యులకు అగౌరవం కలిగినప్పుడు జుడిషియరీ అడ్డువచ్చింది. కనుక మనం ఏమీచేయలేకపోయాము అని చెప్పుకున్నాము, సరే. ఈ ఈరన్నగారి గురించి చెబుతాను. నేను మంత్రాలయం ఉదంతం గురించి చెప్పడం లేదు. ఆయనను బస్‌లో కండక్టరు కొట్టిన ఉదంతం గురించి మనవి చేస్తాను ఆయనను కండక్టరు కొడితే ఏమి జరిగింది చెప్పండి. మొన్న జవాబులో మీరు తేలింది చెప్పండి. ఏ శాసన సభ్యుడైతే దెబ్బలు తిన్నాడో అతనిని కూడా ముద్దాయిని చేసి కోర్టులో కేసు వేసాడు. ఆఖరికి ఎటువంటి గుర్తింపులో పడ్డాము. అంటే నీవు ఈరన్న మాట్లాడవయ్యా అని అడిగితే నీవు మాట్లాడడం మంచిదికాదని అధ్యక్షులవారు సలహా యిస్తే మేము అందరం కూడా మౌనం వహించి నోరు మూసుకోవలసిన పరిస్థితిలో పడ్డాము, నాకు ఏమి గుర్తు వస్తున్నదంటే....

మిస్టరు స్పీకరు:—నేను స్టేటుమెంటు ఇస్తే పరవాలేదా అని ఈరన్న అడిగితే నేను ఒక మాట చెప్పాను తమరు ఇక్కడ ఒక స్టేటుమెంటు ఇచ్చి అక్కడ ఒక స్టేటుమెంటు ఇస్తే అది మీకు క్షేమం కాదేమో ఆలోచించుకోమని చెప్పాను,

శ్రీ కాట్టం శ్రీరామమూర్తి :—ఆఖరికి మేము ఏ స్థితిలోకి వచ్చామంటే కురు సభలో ద్రౌపదికి వస్త్రాపహరణ జరుగుతూ ఉంటే పంచపాండవులు చూస్తూ ఊరుకోవలసి వచ్చింది ఆ పద్ధతిలోనే మేము ఉన్నాము. మీరు ఈ రకమైనటు వంటి నిర్ణయం చేసిన తరువాత ఏమి చేయాలి చెప్పండి. మేము అడ్డు పడడానికి అవకాశం లేదు. మీరు ధర్మాసనంలో కూర్చొని ఉన్నారు. కండక్టరు కొడితే శాసన సభ్యునికి దిక్కులేదు. ఈ ప్రభుత్వం చేసిన పని ఏమిటంటే ఆ శాసనసభ్యుని మీద కేసు పెట్టింది. అదీ చేసినటువంటి ఉపకారం. ఇది ఎక్కడి న్యాయం. ఇదేనా చేయవలసిన విధానం. కండక్టరు మీద ఏమైనా చర్య తీసుకున్నారా? శ్రీ సుందరయ్యగారు చాలావరకు తోటకూర వెంకటప్పయ్య గారి సందర్భంలో ఆ సబ్‌కలెక్టరును ట్రాన్స్‌ఫర్ చేస్తే బాగుంటుందని అన్నారు. నేను చాలా బాధ పడ్డాను అయినా పెద్దలు చేసిన నిర్ణయాన్ని నేను ఒప్పుకున్నాను. అసలు ఇటువంటిది జరుగకూడదు, జరిగితే ఇంకా పెద్దది జరగాలి లేకపోతే ఊరుకోవడం మంచిది. అసెంబ్లీ జరుగుతూ ఉండగా ఒక అధికారిని బదిలి చేయడానికి మనం

ఉపయోగించుకుందామా? నిజానికి నాకు అది నచ్చలేదు ఇక కండక్టరుమీద ఏమి చర్య తీసుకున్నారు ఇంకా విచారణలో ఉంటట, విచారణ పూర్తి కాలేదట. ఇంతవరకు కండక్టరుమీద చర్య తీసుకోలేదట. శాసనసభ్యుడిని కొట్టిన కండక్టరు మీద చర్య కూడా తీసుకోలేనటువంటి ఈ ప్రభుత్వాన్ని ఎలాగ సమర్థించమని అన్నారు? శ్రీ శ్యామలరావుగారు కీర్తనలు పాడవచ్చు, ఇంకొకరు భజన చేయ చ్చు. కాని నాకైతే ఇది సాధ్యం కాదు. ఇది బాగోలేదని చెప్పడానికి నేను ఈ రోజున లేచాను. ఈనాడు గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖా మాత్యులు రాజీనామా చేసారు. మంత్రాలయం ఉదంతం మీద ఆయన రాజీనామా చేశారు. ఆయన పెద్ద మనిషి. ఆయనతో నాకు పరకమైనటువంటి పేచీ లేదు. ఒక ప్రక్క నుంచి రాజీనామా చేసినట్లు పత్రికలలో పడుతున్నది. రెండవ ప్రక్క నుంచి 23, 24, మంది శాసనసభ్యులు ఆయన రాజీనామాను అంగీకరించకూడదని అంటున్నారు. ఒక ప్రక్క రాజినామా, రెండవ ప్రక్క అంగీకరించవద్దని అంటున్నారు. ఇది ఎవరిని నమ్మించడానికి? దేనికి దోహదం చేస్తాయి చెప్పండి. ఈనాడు మంత్రాలయంలో కొంతమంది హరిజనులు ప్రవేశించవచ్చు, ఈవేళ అడ్డు పెట్టకపోవచ్చు, ఆ రోజున ఓరన్నగారికి అన్యాయం జరిగిందా లేదా? ఈవేళ ఆపడానికి అవకాశం లేదు, ఆపడానికి దమ్ములు లేవు. కాని మొన్న జరిగిన అన్యాయ గురించి మాట్లాడాలి ఈవేళ హైదరాబాద్‌లోని గోడల మీద చూస్తే ఈరన్నకు అనుకూలంగా, ఈరన్నకు వ్యతిరేకంగా వ్రాసి ఉన్నాయి. ఏమిటి ఈ రాజకీయం? కొన్ని మాసాల క్రితం మేమంతా అసెంబ్లినుంచి బస్‌లో ప్రయాణం చేస్తున్నప్పుడు ఈ ఉదంతం గురించి నాతో చెప్పారు. అప్పుడు నేను చెప్పాను. ఏమైనా ఒక పార్టీకి సంబంధించి ఉన్నాము. ఆ పార్టీ నాయకునికి చెప్పు, ఆయన ఏకారణం చేతనైనా నీమాట వినిపించుకోకపోతే, తొందరలో ఉంటే నీ మాట ఆశ్రద్ధ చేస్తే ఇంకో నలుగురు మనుషులను తీసుకొనివెళ్ళి చెప్పు, ఇది బయట ఎందుకు పడాలి, మా అందరి దగ్గర ఎందుకు పడాలి, నీవే సరిదిద్దుకుంటే బాగుంటుందని నేను సలహా ఇచ్చాను. నేను అసెంబ్లీలో కూడా మూవ్ చేయ లేదు అసెంబ్లీలో ముగ్గురు, నలుగురు మెంబర్సు ఈ విషయం గురించి ఇచ్చిన తరువాత నేను కూడా ఇచ్చాను. ఈ శాసనసభకు ఉన్నటువంటి ప్రత్యేకత ఏమిటంటే ఇంత ఘోరం జరిగిపోయినా, ఇది జరిగిందని దేశంలో కమోషను వచ్చినా రాజ్య సభలో ఉలికిపోతున్నా, లోక్‌సభలో ఉలికిపోతున్నా మేము ఇచ్చిన మోషను కదలలేదు. మిరుంచి రాలేదు. మేము చర్చ చేయలేదు. శాసన సభ్యుడు ఏడుపు ఈ అసెంబ్లీలో ఏడిస్తే దానిమీద రియాక్షను వస్తే తరువాత జరిగింది ఏమి? ఎవరిమీద కోపం తెచ్చుకొని ఎవరిని విమర్శ చేసి ఇక్కడ ప్రసంగం చేస్తే సంతోషం చెప్పండి. అఖరికి ఆ సభ్యుడు నా ప్రాణానికి కూడా రక్షణ లేదని చెబితే దానిమీద మేము అసెంబ్లీలో మొరపెడదామని అనుకుంటే అధ్యక్షా, ఆఖరికి మీరు ఒక మాట చెప్పారు. హోం మినిస్టరుతో చెబుతాను లేకపోతే ముఖ్యమంత్రితో చెబుతాను, అంతకన్నా నేను ఏమి చేస్తాను అని అన్నారు. నేను ఇక్కడ అధ్యక్షునిగా ఉండగా మీకు భద్రత లేకపోవడం అనే ప్రశ్న లేదు. మిమ్ములను ప్రొటెక్టు చేయడానికి నేను ఇక్కడ ఉన్నాను అని మీరు ఒక మాట చెబితే ఎంత బాగుండును.

Mr. Speaker :— Empty vessels make .....

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— మాకు కొంచెం అర్థం అవుతున్నది. ఆ మాటకు కూడా నోచుకోలేకపోయాము

మిస్టరు స్పీకరు :— వృథాగా, డాంబికంగా మాటలు చెప్పినంమవల్ల ఉపయోగం ఏమి ఉంది ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— ఫరవాలేదు, ఇటువంటి పరిస్థితులలో మేము ఏమి చేయాలి. మెంబరుకు రక్షణ లేదని చెబుతున్నప్పుడు రక్షణ కల్పించవలసిన అవకాశం శాసనసభలో కూడా లేనప్పుడు నోకాన్ఫిడెన్సు మోషను అయినా పెట్టుకోవాలా, లేదా ? ఇంకేమీ మార్గం ఉంది ? ఏదారి ఉంది చెప్పండి, అందుచేత ఈ దారి పట్టామని మనవి చేస్తున్నాను. ఈనాడు పత్రిక కరస్పాన్డెంటును పోలీసు సూపరింటెండెంటు రెండు గంటలు లాకప్‌లో పెట్టి నిర్బంధించి దుర్భాషలాడితే ఆఖరికి ఏమి చేసారు. వారు గదులో కూర్చొని ఏదో ప్రయత్నాలు చేస్తున్నారనే పద్ధతులలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా, ఇది. ఇది చాల ముఖ్యమైన అంశం. ఇది 11-30 a. m. పత్రికల స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశం. ఇది ఈనాడు పత్రికలో లేక పోతే ఆక్కడ ఆరోజు ఇన్వాలు అయినటువంటి ఒక కరెస్పాండెంటుకో సంబంధించిన విషయం కాదు పత్రికలకు స్వేచ్ఛలేదు శాసనసభ్యులకు రక్షణలేదు ఈ రకమైనటువంటి పరిస్థితులు రాష్ట్రములో కలుగుతున్నప్పుడు దీనిని ఖండించవలసిన అవసరం ఉంది దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఉంది. అందుకోసము ఈపని చేస్తున్నాము అధ్యక్షా, ఇంకా సామాన్యంగా ఎదో ఎదో ప్రభుత్వం హరిజన వెల్ఫేరును గురించి చెబుతూ ఉంటారు దానిని గురించి రెండు మాటలు నేను మనవిచేయవలసి ఉంటుంది, బోటు రివెన్యూ రిపోర్ట్స్ చూస్తే వెయ్యికోట్లు హరిజన వెల్ఫేరు 34 కోట్లు రూపాయలు పెడుతున్నారు అంటే 3.5 పెర్సంటు పెడుతున్నారు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కి రు. 8 కోట్లు అంటే దాదాపు 181 పెర్సంటు పెడుతున్నారు. ఇది వారికోసం ఖర్చుపెడుతున్నటువంటి మొత్తం. నేను మళ్ళా గుర్తు చేస్తున్నాను ఇక బడ్జెటు బోటు తీసుకోండి. హోస్టల్సు గణించి తీసుకుందాము. 1977-78 సంవత్సరంలో, ఒక సంవత్సరంలో 37 212 మందిని ఒక స్పెషల్ డ్రైవు పెట్టి హోస్టల్సులో నమోదు చేయించారు. పేజి 84, బడ్జెట్ నోటులో ఉంది, దయచేసి చూడండి అందులో 37 వేల మందిని ఒక సంవత్సరం చేర్పించారు. 77-78 లో ఆ ప్రభుత్వం పైనులో. అయితే ఇప్పటికి వచ్చింది ఏమిటి ? గత సంవత్సరం 9 వేలు, ఈ సంవత్సరం 9 వేలు, దాదాపు 18 వేలు ఈ రెండు సంవత్సరాలు కల్పితే, చేర్పించడానికి అవకాశం ఉంది. నక్కకు ఎక్కడ దేవలోకము ఎక్కడ ? ఎంత దూరము ఉంది ? ఏమి మాట్లాడుతున్నాము ? ఒక మాట అంటేలే నేను జ్ఞాపకము చేస్తున్నాను. ఇంతకుమించి ఏమర్ళ అవసరంలేదు పోనీ అదేరకంగా, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ చూద్దాము. పోస్టుమెట్రిక్కు బడ్జెటు, పేజి 8 చూద్దాము. 75-76 వ సంవత్సరంలో 31,824 మంది ఉన్నారు. 1977-78 వచ్చేటప్పటికి

ఆ ప్రభుత్వంలో ఈ 81,924 అంకె 94,260 కి పెరిగింది. దాదాపు మూడు రెట్లు పెరిగింది. అయితే 1973-79 అంకె ఏమిటి? ఇవ్వ లేదు. ఈ బడ్జెట్ రిపోర్టులో మాకు ఇవ్వలేదు అంకను ఎకనమిక్ బెనిఫిట్ స్కీము గురించి నేను మనవిచేస్తాను. 1978-79 వ సంవత్సరంలో 132 లక్షల రూపాయలు ఎకనమిక్ బెనిఫిట్ స్కీము క్రింద ఇచ్చారు. 1979-80 అంటే ఈ సంవత్సరం 50 లక్షలు. ఆ 132 లక్షలు, 50 లక్షలకు తగ్గింది. అదేరకంగా డిపార్టుమెంటులో హాస్టల్సు ఉన్నాయి. 68 హాస్టల్సు ఇదివరకు ఉన్నాయి అందులో 4,848 విద్యార్థులు ఉన్నారు. ఇప్పుడు ఈ సంవత్సరం 80 మందికి మాత్రము పెంచడానికి అవకాశం ఉందని, 1978-79 లో, ఈ సంవత్సరం, 80 మందిని పెంచుతామని ప్రకటన చేశారు. ఇదా పెంచింది? పోనీ స్టూడెంటు మేనేజిడ్ హాస్టల్సు చూద్దాము అనుకుంటే ఇదివరకు 313 హాస్టల్సు ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య 188 కి పడింది. 313 నుంచి 188 కి పడింది. పేజీ 11 లో ఉంది. అది కూడా దయచేసి మూడు డి ఇంకను క్యాక్ వర్డు క్లాసెస్ హాస్టల్సు చూద్దాము అనుకుంటే, బడ్జెట్ డిమాండు 78-80 వ సంవత్సరంలో పేజి 7 లో 1977-78 వ సంవత్సరంలో హాస్టల్సు 9,400 సీట్లు ఉంటే 1978-79 లో 9 400 ఉన్నాయి. 1979-80 లో రాబోయే సంవత్సరంలో 8,700 చేశారు. ఇంకా తగ్గింది. ఇది ఏమి పెరగలేదు. ఏ వెనకబడిన తరగతుల ఏ హరిజనుల గురించి ప్రసంగిస్తున్నామో వాటికి చేసినటువంటి ఉపకారము ఈ అంకెలలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకించి గమనించాలని నేను చెబుతున్నాను. ప్రత్యేకించి పోలీసు వెల్ఫేరు మంత్రిని నేను అనే పరిస్థితి లేదు. ఆయన ఏమి చేస్తాడు? బడ్జెట్‌లో ఏమి ఇస్తే అది చేస్తాడు. అందుచేత దీనికి జవాబు ముఖ్యమంత్రిగారు ఇవ్వాలి. దీనిని ఏదైనా ఇంప్రూవ్ చేయాలి, పెంచాలి అంటే ఆయన తీసుకోవాలి. కాబట్టి నేను వారి దృష్టిలోనే ఇది పెడుతున్నాను. ఇదిగాక ఇంకనూ నిరుద్యోగభృతిని గురించి మనవి చేస్తాను. గవర్నరు స్పీచ్‌లో మాత్రము వారు చాల స్పష్టముగా చెప్పారు. క్రొత్తగా ప్రభుత్వములోనికి వచ్చిన వెంటనే, "My Government will examine and evolve a scheme to provide relief for unemployed matriculates and granduates by devising a scheme of payment of allowances or stipends for a temporary period." గవర్నరు స్పీచ్‌లో ఉంది. ఇది ఇస్తామని ఆరోజు ప్రకటన చేశారు. చేసి వెనక్కి వెళ్ళారు. పోనీ వెనక్కి వెళ్ళినా నాకు అభ్యంతరంలేదు. కాని ప్రజలను ఏరకంగా నమ్మించారో నేను చెప్పాలనే చూస్తున్నాను, పత్రికలలో వచ్చినటువంటి వార్తలు, ముఖ్యమంత్రిగారు దయతో ఇవి చూడాలని నేను కోరుతున్నాను. ఏప్రిల్ 6 న తారీఖున గత సంవత్సరం విశాఖపట్టణంనుంచి కె. వి. ఎస్. పద్మనాభరాజుగారు. నిరుద్యోగులకు ఉపాధి లభించేంతవరకు 75 రూపాయలనుంచి వంద రూపాయలవరకు నిరుద్యోగులకు భృతి కల్పించడానికి ప్రభుత్వము తీవ్రంగా యోచిస్తోందని చెప్పారు. అప్పటికి ఇంకా యోచన అనే చెప్పారు. తరువాత జి. వెంకటస్వామిగారు విశాఖపట్టణం వచ్చారు. వారు ఏప్రిల్ 16 వ తారీఖున, రాష్ట్రంలో మెట్రిక్ పాస్ అయి నిరుద్యోగులుగా ఉంటున్న 80 వేల మంది హరిజనులకు రానున్న మూడేళ్ళు ఉపాధి కల్పించాలని ఈ మూడేళ్ళలో ఉద్యోగాలు లభించేవరకు ఒక్కొక్కరికి 75 రూపాయల చొప్పున

నిరుద్యోగ భృతి ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం దాని మొదటి సమావేశములో నిర్ణయించింది అని చెప్పారు. 75 రూపాయలు ఇస్తామని చెప్పారు. ఈ రకంగా ప్రకటించిన వారిలో సి. దాస్‌గారు ఉన్నారు. వెంకటస్వామిగారు మరల ఇంకో సారి చెప్పారు. లా మినిష్టరుగారు చెప్పారు. మే 2 వ తారీఖున వారు ఒక స్టెప్ ముందుకు వెళ్ళారు. గుంటూరునుంచి పడింది. నిరుద్యోగ భృతికి ప్రధానమంత్రి వ్యతిరేకిస్తున్నారని వార్తలు పత్రికలద్వారా మాము తెలుసుకున్నామనికాని నిరుద్యోగ భృతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్య గైకొంటుందని రాష్ట్ర న్యాయశాఖామంత్రి నాదెండ్ల భాస్కర్ రావు ప్రకటించారు. ఇంకేవో, ఇంకేవో. ఈ రకంగా మొత్తం అన్నీ కూడా చదవడానికి ప్రయత్నం చేయాలి ఇవి అన్నీకూడా వారికి భృతి కల్పిస్తామని చెప్పి ప్రకటించి, ఆఖరుకి ఏమీ లేకుండా చేశారు అనేటటువంటి మాటను మాత్రమే ఈ సందర్భంలో నేను మనవిచేస్తున్నాను అయితే 10 లక్షలమంది నిరుద్యోగులు ఈ రాష్ట్రములో ఉన్నారు. ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిడ్. అందులో ఒక లక్షమంది షెడ్యూల్డ్ కాస్ట్సు ఇప్పుడు లైవు రిజిష్టర్స్‌లో ఉన్నారు అందులో 81 వేల మంది రిజిస్టర్డు మెట్రిక్కులేట్స్. బ్యాక్‌వర్డు క్లాసెస్ 63 వేల మంది ఉన్నారు. షెడ్యూల్డ్ ట్రైబ్స్ చూస్తే 13 వేలమంది ఉన్నారు. 15 వేల మందికి ట్రయినింగు ఇస్తామని చెప్పారు. ఈ 15 వేల మందిలో 12 వేలమందికి మాత్రమే ప్రస్తుతానికేమో ఇంటులో ఎడ్మిషన్ జరిగింది అని చెప్పారు. అంటే అర్థము ఏమిటి ? కొన్ని లక్షలమందే మో నిరుద్యోగులుగా ఉన్నప్పుడు 15 వేల మందికి మాత్రమే ట్రయినింగు ఇస్తున్నారు. ఆ 15 వేలమందికి అయినా మనం విచారించి చూసినట్లయితే ఒల్డు సిటీలో 8000 మంది. సెల్ఫ్ ఎంప్లాయిడ్—సెల్ఫ్ ఎంప్లాయిడ్‌కి ఎంత ప్రభుత్వం ఉందో మనకు తెలుసు. వారికి 5'00 మంది. తరువాత ఏనిమల్ ఇన్‌సిమ్యులేషన్, దాంట్లో వెయ్యిమంది, ఆర్. టి. సి లో 2,400 మొత్తం ఈ నాల్గింటిలో మాత్రం 12 వ వేల మందిని తీసుకుంటామని చెప్పారు. అంటే ఏ జిల్లాకు ఎంతమందికి ఇచ్చారో మనం చూస్తే ఏ జిల్లాకి వచ్చింది లేదని ఎవరికి కలిగిన ప్రయోజనం లేదని నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. అంతేకాదు ఇందులో మనకు ఎంప్లాయిమెంటు అండు ట్రయినింగు క్రింద ప్రస్తుతం ఉన్న సంవత్సరంలోని స్కీములు కూడా మనం చూద్దాము. ఇది బోర్డు పేజి 48 లో ఎంప్లాయిమెంటు స్కీము క్రింద గత సంవత్సరం 8 లక్షల 80 వేలు ఉంటే ఈ సంవత్సరం నిల్. కాంప్లసరీ ట్రయినింగు స్కీము క్రింద గత సంవత్సరం 57 లక్షల 62 వేలుంటే ఈ సంవత్సరం 5 లక్షలు మాత్రమే. అదుచేత ట్రయినింగు ఇచ్చి మొత్తాన్ని పూర్తిగా కట్ చేశారని అనే విషయాన్ని నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. కాబట్టి ఇందులో జరిగింది ఏమీ లేదు. దీనిని ఇంకో రకముగా చూస్తే భళ్ళ గురించి. ఇది చాల ముఖ్యమైనటు వంటి సమస్య. ఈ సమస్య విషయంలో మంత్రిగారు అనేక మార్లు ప్రకటన చేస్తూ వచ్చారు ఇందులో 11 కోట్లు ఉంది. పశుసంగోపాంగు గురించి బ్రిహ్మాండమైన ప్రకటనలు చేశారు ముఖ్యమంత్రి, ఒకసారి తి గేసి చూసినట్లయితే కొంచెం ఆశ్చర్యం కలుగుతుంది. 11 కోట్ల రూపాయలు కేటాయించాము అని చెప్పారు. ఈ 11 కోట్లు దేనికి? భళ్ళ స్థలాల గురించా? లేక వాళ్ళకు ఇచ్చే 11 40 a.m.

ఇన్ సెంటివ్స్ క్రిందా ? మొత్తం 11 కోట్లా? ఒక ప్రశ్న వేస్తే సోషల్ వెల్ ఫేర్ మంత్రి జవాబు చేప్పారు. అసలు 5 సంవత్సరాలు అంచెలవారిగా ఇవ్వవలసింది ఒక్కసారి ఇవ్వాలనుకుంటే కూడా దానికి ఎంతడబ్బు అవుతుంది అంటే ఇమీడియట్ గా అంతెలు నా దగ్గర లేవు. తరువాత చెపుతాను అని చెప్పారు. నాకు తెలినంతవరకు ఇంతవరకు ఇక్వయిర్ చేసిన భూములకు డబ్బు ఇవ్వడం ప్రారంభిస్తే 30 కోట్ల రూపాయలు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. వీరు ప్రొవైడ్ చేసింది 11 కోట్ల రూపాయలే అంటే కొత్తగా ఇళ్ళు కట్టడానికి ఇందులో ఏమి అవకాశం కల్పించారు అని అడుగుతున్నాను. అంతేకాదు ఎక్స్ప్లనేటరీ నోట్ పేజి 188 లో కేపిటల్ బొట్ లేలో స్పష్టంగా వ్రాసారు. అదర్ హౌసింగు స్కీమ్సు అన్నదాని క్రిందగత సంవత్సరం రు. 10 లక్షలు ఇస్తే ఈ సంవత్సరం జీరో. ఇప్పుడు సున్నా చుట్టారు. ఏమీ లేకపోయినప్పటికి ఇన్ని తతంగాలు చేస్తున్నారని నేను మనవి చేస్తున్నాను. ఇందులో దినితాలూకు కమిటుమెంటు చూసుకున్నప్పుడు లక్షల కొద్దీ ఇళ్లు కడుతున్నాము అన్నారు. లక్షలకొద్దీ ఇళ్లు కడుతుంటే అందులో ఎక్కడ కనపడుతున్నాయి, ఎన్ని కట్టారు. ఏరకంలో కట్టారు అనేది కూడా మాకు తెలియవలసిన అవసరం ఉంది. ఇదే కాదు ముఖ్యమంత్రి అనేక ప్రకటనలు చేశారు వారు చేసిన కొన్ని ప్రకటనలు వారి దృష్టికి తిసుకువస్తున్నాను వెయ్యి కోట్ల రూపాయలు వాటర్ బ్యాంకు ఫర్ స్టేట్ విలేజెస్ అని సిద్ధిపేటలో మాట్లాడుతూ చెప్పారు. ఇండియన్ ఎక్స్ప్రెస్ లో వచ్చింది 750 కోట్లు డ్రింకింగ్ వాటర్ కని, 250 కోట్లు పబ్లికు లెట్రిన్స్ కని. ఇక్కడ ఉంది? ఎందులో ఉంది? ఎక్కడో ఎప్పుడో తీసుకువస్తామని, పెళ్ళిలో అరుంధతి నక్షత్రం అని చెపుతూ ఉంటారు. ఎక్కడ కనవడుతుంది? కనబడిందని చెప్పాలి పుస్తి ముడికట్టాలి లేకపోతే కార్యం కాదు. దానిబట్టి వారు చెప్పారంటే మేము వప్పుకోవలసిందే తప్ప ఎక్కడ బడ్జెటులో ఉందా, పేపర్లో ఉందా. ఎసంబ్లీలో చెప్పారా? ఆరకంగానే కనపడుతున్నది. అలాగే ఎడ్ల పాటి వెంకటరావుగారు కూడా ఒక మాట చెప్పారు. వరల్డు బ్యాంక్ నుంచి ఇంకో నూరు కోట్లు తీసుకువస్తున్నాము. ఇరిగేషన్ కెనాల్సు అన్నీ కూడా మోడరనైజ్ చేస్తాము అని వారు చెప్పారు. 250 కోట్లు ఖర్చు కాగలిగిన, ఇంటనగరాలలో మంచినీటి కొరత తీర్చడంకోసం ఒక పెద్ద పథకం ఉందని ముఖ్యమంత్రి ఇంకో ప్రకటన చేశారు. ఈ రకంగా పదేపదే ఇళ్ళ కొరత 5 సంవత్సరాలలో తీసుస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. ఎన్ని లక్షలమందికి ఇళ్లు లేవు. మూడు సంవత్సరాలలో ఎలా తీరుస్తారు? ఇది జరిగేదా? దాని గురించి ఏమీ లేకుండా ప్రకటన చేసుకుంటే దానివల్ల ప్రయోజనం ఏమి ఉంటుంది? తెలుగు మహాసభల గురించి నేను చెప్పాలి ప్రపంచ తెలుగు మహాసభలు మనము చేసుకున్నాము. దేశంలో ఈ రాష్ట్రంలో ఉన్న అందరూకూడా ఒకటిగా, వివిధ ప్రాంతాలకు సంబంధించినవారు ఒకటిగా. ప్రాంతీయ వ్యత్యాసాలు పోగొట్టుకొని పనిచేస్తున్నాము అన్న పద్ధతిలో ఆరోజు ఈ కార్యక్రమం ప్రారంభం చేసుకోడం జరిగింది. కానీ తిరిగి రెండవ ప్రపంచ మహాసభ జరపవలసిన సందర్భం ఏర్పడినప్పుడు మలేషియా ఆంధ్రులు ఆ కార్యక్రమం చేస్తాం అన్నప్పుడు, కౌలాలంపూర్ లో మార్చి 27 వ తేదీన పని

ప్రారంభిద్దామని నిర్ణయంచేసినప్పుడు ఈ ప్రభుత్వం నేటివరకు సహకరించలేదు. ఆ తేదీ పొడిగించమని, వాయిదా వేయమని మాత్రమే వారికి సలహా ఇవ్వడము జరిగింది. ఆస్థానకవి దాశరథిగారు ప్రత్యేకించి విజ్ఞప్తి చేశారు. అది వాయిదా వేసే పద్ధతి కాదు, సహకరించమని ఈ ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. అయినప్పటికి కూడా వారు ముందుకు రావడం లేదు. అంటే ఈ రాష్ట్రం అంతా ఒకటిగా ఉండాలని చూపిస్తున్న ఒకే ఒక కార్యక్రమం తిరిగి పునరావృతం అవుతుంది అంటే ఎందుకు వెనక్కు వెళుతున్నారు, అది బాగాలేదని మనవిచేస్తున్నాను. తెలుగు సాంస్కృతిక ప్రదర్శన, యుగయుగాల తెలుగు సంస్కృతి అని 25 లక్షల రూపాయలు ఇదివరకు ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఆ డబ్బును కూడా పూర్తి సమంగా ఉపయోగించలేక పోయారు. ఇప్పటికి ఆ ప్రదర్శన పెట్టడానికోసం వీరు సహకరించడం లేదని మనవిచేస్తున్నాను. ఈ రకంగా ప్రభుత్వం చేస్తుంటే ఈ కార్యక్రమాన్ని అవకతవకలుగా నడిపిస్తున్నది. ఒక కథ నేను ఈ సందర్భంలో మిత్రులు శ్యామలరావుగారిని జ్ఞాపకం తెచ్చుకొని మనవిచేయాలిఅనుకుంటున్నాను. రఘువంశంలో రఘుమహారాజు పరిపాలన చేశాడు. అందులో ఆఖరివాడు అగ్నిమిత్రుడు. దేశంలో బాగా ఇబ్బంది ఉంది. కష్టం ఉంది. ఆకలి ఉంది. ఆహార కొరత ఉంది. ప్రజలు అల్లాడుతున్నారు తల్లడిల్లుతున్నారు. ఆ పరిస్థితులలో హాహాకారాలు పుట్టినప్పుడు వారి దర్శనం చేసుకోడానికి జనం వస్తూవుంటారు. ఆయనకు అక్కడనుంచి బయటికి రావడం ఇష్టం ఉండదు కాబట్టి ఆ హాహ్యాలనుంచి తన కాలును బయట పెడతాడు. ఎందుకంటే ఇది చూసి ఆనందించి వెళ్ళమని. దానిని మళ్ళీ మూపురాలు ఉంటాయి. అని చూసుకుని వెళ్ళమని. అంటే ఈ రఘువంశానికి ఇది ఆఖరని ఆరోజు తేలిపోతుంది. అదే రకంగా ఇప్పుడు ఇంతమంది కష్టపడ్డారు; బాధపడ్డారు; శాసనసభ్యులకు అగౌరవం జరిగింది; అంటే అటు ఆర్. టి. సి. తాలూకు రిపోర్టో, జిల్లా మెజిస్ట్రేటు రిపోర్టో, సబ్ జడ్జి రిపోర్టో వీటిని చూపించి మమ్మల్ని వెనక్కి నెడితే మాత్రం ఆఖరుకు ఆ రఘువంశ చరిత్రలో ఆఖరు మహారాజు ఏ రకమైన కీర్తి ఆ రఘువంశానికి తీసుకువచ్చాడో ఆ పద్ధతే జరుగుతుందనే మాటను నేను ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :— అధ్యక్షా, ఈనాడు ఈ అవిశ్వాస తీర్మానం మీద చర్చ పరిపక్వ సభ్యులు పరివేశపెట్టడం, దాంట్లో చాలావరకు పెద్దలు జైపాల్ రెడ్డిగారు, భాట్టం శ్రీరామమూర్తిగారు కూడా ఈ ప్రభుత్వం మీద చాలా నిందారోపణలు చేయడం జరిగింది. అయితే ప్రజాస్వామ్యంలో అవిశ్వాస తీర్మానం పెట్టడం సహజం. కానీ అది ఎంతవరకు న్యాయంగా ఉంది, ఎంతవరకు సబబుగా ఉంది, దాంట్లో వారు చేసే ఆరోపణలు కచ్చితమైన నిరూపణతో ఆధారాలతో ఉన్నాయా అని గమనించవలసిన అవసరం ఉంది. కానీ ఏదో మేము విన్న విషయాలు, బజారులో అనుకున్న విషయాలు మేము ఇక్కడ చెపుతున్నాము అంటే దానిని నిరూపించవలసిన అవసరం కూడా ఉంటుంది అని మనవిచేస్తున్నాను. జైపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ ఆయుర్వేదం కాలేజివాళ్లు, పాలిటెక్నిక్ వాళ్ళు, హాట్సు జ్వెలర్స్, మునిసిపల్ వర్కర్స్ అందరు కూడా

సమ్మె చేస్తున్నారు అని చెప్పారు. సమ్మెలు లేకుండా ఇంతవరకు ఏ ప్రభుత్వ మయినా కొనసాగిందా ? అత్యవసర పరిస్థితి కాలంలో ఇలాంటి అవాంఛనీయ పరిస్థితులు రాకుండా అరికట్టబడ్డాయే తప్ప మిగతా ఏ ప్రభుత్వంలో అయినా ఇలాంటి సమ్మెలు చేయడం పరిపాటే కానీ దానికి ప్రతిపక్షాలవారు వారికి సలహాలు ఇచ్చి, మీరు ఈ రకంగా సమ్మె చేయమని చెప్పిన సందర్భాలు, ఉపన్యాసాలు ఇచ్చిన సందర్భాలు లేకపోలేదు. వారు కోరినటువంటి కోరికలు ఏవైతే ఉన్నాయో రాష్ట్రప్రభుత్వంలో ఉన్న వనరులకు అనుగుణంగా, ఇక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయా అని చూడవలసిన బాధ్యత కేంద్రం పాలకపక్షం మీదనే కాక ప్రతిపక్షాల మీద కూడా ఆ బాధ్యత ఉంది. ఈనాడు మన రాష్ట్రంలో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ కోరికలు కోరాలి, వాటిని సాధించుకోవాలి తప్ప కేవలం కోర్కెలు కోరడం మాత్రమే కాదు. ఇది ప్రజాస్వామ్యంలో ఒక విధంగా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి చేసే ఎత్తుగడ మాత్రమేనని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. అయితే ఈ ప్రభుత్వం సాధించి కొన్ని కార్యక్రమాల గురించి నేను ఈ సందర్భంలో మనవిచేస్తాను.

(Mr. Deputy Speaker in the Chair)

ఈ ప్రభుత్వం ఒక సంవత్సర కాలం అయింది అధికారంలోకి వచ్చిన తరువాత ఐ. టి. ఐ. విద్యార్థులకు ఇంతకు ముందు 25 రూపాయలు ఉన్నదానిని 45 రూపాయలకు పెంచారు. ఇప్పుడు 45 రూపాయలు సరిపోదని 6 నెలలు కాకముందే మళ్ళీ 100 రూపాయలకు పెంచాలనేటటువంటి కోరిక ఏదైతే ఉందో అది సబబైనది కాదు. వారి ఇబ్బందులు కాదనడం కాదు. కానీ మిగతా డిపార్టుమెంటలు అన్నిటికి గాని, అందరికీ సమానమైన వనరులయొక్క భాగ స్వామ్యం ఉంటుందనే విషయం మరిచిపోకూడదని మనవిచేస్తున్నాను. కాబట్టి దీని వెనకాల ఏదో ఉండి, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని, సమ్మె చేయించి, లేక సమ్మె చేయమని ఉద్బోధించడం సబబు కాదు. భూమి శిస్తు మాఫీ గురించి మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 5 ఎకరాలు మెట్ట, రెండున్నర ఎకరాలు మాగాణికి భూమిశిస్తు మాఫీ చేయబడ్డది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సన్నకారు, చిన్నకారు రైతులను దృష్టిలో పెట్టుకుని ఈ భూమిశిస్తు మాఫీ చేయాలనే ఉద్దేశ్యంతో చేసిందే కానీ ఎవరో ఆఫీగితే చేసినటువంటిది కాదు. ఈ రాష్ట్రప్రభుత్వానికి రైతుల మీద ఉన్న సానుభూతి, రైతుల మీద ఉన్న అభిమానంతోనే చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

11-50 a m. ఈ రాష్ట్రములో ఇంతకుముందు గత రెండు మూడు సంవత్సరాల కాలములో సరయిన పంట లేకుండా రైతులు బాధ పడుతూ ఉండే వారు. ఈ సంవత్సరం సరయిన పంట పండితే దానిని అమ్ముకోలేని పరిస్థితిలో కొనుక్కోలేని పరిస్థితిలో యఫ్. సి.ఐ. వారు ఉంటే దానికి ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యత అని నిందించడం మాత్రం తగదని నేను మనవిచేస్తున్నాను. దానికి కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యత కూడా ఉంది. కాని దానిని విస్మరించి రైతులను ఈనాడు ఈ ప్రభుత్వం ఆదుకోవడం లేదు, వీరిని కాదంటున్నది అనే నిందారోపణ

సబబైనది కాదని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వము క్వింటాల్‌కు రూ. 7 నుంచి రూ. 12 కు ధర పెంచించడానికి కృషిచేసింది. ఇక్కడ ఉన్నటువంటి పేద రైతులకు గిట్టుబాటు ధర కలుగచేయడంకోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వముతో కరస్పాండెన్స్ చేసి గిట్టుబాటు ధర ఇవ్వాలని అడిగే కృషి చేస్తున్నదని నేను మనవిచేస్తున్నాను. ధాన్యంయొక్క-దిగుబడి కూడా 68 లక్షల టన్నుల నుంచి 81 లక్షల టన్నులకు అంటే 18 లక్షల టన్నులు ఎక్కువగా ఈ గత సంవత్సరములో పెరిగింది. ఇదంతా ఏదో రాష్ట్ర ప్రభుత్వం అధికారములోకి వస్తేనే జరిగిందని కాదు. ఈనాడు మనకు ఉన్నటువంటి పరిస్థితులు, మనకు కలిసి వచ్చినటువంటి మొత్తంమీద పరిస్థితులు అనుకూలి చడం వల్ల ఈనాడు రైతులకు ఆ విధమైన పంట పండితే దానిని కనీసం ఉమ్ముకోలేని పరిస్థితిలో ఉండడం ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో చడం లేదు. కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యత కూడా ఉంది. కేవలం రాష్ట్ర ప్రభుత్వం మీద నేరారోపణలు చేయడం అన్నది మంచిదికాదని మనవిచేస్తున్నాను. అందుకనే ఈ రాష్ట్ర ప్రభుత్వం కేవలం యఫ్. సి. ఐ. ద్వారా కొనుగోలు సరిగా జరగడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇంకొక ముందడుగు పోయి రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని ఎంత నష్టమయినా ఫరవాలేదనే అభిప్రాయానికి వచ్చి స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా, డి. సి. యమ్. యస్. ద్వారా కొనుగోలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భములో మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్రములో పాడి పంటల అభివృద్ధి జరిగింది. అఖిల భారత పశు ప్రదర్శనం ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ రాజధానిలో జరిగే దానిలో పశుప్రదర్శనకు హర్యానా రాష్ట్రముతో పాటు మన రాష్ట్రము కూడా అగ్రగామిగా ఉంది. దానివల్ల మన పశుపోషణలో, పశు సంపదలో మన రాష్ట్రం తీసిపోదని మనకు బాగా అర్థమవుతున్నది. కోళ్ల పెంపకములో కూడా మన రాష్ట్రము అందివేసిన చేయిగా ఉంటున్నదని నేను ఈ సందర్భములో మనవి చేస్తున్నాను.

అయితే నిరుద్యోగుల విషయములో 15 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి రు. 12 కోట్ల తోటి ఈ ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆ పథకాలను అమలుపరచేందుకు కూడా మనకు ఓపిక లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్య గురించి ఏమీ చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణ సరయినది కాదని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం ఎనిమిది న్నర లక్షల మంది నిరుద్యోగులు ఉంటే ఈ సంవత్సరం పది లక్షల మందికి పైగా నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. అంటే ప్రతి సంవత్సరం చాదాపు రెండు లక్షల మంది నిరుద్యోగులు పెరుగుతున్నారన్నమాట. కాబట్టి ఈ నిరుద్యోగ సమస్యకు ఒక బ్లాంకెట్ పెట్టి ఎప్పటికి అంత మొందిస్తాము అంటే ఆగిపోయేది కాదు. ఇది కంటిన్యూగా ఉండే సమస్య. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా, కేంద్ర ప్రభుత్వం అయినా, ఇతర రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాలు అయినా దీనిని సమూలంగా, పూర్తిగా అసలు ఈ సమస్య లేకుండా ఏమయినా చర్యలు తీసుకునే ప్రభుత్వం ఉన్నదా అంటే అలాంటిది ఈ ప్రజాస్వామ్యములో సాధ్యం కాదు. దానికి

కావలసిన పథకాలుచూచి, బడ్జెట్ కేటాయించి కృషిచేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది ఆ కృషి ఈ ప్రభుత్వం చేస్తున్నదా లేదా అనేది మనము ఆలోచించాలే తప్ప ఇది చేయకం లేదనే నిందారోపణ చేయడం తగదని నేను మనవి చేస్తున్నాను.

పనికి ఆహారం పథకం క్రింద ఈనాడు గ్రామాలలో రోడ్లు వసతి కల్పించడం, స్కూల్సుకు బిల్డింగ్సు కట్టించడం జరుగుతోంది. ఇంతకు ముందు ఏ ప్రభుత్వం ఉన్నా వీటికి అన్నిటిని సరిచేసుకోడానికి బడ్జెట్‌లోనే కల్పించలేని పరిస్థితులు ఉండేవి. ఈ సారి పనికి ఆహారం పథకం క్రింద ఎన్నో గ్రామాలలో రోడ్లు వేయడం, స్కూలు బిల్డింగ్సు కట్టించడం, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఈ రాష్ట్రములో చేసుకోడానికి మంచి అవకాశం కలుగుతోందని మనవి చేస్తున్నాను. ఒక లడ్డు టన్నులు గోధుమలే కాకుండా మూడు వంతులు బియ్యము ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈనాడు పనికి ఆహారం పథకం గ్రామాలలో చాలా చురుకుగా కొనసాగుతూ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి ఈ చర్య అందరూ శ్లాఘించవలసినదని మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అందరికి ఉచిత వైద్య చికిత్స అనేటటువంటిది జరుగుతూ ఉన్నది. మెడికల్ డిపార్టుమెంటుకు ఏ విధమైన ఆదాయం లేదు కాబట్టి సంపన్నులు ఎవరయినా ఉంటే వారికి స్పెషల్ ఫెసిలిటీస్ కలుగచేసి వారి ద్వారా కొంత ధనాన్ని ప్రోగుచేసి ఈ హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశముతోటి పే-వైర్ సిస్టమ్ అనేటటువంటి దానిని ఈనాడు ప్రభుత్వం ఉస్మానియా హాస్పటల్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. దీని ద్వారా డబ్బును ప్రోగు చేసి హాస్పిటల్స్ అభివృద్ధికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

అయితే దీ.ని కేవలం విమర్శనాత్మకంగా చూస్తే కాదు గాని, ఈనాడు ప్రభుత్వం తీసుకున్న చర్య సబబైనది కాదా అని ఆలోచించవలసిన అవసరముంది.

12-00 noon

గ్రామాలకు బస్సులు నడిపే కార్యక్రమము ఈ ప్రభుత్వానికి ఎవరో చెబితే తీసుకున్నది కాదు. ప్రతి గ్రామములో ఉండే రైతులు, పేదలు, బీదలు తాలూకా కేంద్రాలకు కాని, జిల్లా కేంద్రాలకు కాని, రావడం కోసం రాకపోకల సౌకర్యం కల్పించి వారిని చైతన్యవంతులుగా చేయడానికి ఈ కార్యక్రమం ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా ప్రతి గ్రామానికి బస్ సౌకర్యము చేయాలని, గ్రామాలకు ప్రయివేట్ బస్సులు కాని, ఆర్.టి.సి. బస్సులు కాని ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాలు కలుగచేయాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశము. ఆ విధంగానే ఈనాడు విలేజి లింక్ సర్వీసు పథకం పేరుతో గ్రామాలకు బస్సులు ప్రవేశ పెట్టడం జరిగింది. దీని వల్ల 760 గ్రామాలకు ఈ స్కీము ద్వారా బస్ సౌకర్యము కలుగచేయడం జరిగింది. ఆ పథకం ఎందుకు పెట్టారు. అది తప్పు అనడం కాదు. ప్రతి గ్రామానికి ఒక మంచి పని చేస్తున్నప్పుడు దానిని హర్షించాలి. ఈనాడు అన్ని గ్రామాలకు బస్సులు వేయలేకపోతే వేయలేకపోవచ్చు-మన దగ్గర ఉన్నటువంటి వనరులను బట్టి వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఈ ప్రభుత్వాన్ని హర్షించాలని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను.

పేదలకు ఇళ్ళ నిర్మాణము గురించి, ఇళ్ళ స్థలాల పంపిణీ గురించి మాట్లాడేటప్పుడు, ఇప్పటికీ విశాఖపట్టణములో 15 వేల ఇళ్ళు కేటాయించబడ్డాయి. అలాగే కాకుండా ప్రభుత్వం ఈనాడు ఒక కొత్త రకమైన పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రతిజ్ఞాపత్రంలో 75 ఇళ్లు చొప్పున కట్టించాలని, అందుకోసం రు. 5 వేలు ఋణము క్రింద కల్పించి వారిని స్వయముగా ఈ కార్యక్రమములో ఇన్‌వాల్వుచేసి వారి చేతే కట్టించాలని ఉంది. మామూలుగా చిన్నగుడిసెలు కట్టుకోడానికి ప్రభుత్వం రు. 200 క్యాష్‌గాను రు 200 పనికి ఆహారం పథకంక్రింద చేపట్టాలని ప్రభుత్వం ఒక చర్యతీసుకోబోతున్నది. ఏటా 2 లక్షల ఇళ్ళు కట్టించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది అయితే ఈ 2 లక్షల ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయడం జరిగింది. అయితే జనాభా పెరిగిన కొద్ది ఈ సమస్యలు పెరుగుతాయే తప్ప ఇది ఒక సారిగా మనము నిర్మూలించడం కాని ఒకసారిగా ఇవి అన్ని పూర్తి చేస్తామని కాదు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ఉన్న వనరులను బట్టి ఈ సమస్యలను తీర్చడానికి కృషి చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

పోతే, భూముల పంపకం గత 30 సంవత్సరములనుండి ఏ ప్రభుత్వం వచ్చినా పంచుతూనే ఉన్నారు. ఈ పంచడం మాత్రం ఏటా తగ్గడం లేదు. ఈ ప్రభుత్వము మాత్రము ఒక సంవత్సరములో అన్ని పంచాలి అంటే ఇంతకుముందు చేసినటువంటి రికార్డును కాని, ఇంతకు ముందు ప్రభుత్వాలలో ఉన్నటువంటి కల్మషాలు ఒకేసారిగా తీసివేయడం అన్నది అంత సులభమైన పని కాదు. దీనికి కావలసిన చర్యలు తీసుకోవడంలో ఈ ప్రభుత్వం వెనుకాడదని మనవి చేస్తున్నాను. అందుకని ఈ భూముల పంపకం చాల ఆలస్యంగా జరుగుతున్నది. పేదలకు నిరాశ, నిస్పృహ కలుగుతున్నదనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం వారోత్సవాలు, పక్షోత్సవాలు జరిపి అక్కడున్న లోకల్ ఎం.ఎల్ ఎస్.ను కూడ యిన్‌వాల్వ్ చేసి అప్పటి కప్పుడు భూములకు పట్టా సర్టిఫికెట్స్ యిచ్చి పంపకం చేయడం కూడ ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన గట్టి చర్య అని మనవి చేస్తున్నాను. భూముల పంపకంలో జాప్యం జరగాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. ఎంతో అలాంటిది ఉన్నట్లయితే స్పీడప్ చేసి లంచాలు తొలగించి యికముందుకు యిటువంటి సమస్యలు లేకుండా తొలగించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉన్నదని మనవి చేస్తున్నాను.

ఆరు సూత్రాల పథకం ఈ మార్చి 30వ తేదీతో పూర్తి కాబోతున్నది. ఈ ఆరు సూత్రాల పథకం యింతటితో ఆగిపోవాలనికాదు. ప్రాంతీయంగా అభివృద్ధి జరగాలనే ఉద్దేశ్యం ఈ ఆరు సూత్రాల పథకంలో ఉన్నది. కనుక ఈ పథకాన్ని యికముందు కూడ కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేసి కృషి చేయడం జరుగుతుందని కూడ ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. అభ్యుదయ పాఠశాలలు ప్రైమరీ ఎడ్యుకేషన్ అనేది మామూలుగా కొనసాగే ఎడ్యుకేషన్. ఇంతవరకు జరుగుతున్నది. క్రొత్తమార్పు తీసుకువచ్చి అభ్యుదయ పాఠశాలలు ద్వారా గ్రామాలలో వారి పిల్లలకు క్రమశిక్షణ కలిగించాలని, క్రొత్త మార్పులు తేవాలి అనే ఉద్దేశంతో గ్రామాలలో కొన్ని మాడల్ స్కూల్స్ తెరవడం జరిగింది. ఇప్పటివరకు 700 మాడల్ స్కూల్స్ ఈరాష్ట్రంలో తెరవడం జరిగింది. ప్రైమరీ ఎడ్యుకేషనులోకూడ ఒకవిధమైన కొత్త మార్పు

తీసుకురావాలని, ఒకటి, రెండు తరగతులకు మూడు పుస్తకాలు ఉండాలని, మూడు నాలుగు తరగతులకు మూడు పుస్తకాలు ఉండాలని, ఈ రాష్ట్రంలో ప్రతి పల్లెలలో పిల్లలకు విద్యా బోధన జరగాలనే ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధానాన్ని హర్షించాలి తప్ప యింకొకటి కాదు.

పంచాయితీరాజ్ సంస్థ గురించి గత 30 సంవత్సరాల నుంచి ఎమ్.పి.లుగా ఎమ్.ఎల్.ఎలుగా హరిజనులు ఉండటం జరిగింది. ఈనాడు గ్రామస్థాయిలో వారికి అవకాశం కలిగించి వారికి అధికారాలు యిస్తే అక్కడ ఉండే లోటుపాట్లు గాని, అన్యాయాలుగాని పదురోక్కడానికి హరిజనులకు ఒక నిధంగా ఉత్సాహం, పాలనలో భాగస్వామ్యులు అవుతున్నామనే ప్రోత్సాహం ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రప్రభుత్వం పంచాయితీ యాక్టులో కొన్ని సవరణలు తీసుకువచ్చి 14 పర్సంటేజ్ రిజర్వేషను గ్రామస్థాయిలో పంచాయితీ సమితులలో, జిల్లా పరిషత్ లలో, ఇవ్వడం జరిగింది. అది చాల హర్షించదగిన విషయం.

శాంతి భద్రతల గురించి రెండు విషయాలు చెప్పాలి అనుకుంటున్నాను. శాంతి భద్రత పరిస్థితి చూస్తే దేశం మొత్తం మీద ఒకే విధంగా వున్నది. కేవలం ఈ రాష్ట్రంలోనే శాంతి భద్రతలు తక్కువ ఉన్నాయి అనడం సబబుకాదు. నక్సలైట్ చర్యలుగాని, ఇతర చర్యలుగాని తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్‌లతో కూడ ఉన్నాయి. శాంతిభద్రతల పరిరక్షణ చెన్నారెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వంలో లోపించింది అనడం సబబుకాదు. చాల మంది గౌరవ సభ్యులు రమేళాబాబు కేసు ఆ కేసు, ఈ కేసు అని చెప్పారు. 25 ఫిబ్రవరి నాడు ఉత్తర ప్రదేశ్‌లో నర్సుల మూక ఉమ్మడి మానభంగం చేశారు. అక్కడ మాత్రం రాష్ట్రప్రభుత్వం లేదా అని ప్రశ్నించవలసిన అనసరం వున్నది. కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వంలో అన్యాయాలు జరిగినాయి అనడం పొరపాటు అని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఏ అన్యాయం జరిగినా చర్యలు తీసుకొనడంలో వెనుకాడదు అని మనకు తెలుసు. మనం చూస్తూనే ఉన్నాము.

హరిజనులపై అత్యాచారాలు, కేడ్డలు చాలా వివరించారు. హరిజనులపై అత్యాచారాలు చేస్తే ప్రతి పక్షం వారు సానుభూతిగా ఉంటారు. పాలకపక్షం అంతా ఊరుకుంటాము అని కాకుండా హరిజనులకు వారి హక్కులను సాధించడంలో ఎవరు అడ్డగించినా కూడ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఊరుకోదు, మేము కూడ హర్షించ ... అని మనవి చేస్తున్నాను. హరిజనులకు అత్యాచారాలు జరిగినవి అనేనెపంతో దీనిని రాబోయే గ్రామ పంచాయితీ ఎలక్షన్సులో ఈ వాతావరణాన్ని వినియోగించుకోడానికి చేసేటటువంటి ప్రయత్నాలుగా ఉంటే ప్రజలు మాత్రం గ్రహించకపోరు అని చెపుతున్నాను. ఈరన్నగారి విషయంలో అందరు సానుభూతితో, దయా దాక్షిణ్యాలు చూపుతున్నారు మంచిదే. కాని గవర్నమెంట్ ఆ యిస్యూ పైన ఒక స్టెప్ ముందుకు పోయి హౌస్ కమిటీ వేసినది. ఆ హౌస్ కమిటీ నిర్ణయాలు వీరి ముందే ఆందోళన చేస్తున్నాము. దాన్ని వ్యాపితంగా పెద్ద యిస్యుగా తయారు చేస్తున్నారు. మనం వేసిన హౌస్ కమిటీని మనం గౌరవించవలసి వుంది. ఏమైనా అన్యాయం చేసినదని తెలిస్తే ఒక కార్యక్రమం రూపొందించుకోవాలి గాని ఏమీ లేక ముందే ఈ

విధంగా చేస్తే హౌస్ కమిటీని అప్రతిష్టపాలు చేసినట్లు అవుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. హరిజనులపై అత్యాచారాలు జరిగే విషయంలో ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఓవర్ లకింగ్ అనేది జరగదనే విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాను. 1978లో హరిజన మహాసభలు చేయబడ్డాయి. ఆ హరిజన మహా సభలలో చాల రిజల్యూషన్స్ చేశారు, ఎన్నో జి.ఒ.లు చేయాలని చేశారు. అవన్నీ అమలులోకి వచ్చాయా? ఆ ప్రభుత్వంలో 1978-77 వరకు అవన్నీ అమలు జరగకుండా ఉంచే ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం హరిజన గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు సేవ చేయడం లేదనే నిందారోపణలు నిత్యదూరం అని మనవి చేస్తున్నాను. పాలకపక్షంలో ప్రభుత్వం ఈ విధమైన చర్యలు తీసుకుంటోంది అని చెబితే ప్రతిపక్షం వారు ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజం. ఏ విషయాలు అయినా రెండింటిని చూపించి ఎంత వరకు సహేతుకంగా ఉన్నాయని ఆలోచించవలసిన అవసరం వున్నది ఈ నాడు అవిశ్వాస తీర్మానం ప్రభుత్వం మీద పెట్టి అప్రతిష్టపాలు చేద్దామనే అభిప్రాయం సబబు కాదు, ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు చెప్పిన ఆరోపణలు తుణంగా ఆలోచించి యింకొక అడుగుముందుకు పోయి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ముందుకు పోగలవు కాబట్టి ఆ విశ్వాసం ప్రభుత్వం మీద ఉన్నది కాబట్టి అవిశ్వాస తీర్మానమును ప్రతి పక్షాలు ఉపసంహరించుకొని ఈ ప్రభుత్వంతో సహకరించవలసినదిగా కోరుతూ, నాకు ఈ అవకాశం యిచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వి. ఎస్. సుబ్బరాజు (కొత్తపేట) :—అధ్యక్షా, ఈ నాడు ఈ ప్రభుత్వం పైన మా ప్రతిపక్షాలు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ఎందుకు వున్నదో, ఆ తీర్మానం ప్రవేశ పెట్టిన ప్రతిపక్షాలకు ప్రజాస్వామ్యం పట్ల సంక్షేమ రాజ్యం పట్ల, నీతికి నిజాయితీకి ఆలవాలమైన పరిపాలన ప్రజలకు అందించడం పట్ల నమ్మకం ఉండి ఎవరు పరిపాలన చేస్తున్నా వారికి సహకరించాలనే దృక్పథం ఉన్నదని మనవి చేస్తున్నాను. శ్రీ చెన్నారెడ్డిగారు ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి కాకముందు బూర్గుల రామకృష్ణారావుగారి ప్రభుత్వంలో, సంజీవరెడ్డి ప్రభుత్వంలో, బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వంలో ఉండి ఈ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పరిచయం కలగడం, పరిపాలనా యంత్రాంగంతో పరిచయం కలగడం జరిగింది. తరువాత కేంద్ర మంత్రిగా, తరువాత యు.పి.లో గవర్నరుగా పని చేసిన తరువాత ఆయన ఈ రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించడానికి ప్రయత్నం జరిగింది.

అధ్యక్షా, చెన్నారెడ్డిగారు యీ రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించాలని 12-10 p.m
అయలుదేరినప్పుడు సైతిక విలువలను, ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసాన్ని, తమ ఆత్మవిశ్వాసాన్ని, శక్తిసామర్థ్యాలను తిరిగి సంగమంలో తిలోదకాలిచ్చి, ఇందిరా కాంగ్రెస్సులో చేరి, యీ రాష్ట్రానికి నాయకత్వం వహించడానికి వచ్చారేమోననే భయం, ఆందోళన, అనుమానం కలుగుతున్నవి. కారణం యీనాడు స్పష్టముగా కనబడుతున్నది. ఇంత అనుభవం ఉండికూడా వారు—ఇంత మంత్రివర్గాన్ని, 40 మందితో మంత్రివర్గాన్ని వెయ్యగలిగారంటే, ఆవేసినవారి, సహచరులయొక్క

శక్తిసామర్థ్యాలు చూసే వేశారా ? అనే అనుమానం కలుగుతున్నది. అదీ గాక, అధికారం చేతిలో ఉన్నది కాబట్టి ఎవరిని వేసి మంత్రివర్గాన్ని నడిపించినా, పదవీ బలంతో, సంఖ్యాబలంతో నడిపించుకోవచ్చుననే నమ్మకంతో వారు యీ పని చేసివుంటారని అనుకుంటున్నాను. కాని, మనం గతంలో చూశాము. బ్రహ్మానంద రెడ్డిగారి పరిభుత్వానికి సంఖ్యాబలం లేకపోలేదు. పి. వి. నరసింహారావుగారి పరిభుత్వానికి సంఖ్యాబలం లేకపోలేదు. ఈనాడు మందిబలంతో ఇందిరాకాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నమాట నిజమే. కాని యీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతెన్నులు చూస్తేమాత్రం—ప్రజలలో వస్తున్న అసంతృప్తి ఎట్లా పెరుగుతున్నదో ఆలోచన చేస్తే, గత సంవత్సర కాలములో ఈ రాష్ట్రంలో జరిగిన అరాచక పరిస్థితులు, లాఠిచార్జీలు, తుపాకి కాల్పులు, కర్ఫ్యూ ఉత్తర్వులు, 144 సెక్షన్ ఉత్తర్వులు యివన్నీ చూస్తే—స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ ప్రభుత్వ కాలములోకూడ యిటువంటి పరిస్థితులు యీ రాష్ట్రంలో ఏర్పడలేదని చెప్పవచ్చును. కర్ఫ్యూ ఉత్తర్వులు అమలుజరిపి రాష్ట్రాన్ని పరిపాలించవలసిన పరిస్థితి వచ్చిందంటే ప్రజలలో యీనాడు పెరుగుతున్న అసంతృప్తికి యింతకంటే ప్రబల నిదర్శనం వేరే చూపవలసిన అవసరం లేదు.

ఇంక సంక్షేమ కార్యక్రమాలు, వీకర్ సెక్షన్స్ అని పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం వీకర్ సెక్షన్స్ కొరకు అమలు జరిపిన సంక్షేమ కార్యక్రమాలేమిటి? హరిజనులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడానికి కోట్ల రూపాయల కేటాయింపులు చూపిస్తున్నారు; ఇవి పాతకోట్లో, కొత్తకోట్లో రూపాయలో చెప్పలేముగాని, అక్కడ జిల్లాలలో యీ కార్యక్రమము అమలు జరుగుతున్న తీరువలన ప్రజలలో ప్రబలుతున్న అసంతృప్తి ఎంతగా వుందో మనవిజేయవలసిన అవసరమున్నది అంతేగాక, హరిజనులపై యీరాష్ట్రంలో ఏవిధంగా అత్యాచారములు జరుగుతున్నవో ఒకసారి గమనించండి. కరీంనగర్ జిల్లాలో హరిజనులు ఇళ్ళు కట్టుకొని కొన్ని సంవత్సరాలుగా కాపురం ఉంటూ వుంటే, ఆ గుడిసెలు బలవంతంగా పీకేసే కార్యక్రమం తీసుకుంది యీ ప్రభుత్వం కాదా? అని నేను అడుగుతున్నాను. ఈనాడు ఒక హరిజన శాసనసభ్యునికి జరిగిన అవమానం, మిగతా హరిజన లపట్ల జరుగుతున్న దురంతాలు పరిశీలనలోకి తీసుకుంటే-హరిజన సంక్షేమం అనే మాటలతో, నినాదాలతో సంతృప్తిపరచవచ్చుననుకుంటే, అది సాధ్యమయ్యే పని కాదనికూడా నేను యీ సందర్భంలో మనవి చేస్తున్నాను.

ఇక, గ్రామాభివృద్ధి కార్యక్రమంలో ఏమి జరుగుతున్నదో ఆలోచన చేస్తే —గ్రామాలలో వుండే ప్రజలు మురికికూపాల్లో నివశిస్తున్నారనే విషయంఅందరికీ తెలుసు. హరిజనుల సంక్షేమానికి సంబంధించి మాటలు చెప్పడం తప్ప ఆచరణలో యీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం పొందిందని చెప్పడానికి—మంత్రివర్గం నుండి బాగారెడ్డిగారి రాజీనామా, హరిజనులపట్ల యీ ప్రభుత్వం చూపుతున్న పద్ధతికి, వైఖరికి ఒక ప్రబలమైన నిదర్శనమని నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, జూన్ 28 వ తేదీన—యీ రోజున రాష్ట్రంలో ప్రతిపక్షంగా వుండే జనతాపార్టీగాని, మాకు మిత్రపార్టీ అయిన మార్క్సిస్టు పార్టీగాని—

యీ హైదరాబాదునగరంలో ఒక పెద్ద ఊరేగింపు తీశాము. హైదరాబాద్ నగర చరిత్రలోనే దానిని అపూర్వమైన విషయంగా హైదరాబాద్ నగరవాసులు పరిగణనలోకి తీసుకున్నారు. ఆంధ్రదేశం నలుమూలలనుండి రైతాంగం, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులవారు, అందరూ ప్రదర్శనలో పాల్గొని, 27 డిమాండ్లుతో కూడిన ఒక మహా విజ్ఞాపన పత్రాన్ని ప్రభుత్వానికి యివ్వడం జరిగింది. ఆ నాడు యీ నగర లోకి ఊరేగింపుగా వచ్చి, భారత స్వాతంత్ర్య సమగ్రతను పరిరక్షించిన మహానాయకుడు సర్దార్ పటేల్ విగ్రహంవద్ద సమావేశమై, మన రాష్ట్ర ప్రతినిధి అయిన ముఖ్యమంత్రిగారిని అక్కడికి పిలిపించి ఆ మహా విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఇచ్చినప్పుడు, వారు ఎంతో ఆదుర్దాతో ఆ విజ్ఞాపన పత్రాన్ని అందుకుని, యీ సమస్యలన్నీ పరిష్కరించవలసి వున్నది నేనుకూడా అదే ఆలోచిస్తున్నాను నా బుర్రలో వున్నదికూడా అదే, వీటిని పరిష్కరించడానికి నేను తప్పక ప్రయత్నిస్తాను అని వాగ్దానము చేశారు. 12-20 p.m.
ఆ వాగ్దానము ఫలితాలు చూసిన తరువాత, ప్రభుత్వము ఏ కార్యక్రమాలను చేపడుతున్నదో, ఏ విధంగా చేపబడున్నదో చూసిన తరువాత, యీ సమస్యల పరిష్కారానికి ఎప్పటికి ముందుకు రానప్పుడు తిరిగి ఒక ప్రజా ఆందోళన రావడం, జనతాపార్టీ కార్యక్రమం క్రింద ధార్నా కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇంతకుముందు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు యిలా కార్యక్రమం తీసుకోవడం జరిగింది, జనతా పార్టీ తీసుకున్న కార్యక్రమం క్రింద లక్షలాది ప్రజలు స్వయంగా తాలూకా ఆఫీసులముందు, కలెక్టర్ ఆఫీసులముందు ఒక మహా ప్రదర్శన చేయడం జరిగింది. తిరిగి విజ్ఞాపన పత్రం ఇవ్వడం, ఎనిమిది వేలమంది జైళ్ళకు వెళ్ళడం మీకు తెలుసు. అయితే, అన్ని సంఘటనలు జరిగినప్పటికీ, ప్రభుత్వం మాత్రం యీ సమస్యల పరిష్కారం పట్ల మాత్రం ఉపేక్షా భావమే ప్రదర్శిస్తున్నది దేశంలో అరాచక పరిస్థితులు ఏర్పడి, ఆందోళన పెరిగి, లాటీ చార్జీలు, తుపాకి కాల్పులు జరిగి, కర్ఫ్యూ ఉత్తర్వులు ఇవ్వబడేంతవరకూ వచ్చేవరకూ ఏ సమస్యల విషయంలోనూ యీ ప్రభుత్వం ముందుకు వచ్చి పరిష్కరించడానికి పూనుకునే అలవాటు లేదేమోననే అనుకోవడానికి ఎన్నో ఆధారాలు కనబడుతున్నాయి. మేము ప్రతిపక్షంలో వున్నా ఎంతో బాధ్యతగా నిర్వహించడం మీకు తెలుసు. కర్ఫ్యూ ఉత్తర్వులు యివ్వబడి, పరిస్థితి ఎంతో అందోళనగా వున్న సమయంలో ప్రతిపక్షం యీ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించడం జరిగింది. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు చేయవలసిన ప్రాథమికమైన పని-శాంతి భద్రతలను చేకూర్చడం, అది ప్రజాస్వామ్య ప్రభుత్వం కానివ్వండి, నియంతృత్వ ప్రభుత్వం కానివ్వండి, ఇంపీరియలిస్టు ప్రభుత్వం కానివ్వండి, రాజసన ప్రభుత్వం కానివ్వండి, ఏ ప్రభుత్వం అయినప్పటికి, ప్రజలకు, శాంతిభద్రతలను చేకూర్చలేని ప్రభుత్వం ప్రభుత్వం అనిపించుకోదు. అటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు, అరాచక పరిస్థితులు వచ్చినప్పుడు, ప్రజలకు శాంతి భద్రతలను చేకూర్చడం అత్యంత అవసరమని నమ్మి మేము ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందజేయడం జరిగింది. అంతేగాని, పోలీసు కాల్పులతో, లారీచార్జీలతో, 144 సెక్షన్ విధించడంద్వారా, కర్ఫ్యూ ఇంపోజ్ చేయడంద్వారా శాంతిని ప్రజలకు

చేకూర్చగలమనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి వుండదని నేను మనవి చేస్తున్నాను, ఆ విధంగా ప్రవర్తిస్తే మాత్రం వాటి వలన వచ్చే దుష్ఫలితాలను యీ ప్రభుత్వం ఎదుర్కొనవలసివస్తుందని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రతిపక్షంలో వున్న లచ్చన్నగారుగాని, సుందరయ్యగారుగాని, ఇతర మిత్రులుగాని, అనాడు ముఖ్యమంత్రిగారికి సంపూర్ణ సహకారాన్ని అందజేసి, అరాచక పరిస్థితులనుండి యీ రాష్ట్రాన్ని రక్షించడం కొరకు, ఎన్నో విమర్శలకు లోనై, ఏ విధంగా సహకారం అందజేయడం జరిగిందో మీకు తెలుసు. ప్రజాస్వామ్యంలో నమ్మకంవున్న వారం మేము, ప్రజలకు శాంతిభద్రతలను చేకూర్చవలసిన అవసరం వున్నదనే దానిలో మాకు విశ్వాసం వున్నది. ఈ నాడు యీ ప్రభుత్వం విఫలమైనప్పుడు ప్రతిపక్షాల సహకారంతో యీ సమస్యలను పరిష్కరించడం సాధ్యమైనదనే ప్రతిష్ఠ తెచ్చుకోమని, ఆ రకంగా ప్రవర్తించమని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి, ముఖ్యమంత్రిగారికి యీ సందర్భంలో నేను చెప్పేది ఒక్కటే– మీరు అనుకుంటున్నారేమో, సంఖ్యాబలం వున్నదని, ఆది పొరబాటు ఆలోచన. ఒకనాడు సర్దార్ పటేల్ విగ్రహం పాదాల వద్ద మీకు ఒక మహావిజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. ఆ వాగ్దానాన్ని యీ ప్రభుత్వం నెరవేర్చలేదు. మాటలు చెబుతూ, నినాదాలు వల్లెవేస్తూ కాలక్షేపం చేయవచ్చుననుకుంటే అది పొరబాటు ఆలోచన. వాగ్దానాల అమలుకు ప్రయత్నించకపోవడంపట్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఏ స్వరూపమైన తీసుకుంటే, అప్పుడు దానికి ప్రతిపక్షాలు ఎంత మాత్రం బాధ్యత వహించవని నేను యీ సందర్భంలో వారికి మనవి చేస్తున్నాను.

ప్రతిపక్షాలకు కార్పొరేషన్లలో స్థానం ఇచ్చాము. లచ్చన్నగారికి కేబినెటు హోదా ఇచ్చాము. పర్తి పక్షం వారికి డిప్యూటీ స్పీకరు పదవి ఇచ్చాము. సుందరయ్య గారికి డైరెక్టరేజిబోర్డు చైర్మెను పదవి ఇచ్చాము. ఉదార వైఖరికి ఇంతకంటె నిదర్శనం ఏమి కావాలని మిత్రులు చెప్పారు. భారత దేశంలో మొదట ప్రతిపక్ష నాయకునికి కేబినెటు హోదా ఇచ్చింది ఎవరిని అడుగుతున్నాను. ఢిల్లీలోని జనతా ప్రభుత్వం కాదా ? సుందరయ్య గారి వంటి పవిత్రునికి ఎంతో అనుభవం ఉన్న మహా నాయకునికి డైరెక్టరేజి బోర్డు అధ్యక్ష పదవి ఇస్తే ఇదంతా ప్రతిపక్షాల యెడల ఉదార వైఖరి ఉంటే అది సాహసం అనిపించుకుంటూంది. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యం క్రింద ఎన్నో బోర్డులు, కార్పొరేషన్లు ఉన్నాయి. అవి నెరవేరుస్తున్న పని చూడండి. కాంగ్రెసు పార్టీ అధ్వర్యంలో ఎన్నో సర్వీసు కోఆపరేటివ్స్ ఉన్నాయి. వాటిలో ఎంత డబ్బు దుర్వినియోగం అవుతుందో చూడండి. అవి సర్వీసు మోటివ్‌తో పని చేస్తున్నయో సెల్ఫిష్ మోటివ్‌తో పని చేస్తున్నయో చూడండి. డైరెక్టరేజి బోర్డు చేర్మెన్‌గా కారు, డ్రైవరు కూడా లేకుండా సెల్ఫ్‌లెస్‌గా సుందరయ్య గారు పని చేస్తున్న విషయం ఎవ్వరు మరచి పోవడానికి లేదు. 10–20 లక్షలలో వ్యవహారం చేసే బోర్డులలో ఎంత వాంగామా, వాడావుడి ఉంటుందో. కారులు, పీఏలు: ఆఫీసులు ఏ విధంగా ఉంటాయో, 20 కోట్లతో వ్యవహారం చేసే డైరెక్టరేజీ బోర్డు చైర్మెనుగా సుందరయ్య గారు నడచి, బస్సులలో ప్రయాణం చేసి బోర్డు సమావేశాలకు వెడుతున్నారు. ఈ రకమైన ఔదార్యం, పరిణామవారి పార్టీ

అనుయాయులకు కల్పించగలుగుతున్నారా? అని ప్రశ్నిస్తున్నాను. నాకు ఒక ఆలోచన కలుగుతుంది. కార్పొరేషన్లు వాటిల్లో జరిగేవి చూస్తుంటే. 40 మంత్రిలతో కూడిన ప్రభుత్వం వ్యవహారాలు చూస్తుంటే, వారి మధ్య సమన్వయం ఎట్లా ఉందో చూస్తుంటే, ప్రభుత్వాన్ని స్టీర్ చేయడానికి ఏమైనా కార్పొరేషను అవసరం అవుతుందేమో, దీనికి అధ్యక్షులు ఎవరు అవుతారనే ఆలోచన వస్తున్నది. ఈ కార్పొరేషన్లు అన్ని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడానికి ఉపయోపడుతున్నాయి. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే ప్రభుత్వానికి పరిపాలన చేసే అర్హత లేదని మనవి చేస్తున్నాను. శాంతి భద్రతల పరిస్థితి చూస్తే, ఎంతవరకో పోనక్కరలేకుండా ప్రధాన నగరమైన హైదరాబాదుకు 20 కి. మీ. దూరాన ఎ.పి.ఎస్.ఆర్. టీసి బస్సును హైజాక్ చేసి దోపిడి జరిగిందంటే ఇక వేరే చెప్పవలసింది ఏమి ఉంది? శాంతి భద్రతలను ఇవ్వలేని ప్రభుత్వం పరిపాలన చేసే అర్హత కోల్పోతుందని వేరే చెప్పనక్కర లేదు. ఒక విషయం చెప్పి ముగిస్తాను. కాకినాడ వద్ద నాగార్జున ఫర్టిలైజర్ ఫాక్టరీకి శంకుస్థాపన రావడం, లెటర్ ఆఫ్ ఇంటెంట్ రావడం. మాజీ రాష్ట్రపతి స్వయంగా పునాది రాయి వేయడం, ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పని చేస్తున్నారని జిల్లాలో అనుకోవడం జరిగింది. ఇప్పుడు పరిస్థితులు చూస్తే ఒక రకమైన ఆందోళన కలుగుతుంది. ఇది కుంటుపడే పోయిందా అని జరుగుతున్నట్లు ఆందోళనకలుగుతోంది. ఇటువంటి కార్యక్రమానికి ఆటంకాలు కలిగిస్తే ఆంధ్ర ప్రజలు సహించలేరని ప్రజలు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోక పోతే దుష్ఫలితాలు వస్తాయని సంఖ్యా బలంతోనే కొనసాగగలమని అనుకుంటే గత స్మృతులు కూడా గుర్తుకు తెచ్చుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri S. Alwardas:—Mr. Speaker sir, my good friend Mr. Bhattam Sriramamurthy was comparing this with Kurushetro and trying to usurp the role of Arjuna. Arjuna is a great man for any moatal. I proclaim the ultimate victory is ours. I said one thing to my friends in the opposition. They are past masters in publicity. I know their love for our Chief Minister. They also know that we are shy of publicity. Perhaps to highlight the achievements of our Government they have brought in this motion. Otherwise I don't see any other reason because this motion is foredocomed. I am not capable of praising anyone in the face, eventhough I may admire at heart. Even for my children that is the stand that I take. I stand here not to praise anybody, not even to defend anybody I stand here to tell you the truth and if the truth turns out to be a praise for my Government I can't help. One year in the life of any Government is too short a period to assess its achievements. So let us see three or four basic policies of this Government. This is democracy. In democrecy everyone has a place peopel's representative, the bureaucracy. If one encroaches into the other there will be chaos. The previous

Government wao concentarated power in their hands,has made it an officers raj,but soon after Dr. Channa Reddy took over he has shown the bureauceracy its place. Is it not a great service to democracy. Is it not a great service to bureaucracy. Gandhi said if you want to establish surer democracy you transfer the real power to the local bodies, the panchayats, municipalities but the previous Governments have concentrated all power in their hands. They have superceded several municipalities, great number of panchayat samithis. Corporation of Hyderabad was superceded long time. There was no democracy here, but immediately after this Government took over, it has taken all measures to strengthen the hands of democracy by introducing voting for 18 year old people and direct elections and so on and so forth. Now we are on the verge of elections for these local bodies. I am sure before long he will delete from the municipalities the provision of supercession and establish his name in golden letters. Another thing that struck me very much is the policy of consultations, consulting every important matter with our friends on the other side. They are wise people. They are as good a representatives as we are. He has taken that course even by incurring the displeasure of our friends. Is it not damocratic ? He has consulted every member of our party and he has given all liberty to vent our feelings in this august body, even against the Government. He knows well that we are disciplined Members of the party and ultimately we will support him. These are the basic policies. Can't you see democracy in this Con't you see progress in this?

12-30 p m. Again coming to implementation, I said that it is too short a time, There are three things in implementation. First thing is tension, second one is ethos and the third one is execution. The first two things are in the hands of the Government. If they shirk in that, you can blame. But if you see the number of plans and programmes and efforts made to implement them, you will not blame the Government. But the third thing, execution, deperds upon so many things viz., finance, bureaucracy, judiciary, the press and cooperation of our own people. If they fall short, we cannot blame the Government. Government has taken up so many things viz., link roads, buses to every village, gardening in every house, forest for evey village, septic latrine for every house, setting up of Scheduled Castes Finance Corporation with an amount of Rs. 186 lakhs. But there are so many things yet to be done. I do not want to waste my speaking on these issues. Our own village, our own city and our own district must be benefited but they were neglected for the last 30 years. No Government did any thing. No Chief Minister did any thing. Now we got HUDA, we got CityS ervices, we got Slum Improvement Boards, another Municipal Corporation has come; educational improvement is

going on; hospital improvement has started, we have got seperate district we have got Underground Drainage Board for which an amount of Rs 8.5 crores was allotted and we are developing Tourists Resorts. These are the small matters. There are big things also like Steel Plant, Polavaram Barriage, Alluminium Plant etc, which are coming up. There is much progress. Ofcourse there are some obstacles in our progress.

Bureaucracy is the back-bone of any Government. In France, soon after the last Great War, for every two months, there was a change of Government; but the economic position of France was much better than the stable Governments of Britain and U.S.A. because there the bureaucracy was committed but unfortunately, the bureaucracy here is lethargy. What is the reason? Our Chief Minister said, "my promises to the people are the orders. "Why did he say so? Not because that he is a dictator but it shows his anxiety that there should not be any gap between the promises and the fulfilments. Is it undemocratic?

Judiciary:—Man has created God and became his slave. We the representatives of the people have created the judiciary and we have become its slaves. You have seen that recently some 35 agriculturists were given surplus land. When they were going to harvest their labour, the Court gave stay orders. Not only this, you see Indira Gandhi's Nationalisation of Banks, or Abolition of Privy purses or Dr. Channa Reddy's Nationalisation of City Services or construction of multi-storeyed building in Kobbari Thota, Visakhapatnam for those whose houses were gutted recently. The judiciary is coming in the way. It has become reactionary. I used to be very proud of judiciary once but....

Sri K. Venkateswara Rao (Kollapur):—Sir, Is it not improper o castigate judiciary as a whole?

Mr. Deputy Speaker:—It is a general reference.

Sri K. Venkateswara Rao:—It is an adverse reference.

Sri S. Alwar Das:—There may be some good judges as there are some good politicians.

Mr. Deputy Speaker:—Let us not go into the matter.

Sri S Alwar Das:—The Judiciary is coming in the way of implementation of progressive policies.

Press :—In our country the press has become an earning imachinery for the capitalists It is in the hands of 'haves'. No sincere journalist, and no honest journalist has any place. He has no voice His service conditions are equal to that of slaves. He is a writing

machine akin to the printing machine That is the reason why no good news had printed. They are treated as 'yellow journalists.' The press has become reactionary force. The press must be committed to the poor people but it is exenuating differences between communities and castes. They are catering more flush into the spirits of the people. These three organisations are important without whose cooperation, we cannot do anything. We have to defend our freedom.

These are the retarding forces with which my Government has to face.

Bonded Labour—It is the most heinous crime to enslave a fellow human being. That is the reason why Smt. Indira Gandhi has brought an Act but it is very difficult to execute and implement because the persons that hold bonded labour are powerfull rich and cunning. Another difficulty is the bonded labourer, he himself is very innocent. He is grateful for the food thrown to him. He is grateful for the rags he is wearing to cover his naked body. These are the difficulties which you have to overcome to implement the progressive policies. Let Thousands of innocent people be harassed but not a single brother should be in slavery. That is why, I am so emphatic. To an honest officer who is trying to implement the policies, you are harassing and demoralising. Is it not great disservice to him ? I could understand if a right reactionary is suffered, but I could not understand the phinomina of leftist remained supporting it. I have great respect for the Communists. They clearly say what they think right. Here they are with us. I want to tell one thing here. Who are the real friends of the oppressed and down trodden ?

Harijans:—For the sins of our fore-fathers, we are suffering. We are doing our best to clearn ourselves so that the souls of our grandfathers may rest in peace. Gandhiji had started upliftment of the down-trodden people. Is it not the Congress Party that did its best to uplift the untouchables? Is it not Mrs. Indira Gandhi, who with her 20 Point Formula, did her best for our Harijan brothern? What I am trying to tell in my own humble way is that our hearts are with them. The policy of our Government is in their favour. The general atmosphere is to take them as our own brothers. I want to tell every body here that it is a henious crime to use these innocent people as pawns in their political game to meet their political ends.

Mantralaya incident:—When my brother Mr. M. Eeranna told this, I said that there is something wrong somewhere. This is a serious matter and immediate action should be taken. But what happened afterwards ? It is something different from what we imagined. I discussed it with so many people concerned. I found that our own Harijan brothern were allowed to enter into the temple and he himself visited twice. There is something wrong somewhree. Even

yesterday 500 harijans have gone there, received temple honours and then entered into the temple; but somebody is politicalising o demean or disgrace this Government. Our C.M. is one of the most hard working, innocent and straight forward man. We cannot afford to loose democratic traditions. If you succumb to blackmail, no Government can stand. You are doing great dis-service to it. I told him last night. We are with Harijan brothern. No body can seperate us whatever may be the machination.

Law and Order :—I am surprised that the President of the local Janatha Party talking ill of the law and order. You know what happened in Bihar. Trains were burnt, buses were burnt. There was no security for our Harijan brothern. The Chief Minister declared I cannot protect, I will give guns to fight out. When rulers encourage like that, where will be law and order? Will everybody be supplied with policeman when general situation is bad. Here the law and order, though it is good, should be bettered. What happened to my brother, Mr. M. Omkar? It is a cowardly act for which vou want to blame the Government? That is the law and order here. There is every need to improve it. Taking advantage of this, Leaders of Opposition had been there all the way to see that Presidents rule is imposed. Where is democracy? Mr. Shanti Bhushan and M. Bhupesh Gupta wants that Art. 353 should be deleted. If it is democratic, you impose Presidents rule at the Centre also.

Non–Gazetted Officers problems ;—They will be solved very soon. Some agreement is going to be reached before the Pay Revision Report comes. Some relief will be given. I only request the Government to consider if it can increase the retirement age to 58 years It can be done because he is the only person who has the gutts to do any revolutionary thing. It is a very important thing and relates to every body.

In England, 300 years back, when democracy was introduced there were no salaries. So the Landlords, the manufacturers etc. sent their representatives to guard their interests. But no body was there to see the interests of the poor people That is the reason why every comfort is given now. A labourer is made to work 8 hours a white-collared man is made to work 6 hours but a conscious politician has to work all the 24 hours. He deserves enough comforts, otherwise how can you maintain democracy. Otherwise, he is bound to succumb to all temptations. That is why, whatever comforts are provided to the Ministers and the Chief Minister, should be provided to the Legislators also I had proposed legislation last time, but it

never saw the light of the day. The salary of Rs. 1500/—p m. to a Minister is not sufficient even to get their buildings white-washed.

12-50 p.m. About Shashtipurthy, I never spoke here. It is a simple matter I want to point out all the things here and now. I never mentioned about this so far.

It is a custom in our country He is a God-fearing man. He has celebrated it in his house, why his enthusiasts and admirers who are somewhereIse should be blamed here. .He has not compelled anybody I was here on 7th a d 8th for the Parliamentary elections and when I went to my house, no-body asked me any explana ion for that. It is a voluntary effort. I cautioned every brother, about one thing ie., "If you want to bring out corruption and nepotism, dont do it individually and ask for a machinery like a Lok Pal or Lok Whip, or someone like that an impartial machinery", because the line between bringing out corruptio i a d character assassinations is "razos's sharp". One is prone to step into that, because, we are human beings.....Let us not commit that sin. So I hope this will be clear and last but not the least, the role of the opposition in the Assembly, with a broad constitutional provision relating to this House, the Rules of this House, give enough opportunity to everyone to express his feelings most vehemently, but where is the need for using extra constitutional powers to down-grade this House? If my friends in the opposition have hundreds of complain's against the Ch ir, Sir, I tell them, "we have millions of complairts". Yet that Chair is the Lord of this House, as disciplined M.L As and Members of this House, we have to bow down. .and we have to keep up the dignity of this House. Is breaking the mike or standing on the chairs . or such actions, add to the dignity of the House. You are elders. You should teach us and it is not for me to point out.

I accuse the opposition that they have lowered the dignity of the House and the Chair. I accuse the Opposition that they have caused hatred between the Caste and Community, taking advantage of misleading the House and the public for having accused the Chair, this plat from. I accuse them of This "No confidence" is against my brotheren and the Opposition, but not to this Government. So the people will say, not far away, that there was a doctor, who knew the anatomy of this community and the State, cured it of all ills and made it hale and healthy, happy and prosperous.

(శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, అవిశ్వాస తీర్మానముపైన ప్రారంభం అయిన చర్చలో మిత్రులు ప్రతిపక్షమునుండి గాని అధికార పక్షము నుండి గాని ఏదృక్పథముతో ఏ వుద్దేశముతో యీ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందో వారు తమ తమ అభిప్రాయాలు చెబుతున్నారు. నాకంటే మొదట మాట్లాడిన

మిత్రులు కమ్యూనిస్టు పార్టీవారు కూడ యీ అవిశ్వాస తీర్మానముతో పరీక్షనిస్తూ భాగస్వాములు కావడం మాకు ఆశ్చర్యం కలిగించిందని వేరొక్కన్నారు. మేము దానికి వెంటనే సమాధానం చెప్పడంకంటే నా ఉపన్యాస భాగములో సమాధానము మిత్రులకు దొరకుతుందని ఆశిస్తున్నాను. ఈనాడు యీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి యీ ప్రభుత్వములో అధికారములో వున్న పార్టీనిగాని మంత్రివర్గాన్నిగాని బర్తరఫ్ చేయడానికి లేక తొలగించడానికి యిప్పుడికప్పుడే చర్యలు తీసుకుంటున్నారనే విషయము వాస్తవం కాదని అధికార పక్షము వారికి ప్రతిపక్షము వారికీ తెలుసు. ఈ రాష్ట్రములో యీ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన నుండి—కాదు ఎన్నో సంవత్సరాల తరబడి స్వాతంత్ర్యం వచ్చిననాటినుండి ఎప్పుడు ఏ ప్రభుత్వం వచ్చినా ఏ ముఖ్యమంత్రిగారు వచ్చినా—ఏ వాగ్దానాలు అయితే చేస్తున్నారో వాటిని అమలు పరుస్తున్నారా? ప్రజా సమస్యల పరిష్కార ప్రారంభం అవుతుందని కొండంత ఆశతో ఎదురుచూస్తున్న ప్రజల ఆశయాలు, కోరికలు నెరవేరుతున్నాయా? ప్రతిపక్షములో వున్నా అధికార పక్షములో వున్నా రాజకీయ రంగంలో వున్నవారు యుద్ధప్రాతిపదికమీద వేగంగా త్వరిత గతిన ప్రజా సమస్యలను పరిష్కరించడానికి బాధ్యతతో ముందుకు పోతున్నాం, పోయినాం, పోవడం ప్రారంభించామనే ప్రభావం ప్రజలపైన పడే విధంగా కనీస ఎచీవ్‌మెంటు లేకపోతే మాంధాత కాలమునుండి కొనసాగినట్లే యథా తథంగా పరిపాలన దొర్లిపోతుంది అనే పద్ధతిలో యీనాడు పరిపాలన కొనసాగించితే దానికి బాధ్యతగల ప్రతిపక్షము ప్రజాస్వామ్యములో ప్రజల సమస్యల పరిష్కారంపట్ల విశ్వాసంతో ప్రతిపక్షం టపిగ్గా కూర్చోడానికి అవకాశం లేదు. తొందరపాటుతో ఆదుర్దాతో ప్రజల అత్యవసర సమస్యలను పరిష్కరించడానికి యీ ప్రభుత్వం పూనుకోలేదని, ప్రారంభించలేదనే ఆగ్రహంతో యీ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించారని ఎత్తిచూపించడానికి యీ అవిశ్వాస తీర్మానముతో సంబంధం పెట్టుకొని భాగస్వాములై ఒకటి రెండు మూడు నాలుగు అని సమస్యలను ఎత్తిచూపిస్తూ ముందుకు వస్తున్నామని ధైర్యంగా మనవి చేస్తున్నాను. నేను లోతుగా పోవడానికి సమయం లేదు. దురదృష్టవశాత్తు మా సమయాన్ని మీ అనుగ్రహముతో వారే సంపాదించుకుంటున్నారు. కార్యక్రమాలు నెరవేర్చవలసిన బాధ్యత వారికి వుంది విమర్శించవలసిన బాధ్యత మాకు వుంది. భూముల దురాక్రమణ యితర దురాక్రమణలతోపాటు యీ సమయ దురాక్రమణ కూడ అధికార పక్షమువారు చేస్తుంటే అధ్యక్షా, యిక మీరే మాకు సహకరించాలి తప్ప గత్యంతరం లేదు.

ఇక మొదటి విషయం. ఇందిరాగాంధి నాయకత్వాన 20 అంశాల కార్యక్రమం తీసుకుంటే యీ ప్రభుత్వము వచ్చిన తరువాత—రాకముందు-పునశ్చరణ చేస్తున్న మౌలికమైనటువంటి అంశాలవైపు వారి అభిప్రాయాన్ని ధ్యానాన్ని సభ్యులను ఆకర్షించడానికి సవినయంగా మనవి చేస్తున్నాను. అవినీతి విషయం. నాకు తెలుసు యిది ఒక్కనాడు అమాంతంగా వచ్చినటువంటిది కాదు. తర తరాలుగా సామ్రాజ్యవాదులనుండి వచ్చినా, 30 సంవత్సరాల స్వాతంత్ర్య పరిపాలనలో యీ దేశములో అవినీతి కర్మకమంగా పేరుకుపోయింది. కుప్ప

తివ్వలుగా పెరిగింది. కొండంతగా పెరిగింది. ఈ కొండంతగా కుప్పతిప్పలుగా వున్నటువంటి అవినీతిని తగ్గించడానికి కంకణం కట్టుకొని రాజకీయాల్లో వున్న వారు పూనుకోకపోతే తగ్గుతుందా? తగ్గించే కార్యక్రమములో అవినీతిపైన యుద్ధం ప్రకటించాము సర్వనాశనం చేస్తాము యీ రాష్ట్రములో యీ దేశంలో అవినీతి ప్రజాస్వామ్యానికి పరమ శత్రువు అని ముందుకు వస్తున్నారా? కనీస ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే నీతితో ప్రజలపట్ల ప్రేమతో ప్రజా స్వామ్యం మీద విశ్వాసముతో కార్యక్రమాలకి పూనుకోవాలి. అవినీతి ఏ రూపములో వున్నా ఖండించాలి, ఛేదించాలి అనే వున్నతమైనటువంటి సంకల్ప బలం అవసరమని అధికార పక్షములో వున్న ఆసంఖ్యాకులకు మనవి చేస్తున్నాను.

1-00 p.m. ఈవేళ మన మధ్య యుద్ధం ఏదో కురుక్షేత్రంలో అర్జునునికి వచ్చిన సందేహం కాదు. అలాగే అన్నదమములకు వచ్చిన సందేహం కాదు. మొన్న గవర్నరుగా ఉండి ఇక్కడకు వచ్చేప్పటికి గంగాజలంతో పుణ్యాలు అన్నీ వదలుకొని పాపాలు నెత్తిన పెట్టుకున్న చెన్నారెడ్డిగారు కారణం అని కూడా నేను చెప్పడం లేదు, వీన్ని తరాలనుంచి అవినీతి వచ్చినప్పుడు ఆ అవినీతిని ఖండించడానికి, ఛేదించడానికి, తగ్గించడానికి ఈ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమం ఏమిటి? నేను సామాన్యుడిగా బజారులో, రైతులలో, కూలీలమధ్య మెలుగుతూ ఉంటాను. వందలాదిమంది మిత్రులతో సన్నిహిత సంబంధమున్న నాతోబాటు జనతా మిత్రులు, అధికార పక్షంలో అధికంగా ఉన్న మిత్రులు కూడా సామాన్య ప్రజలకు దగ్గరగా ఉన్నారు, ఎక్కడికి వెళ్లినా ఆ ప్రజలు ఏమి అంటున్నారు? ఇది ఆశ్చర్యకరంగా ప్రతివారు చెబుతున్నారు. ఎన్నడూ కనివిని ఎరుగని అవినీతి ఈనాడు పరిపాలనలో కొనసాగుతున్నది. ఇది దేశం బాగుపడే సమస్య లేని ముక్కుమీద వేలు వేసుకొని కోపంతో కొందరు, ఆగ్రహంతో కొందరు, ఆశ్చర్యంగా కొందరు, నైరాశ్యంతో కొందరు, నిరుత్సాహంతో కొందరు చెబుతున్నారు. ఎన్ని వాగ్దానాలు చేసినా, ఎవరిని నమ్మినా మోసం చేసేవాడే తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం చేసే వారు లేరు అని నిరాశతో, నిస్పృహతో వేలాదిమంది యువకులు బజారులో పడి కొన్ని సందర్భాలలో అరాచకానికి కూడా పాల్పడుతున్నారు. అవినీతి అధికంగా ఉంది. మీరు అవినీతికి వ్యతిరేకంగా ఎందుకు యుద్ధం ప్రకటించడం లేదు. అవినీతిని ప్రోత్సహించడం, రక్షించడం ప్రారంభమైంది. షష్టిపూర్తి ఉత్సవం ఒక మనిషికి సంబంధించి, ఒక వ్యక్తికి సంబంధించి, కుటుంబానికు సంబంధించి, మిత్రులకు సంబంధించిన ఘట్టాన్ని అది, నేను ఒక స్నేహితుడుగా భాగస్వామి అయితే సంతోషిస్తాను. కాని అది రాజకీయాలలోపడి, రంగంలోపడి అనేకమంది స్వార్థపరులు, అనేకమంది స్వార్థంకోసం భజనచేసే భజనపరులు తయారైనారు. చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి అనే సందర్భాన్ని పురస్కరించుకొని వారిలో ఉన్న అమాయకత్వాన్ని లేక సహజంగా వయసువల్ల వచ్చినటువంటి ధోరణితో చేసివల్ల నాకు, నా కుటుంబానికి, నా దేశానికి మంచి జరుగుతుందనే విశ్వాసంతో ఉన్నారేమో నాకు తెలియదు. దాన్ని ఈనాడు ఒక రాజకీయ సమస్యగా దేశంలో తయారు చేసింది ఎవరు? ప్రతిపక్షాలవారు కాదు, కాంగ్రెస్ నాయకులు, కాదు, కాంగ్రెస్ మండలి కాదు. వారి పార్టీలో ఉన్నటువంటివారు

వారిచుట్టూ తిరుగుతున్న వందిమాగధులు ఎవరైతే ఉన్నారో వారు దీని అసరాగా తీసుకొని వారిని సంతృప్తిపరచడ నికి అనేక దుర్మార్గాలకు దిగజారి ఈనాడు పట్టిసీమ ప్రాజెక్టుని భ్రష్టు పట్టించారని విచారంగా చెప్పక తప్పదు నా దగ్గర సంపూర్ణంగా ఆధారాలు పెట్టుకొని నేను ధైర్యంగా మనవిచేస్తున్నాను. బాపిరాజు విద్యాసంస్థలవారు పశ్చిమగోదావరిజిల్లాలో ఈ పట్టిసీమ ప్రాజెక్టు ఉత్సవాన్ని బ్రహ్మాండమైన వేడుకగా ఎందుకు జరిపారు? బాపిరాజు విద్యాసంస్థలను మన ప్రభుత్వం తీసుకోబోతున్నదని తెలియదా? విద్యామంత్రిగారు సమాధానము చెప్పలేదా? దానిని గురించి ఒక ఎంక్వయిరీ కమిషను పెట్టలేదా? వన్ మాన్ కమిషను రిపోర్టు అడగలేదా? 30 లక్షలు, 35 లక్షలు నష్టపరిహారం ఇవ్వవలసిన పరిస్థితి వస్తున్నది, వచ్చి కూర్చున్నదని తెలియదా? అది నిజం. ఆ సంస్థలు పట్టిగా తయారైనాయి. ఎవరైనా అతని ఇల్లు, వాకిలి అమ్మి, ఆస్తి అమ్మి తయారు చేసారా? 20, 30 సంవత్సరాల చరిత్రలో ప్రజలపై అన్ని విధాలా చందాలు వసూలు చేయలేదా? ఎన్ని విధాల డబ్బు భోగు చేయలేదు? ధర్మ కార్యంగా ఎన్నిసార్లు చేయలేదు? అంతా చేసి 30 లక్షలు సంపాదించుకొని ఈనాడు వందిమాగధులుగా ఒక ముఖ్యమంత్రిని పట్టుకొని భజనచేస్తూ దేశానికి అరాచకాన్ని తయారు చేసే పద్ధతిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇటువంటి అవకాశాన్ని విచక్షణ లేకుండా బాధ్యతను విస్మరించి అందులో భాగస్వామి అయిన మంత్రే కాని ముఖ్యమంత్రే కాని ఈ ప్రజాస్వామ్యంలో సమాధానము చెప్పకతప్పదు. అటువంటి ముఖ్యమంత్రిపైన నేను అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ ధైర్యంతో సవాల్ చేస్తున్నాను. కాదంటే సమాధానం చెప్పండి. లెజిస్లేటివ్ కౌన్సిలులో 12 అంశాలు పెట్టి అవిశ్వాస తీర్మానం పెట్టారు. వారు చూపించిన 12 కారణాలలో లంచగొండితనం, అవినీతిని గురించి పెర్కొన్నారు. ఫైనాన్సు మినిస్టరు శ్రీ రాజారాం గారు పరిశీలిస్తామని అన్నారు. క్యాబినెట్‌లో పరిశీలించి ఇవి నిరాధారమైన వేగ్ ఎలిగేషన్సు అన్నారు. అయిపోయింది. బజారులో అనుకొంటున్నారు. There is no smoke without fire. There is somewhere, some fire, going on..... ముఖ్యమంత్రిగారు, మంత్రులు అదేపనిగా లంచగొండితనం చేస్తున్నారని వైల్డు ఎలిగేషన్సు పెట్టడానికి నేను తయారుగా లేను. కాని ఈ మంత్రివర్గంలో ఏదో ఒకచోట ఈ అవినీతిని ఆధారం చేసుకొని స్వార్థ ప్రయోజనాలు పరిపూర్ణం చేసుకునేటటువంటి ఒక కాకస్ ముఠా కూర్చున్నది. అది ఎవరి ఇంటిలో ఉందో, ఏ గూటిలో ఉందో, ఏ రూపంలో ఉందో ఎవరిమనసును వారు పరిశీలించుకోమని మనవిచేస్తున్నాను. నేను అంతకన్నా ఎక్కువగా లోతుకు పోను. ఈ బాధ్యత ఎవరిదో ఆలోచించండి. బంధువులు, మిత్రులు, దూరపువారో, కన్నకొడుకో ఇటువంటి కాకస్‌గా తయారై పోయి ఈ దేశంలో అవినీతిని తొలగించవలసిన బాధ్యత ఉన్న సమయంలో అవినీతిని సృష్టిస్తూ దేశంలో అవినీతి అనే కొండను హిమాచల్ పర్వతంలాగ తీసుకొని పోయేటటువంటి పరిస్థితికి ఒడిగడుతున్న దుర్మార్గులను ఒకసారి పైటకు లాగి వారి దుర్మార్గాన్ని ఖండించవలసిన అవసరం ఉందని కాంగ్రెస్-ఐ పక్షంలో ఉన్న సభ్యులను కోరుతున్నాను. మాకు ఆ బాధ్యత లేదు, బాధ్యత ఉన్నా

ఆ శక్తి లేదు. ఆ శక్తి ఉన్నది అనుకున్నా ఆ సహకారం రాదు. మీ కోసం కాదు. నా కోసం కాదు, మిమ్ములను నమ్మి గెలిపించిన లక్షల, కోట్లమంది హృదయాలలో రాజీంబవళ్ళు గూడుకట్టినటువంటి పవిత్రమైన దేశభక్తి, దేశ సేవను మనసులో పెట్టుకొని చెబుతున్నాను. మీరు నిష్పక్షపాతంగా, పార్టీరహితంగా అవినీతి అనే ఈ రాక్షసిని సర్వనాశనం చేయడానికి ఏమి చేయాలో బాధ్యతతో విచారించమని మనవి చేస్తున్నాను అంతకంటె అవినీతిని గురించి మాట్లాడడానికి సమయం లేదు.

పోలీసు విధానం గురించి ఒక మాట చెప్పాలి. పోలీసు మంత్రిగారు ఇప్పుడు ఇక్కడ లేరు, పోలీసు కార్యక్రమానికి వెళ్ళి ఉంటారు. ప్రజల జీవితంలో అవినీతి తరువాత జ్ఞాపకం వచ్చేది పరిపాలనలో పాలకవర్గానికి ప్రాతినిధ్యం వహించే ఏజన్సీ ఏదంటే పోలీసు. మంచిని కాపాడవచ్చు. చెడునుతొలగించివేయడానికి సంబంధించిన చట్టాలు ఉన్నాయి. నేను పోలీసు డిపార్టుమెంటుయొక్క పాత్ర గురించి సిద్ధాంతాలలోకి పోదలచుకోలేదు. చెన్నా రెడ్డిగారి మంత్రివర్గం గురించి కాదునా ఉద్దేశం. తరతరాలుగా అధికారంలో ఉన్నటువంటి భూస్వామ్య వర్గం పెట్టుబడిదారీవర్గం, లంచగొండి వర్గం మొదలైన వర్గాలకు పోలీసు డిపార్టుమెంట్ జానిసలుగా పనిచేస్తూ వచ్చారు. వీరి చేతిలోని పని ముట్టుగా పని చేస్తూ వచ్చారు. వీరి చేతిలో ఆయుధంగా పనిచేస్తూ వచ్చారు. వెలాదిమంది రక్షిత కౌలుదార్లను తెలంగాణా ప్రాంతంలో భూ స్వాములు తొలగించారు. అది పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, ఇన్‌స్పెక్టరు సహాయంతో తప్ప ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను. లక్షల ఎకరాల బంజరు భూములను, ప్రభుత్వ భూములను వేద ప్రజలు దున్నుకుంటూ ఉంటే బేవకూలుచేసి భూస్వాములు తమ ప్రక్కకు తీసుకొని వారి సహాయంతో దున్నుకుంటున్నారు ఆ పోలీసుకు లంచాలు ఇచ్చి, ప్రాణాలించి, తినిపించి. పార్టీలు ఏర్పాటుచేసి ఆ ప్రాంతం అంతా తమ రాజ్యం అనిపించుకొని ఏలుతున్నారు. సబ్ ఇన్‌స్పెక్టరుగారు తమ చేతిలో ఉంటే ఆ భూస్వామికి 20, 30 గ్రామాలలోని ప్రజలంతా గడగడలాడవలసిందే. ఇటువంటి వ్యవస్థను మార్చలేమా ? మార్పులు పోత్సహించే ప్రారంభం ఇది. ఆ నూతనత్వం, ఆ ఆత్మవిశ్వాసాన్ని ప్రజలలో పుణికొల్పి అంకురార్పణ చేయగలిగిన ఆత్మ సంతృప్తి,
1-10 p.m. కలిగించటానికి అయినా మీరు నోచుకోరా ? మీకు ఆ పరిస్థితి లేదా ? మీకు ఇంత పెద్ద ప్రభుత్వాండ మైన మెజారిటీ ఇచ్చినటువంటి ప్రజలు నిజంగా మా అందరికీ, మీ అందరికీ దేవతలు. వారి వల్లనే, వారి ఆశీర్వాదంవల్లనే, వారి కోరికలవల్లనే వారి కొరకే వారి చేతనే మనం అంతా ఉన్నాము, ఉంటాము కూడ. అటువంటి పవిత్రమైన ప్రజాస్వామ్యాన్ని రక్షించవలసిన బాధ్యత కలిగిన, ఆ ప్రజాస్వామ్య జీవితాన్ని. ఆ ప్రజాస్వామ్యంలో హార్దిక హక్కులను రోజూ కాలరాచి, రోజూ నాశనముచేసి, కొంతమంది, పిడికిలిలో ఉండగలిగే ఐదుగురు, ఏడుగురు, పదిమంది, భూస్వామి వర్గాన్ని పెత్తందారీ వర్గాన్ని పోషించటానికి కావలి కుక్కలాగ పని చేసే పోలీసు డిపార్టుమెంటును మార్చలేరా? ఎందుకు మార్చలేరు ? ఈనాడు ఇప్పటికి కూడా, పోలీసు యేమి చేస్తున్నది. నిన్న నేను వెళ్లాను, మందమర్రికి.

ఒక గ్రామంలో పైరింగ్ అయింది. పోలీసువారు ఎక్కడ ఉన్నారు? భూస్వామి ఇంటిలో గ్రాగుతూ తందనాలు ఆడుతున్నారు. మరొక గ్రామంలో లాటీ చార్జి జరిగింది. మొన్న నెల్లూరులో, నిన్ననే అనంతపూరులో ఎక్కడ ఉన్నారు పోలీసులు ? రాత్రిపూట ఎక్కడ ఉన్నారు పోలీసులు భూస్వామిగారి ఇంటిలో బాగా గ్రాగుతూ గొరెల్ని కోసుకొని బరెల్ని కోసుకొని తింటూ ఉన్నారు. ఈ వాస్తవ విషయాన్ని ఆ పక్షం వారు కాదు అంటే, నేను పెట్టిన ఈ చార్జెస్‌ని, ఫలిగేషన్స్ ని శాతం అబద్ధం అని ఋజువు చేసినట్లయితే నేను తలవంచుకుంటాను మీకు ఎదురుగా. నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటులతో గెలిచిన ఒకరిద్దరు కాకపోయినా వంద మందిలో ఈ నాడు నిజంగా సత్యదూరమైన విషయాన్ని నమ్మలేరు. వాస్తవాన్ని చూస్తున్నవారు ఉన్నారు. వాస్తవాన్ని గ్రహించేవారు ఉన్నారు. వాస్తవం కొరకు పోరాడే వారు ఉన్నారు. వాస్తవం కొరకు త్యాగాలు చేసేవారు ఉన్నారు, వారు చేస్తేనే, మేము చేస్తేనే, అందరము చేస్తేనే, ఈ రాష్ట్రం ఈ దేశం బాగుపడుతుంది తప్ప ఏదో కతతో, పగతో మాడలాడుకోవలసిన సందర్భం కానేకాదు. ఎందుకు పోలీసు డిపార్టుమెంటుమీద మీరు మార్పు తీసుకొని రాలేదు ? ఇక్కడ విశాఖపట్టణంలో, విజయవాడలో బస్సులు జాతీయం చేయమని విద్యార్థులు ఉద్యమాలు నడిపితే లాటీ చార్జి, మానవపల్లిలో విద్యార్థులు ఏదో సందర్భంలో పోరాటంసాగిస్తే వారిపైన ఒకవ్యక్తి పైరింగు. మొన్న చర్చించాము శాసనసభలో నేను వివరాలకు పోవడం కాదు. అదే విధంగా మందమర్రిలో పైరింగు. నిన్న వ్యవసాయ కార్మికులు ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వంలో, భూస్వాములు ఆక్రమించుకున్న భూములు తిరిగి ఆక్రమించుకుంటామని, అవును ఆక్రమించుకుందామనే — రెవిన్యూ మంత్రిగారు, చీఫ్ మినిష్టరు గారు, పోలీసు మినిష్టరుగారు మీరు లా అండ్ ఆర్డరు చేతిలోనికి తీసుకున్నారు అన్నారు. అవును చేతిలోనికి తీసుకున్నాను. నిజంగా తీసుకున్నాను, మేము దున్నుకోవలసిన భూమి, మా తండ్రి మా తాతలు కూడా ఆ భూమి మీద కండ్లు పెట్టుకొని ప్రేమ పెట్టుకొని ఏనాడు ఆ భూమిని ఆక్రమించుకుంటాను, ఏనాడు నేను ఇళ్లు కట్టుకుంటాను ఏనాడు నా భార్య పిల్లల కడుపునిండా కూడు పెట్టి ఒక ఎకరాపొలం దున్నుకుంటాను అని చెప్పి తల్లిదండ్రులుకలలు కనికని స్వప్నాలు కనికని, నిరాశ చెంది, పూర్తిగా అనేక విధాల భానిసలాగ మారిపోయిన తరువాత ఈ నాడు అయినా మంచి రోజు వస్తుంది అని చెప్పి పదిమందిమి కలిసి అది బంచరాయి, అది ప్రభుత్వ భూమి పెట్టుబడిదారి భూమి కాదు. భూస్వామి, భూమి కాదు అని తెలిసి దానిలో పెళ్ళి. నేను ధైర్యంగానే నాగలి కట్టాను. ధైర్యంగానే జండా పాతినాను. ధైర్యంగానే పోలీసుల యొక్క ఆర్డరును 114ను ధిక్కరించాను. పాపమా ఈ దేశంలో మా కళ్ళ ఎదుట, మీ కళ్ళ ఎదుట పట్ట పగలే ఇన్ని దుర్మార్గాలు కొనసాగుతున్నాయే, ఇంత మంది దుర్మార్గులు రక్షింపబడుతున్నారే ఇంత మంది లక్షాధివతులు కోటీశ్వరులు ప్రజల ప్రాణాలను బట్టి జలగలలాగ వారి రక్తాన్ని పీల్చి బ్రతుకుతున్నారే. వారు కొంతమంది మీకు తెలిసినవారే. ఆలాంటప్పుడు నేను నా జీవనమరణపోరాటంలో నా బ్రతుకు తెరువు కొరకు నా శక్తి

ఏళ్ళ నుంచి లేని భూమి కొరకు నా గుడిశ కొరకు ఒక నాలుగుగజాల భూమి కొరకు నేను 144 సెక్షను ధిక్కరించి జండా పట్టుకొని సత్యాగ్రహము చేస్తే ఇంత ఆగ్రహమా, నీకు ఎవరి ప్రతినిధివయ్యా నీవు? ఎవరి ఏజంటువయ్యా నీవు? ఎవరివలన వచ్చినావయ్యా నీవు? ఎవరి కోసం వచ్చినావయ్యా నీవు? భూస్వాముల కొరకా ? నీకంటే ముందు ఉన్న పరిపాలకులు, అంతకంటే ముందు ఉన్న పాలకులు, వారికంటే ముందు పాలకులు, అందరికంటే ముందు ఉన్న బ్రిటిష్ పరిపాలకులు ఏ పరంపరలో, ఏ పద్ధతిలో వేద ప్రజల అభివృద్ధి కొరకు పోరాడే ప్రజలను ఏవిధంగా తుపాకీ గుండ్లకు బలి చేసినారో ఆయుధాలకు బలి చేసినారో, లాటి చార్జి చేసినారో వాళ్ళ పరంపరను కాపాడ డానికి వచ్చినావా? ప్రజా స్వామ్యమూ సిగ్గులేదు, బిడియంలేదు. ప్రజల కొరకు పోరాడుతున్నాము. నేను ఇంత కఠినంగా అనకపోతే నాకు హృదయ శాంతి ఉండదు. హృదయం శాంతించాలి కాబట్టి నేను మాట్లాడుతున్నాను. నాకు తెలుసు ఇంత మాత్రాన మీరు మారరు. ఇంకా మార్పు రావాలి. నా వెనుక ఉన్నవారు మీ వెనుక ఉన్నవారు వీరు అనేక మార్పులు చెంది ఇంత బలమైన ప్రజా స్వామ్యమైన పోరాటాలు వస్తే తప్ప ఈ సంగీతానికి చిత్తకాయలు రాలవు. ఆ మార్పు రావాలి. ఆ మార్పు కొరకు పోరాడుతున్నాను. ఆ మార్పు కొరకు తపస్సు చేస్తున్నాను ఆ మార్పు వచ్చిననాడే ఈ దేశంలో నిజంగా నిజమైన ప్రజా స్వామ్యం నిజమైన రామరాజ్యం నిజమైన స్వర్గం వస్తుంది. అదే మాకు సిద్ధాంతం అదే మాకు ధ్యేయం కావాలి. అదే చేయవలసిన లక్ష్యము అని చెప్పి అనుకుంటున్నాను. అందుకొరకే ఈనాడు ఈ పోలీసు డిపార్టుమెంటులోని నామమాత్రమైన సంస్కరణకూడా చేయలేని బలహీనమైన, దుర్భరమైన చేతగానిచవట ప్రభుత్వాన్ని అవిశ్వాసం పుట్టకపోతే ఏమనిచెప్పాలి? ఏ విశ్వాసమని చెప్పాలి? నేను చెప్పలేను. అనంతపూరులో 3, 4 తారీఖునాడు ఇళ్ల స్థలాలు మిగులుభూమి పంపిణీకై ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపును అనుసరించి ఈ నెల 7 న అనంత పూరు తాలూకాలోని 25 గ్రామాలనుంచి మూడువేల మంది వ్యవసాయ కార్మికులు రెండు వేలమంది స్త్రీలు చంటి బిడ్డలతో ప్రధాన వీధులవెంట ప్రదర్శన జరిపి తాసీల్దారు ఆఫీసు గేటువద్ద చేరుకున్నారు అప్పటికే తాలూకా ఆఫీసులో వందలాది మంది పోలీసులు సాయుధులై సిద్ధముగా ఉన్నారు. లోపలకు వెళ్ళ బోయిన ప్రదర్శకులను అటకాయించారు. తమను లోపలకు పంపించాలి లేదా ఆర్.డి.ఓ.నో తాసీల్దారునో గేటువద్దకు పిలిపించాలి అని తాలూకా ప్రజానాయకులు కోరిక పోలీసు అధికారులు పెడచెవిని పెట్టారు. ప్రదర్శకులను కలుసుకోడానికి ఆర్.డి.ఓ. కూడా నిరాకరించారు. దీనితో గత్యంతరం లేక ప్రజలు పోలీసు దళాన్ని చీల్చుకొని ముందుకు పోయారు. దానితో పోలీసులు ఏలాంటి ముందు ప్రకటన చేయకుండానే లాటీచార్జి చేశారు. 3, 4 అడుగుల కర్రలతో అమానుషంగా లాటీచార్జి చేశారు. చంటిబిడ్డల చంకన పెట్టుకొని తల్లులు ఎంత మొత్తుకున్నా వినిపించుకునే నాధుడులేడు. అనేకమంది తలలు పగిలి రక్తము కారుతున్న ప్రజలు పోవడం మొదలు పెట్టారు. పారిపోతున్న ప్రజలను ప్రదర్శనలో పాల్గొన్నారు అని, విచక్షణ లేకుండా తరిమి తరిమి కొట్టారు. అనేక రౌండ్లు బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు కాల్చారు. ఇలా ఇంకా ఉంది

అనుకోండి. ఏమిటి మేముచేసిన దుర్మార్గం? నెల్లూరులో తిరుప్పావకు 19 సంవత్సరాల నిండుయువకుడు యొక్క ప్రాణాలను బలిగొన్నారు. జనార్దనరెడ్డి గారికి బాగా తెలుసు? ఇది? ఇది సమంజసమా? చైనా దురాక్రమణా పాకిస్తాన్ దాడా? ఏమిటి అత్యవసర పరిస్థితి? ఎందుకు ఇంత కోపము? ఎందుకు ఇంత అక్కసు? ఎందుకు మీకు ఇంత పగ? ఈ పగతో పోలీసులను ఉసికొలిపే టటువంటి భూస్వాములు ఉన్నారే, వారినెందుకు మీరు ఉన్నారే ఎవరికి బలముగా మీరు ఉన్నారు? ఎవరిని మీరు ఒళవడ్డస్తూ వున్నారు. అందుకొరకే మీరు వారు కలిసి మనదేశంలో ప్రజాస్వామ్య పోరాటాలను ప్రజల పోరాటాలను అణచి వేయడానికి రక్తపుటేరులలో నుంచి, రెబ్బుతీసి లాఠీలతో తుపాకులతో అణచుతామని అనుకుంటున్నారు. నాకు తెలుసు. నా మిత్రులు అటు కూడా ఉన్నారు. స్వయంగా చెన్నారెడ్డి గారికి తెలుసు. రక్తపుటేరులలో మునిగి తేలి, విధ్వంసకాండలో మునిగి తేలి ఈ బలమైన శక్తుల యొక్క పైశాచిక కృత్యాలు అన్నిటిని ధైర్యంతో ఎదిరించి ప్రజాస్వామ్యముకొరకు అనేక త్యాగాలు చేసిన వందలాది వేలమంది అమరవీరులకు వారసుడనైన నేను నా మిత్రులు ఇక్కడ అక్కడ ఉన్న ప్రజలు ఈ పోలీసు దౌర్జన్యాన్ని ఇంకా కొనసాగనివ్వము. కొనసాగనివ్వరు. కొనసాగనిస్తే ఈదేశంలో ప్రజాస్వామ్యం ముందుకు పోదు. ప్రజాస్వామ్య ఉద్యమాలు ముందుకుపోవు. కాబట్టి మళ్లీ ఒక సారి అంతటి మౌఢ్యమైన ప్రజల జీవితంలో అతి ప్రధానమైన పోలీసు విధానంలో కూడా మార్పుని ప్రవేశ పెట్టనందుకనే అవిశ్వాసం. మరి ఎందుకూ కాదు. మేము అక్కడకు పచ్చి కూరోటానికి కాదు. మైకములో ఉన్న మిమ్ములను, మాయలో ఉన్న మిమ్ములను గారడీ చేస్తున్న మిమ్ములను వాస్తవ దృష్టికి ఆకర్షించడానికే ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాము తప్ప మరో ఉద్దేశం కాదు.

తరువాత రాయలసీమకు సంబంధించిన ఒక ముఖ్యమైన విషయం మీ దృష్టికి మళ్ళీ తేవాలి. అది ఒక రావణాసురుని కాష్టంలాగ, రాయలసీమకు ఇప్పటికి అన్యాయం జరిగిపోతున్నది న్యాయం చేస్తూనే ఉన్నామనుగాని దురదృష్టం వారిని వరించింది మేము ఎమి చేయాలి అన్నట్లుగా కాలక్షేపం సాగుతు ఉంది. ఎప్పుడైనా ఈ రాయలసీమ ప్రాంతాన్ని నిశ్చితంగా నైసర్గికంగా, వర్షాకృతిపరంగా వర్షాభావము లేని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడాని నిశ్చయిత్ర అయితేటువంటి శాస్త్రీయమైనటువంటి దూరదృష్టితో ఆలోచించి కొన్ని పరిష్కార మార్గాలు కనుక్కోవలసిన బాధ్యత ఉంది. అయిదేళ్ళలో మార్పు రాదు. పదేళ్లలోకూడా రాదు. ఒకవై, ముప్పయ్యేళ్ళలోగానీ మార్పు కనపడదు. అటువంటి దూరదృష్టితో ఎవరైన చేశారా ఏప్రభుత్వమైనా చేసిందా? ఏమిచేశారు? అక్కడక్కడ ఓ మూడు,నాలుగు కోట్లు డిపిఎపి. అవి కొంత ఖర్చు పెట్టడం జరిగింది అట్లా కొంత డబ్బు ఖర్చు పెడితే లాభం లేదు. ఈనాడు రాయలసీమకు కుడి కాల్వ గురించి కేంద్రానికి నవంబరులో పంపించాము అని చెబుతున్నారు. రైట్ కెనాల్ అనేది 19 టి ఎమ్ సి.తో ఉన్నట్టుంటది. నిజంగా ఈనాడు కేంద్రప్రభుత్వం ఆంగీకరించి, దానికి క్లియరెన్స్ ఇచ్చి, డబ్బు ఇచ్చి ముందుకు వస్తుందా అ చేసే వాతావరణం ఉండే సందేహాలు నాకు ప్రబలంగా ఉన్నాయి. ఎగ్రిమెంటులో ఉన్న 80వ కోటాలో

అవిభాజ్యమైన భాగంగా ఉంటూ వచ్చింది. దానికి అనేక అడ్డంకులు పెట్టే ప్రమాదాలు ఉన్నాయి. అదేవిధంగా ఎడమకాల్వ లేక 6 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేది. దాని గురించి ప్రభుత్వం ఇంకా స్పష్టంగా ప్రకటన చేయలేదు, చేయబోతున్నాము, ఆలోచిస్తున్నాము, మద్రాసుకు మంచినీళ్లు తీసుకుపోయే కాల్వపని దీనిని వేరు వేరుగా కాకుండా ఒకే కాల్వగా పెడతామని ఆలోచిస్తున్నారు అంటున్నారు. కానీ ఈ ఎడమకాల్వ కూడా తమిళనాడుకే, గాని ఆ క్రిందివారికి తీసుకువచ్చి, పెన్నాలో కలిపి, ఆ తరువాత క్రిందకు తీసుకుపోయే పద్ధతిలో ధైర్యంగా ముందు పోతున్నాము. ఇన్నికోట్లు ఖర్చుపెడుతున్నాము అని చెప్పడానికి ప్రభుత్వం తటపటాయిస్తున్నది. అసలు కుడి కాల్వగురించే ధైర్యంగా చెప్పే దిక్కులేనప్పుడు ఎడమకాల్వ గురించి పదిలపెడుతున్నారు ఇలాంటికి, ఇదివరకే తప్ప ఈ రాయలసీమకు 6, 6 లక్షల ఎకరాల భూమికి శాశ్వతంగా గ్యారంటీగా నీటిపారుదల క్రిందకు తెచ్చేటటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వం చేయగలుగుతుందని చెప్పడం ఈనాటికి నమ్మకం లేదు. అందుచేత ఈ ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. ఇది డ్రవుట్ బ్రాండ్ పరియా అయినప్పుడు, ఈ శాశ్వత కరువు ప్రాంతంలో, ఈ నాలుగు రాయలసీమ జిల్లాలకేకాదు, మహబూబ్‌నగర్ జిల్లా ఉంగ, నల్లగొండ జిల్లాలో కొంత ప్రాంతం ఉంది, ఈ ఆరేడు జిల్లాలో ఉన్న ప్రాంతాలు అన్నీ కూడా ఆ కరువు ప్రాంతాలకు అన్నిటిని కూడ కలిపి, 500 కోట్లో, 600 కోట్లో కేటాయించి కేంద్రానికి ఉండే బాధ్యతని మాకు తెలుసు — కాబట్టి రాష్ట్రం కూడా సగానికి సగం భరించి మిగతా సగం కేంద్రాన్ని పెట్టమని 300 కోట్లు టార్గెట్ పెట్టి దానికి ఒక బోర్డు పెట్టి ఇస్తేనే గానీ లాభం ఉండదు. ఈ మార్చిలో ఆ 6 పాయింట్ ప్రోగ్రాం అయిపోతోంది. ఏదో విధంగా రాయలసీమయొక్క ఈ కరువు ప్రాంతయొక్క శాశ్వతమైన అభివృద్ధికి దీర్ఘ కాలిక ప్రణాళిక వేసుకోవడానికి ఒక బోర్డు ఏర్పాటుచేసి, దానికి బలమైన

1-20p m

కార్యక్రమం తీసుకోడానికి 300 కోట్లు కేటాయించి, ముందుకు పోయినట్లయితే అప్పుడు రాయలసీమ శాశ్వత కరువు నివారణ చర్యలు, శాశ్వతంగా వారి గ్రామీణాభివృద్ధి చర్యలు, రాయలసీమలో సహజంగా ఉన్న నిజ సంపదను వెలికితీసి ముందుకు తీసుకుపోయే అవకాశాలు కనపడుతాయి తప్ప ఎప్పటికప్పుడు ఏడ్చిన కళ్ళనీళ్ళు తుడిచినట్లు 3, 4 కోట్లు కేటాయిస్తే సమస్య పరిష్కారంకాదు. కాబట్టి రాయలసీమకు నీళ్ళ సమస్యతోపాటు పారిశ్రామికాభివృద్ధి, విద్య, వైజ్ఞానిక రంగంలో తప్పనిసరిగా గ్యారంటీ ఇచ్చే పద్ధతిలో 300 కోట్లు ఖర్చు పెట్టేటందుకు నిధి ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం నిలబెట్టాలని కోరుతున్నాను. ఇటువంటి శాశ్వతమైన కార్యక్రమాన్ని చెప్పకుంటూ పదిలపెట్టడం తప్ప ఒక నిర్దిష్టమైన కార్యక్రమం వేయలేదు కాబట్టి ఈ పరిస్థితుల్లో ఈ ప్రభుత్వ బలహీనతను పెంచుచుండడానికి విమర్శించడానికి వారు చేయకుండా ఈ సందర్భంలో ప్రజాస్వామ్యం అనేది ఎందుకు పోదని, రాయలసీమ ప్రజలు ఊగుతారని మనవి చేస్తున్నాను. శ్రీబాగ్ ఒడంబడిక న్యాయమయింది. కాని ఆంధ్రులు మోసం చేస్తున్నారని, కొంతకాలం తెలంగాణాలో వచ్చిన వాతావరణమే తిరిగి రాయలసీమలో తలెత్తి ప్రవాహంగా వచ్చి ముంచెత్తేవరకు కూడా మీరు నిద్రపోయినట్లు

యితే, మళ్ళీ ఒక పెద్ద పోరాటం చేసినవారం అవుతామని మనవి చేస్తున్నాను. వెంటనే రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనికూడా మీ దృష్టికి తెస్తున్నాను నిరుద్యోగ సమస్య విషయం ఈనాడు ఆవశ్యకమైన అంశం మిత్రులు స్పష్టంగా చెప్పారు ఒక సంవత్సరంలో ఎంతమంది నిరుద్యోగులు అవుతున్నారు? 3 లక్షలు నిరుద్యోగులు అవుతున్నారని నిరుద్యోగ రిజిస్టరులో నమోదుచేసిన అంకెలు చెబుతున్నాయి. ప్రభుత్వం దానికి వేసిన పథకం ఏమిటి? ఈ రెండు లక్షల మందికి ప్రతిసంవత్సరము ఎప్పటికప్పుడు నిరుద్యోగ వసతి కల్పిస్తూ, రానున్న నిరుద్యోగ సమస్యను రోజురోజుకు క్రమక్రమంగా తగ్గిస్తూ కొంతకాలంలో అయినా ఈ రాష్ట్రంలో స్వావలంబన పద్ధతిలో ఈ నిరుద్యోగమును తొలగించి, ఎక్కడి వాళ్ళను అక్కడ గ్రామీణ వ్యవసాయంలో కుటీర పరిశ్రమలలో పెట్టే పద్ధతులలో ప్రణాళిక వేస్తేతప్ప ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు అని నేను ఈ సందర్భంలో పొచ్చరిక చేస్తున్నాను ఈ నిరుద్యోగులలో అత్యధిక భాగం గ్రామీణ ప్రాంతం వారు గ్రామీణ వ్యవసాయంలో ఇమడ్చగలిగే అవకాశం ఉన్నవారు. మీరు భూ సంస్కరణలు చిత్తశుద్ధితో తెచ్చినట్లయితే ఇందులో అత్యధికులను గ్రామీణ ప్రాంతాలలోని భూములలో, కుటీర పరిశ్రమలలో ఇమడ్చగలిగేటటువంటి ప్రకృతిసిద్ధమైన శక్తి మనకు ఉన్నప్పటికీ అది మరచిపోయి రాత్రిపగళ్ళు భూస్వాముల మీదనే దృష్టి పెట్టి భూస్వాముల భూములు తీసుకుంటున్నారో, పెరుగుతున్నాయా, వారిని కాపాడుతామా అనే ధోరణిలోనే అధికార బృందం, మంత్రివర్గం ఆలోచించినట్లయితే ఈ సమస్య మీరు పరిష్కారం చేయజాలరు. కాబట్టి ఈ సమస్య పరిష్కారం కావాలంటే మౌలికమైన మార్పు అవసరం. కుటీర పరిశ్రమలను పెద్ద పరిశ్రమలు ఏర్పాటుచేసి ఈ నిరుద్యోగ సమస్యను పారదోలాలని ఉంటుంది ప్రజాస్వామ్య శక్తుల సహకారంతో మీరు కృషి చేయాలి. అందులో విఫలమైనారు. అందువల్లనే నిరుద్యోగుల తరపున ఈ నాడు పైదరాబాదులో ప్రతి వారం రోజులకు వేలమంది యువకులు ఊరేగింపు తీసుకు వస్తున్నారే ధారణా చేస్తున్నారే, సత్యాగ్రహం చేస్తున్నారే, గ్రామసీమలలో పోరాడుతున్నారే వారి న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి అవకాశాలు ఉండి, శాస్త్రీయమైన పద్ధతులు ఉండి, వనరులు ఉండి, చేసే బుద్ధిలేని ఈ ప్రభుత్వాన్ని ఈ సందర్భంలో ఖండించడానికే ఈ అవిశ్వాస తీర్మానంలో పాల్గొంటున్నాను తప్ప యింకొకటి కాదు. నిజంగా మీ మనస్సులో ఆ సంకల్ప బలం లేదు. There is no political will, there is no desire on your part. అందుకే మీరు వక్రమార్గం నుండి సరైన మార్గానికి రావడానికి అవసరమైన శక్తిని సంపాదించుకోండి. ముందుకు రండి. రాజాలరని చెప్పడానికి సంవత్సరకాలు చాలు. ఒక సంవత్సరం తక్కువ కాలం అన్నారు. ఒక సంవత్సరం సుదీర్ఘమైన కాలం. ఎంతకు సమస్యలు పరిష్కరించడానికి లేదు. సమస్య పరిష్కారానికి పూనుకుంటున్నారా? మీరి ధోరణి ఏమిటి? మీరి లక్ష్యం ఏమిటి? అని తెలుసుకోవడానికి ఒక సంవత్సర కాలం సుదీర్ఘమైన కాలమే. ఈ సుదీర్ఘమైన పుణ్య కాలాన్ని మీరు వదులుకున్నారు. మీరు బస్సు మిస్ అయిపోయారు. మీరు మళ్ళీ చరిత్రలో వోడిపోయిన ప్రభుత్వమని, వోడిపోతున్న

ప్రభుత్వమని, ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వమని అప్పుడే వేనోళ్ళ ప్రజలు మిమ్మల్ని కీర్తించడం చూస్తూ, చూస్తూ ఓరుకోలేక అవిశ్వాస తీర్మానంలో పాల్గొంటున్నాను. మీ పోలీసులు, మీ అనీతి విధానాలు, మీ ఇతర బలహీనతలు, నిరుద్యోగ సమస్య పరిష్కరించలేక పోవడము, అన్నిటితో బాటు, అన్నిటి వెనుక ఉన్నటువంటి, అన్నిటి మధ్య ఉన్నటువంటి, నిర్ధారణ చేస్తున్నటువంటి, మీ నెత్తుటపై, మీ బుర్రలలో సిగమెత్తి, మిమ్మల్ని కదలనివ్వకుండా జుట్టుపట్టి వేలాడుతున్న భూస్వామ్యవర్గ చేతులలో ఉన్న భూములు బయటికివచ్చేది ఎప్పుడు? ఎప్పుడు వస్తాయి? నాకు 5 ఎకరాలు వస్తుంది. 10 ఎకరాలు వస్తాయి అనేది సమస్య కాదు. నేను కోరిన 15 ఎకరాలు, 20 ఎకరాలు భూములు ఇప్పుడు వస్తాయి. తీసుకోవచ్చు. మీ చేతిలో పెట్టె బాధ్యత నేను తీసుకుంటాను. అది చేయకపోతే నేను మీ వద్ద ఎంత ప్రమాదానికి అయినా సిద్ధంగా ఉన్నాను. కానీ నా దురదృష్టం. నాకు ఎదురుగా ఉన్న పాలకులు, నాకు ఎదురుగా ఉన్న ప్రభువులు, వారి వెనుక ఉన్న సభ్యులు, ఎన్నోసార్లు, ఎన్నో వేల వేదికలలో భూపంపకరణల గురించి, చర్చించి, దేశంలో ప్రచారం చేసి, ఫలితాలు కూడా తగ్గించి, మంచి చట్టాన్ని ప్రవేశపెట్టారు. దానిని చక్కగా, జాగ్రత్తగా బాధ్యత మెలుకువతో, తెలివితేటలతో చిద్రాలు పొడిచి, నీళ్లుకార్చి, ఆచరణలో నీళ్లలో వేళ్ళు పెట్టి, నోట్లో పెట్టుకుంటే ఎంత రుచిగా ఉందో, చెన్నారెడ్డిగారిని అడిగితే చెబుతారు. ఇది మహా ఘోరము, మహా దురదృష్టకరం. ఒకానొక దశలో ప్రజలు తమ యొక్క పోరాటం ద్వారా-ప్రజాస్వామ్యమములో ఒక మంచి సంస్కరణను సాధించుకొనగలిగితే దానిని అమలు పరచడములో నీళ్ళు కార్చారు. నేను నా కళ్ళతో చూసినవి ఉన్నాయి నేను చెన్నారెడ్డిగారు ఇచ్చిన పిలుపుతో భూఆక్రమణ వారం, ఆగస్టు మొదటి వారములో అనుకుంటాను—నేను ఒకచోట భూఆక్రమణ చేశాను. బిడివో, తహసిల్దారు అక్కడ ఉన్నారు. అవి బంజరు భూములు, 250 ఎకరాలు భూస్వామి ఆక్రమించుకున్నాడు. భూస్వామి సీలింగు భూములు కాదు. అది నిజాంబాద అనే గ్రామము, ఆయన వెంకటరెడ్డి అనే పెద్ద మనిషి. నిన్న అక్కడ నుంచి పరిషత్తు వారిచ్చిన ఉత్తరం వచ్చింది. ఎందుకు రాజేశ్వరరావుగారూ. శాసనసభలో ఏమి గోల పెడుతున్నారు మీ నోటికి తాళము వేసుకుంటే మంచిది, ఈనాడు ఆ భూములు మాకు రాలేదు సరికదా తిరిగి ఆయన పట్టా చేసుకొని అమ్ముకొన్నారు. 6 ఇళ్ళ రూపాయలు సంపాదించుకొన్నారు. మొన్ననే పదిపైన రోజులయిందని వారు వ్రాశారు, అయితే క్రైమా ఫేసీ కేసు ఉందని చెప్పగానే తహసిల్దారు పట్వారీని సస్పెండు చేసి రికార్డు అంతా లాక్కుని జీపులో పెట్టుకొన్నాడు. ఈవేళ జనార్దనరెడ్డిగారి వ్యూహమా అని సస్పెండు చేయబడినది పట్వారీని కనుక ఆరు మాసాలలో విచారణ జరిపి డిస్మిస్ చేయకపోతే ఆటోమేటిక్‌గా రెస్టోర్ అవుతాడు. ఆరు మాసాలు అయిపోయింది. ఆయన రెస్టోర్ అయిపోయినాడు. ఇప్పుడు నా నెత్తి మీద కూర్చున్నాడు. ఇది మీ చట్టాల ఫలితం. ఇది మీ కార్యక్రమాల ఫలితం. దూరదృష్టితో ఈ భూస్వాముల యొక్క సమస్యను పరిష్కరించడములో ఇది పక్షపాతముతో, ఇది ప్రజా వ్యతిరేకతతో కార్యక్రమాలు చేసినట్లయితే ఈ దేశం....

అన్నింటికంటే ప్రధానమైన సమస్య ఆకలి. ఆకలికి అన్నమే దొరకదు. తలదాచుకోవడానికి గుడిసెలు కావాలని లక్షల మంది హరిజనులు నిర్భాగ్యులు లక్షాధికారులు వారు పోరాడుతూ ఉంటే నిర్బంధ కుటుంబాలు పెట్టారు. ఎన్ని ఇళ్ల మందికి ఇచ్చారు అని అడుగుతున్నాను. ఈవేళ 11 లక్షల మందికి ఇళ్ల స్థలాలు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇచ్చామని చెప్పుతున్నారు. నా అంకెల ప్రకారం నేను వేసిన కనీస లెక్కల ప్రకారం చూస్తే, ప్రతిగ్రామానికి 100 ఇళ్లు అవసరం అవుతాయి. 20 లక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. నిరుడు రు. 6 కోట్లు ఇచ్చారు. అది ఆంతకు ముందు సంవత్సరం బకాయి కాంపెన్‌సేషన్ కింద పోయింది.

ఇంకొక రు. 6 కోట్లు ఇస్తున్నారు. అవి నిరుటి దాని క్రింద పోతుంది. ఈ రు. 5 కోట్లు రు. 6 కోట్లు, రు. 10 కోట్లు ఇళ్ల స్థలాలు సంపాయించడానికే చాలవు ఇక ఇళ్లు కట్టాలి అంటే నేను వేసిన కనీస అంచనాల ప్రకారం రు. 100 కోట్లు కావాలి. 50 వేలు పైదాగ్రిబాదు—సికిందాగ్రిబాదులలోనూ, 50 వేలు గ్రామాలలోనూ అని తీర్మానము చేస్తే సమస్య పరిష్కారం కాదు. ఇల్లు కట్టుకోడానికి హరిజనులకు, గిరిజనులకు, వేదవాళ్లకి రు. 300 ఇస్తే, వారికి కోపము వస్తే ఓట్ పూర్ దీతో క్రాగేస్తారు, అది దురలవాటు అనండి. రు. 300తో ఇల్లు కట్టుకోవడం సాధ్యమా? కాదు. కనీసం రు. 2 వేలు కావాలి. శాసనమండలిలో తీర్మానము చేసినట్లుగా రు. 2 వేలు ఇవ్వండి. అందులో సగము ఋణము క్రింద ఇవ్వండి. ఆ విధంగా రాష్ట్రములో 20 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చే బృహత్తర పథకాన్ని ప్రతి సంవత్సరం 4 లక్షల మందికి అయినా పెట్టకపోతే ఇది సాధ్యము కాదు. రైతుల గురించి ఒక మాట చెపుతున్నాను. రాష్ట్రములో వండిన ధాన్యములో 15 లక్షల టన్నుల ధాన్యం కొంటామని చెప్పడం జరిగింది. మార్కెటబుల్ సర్‌ప్లస్ 35 లక్షల టన్నులు అయితే కేవలం 5 లక్షల టన్నులు మాత్రమే యఫ్‌సిఐ ద్వారాను, స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారాను కొనడం జరిగింది. సరయిన ధర కూడా లేకుండా కేంద్రము నిర్ణయించిన అశాస్త్రీయ ధరకు కూడా పూర్తిగా రైతాంగము నుండి కొనకపోతే ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఏదో సమాధానం చెప్పుకోవడం వంటి దృష్టితో వ్యవహరించడం పనికిరాదు, ప్రతిపక్షాలు, స్వపక్షాలు రైతాంగము యొక్క సమస్యలు పరిష్కరించాలి చెపుతూంటే, ఈనాడు రైతుకు గిట్టుబాటు ధర కోసము కేంద్రముతో పోరాడి అది సాధించకుండా, మార్కెట్ సర్‌ప్లస్ ధాన్యాన్ని, పొగాకును, ప్రత్తిని కాని ఇతర ఆహారధాన్యాలను కాని కొనకుండా ఉన్న ఈ ప్రభుత్వాన్ని ఈ సందర్భములో అభినందిస్తున్నానని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

re: News item in Hindu about Medical and Helth Department not knowing the where abouts of 800 State Gove rnment Doctors.

ANNOUNCEMENT

re: Programme for filing nominations, etc, to various Railway Users Consultative Committees, etc.

Mr. Deputy Speaker :—I am to announce the following programme for nominations. etc for various Railway Users, Consultative Committees; etc..

Time for filing nominations		20-3-1979
Scrutiny will take place		21 3.1979
Withdiawal	:	23.3.1979 upto 1.35 p.m

Now, the House stands adjourned till 4 00 P.M.

(The House, then adjourned)

(The House reassembled at 4.00 p.m.)

(Mr. Deputy Speaker in the Chair)

Matters Under Rule 229:

re: News item in 'The Hindu' about the Medical and Health Department not knowing the whereabouts of 800 State Government Doctors.

The Minister for Health and Medical (Sri A. Madan Mohan):- Sir, as per the records available with the Government the number of doctors whose whereabouts reportedly not known is 801 but not 800 as reported in the news item published dated 12-3-1979. Government have issued orders to 391 since 1974 to proceed abroad to take up various assignements. Out of the 391 doctors, 317 were permitted to go abroad for higher studies and employment and for short visits at their own cost by taking extraordinary leave or such leave to which they are eligible. The remaining 74 doctors have been permitted to proceed abroad on foreign assignements. Some of them have been permitted to take extraordinary leave and accept employment in various countries for specified periods. Out of the said 391 doctors, 222 have already completed the period of permitted stay and they are overdue. All of them have been issued notices to return to India failing which disciplinary action will be taken against them for overstay abroad. There are 9 Deputy Civil Surgeons who are unauthorisedly absent from service and against whom disciplinary action has been initiated In the case of another 97 Government doctors the

re : News item in Hindu about Medical and Health Department not knowing the where abouts of 800 State Government Doctors.

Government have already taken necessary disciplinary action under C.C,A. rules after consulting Public Service Commission. They have been removed from service. There are 60 Civil Assistant Surgeons who are at present facing disciplinay action under the said rule for the unauthorised absence. In these cases enquiry officers have been appointed and the action is in progress. Further action will be taken by the Government in respect of these 66 doctors as soon as the report from the enquiry officers are received The rest of the 238 doctors who have been either resigned from service or did not join duty or left the department without notice action is being taken in respect of these doctors to publish the show cause notices in the Andhra Pradesh gazette as their addresses are not available with the Government.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— అధ్యక్షా, మంత్రిగారు చదివిన స్టేట్ మెంట్‌లో 200 చిల్లర—మరికి '73లో గాని, '74లో గాని నాలుగేళ్ళు చదువుకోడానికి, ఉద్యోగాలు చేసుకోవడానికి సెలవు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. అసలు, చదువుకునేవారు ఉద్యోగం ఎందుకు చేస్తున్నారు? ఈ దేశంలో చదువుకుని యీ దేశంలో ప్రజలకు వైద్య సహాయం చేయకుండా విదేశాలకు వెళ్లి చదువుకుంటామనే పేరుతో అక్కడ ఉద్యోగాలు సంపాదించుకుని, డబ్బు సంపాదించుకుంటున్నవారికి యీ డిపార్టుమెంటు ఎందుకు సెలవు ఇచ్చింది? పోనీ, సెలవు ఇచ్చినా—నాలుగేళ్ల తరువాత కూడా వారు చేరకపోతే, ఆటోమాటిక్‌గా వారిని పనిలో నుంచి తొలగించి, ఆ స్థానాలను భర్తీ చేయడానికి ఎందుకు చర్య తీసుకోలేదు? కాళ్లకు బంధంవేసే చూట్లు వుంటే, ఆ చూట్లను మార్చడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది ?

Sri A. Madan Mohan :—To dispense the misgivings or misunderstanding on the part of the hon. Member or other Members, I would like to make it clear that after this Government has taken charge and even when we have taken the backlog of two months prior to this Government came into existence, only 29 doctors were allowed on specific reasons. No doubt this Government has the responsibility because it is a successor Government to the previous Government Now the difficulty is, these doctors also are governed by C.C.A. rules. We can't make a special category rules for the doctors, because C.C.A. rules are equally made applicable to all Government servants. In that it entails a long cumbursome procedure it will not be temable and it does not stand to scrutiny in the court, because they have a right to go to the court by way of a writ. In that, if even a smallest procedure is circumvented they will find fault with us and ultimately the writ petitions are allowed. That is the difficulty in the situation, Now I can also furnish further particulars

to the Members Out of 391 which I have referred to 179 have been allowed for a short visit of three months. 33 doctors have been allowed for two years, 14 doctors are allowed for three years, 16 doctors have been allowed for 4 years, 74 doctors have been allowed for 4 years and 11 months on foreign assignments. That is usual. Whenever a foreign country requests the State Government through the Government of India, they requisition the services of some doctors as a measure of goodwill Each State sends certain people. Under that category we have only sent 71 doctors Under the Common wealth Fellowship there are three doctors, under W H.O. we have deputed one doctor.

(శ్రీ పి సుందరయ్య :— అధ్యక్షా, ఇతర దేశాలవారు మన సహాయము కోరితే, అప్పుడు అక్కడ వైద్య సహాయం చేయడంకోసం పంపించడానికి — అది మూడు సంవత్సరాలు గానివ్వండి, అయిదు సంవత్సరాలు కానివ్వండి, పంపించడానికి అభ్యంతరం లేదు ఈ రెండేళ్లుగాని, మూడేళ్ళుగాని, అయిదేళ్ళుగాని సెలవు పెట్టినప్పుడు, కొత్త డాక్టర్లను ఆ స్థానాలలో రిక్రూట్ చేయనప్పుడు,—సరే కొంతమందికి ఛాన్సిచ్చారు — రెండు మూడేళ్ల తరువాత కూడా వారు రాక పోతే, ఆ రానివారి కొరకు ఎందుకు చర్య తీసుకోలేదు? 239 మంది ఎక్కడకు వెళ్లారో, ఏవిధంగా ఉన్నారో, అసలు వున్నారో లేదో, వారు వస్తారో రారో కూడా తెలియదు. ఆ ఉద్యోగాల గురించి ఎమిటి చేస్తున్నారు? అటువంటి వారిపై కూడా చర్య తీసుకోవడానికి మీకు హక్కు లేదా? వారు కోర్టుకు వెళ్లడానికి వారికి హక్కు వుంది, మన డబ్బు నెలకు తీసుకుని వారు వెళ్లిపోతే వారిపై చర్య తీసుకోవడానికి యీ గవర్నమెంటుకు ఏమీ హక్కు లేదా ?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :— హక్కు లేదనలేదు. వారిపై చర్య తీసుకోవడం జరుగుతున్నది ఆలస్యానికి మూలం కావడం—యీ సి.సి.ఎ రూల్సు ప్రకారం — కంపల్సరీ ప్రొసీజర్ వుండడంవలన ఆలస్యం జరుగుతున్నది. కొంతమంది డాక్టర్లు చనిపోయారు. కొంతమంది చెప్పకుండా వెళ్లారు. వారిఎడ్రసెస్ లేవు. రూల్సు ప్రకారం గెజిట్ నోటిఫికేషన్ యిచ్చిన తరువాత మాత్రమే యాక్షన్ తీసుకోవడానికి వీలవుతుంది. గవర్నమెంటు యాక్షన్ తీసుకోవడానికి వెనుకాడడం లేదు. యాక్షన్ తీసుకోవడం ప్రాసెస్‌లో వుంది.

(శ్రీ పి. సుందరయ్య :— ఈ చేకెట్‌గా వున్నవాటిని సంబంధించిన వారిలో కొంతమంది చెప్పకుండా, కొంతమంది చెప్పి పారిపోయారు, వారి స్థానాలు వారికి జాగ్రత్తగా విడిచిపెట్టి కూర్చుంటున్నామా ?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :— నేను ఇప్పుడే మనవిచేశాను. అది వారికి విడిచిపెట్టడం కాదు. రూల్సు ప్రకారం యాక్షన్ తీసుకుని ఆ స్థానాలు ఖాళీ చేయడం జరుగుతుంది.

re : Strike by the Auto Rickshaw Drivers.

రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎ. వెంగళరెడ్డి) :—అధ్యక్షా, హైదరాబాద్ సిటీలో నాలుగైదు రకాల ఆటో రిక్షా యూనియన్స్ వున్నాయి. వారంతా కలిసి నాకొక మెమొరాండం ఇచ్చారు. చార్టులాగా కొన్ని డిమాండ్సుతో ఆ రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ డిమాండ్సుపై బడ్జెట్ అయిన తరువాత కూర్చుందామ్, ఒక నిర్ణయానికి వద్దాము అని అంటే, వారు త్వరపడడం వలన, 12-3-79న వారితో చర్చించాను. పెట్రోల్ ప్రైక్ను దృష్టిలో పెట్టుకుని ఎంత రెయిజ్ చెయ్యాలి, అనే విషయం సమగ్రంగా అన్ని విషయాలూ దృష్టిలో పెట్టుకొని గవర్నమెంటు ఎగ్జామిన్ చేస్తుంది. రీజనబుల్‌గా వున్న ఐటెమ్స్‌పై రేట్సు పెంచడానికి గవర్నమెంటు అనుకూలంగా ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—ఇది పబ్లిక్‌కు చాలా ఇన్‌కన్వీనియెన్స్ కలగజేస్తున్న విషయం. ఆ చేసే నిర్ణయం అతిత్వరగా చేసి, వారికి న్యాయంగా చేయవలసిన ఇంక్రీజ్ చేసి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను

శ్రీ ఎ. వెంగళరెడ్డి :— న్యాయమైనవి తప్పక విచారించి, అతిత్వరలో చేస్తాం.

శ్రీ పి. సుందరయ్య :—చుట్టుప్రక్కల, తమిళనాడు, మహారాష్ట్రలలో మినిమమ్ రూపాయి. నిర్ణయం తీసుకోడానికి ఆలస్యం ఎందుకు? ఇంతలో అంత దీర్ఘంగా ఆలోచించవలసిన దేముంది?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—తమిళనాడు చేసింది, అది పేపర్లో చూశాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—బొంబాయిలో మరుసటి దినమే వారు చేశారు. ఇక్కడ నిర్ణయించడాని కేమిటి కష్టం.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—మన వద్ద కూడా చేద్దాం. I will do it.

re : Resignation by the Panchayat Raj Minister.

శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు) :—అధ్యక్షా, 229 క్రింద నేను ఇంకో నోటీసు ఇచ్చాను. ఈ దినం ఉదయం ప్రతికలలోను, రాత్రి రేడియోలోను మంత్రాలయం, రాఘవేంద్రస్వామి ఆలయంలో శ్రీ వీరన్న గారికి సంబంధించిన సంఘటనపై మన మంత్రి బాగారెడ్డిగారు, పార్లమెంటరీ సెక్రెటరీ కృష్ణమూర్తి గారు వీరిరువురూ రాజీనామాలను ముఖ్యమంత్రిగారికి అందజేసినట్లుగా, తదుపరి కాబినెట్ సమావేశంలో కూడ దీనిపై చర్చ చేసినట్లుగా వార్తలొచ్చాయి. ఇది వాస్తవమేనా? మంత్రిగారు, కృష్ణమూర్తిగారు తమ రాజీనామాను ముఖ్య మంత్రిగారికి సమర్పించారా? ఏ కారణంపై సమర్పించారు? విశదీకరించ వలసిందిగా తమద్వారా నేను ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను. దీనిపై

తీసుకున్న చర్య ఏమిటో కూడా వివరించవలసిందిగా నేను తమద్వారా ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను.

4-20 p m. డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, వారుభయులూ గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రాజినామా మర్పించిన మాట నిజమే. కాని మంత్రి వర్గంలో చర్చించారు అన్న మాట సరైనది కాదు. నాకు రాజీనామాలు అందిన తరువాత వారితో మాట్లాడి వివరాలు చూచిన తరువాత నేను ఆలోచన చేస్తున్నాను. ఇంకా మాట్లాడడం కాలేదు. ఇది ఇప్పుడున్న పరిస్థితి. కారణాలు ఏమిటో పత్రికలలో సమగ్రంగానే వచ్చాయి. మంత్రాలయం సంఘటన సందర్భంలో అనవసరంగా వారిపై అభాండాలు వేస్తున్నారనే బాధతో వారు రాజీనామా చేసారు.

re: (4) Closure of Colleges in Vizag due to clashes between Students.

(శ్రీ) యం. ఓంకార్ :— అధ్యక్షా, ఫిబ్రవరి 26వ తారీఖు నుంచి యిప్పటి వరకు విశాఖపట్టణంలో యూనివర్సిటీ చాని సుబంధ కళాశాలలు మూసివేయ బడి ఉన్నాయి. దురదృష్టమైన సంఘటన. అక్కడ కుల ప్రాతిపదిక మీద తగాదాలు రేగడం, అది నిత్యం జరుగుతూనే ఉన్నాయి. పరీక్షల సమయం వచ్చినది. సత్వరం సమస్యను సామరస్యంగా పరిష్కరించి యూనివర్సిటి, కాలేజీలు నడిచేటట్లు ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

Dr. M. Channa Reddy :—Sir, this case relates to unrest among the students of various colleges in Visakhapatnam town. Most of the stndents in Andhra University at Visakhapatnam do not belong to the district. Several of them studying there, have no permanent residence and they come from outside places leaving the hostels within the precincts of the University. Clashes occured during the two groups of students prior to 25—2—1979. Clashes started when one group of students teased a girl student and another group objected it. Registrar, Principals of three colleges and some University Professors of Andhra University tried to passify the student groups. Having failed to passify the students, the University was closed from 26—2—1979 to 15—3—1979. The University authorities have been doing their best to maintain peace. Police enquiries show that there is likelihood of trouble between the two groups after reopening of the University. The University authorities are taking steps to avoid such clashes. All other educational institutions in Visakhapatnam town are functioning normally and the situation is calm.

(శ్రీ) పి. వెంకటాద్రి (నూజివీడు) :— నేను దీనిపై కాల్ ఎటెన్షన ఇచ్చాను. వాకు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. కాలేజీ కాంపస్ క్లోజ్ చేయడం కాదు. ఈ సంవత్సరం ఇది మూడవ సారి

అనుకుంటాను.ఇంతకు ముందు అనేక కారణాలతో గొడవలువచ్చాయి. సిటీబస్సులకు సంబంధించి మిగతావి. అనేక కారణాలు కాంపస్ మీద ప్రభావం చూపుతున్నాయి. ఎకడమిక్ ఇయర్ పోతుందనే భయం ఏర్పడింది. ఎప్పుడు తెరిచినప్పటికి గొడవలు జరిగే ప్రమాదం ఉంది వీటిని సమగ్రంగా చూడడానికి విశ్వ విద్యాలయం అథారిటీసుకు వదలకుండా, మీరే ఇనిషియేటివ్ తీసుకుంటే ఎప్ప ఎకడమిక్ ఇయర్ సేవ్ అయ్యే పరిస్థితి లేదు. పై నుంచి ఆలోచించాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి:— అనేక కారణాలు, అనేక పరిస్థితుల వల్ల విద్యార్థులలో గ్రూపులు ఏర్పడడం జరుగుతుంది ఏదో కారణం, చిన్నదో పెద్దదో. ఏర్పడినప్పుడు వారిలో ఉద్రేకాలు పెరిగి ఒకరిపై ఒకరు ద్వేషాలతో వయలెన్స్‌కు దిగే పరిస్థితి వచ్చినప్పుడు ఇది జరుగుతుంది. గౌరవ సభ్యులు శ్రీ వెంకటరావు గారు సెలవిచ్చినట్లు, పరీక్షలు దగ్గరగా ఉన్న సమయంలో పై ప్రమాదం తప్పించాలంటే లోతుపాతులు చూచి అందుకు ముఖ్యంగా కారకులైన విద్యార్థి నాయకులుగా ఇటు పక్కా అటు ప్రక్కా ఉండే వారిని సరైన పద్ధతిలో వ్యవహారం చేయడానికి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, అథారిటీసుతో కన్‌సల్ట్ చేసి డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషను ప్రయత్నం చేయడానికి ఆదేశాలు ఇవ్వడమైనది.

శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి:— ముఖ్యమంత్రి గారు చెప్పిన సంఘటనలో నలుగురు విద్యార్థుల బ్రతులు బుద్దలై పోయాయి. కొజి హాస్పటల్‌లో ఎడ్మిట్ అయినారు. కొట్టుకునే సమయంలో పోలీసువారు నాలుగు గంటల వరకు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడింది. నా సలహా ముఖ్య మంత్రి గారికి సూచన ద్వారా తెలియచేస్తే బాగుంటుంది అనుకుంటున్నాను. అక్కడ యూనివర్సిటీలో షెడ్యూల్డ్ కాస్ట్, నాన్ షెడ్యూల్డ్ కాస్టు అనే పేరుతో విపరీతంగా తగాదాలు జరుగుతున్నాయి. యూనివర్సిటీ ఉపాధ్యక్షులతో చర్చించి పోలీసు వారిని అక్కడ పెడితే తరుచు ఇటువంటివి అక్కడ జరుగకుండా ఉండడానికి వీలుంటుందేమో ఆలోచించాలని కోరుతున్నాను.

డా. ఎమ్. చెన్నారెడ్డి:— ఇదివరకు మాకు వచ్చిన సమాచారం బట్టి ఎస్‌సి, నాన్—ఎస్‌సి అనే పద్ధతిలో తగాదాలు వచ్చినట్లు మాకు తెలియదు. ఒక్కొక్క చోట ఎక్స్‌టీమిస్టులు ఉన్నారనియాలో విద్యార్థి పరిషత్తు వారిలో వచ్చినట్లు కులాల మీద జరుగవచ్చు. కాని ఎస్‌సి ఆధారంగా వచ్చినట్లు లేదు. ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారు ఒక సందర్భంలో ఒక విద్యార్థిని పోలీసు వారు అరెస్టు చేయవలసి వచ్చినప్పుడు మాది ప్రత్యేకమైనది, లోపలకు రాకూడదనే విచిత్రమైన వైఖరి అవలంభించిన మాట ఉంది. వైస్ ఛాన్సెలరు దీనిపై చర్చించినప్పుడు సరైనది కాదు అన్నారు. మరొక అడుగు ముందుకు పోయి యూనివర్శిటీ అటోనమీకి ఇబ్బంది కలిగించే తొందరపాటు చేయదలచలేదు. వైస్ ఛాన్సెలరు అథారిటీసుకు ఏ సహాయం కావాలన్నా రాష్ట్ర ప్రభుత్వం, డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషను చేస్తుంది.

Calling attention to Matters of urgent public importance.

re : (1) The murder of Sri Dasari Narasimha Reddy Sarpanch, Khammapalli, Narasampet Tq. Warangal District.

Dr. M. Channa Reddy:–The deceased D. Narsimha Reddy was a staunch supporter of Congress (I) and Sarpanch of Kammepalli village. He was mainly responsible for bringing together all Congress groups during last General elections and was gaining sympathy from the people of all walks of life. This was a political set back for the C.P.I M, party in the area and they bore grudge against the deceased. All political parties constituted a Peace Committee in Narsampet consisting of Congress (I), C.P.I , C.P.M. and Janata Party members and held meetings and decided to settle the disputes among their parties amicably and decided not to indulge in violence from December, 1978. In view of the discussion, the deceased without apprehending any danger to his life was coming in a bullock cart to Narsampet on 24-2-1979 to attend meeting of Sarpanchas. But all of a sudden, the accused Sri Panjala Ramdas and 12 others who belong to C.P.I. (M) party and who have been contemplating to do away with the deceased took the opportunity and attacked him at the out-skirts of Maheswaram village with a view to dominate not only in Kammepalli village but also in the surrounding villages.

The accused pounced upon the deceased and attacked him indiscriminately with axes and sticks causing multiple injuries. His brother Dasari Pratap Reddy and Kandula Samba Reddy who were travelling with the deceased were also beaten but they escaped. The deceased was immediately removed to local hospital at Narsampet. His dying declaration was also recorded as advised by the doctor. The doctor also advised to shift the deceased M.G M. Hospital, Warangal for expert treatment, but on the way he succumbed to the injuries.

On receipt of a report from Dasari Pratap Reddy brother of the deceased a case in Crime No. 20/79 u/s 148, 302 IPC and section 4 of A.P.S.D. Act was registered at Police Station, Narsampet and investigated.

The seven accused residence of Dasarapalli, hamlet of Kammepalli village of Narsampet Taluk were arrested and remanded to judicial custody on 27-2-1979. Efforts are being made to apprehend the remaining accused.

It is not true to say that the villagers of the surrounding village are scared of the event, as adequate security bandobust and security arrangements have been made to avert any further clash between the two parties. No further incident has taken place in the area after this case. Adequate police bandobust arrrngements have also been made in and around the village Kammepalli to maintain law and order. The situation is peaceful and under close watch.

(శ్రీ బి. సమ్మయ్య (పర్ కాల్) :—అధ్యక్షా, 27-2-1979 ఈనాడు పత్రికలో ఒక వార్త వచ్చింది. అది చదివి విన్పిస్తాను. "కమ్మపల్లి గ్రామ సర్పంచు దాసరినరసింహారెడ్డిపై గతశనివారం 13 మంది మారణాయుధాలతో

దాడి చేసి గాయపరిచారు. నర్సంపేట హాస్పిటల్‌లో మరణించాడు. దాడిచేసిన వారు కూర్మాచలం కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారని భావిస్తున్నారు నరసింహారెడ్డి తిమ్మక్‌పేట గ్రామానికి వెళ్లి తిరిగి వస్తూవుండగా దారి కాచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల ప్రాంతంలో గొడ్డళ్లతో దాడి చేసి చంపారు. మృతుని వయస్సు 45 ఏండ్లు కాంగ్రెసు ఐ. కార్యకర్త. దాడి చేసిన వారు పరారీలో వున్నారు.

ముఖ్యమంత్రిగారు కేసుకు సంబంధించిన వివరాలు తెలియ చేశారు, ఈ కేసే కాకుండా ఇంతకుముందు కొన్ని సంఘటనలు జరిగినట్లు తెలుస్తున్నది. ఇందిరా కాంగ్రెసు కార్యకర్తల మీద జరిగిందని నేను పక్షపాతంతో చెప్పడం కాదు. అక్కడ అన్ని పార్టీల వారు, ప్రజలు భయాందోళనలతో వున్నారు. అక్కడ ప్రజలలో అక్కడ పోలీసు ఆఫీసర్లు సరైన సమయంలో చర్యలు తీసుకోలేదని అభిప్రాయంలో వున్నారు. బహుశా పోలీసు ఆఫీసర్లు కూడా భయపడుతున్నారేమో తెలియదు. అక్కడ వున్న పోలీసు అధికారులను అక్కడ నుండి పంపించి ఎఫిషియంట్ ఆఫీసర్స్ ను పంపి విచారణ చేయించి తగిన చర్యలు తీసుకోవాలి. అక్కడ జరిగిన సంఘటనల గురించి సి.ఐ.బి. ద్వారా తక్షణంగా విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరసయ్య (అసిఫాబాద్) :—అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన తరువాత ఆ ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు భయపడుతున్నారు. ఈ మధ్య కూడ సంఘటనలు చెదురు మదురుగా జరిగాయి. అక్కడ జరిగిన ఎన్నికలలో పనిచేశారనే ఉద్దేశంతో సి. పి. ఐ. సి. పి.ఎం. వారు కాంగ్రెసు కార్యకర్తలపై దాడి చేస్తున్నారు. వాటిని రుజువు చేయటానికి నా దగ్గర కరపత్రాలు వున్నాయి. వాటిని మీకు అందజేస్తున్నాను. అక్కడ వున్న పోలీసు ఆఫీసర్లు, మాస్కిస్టులకు భయపడి ప్రజలకు సేవ చేయలేక పోతున్నారు. వారికి తగిన ఆదేశాలిచ్చి అక్కడ శాంతి భద్రతలు కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—అక్కడ పరిస్థితి ప్రశాంతంగా లేదనేది నిర్వివాదాంశమైన విషయం. అన్ని రాజకీయ పార్టీలు కలసి పీస్ కమిటీ ఏర్పాటు చేసుకొని పనిచేయటం మొదలు పెట్టాయి. దానిపై విశ్వాసం కలిగి ప్రమాదం లేదనే భావంతో ప్రయాణం చేస్తుంటే దురదృష్ట వశాత్తు ఎట్టాక్ చేసి హత్య చేయటం జరిగింది. సమ్మయ్యగారు అక్కడ యింకా భయాందోళనలు వున్నాయని చెప్పారు. అక్కడ బందోబస్తు, సెక్యూరిటీ ఎరేంజ్‌మెంట్స్ చేయబడ్డాయి. ఇంతవరకు ఏడు మంది ఎరెస్టు చేయబడ్డారు. ఆరు మంది పరారీలో వున్నారు. వారిని కూడ ఎరెస్టు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. లేబేస్టు పొజిషన్ ఏమిటో సీనియర్ ఉద్యోగులచే విచారణ చేయించి కట్టుదిట్టమైన చర్యలు తీసికొంటామని మనవి చేస్తున్నాను.

reg: (2) delay in setting up of Steel Plant at Visakhapatnam

Dr. M. Channa Reddy:—

Shri Biju Patnaik, Union Minister for Steel and Mines vide his D.O. letter dated 7–7-1978 assured that the decision to establish the Steel Plant at Visakhapatnam is a final one and that there is no question of making any change in it at this stage. He also mentioned that the Government of India are trying to settle the other questions like stage-wise construction of the Plant, resource availability, tie-up with Soviets for assistance under credit or under production compensation basis etc., and that the Government of India hoped to be able to tie-up all these loose ends quickly so that the construction of the project can start as early as possible. Prime Minister vide his D,O. letter dated 14-7-'78 also confirmed that the decision to set up the Steel Plant at Visakhaptnam stands and that the State Government need have no anxiuty on that score,

2, Union Minister for Steel & Mines subsequently visited Visakhapatnam on 30-9-'78. Various issues relating to the Steel Plant supply of watter, power, acquisition of lands etc., were discussed with him by the Chief Minister and various Official of the Government of India, Steel Authority of India and the State Government. This was followed by a High Level Committee meeting presided over by the Chief Secretary on 4-11-'78 with Officials of the State Government and Steel Authority of India Limited.

3. A team of Soviet Officials visited Visakhapatnam Steel Plant site on 26th and 27th of November, 1978 and held discussions with the representatives of State Government and Steel Authority of India Ltd., when they expressed satisfaction with the various facilities available at Visakhapatnam including the site selected for the Steel Plant and the township.

4. Another Soviet Team of 8 Engineers visited Visakhapatnam from 8-2-1979 to 12-2-1979 and held discussions on various technical aspects connected with designs and systems planning with State Government Officials and Officers of Steel Authority of India Ltd.

5. It is understood that Government of India are considering construction of a 1.2 Million ton plant with two Blast furnaces in the first phase itself instead of one Blast furnace as originally envisaged.

6. The questions of supply of water and power and provision of other infrastructural facilities have since been settled.

7. Government of India were requested to allot a minimum sum of Rs. 50 crores for the year 1979-80 for the Visakhapatnam Steel

Project, but it is understood that Government of India have approved only an out-lay of Rs. 1 crore for 1979-80. However, Government of India are agreeable to provide additional funds for the Project as and when investment decision is taken.

8. When Government of India's attention was drawn to a press cutting appearing in Indian Express of 14-2-'79 they replied that actual construction of the Plant will start only after necessary financial and technical details have been finalised and an investment decision is taken.

9. It would thus be observed that establishment of Steel Plant at Visakhapatnam is a certainity and that Government of India are keen to finalise financial and technical details at the earliest so that there is no further delay in the establishment of the project.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, స్టీలు ప్లాంటు పోతుందని రాదని అక్కడితో ఆగిపోయిందనే అనుమానం నేను వ్యక్తం చేయటంలేదు. అది ముందుకు జరగటంలేదని, స్తంభించి పోయిందని, ప్రగతి లేదని మనవి చేస్తున్నాను. దానికి యింకా ప్లానింగ్ కమీషన్ నుంచి క్లియరెన్స్ రాలేదు. కేంద్ర ప్రభుత్వ కాబినెట్‌లో నిర్ణయం తీసుకోలేదు. ఈ మధ్య కొసిగిన్ వచ్చినప్పుడు ఎగ్రిమెంటు చేసుకొంటాం, దానిలో ఇది అంతర్భాగంగా పుంటుందనే నమ్మకంతో వున్నాము కాని దురదృష్టవశాత్తు అది లేదు. 12-2-79 ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన వార్త దానిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పుడు టెక్నికల్ అండ్ ఫైనాన్షియల్ డిటైల్స్ ఫైనలైజ్ అయిన తరువాత పని మొదలుపెట్టటం జరుగుతుందని వారు జవాబు ఇచ్చినట్లుగా ఉంది. ఇది ఎప్పుడు ఫైనలైజ్ అవుతుంది? సేలం స్టీలు ప్లాంటుకు క్లియరెన్స్ రాకముందే ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కిందయిట్ చేయటం జరిగింది. అక్కడ కొన్ని కోట్లు ఖర్చుపెట్టి పనులు ప్రారంభించటం జరిగింది. ఇక్కడ పెద్ద తంతు జరిగిన తర్వాత, అనేకమంది పెద్దలు వచ్చిన తరువాత, పునాదిరాయి బడి సంవత్సరాలు గడిచినా అడుగు ముందుకు వెళ్ళటంలేదు. కొసిగిన్ వచ్చినప్పుడు ఇది వెనుక బడటానికి కారణం ఏమిటి? మీకు తెలియని కారణాలు వుంటే దయచేసి ఉద్యోగులను పంపి పరిశీలన చేయించి త్వరితగతిని పురోగతి సాధించటానికి ముఖ్యమంత్రిగారు పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవింద రావు :—అధ్యక్షా, లోగడ అనుకొన్న ప్రకారం స్టీలు ప్లాంటు కన్‌స్ట్రక్షన్ ఏప్రెల్‌లో ప్రారంభం అవుతుందనుకొన్నాము. దురదృష్టవశాత్తు కోటి రూపాయలే బడ్జెటులో కేటాయించటం వల్ల అనుమానం కలుగుతున్నది. మొన్న కొసిగిన్‌గారు వచ్చిన సందర్భంలో చేసుకొన్న ఒప్పందాలలో ఇది సూత్రపాయంగా అంగీకరించబడిందని పత్రికలలో వచ్చింది. ఏమైనా ఇది వేగంగా జరుగుతుందని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ఎక్కడయినా ఆటంకాలు వుంటే వాటిని తొలగించాలి. మనకు సంబంధించినంతవరకు రోడ్లు,

విద్యుచ్ఛక్తి గురించి కొన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఏలేరు రిజర్వాయరు స్కీముకు 5 కోట్లు శాంక్షన్ చేశాము అది వచ్చేసరికి 2 సంవత్సరాలు పడుతుందనిపిస్తున్నది. ఈలోగా ఒడంబడిక ధృవపడి పని ప్రారంభించవలసి వస్తే నీటిని సప్లయి చేయటం సమస్య అవుతుంది. కనీసం రోడ్లు వగైరా వసులు చేసినట్లుగా కూడా మాకు కన్పించటంలేదు. మన ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కలుగచేయక పోతే ఉలస్యం కావటానికి అవకాశం వుంది. కనుక ప్రభుత్వం ఏమి చర్యలు తీసికొంటున్నదో ముఖ్యమంత్రి గారు వివరించాలని కోరుతున్నాను.

4-40 p.m. శ్రీ కె. వి కృష్ణారెడ్డి :— అధ్యక్షా, విశాఖపట్టణం స్టీలు ప్లాంటు గాధ చెప్పే గాధ. 1965లో ఆంధ్ర ప్రజలు కోరిన కోరిక. ఆంగ్లో అమెరికన్ కన్సోర్టియమ్ సభ్యులు విశాఖపట్టణంలో స్టీలు ప్లాంటు పెడితే బాగుంటుంది, అక్కడ హార్బరు వుంది, అన్ని వసతులు వున్నాయి. అది అనువైన ప్రదేశమని దానిని ప్రప్రథమంగా తీసికోవాలని కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. 65 నుండి 76 వరకు ఆ రిపోర్టు అలోచనలో వుంది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం యు. ఎస్. ఎస్. ఆర్ నుండి వచ్చిన కమిటిని రిపోర్టు అడుగుతున్నాడు. అందువల్ల ప్రజలలో నమ్మకం పోతున్నది. స్టీలు ప్లాంట్ యాజిటేషన్‌లో ఎంతో మంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఏపనికి కేంద్ర ప్రభుత్వ సహాయం కావాలన్నా యాజిటేషన్ తెచ్చి కొంత మంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి మన రాష్ట్రంలో ఏర్పడుతున్నది. మన ప్రక్క రాష్ట్రాలైన మద్రాసు, బరిస్సాలకు కేంద్రం నుండి త్వరగా సహాయం లభిస్తున్నది. ఈ రాష్ట్రానికి ఎందుకు లభించటం లేదో అర్థం కావటం లేదు. 4వ ప్రణాళికలో జరగవలసింది 6వ ప్రణాళికలో నైనా జరిగే నమ్మకం కల్గటం లేదు. మళ్ళీ ఈ విషయంలో ఆలజడి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రముతో సంప్రదించి త్వరగా దీనిని తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— అధ్యక్షా, ముగ్గురు సభ్యులు మూడు విషయాలు గురించి చెప్పారు : ఒకటి పాత చరిత్ర, పైవారిపై అందోళన తీసుకురావటం, ఆ పాత చరిత్ర గురించి ఇప్పుడు చెప్పవలసిన అవసరం లేదు. ఆ చరిత్రను సమాప్తం చేసి నూతనాధ్యాయం మొదలుపెట్టే దశకు వచ్చాము. కేంద్ర ప్రణాళికా సంఘం క్లియరెన్సు ఇవ్వలేదనే మాట సరైనది కాదు. క్లియరెన్స్ వచ్చింది. ఎక్కడ ఆరంభించే ఇన్వెస్టిమెంటు కొరకు నిర్ణయం తీసికోవాలి. మొన్న నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్ సమావేశం జరిగిన తరువాత ఒక పొజిషన్‌కు వచ్చింది. సెంట్రల్ ఇన్వెస్టుమెంటు సెక్షన్ గురించి ఒక తీర్మానం చేయవలసివుంది. కాని బడ్జెటు పాయింట్ ఆఫ్ వ్యూలో చూస్తే కోటి రూపాయలు లాంఛనంగా పెట్టటం ముఖ్యమైన విషయంగా గమనించాలి. కోటి రూపాయలు ఇస్తూ However, the Government of India are agreeable to provide additional funds for the project as and when investigation decision is taken.....

అని అన్నారు. అది స్పష్టంగా ఉంది కోసిగిన్ వచ్చినప్పుడు ఇరగమేసింది వున్నట్లుగా నాకు తెలియదు. నేను ఎంబ్లీలో గత పర్యాయం మనవి చేశాను. రష్యాలో ఎండాసిడర్‌గా వున్న గుజాల్‌గారు హైదరాబాదు వచ్చినప్పుడు నేను వారిని కలిశాను. వారు చెప్పింది As an Ambassador of our country in Russia, he has been in the picture, where these arrangements were finalised. Sri Biju Patnaik, the Central Minister also visited and he also told me personally about it. క్రిందటి నెల 12న తేదీన ఇస్తానని సమాచారం ఇవ్వలేదు. ఇందులో అసాధ్యమయం కాని, డబ్బాయమైనం కాని, అసమానంకాని వుంటని అనుకోటానికి అవకాశం లేదు. పొందగలగా కాలేదనే అదుర్దావుంది. పొద్దున ఒక సభ్యులు. This is one of the gifts of the Janata Party to the State అని చెప్పారు ఆ గిఫ్టులో నాకు అసమానం లేదు. గోవిందరావుగారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి చెప్పారు. Infrastructure facilities are all there and according to the schedule they are being done. It is being reviewed jointly by our team and also the team of the Central Government and concerned Officials.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డులో కరస్పాండెంట్ చేయడం జరిగిందా? అది ఆమోది చే వరకు ప్లానింగ్ కమిషన్ వారు ప్రొసీజన్ క్రియేట్ చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంటు బోర్డు క్లియరెన్స్ లేకుండా ప్లానింగ్ కమిషన్ క్లియరెన్స్ లేకుండా వాయిదా పడుతున్నది. కోసిగిన్ చర్చలలో—ఇది వచ్చే అశముగా వున్నదని తమకు తెలియదన్నట్లుగా ముఖ్య మంత్రిగారు చెప్పారు. నాకు రిలయబుల్‌గా తెలుసు. ఢిల్లీ నుంచి వచ్చిన పెద్దలు కలిశారు. ఈ అంశం వస్తుందని విశాఖపట్టణంలో వున్న అధికారులను పిలించుకొన్నారు. వారు వెళ్లారు సి. ఐ. బి లెవల్‌లో ఆటంకం వచ్చిన కారణంగా కేంద్ర ప్రభుత్వ లెవల్‌లో క్లియరెన్స్ లేని కారణంగా కోసిగిన్ అగ్రిమెంటుపై సంతకం పెట్టేంతవరకు వెళ్లలేక పోయింది. ఇప్పటికైనా దానిని దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

4-50 p. m.

డాక్టరు యం. చెన్నారెడ్డి — అధ్యక్షా, మనవి చేశాను. ప్లానింగు కమీషను క్లియరెన్స్ యిచ్చింది. ఎన్. డి. సి కమిటీలో బిజూ పట్నాయక్‌గారు ప్రధాన మంత్రిగారి సమక్షములో కర్నాటక రాష్ట్రములోని స్టీల్ ప్లాంటు విషయం వచ్చినప్పుడు, ఆంధ్రకు క్లియరెన్సు అయింది. యిది యింకా కాలేదని వారు చెప్పారు. ప్లానింగు కమీషనువారు క్లియరెన్సు యిచ్చారు టోటల్ కేపిటల్ డిసైడ్ చేసి వివిధ రంగాలకు యిచ్చే సమయములో యింకా రాలేదని మనవి చేశాను. మొత్తం కేపిటల్ యిన్వెస్టుమెంటులో యిండస్ట్రీస్‌కు ఎంత డబ్బు యివ్వాలో, స్టేట్సుకు ఎంత యివ్వాలో తేలుతుంది. నిన్న గాక నిన్న ఎన్ డి. సి జరిగింది. అప్పుడు ఏమైనా వుంటే యిన్వెస్టుమెంటు బోర్డులో మిగతా సంబంధిత ప్రతినిధులతో యిది పెడతారు. అప్పుడు యిది తప్పకుండా నిర్ణయం జరుగుతుంది.

re :- Forcible Collection of Betterment Tax for the Lands under the Musi Project in Nalgonda District.

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):—'అభివృద్ధి పన్ను' ఇప్పుడు అమలులో లేదు. అభివృద్ధి పన్నుకు బదులుగా ప్రత్యేక భూమిశిస్తు ప్రవేశ పెట్టబడింది గౌరవసభ్యులు ప్రత్యేక భూమిశిస్తునుగురించి ప్రస్తావించినట్లు కనిపిస్తున్నది.

1978, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల ప్రాజెక్టుల (ప్రత్యేక భూమిశిస్తు) చట్టంలోని 3(1) వ విభాగం ప్రకారం ప్రత్యేక భూమిశిస్తును విధించి దానిని వసూలు చేయడానికి ప్రభుత్వానికి హక్కు వుంది ముప్పయి లక్షల రూపాయలకు లేక ఇరువది అయిదు లక్షల రూపాయలకు మించి ఖర్చు కాగల నీటిపారుదల నిర్మాణాలవల్ల ప్రయోజనం పొందినట్లు లేదా పొందనున్నట్లు ప్రభుత్వం భావించినట్టి ప్రతి భూమి విషయంలోను ఈ పన్ను విధించబడుతుంది. పైన తెలిపిన 30 లక్షల వ్యయ పెడ్యూలు ప్రాంతాల్లోని నిర్మాణాలకు, 25 లక్షల వ్యయం ఇతర ప్రాంతాల్లోని నిర్మాణాలకు వర్తిస్తుంది. నల్గొండ జిల్లాలోని మూసి ప్రాజెక్టుకు మొదట అనుకున్న వ్యయం రూ. 118. 4 లక్షలు మాత్రమే అయితే దర్మిలా ఆ ప్రాజెక్టుకు విస్తారమైన మార్పులు చేయడంవల్ల దాని వ్యయం రూ. 312.5 లక్షలకు పెరిగి ది. అందువల్ల ఆ ప్రాజెక్టు భూములకు పై చట్టం నిబంధనలు వర్తిస్తాయి. ఆ నిబంధనల ప్రకారం స్థిరీకరించిన పారుదల మెట్ట భూమికి ఎకరానికి రూ. 170 నుండి రూ. 330 వరకు ప్రత్యేక భూమిశిస్తు పడుతుంది. స్థిరీకరించిన ఒక పంట మాగాణి భూమికి రూ. 250 నుండి రూ 500 వరకు ప్రత్యేక భూమిశిస్తు పడుతుంది. అందుచేత, ఆన్ని భూములకు ఎకరాకు రూ. 456 ల రేటు చొప్పున ప్రత్యేక భూమిశిస్తు విధించారనడం సరికాదు.

శాసన సభ్యులు. మూసి ప్రాజెక్టు ఆయకట్టుదార్ల సంఘం అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని నీటిపారుదల అభివృద్ధి మంత్రి 28-11-1978 తేదీన జరిపిన తన సమీక్షలో 1978-79 (1388 ఫసలీ) సంవత్సరపు రెండవ పంట ఊడ్పులు అయ్యేవరకు ప్రత్యేక భూమిశిస్తు వసూళ్ళను వాయిదా వేయాలని తీర్మానించినట్లు నల్గొండ కలెక్టరు తెలియజేశారు. కనుక మూసి ప్రాజెక్టు క్రింద ప్రత్యేక భూమిశిస్తు వసూళ్ళు ఇంకా ప్రారంభించలేదు. అసలు ఎట్టి మొత్తాలు వసూలు చేయలేదు గనుక మూసి ప్రాజెక్టు క్రింద ప్రత్యేక భూమిశిస్తు వసూళ్ళకు నిర్బంధ పద్ధతులను అనుసరించారనే ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి):—అధ్యక్షా, మూసీ ప్రాజక్టు క్రింద రైతులు చాలా నష్టానికి గురి అయినారు. అభివృద్ధి పన్ను కాదు ఏదో నీరు ఇస్తే ప్రత్యేకంగా శిస్తు పెంచావని మంత్రిగారు చెబుతున్నారు. అసలు ఆ ప్రాజక్టులో నీరు వుంటుందా? ఒక వరి పంటకు కనీసం నీరు ఇస్తే ప్రత్యేకమైన శిస్తు పెంచడానికి వీలుంది. ఆ చట్టం వుంది. 1960 లోపు మీ రెవిన్యూ

చట్టం ప్రకారం సబ్ సెక్షన్ 2 ననుసరించి తెలంగాణా ఏరియాలో 1960 జనవరి నాటికి మొత్తం ప్రాజక్టుకు ఖర్చు చేయబడిన దానిలో మూడింట రెండు వంతులు ఎక్కువ ఖర్చు చేయబడితే అట్టి ప్రాజక్టు ఆయకట్టుపై స్పెషల్ టాక్స్ విధించ డానికి వీలులేదని వుంది. దాని విషయం పరిశీలించకుండా అట్టి పన్ను విధించడం జరిగింది. అంతేగాకుండా నీరు యిస్తే శిస్తు పెంచవచ్చును అంటే ఎన్నిసార్లు నీరు ఆ ప్రాజక్టు క్రింద యిచ్చారు. ఇచ్చినా వరుసగా వరి పంట చేసుకోడానికి ఇచ్చారా? కలక్టరు ప్రకటన వుంది. 1968-69లో ఈ ప్రాజక్టు ఫేల్ అయితే ఇక వరి పెట్టడానికి వీలు లేదని, ఐ.డి. గా మారుస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అది మధ్యతరహా ప్రాజక్టా? చిన్నతరహా ప్రాజక్టా? అసలు ప్రాజక్టా? ప్రతి సంవత్సరము రైతులు నష్టపడుతున్నారు. అన్ని ప్రభుత్వాలు మూసీ రైతులను దగాచేస్తున్నాయి. నీరు యివ్వకుండా పన్నులు వేయడం ఎరుగుతున్నది. మెట్ట పొలాలు పాగు చేసుకొంటున్నారు ఎకరాకు రెండు నుండి అయిదు వందలవరకు వేస్తున్నారు. దేనిమీద అధారపడి వర్షాధారముతో చెరువులు కుంటలైన ఆధారపడి పంటలు పండించుకుంటే మీ ప్రాజక్టు అభివృద్ధి చేయండని ఆ భూముల మీద లోకలైజ్ చేసి పన్నులు వెచారు చాలా అన్యాయంగా వుంది. కాబట్టి వెనువెంటనే పరిశీలించాలి మూడు సంవత్సరాలు తప్ప వరి పండించుకోలేదు. అది కూడ 57 తరువాత మూడు సంవత్సరాలు వరి పండించారు. ఆ తరువాత 5 సంవత్సరాలు పండించుకోలేదు. ఆ తరువాత ఐ.డి. గా ప్రకటించారు. 56 వేల ఎకరాలు యిస్తామని మొదట ప్రకటించి ఆ తరువాత 6 వేల ఎకరాలు డిలిట్ చేసి 30 వేల ఎకరాలు వరుగా యివ్వలేదు. మా జిల్లా కలక్టరు పంపినవే మీకు అందచేసినవి ఏ సంవత్సరము ఎన్ని నీళ్లు యిచ్చాలనేది జీ. ఓ. కూడ వుంది. అది పరిశీలించి రైతుకు అన్యాయంగా యిచ్చిన నోటీసు వెనక్కు తీసుకోండి. బెటర్ మెంట్ టాక్స్ రద్దు చేయాలి. మినిస్టరుగారు బెటర్ మెంటు వేయలేదు అంటున్నారు. నోటీసులు వున్నవి. కావాలంటే సబ్మిట్ చేస్తాను అది రద్దుచేయాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— 8 నెలల ఎస్యూర్డ్ వాటరు డబుల్ వెట్ ఎసెస్ మెంటు గురించి వారు చెప్పారు. అది పేపర్ యాక్టు. స్వరాజ్యంగారు 28—11—78 నాడు కలక్టరుగారు కన్వీన్ చేసిన యిరిగేషను డెవలప్ మెంటు మీటింగు ఎజెండు అయినారు. వారు కలక్టరుగారి దృష్టికి తెచ్చారు, వారు ఆ ప్రాజక్టు ప్రోవిజో కూడ కోట్ చేసారు. 2/8 కంటే ఎక్సస్ ఎక్స్పెండిచరు అయిపోయింది, 11—1—60వ తేదీనగలదాని ప్రోవిజన్ను ఎటాక్టు అవుతాయి గాబట్టి చేయడం జరిగింది. అయితే ఆమెగారు చెప్పినట్లు చూని క్రింద నీరు ఎర్లీగా రాదు. రెండవ పంటకు మాత్రం అవకాశం యిచ్చే విధంగా వుంది. బెటర్ మెంటు టాక్స్ మొదట చాలవరకు వేయలేదు. తొలికారు మేము పండించుకోలేదు, వసూలు చేయకూడదు, రెండవకారు పూర్తి అయ్యేవరకు వసూళ్లు నిలిపి వేయమన్నారు. నిర్బంధ పద్ధతులు చేయలేదు. శాసనసభ్యుల

సలహామేరకు కలక్టరు ఆ నిర్ణయం తీసుకొని తెలపడం జరిగింది రెండవ విషయం. పంటకోసి హార్వెస్టు చేసి దాని ఫలితాలు అందిన మీదట వసూలు చేయాలనేది నిర్ణయం చేశాము.

శ్రీ యం. ఓంకార్ :—ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ ప్రాజక్టు స్పెషల్ ల్యాండు టాక్స్ యాక్టు 1960 సెక్షను 4 సబ్ సెక్షను 2 క్రింద ఒక ప్రొవిజో ఉంది. దానిలో "Provided that nothing contained in this Act shall apply to any such Irrigation work in Telangana area, if not less than 2/3 rds of the total cost of the irrigation work was incurred before 11th January, 1960,.. అన్నారు గౌరవనీయ మంత్రిగారు సెంవిస్తూ 2/3 అదనంగా ఖర్చు అయినా పైరట్ కైము అని చెప్పారు. ముందు అది పరిశీలించండి. 2/3 మొత్తం ఖర్చులో 11 జనవరి 1960 నాటికి యీ యాక్టులో నుండి అది మినహాయించ బడుతుంది. ఆ యాక్టు ప్రకారము ముందు మాట నిలబెట్టుకుంటారా? పరిశీలించండి.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి :— చెప్పాను మొదట 118 లక్షలు అని. ఇప్పుడు పునరాలోచన చేసి కంప్లీటుగా తెప్పించుకొని ఎప్పుడు ఎంత ఖర్చు పెట్టారనేది చూచి పరిశీలన చేస్తాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :— బెటర్‌మెంటు నోటీసులు రెండుసార్లు యిచ్చారు. రైతులు కష్టస్థితిలో లేరు. భూములు అమ్ముకుందామన్నా అమ్ముకునే పరిస్థితి లేదు. పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది. పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చేవరకు వసూళ్ళను ఆపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— వసూళ్ళు లేవు.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :— నోటీసులు యిచ్చిన తరువాత యిప్పుడు వసూళ్ళు లేవు అంటే ఎట్లా? నా విజ్ఞప్తిని గమనించి పరిశీలించేంతవరకు వసూళ్ళు ఆపాలని కోరుతున్నాను.

Annual Financial Statement (Budget) for 1979-80

Demands for Grants

Minor Irrigation, Multipurpose River Projects, Irrigation, Compensation and Assignment to Local Bodies and Panchayat Raj Institutions,

5-00 p. m.

శ్రీ పి సుందరయ్య :—అధ్యక్షా, మైనర్, మీడియం, మేజర్ ఇరిగేషను పద్దుల క్రింద సుమారు 800 కోట్ల రూపాయల బడ్జెటు మామీదు ప్రవేశ పెట్టారు. మొత్తం కాపిటల్ రెవిన్యూ బడ్జెటు సుమారు 1200 కోట్లు ఉంటే దానిలో ఇరిగేషనుకు సంబంధించి 800 కోట్లు పెట్టారు. మేము ఎంతో గొప్ప పని చేస్తున్నాము అని మంత్రిగారు, ప్రభుత్వం చెప్పవచ్చు. ఈ 800 కోట్లను వివిధంగా ఖర్చు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలందరికి వారివారి

అవసరాలను బట్టి ఆయా ప్రాంతాలలో ఏది ముందు ఏది వెనుక అని ఆలోచించి తీసుకొంటున్నారా? లేక ఏ ప్రాంతం మ ద్రివస్తే ఆ ప్రాంతం తీసుకొంటున్నారా? లేక ఎవరి పలుకుబడి ప్రభుత్వంమీద తీసుకొనివస్తే ఆ ప్రాంతంలో ఆ డబ్బును ఖర్చు పెడుతున్నారా అనేది మనం ప్రధానంగా ఆలోచించాలి. మేము 800 కోట్లు ఖర్చు పెడుతున్నాము, ఆ ప్రాజక్టు తీసుకుంటాము, ఈ ప్రాజక్టు తీసుకుంటామని మంచి మాటలు చెబుతున్నారు. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోచంపాడు ప్రాజక్టు మేము ఒడంబడిక చెచ్చుకున్నాము. దీనిని పెద్ద ఎత్తున కడుతున్నాము అని చెప్పారు చెన్నారెడ్డిగారు వచ్చి మిగిలిన నదీ బేధాలు అన్నీ తొలగించాము. మన ఆంధ్రప్రదేశ్ నుంచి పెన్నే నదులన్నింటిని సమగ్రంగా ఉపయోగించుకోవచ్చు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల అనంతరం ఇప్పుడు ఒక రకంగా ఈ నీటి తగాదా చేసుకుంటాము అంటున్నారు కాని ప్రధానంగా మీరు అవలంభించే పద్ధతి ఏమిటి అని నేను అడుగుతున్నాను. మనకు ఉన్న వనరులతో, మనకు ఉన్న డబ్బులో దేనికి ముందు ప్రయారిటీ ఇస్తే ప్రజలకు ఎక్కువ ఉపయోగ పడుతుంది, ఎక్కడున్న ప్రజలు ఎక్కువ బాధ పడుతున్నారు, వెంటనే వారికి రిలీఫ్ ఇచ్చే దానికి మనం ఎక్కడ మొదలు పెట్టాలి అని ఏ ప్రభుత్వం అయినా ఆలోచించాలి. కాంగ్రెస్ ప్రభుత్వంకాని జనతా ప్రభుత్వంకాని లేపు కమ్యూనిస్టు ప్రభుత్వం వచ్చినా-ఏ ప్రభుత్వం వచ్చినా ఉన్న డబ్బులో ఎక్కడ అవసరమో అక్కడ మొదలు పెడితే బాగుంటుందని మేము చెప్పే సూచనలు కాదనలేరు. దానికి ప్రయారిటీ ఏమిటి? తప్పో, ఒప్పో ముందు ఎందుకు తీసుకున్నారో తీసుకున్నారు. ఇప్పుడు జరుగుతున్నటువంటి ప్రాజక్టులను త్వరగా పూర్తి చేయడానికి ఉన్న డబ్బును ఖర్చు పెట్టాలి. వీటిని కూడా కావాలంటే కొన్ని సంవత్సరాలు వాయిదా వేయవచ్చు. ఈ లోపల కరువుకాటకాలకు గురైన నీటి సదుపాయం లేక త్రాగడానికి నీళ్లు లేక పంటలకు ఇంకొక మార్గం లేక ప్రతిసంవత్సరం కరువు కాటకాలకు గురైన ప్రాంతానికి ప్రయారిటీ ఇచ్చి ముందు తీసుకొని ఇదివరకు తీసుకున్న ప్రాజక్టులను కొంచెము ఆలస్యంగా జరిపితే ఎవరూ అభ్యంతరం చేయరు. గత ప్రభుత్వాలు చేసిన పొరపాటు ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నది. ప్రయారిటీను మార్చాయా ? కొత్త మంత్రులు వచ్చారు కనుక, కొత్త ప్రభుత్వం వచ్చింది కనుక ఆ ప్రయారిటిన్ మార్చాయి తప్ప ఆ ప్రయారిటీస్ ఎక్కడ అవసరమో అక్కడ మొదలు పెట్టలేదు. సగం కట్టిన ప్రాజెక్టులను వదలి పెడతామా, నష్టం కదా అంటారు. ఆ నష్టం లేకుండా మనం చూడాలి. నష్టం వచ్చినా కూడ ఉన్న ప్రాజెక్టులను కంటిన్యూ చేసేప్పుడు దానిలో ఏ భాగం ఎక్కడ ఉపయోగపడుతుందో చూసి చేసుకోవాలి. ఉదాహరణకు నేను నాగార్జున సాగర్ ప్రాజక్టును తీసుకుంటాను. మనం దానిని 1955 లో ప్రారంభించాము. ఇప్పుడు 1979 లో ఉన్నాము. 25 సంవత్సరాలు అయింది. ఇంకా ఎన్ని సంవత్సరాలలో పూర్తి అవుతుందో కూడ మంత్రిగారు చెప్పలేరు. దీనికి ముందు 200 కోట్లు అవుతుందని అనుకున్నారు. ఇప్పుడు 424 కోట్లు అవుతుందని అంచనా

వేసారు. అది 500 కోట్లు అవుతుందేమో తెలియదు. ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ప్రయారిటీస్ ఏమిటని చూస్తే ఆ ప్రయారిటీస్‌ను ఈ గవర్నమెంటు కూడా తోసిపారవేస్తున్నది. నాగార్జునసాగర్ కుడి కాలువ మొదటి దశ, రెండవ దశ అనే సంగతి నాకు అవసరం లేదు కృష్ణా, గోదావరి డెల్టాకు రెండవ పంటకు నీరు ఇవ్వాలని పట్టుపడితే, దెబ్బలాడితే ఇచ్చారు. ప్రకాశం జిల్లా, కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలలోని మెట్ట తాలూకాలకు ప్రాధాన్యత ఇచ్చి చేసి ఉండవలసింది. కోస్లా కమిటి ప్రకారం 1952లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం ఆందోళన చేసినప్పుడు కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు కాకుండా నాగార్జునసాగర్-సోమశిల కంబైన్డు చేసి రాయలసీమలో 5 లక్షల ఎకరాలకు ఆనాడు నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోని మెట్ట తాలూకాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఆ కాలువలు త్రవ్వుతున్నారా? లేదు. శ్రీశైలం కూడా దానిలో ఒక భాగం. కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయో వదలివెట్టండి. కృష్ణా నీటిని ఉపయోగించేదానికి నాగార్జునసాగర్ ప్రధానం అయితే శ్రీశైలం కూడా ప్రధానమే మహబూబ్‌నగర్‌కు కృష్ణా నీరు తప్ప ఇంకొక ఆధారం లేదు. లిఫ్ట్ ఇరిగేషన్ రావచ్చు. జూరాల ప్రాజక్టుకు బచావత్ కమిటీ ఏమి చేసినా, చేయకపోయినా జూరాల ప్రాజక్టు ఇచ్చారు. దానికి ప్రయారిటీ ఎందుకు లేదు? జూరాల స్పాట్ కాకపోతే ఇంకొక స్పాట్ పెట్టండి మహబూబ్‌నగర్‌కు ప్రయారిటి ఇవ్వాలి. తెలంగాణా, ఆంధ్ర తగాదా దృష్టిలో ఉంచుకొని తెలంగాణాలో భాగా మెట్ట తాలూకాలు ఏవో చూసి చేయండి. నల్గొండ జిల్లాలో మెట్ట తాలూకాలు ఉన్నాయి. దానికి స్కీము లేదు. లిఫ్ట్ ఇరిగేషన్ పెడతామని అంటున్నారు; హై లెవెల్ కెనాల్ అంటున్నారు, అది సాధ్యం అవుతుందా, కాదా అని ఇన్వెస్టిగేషను చేయించి సాధ్యం కాకపోతే సాధ్యం కాదని, దానికి విపరీతమైన ఖర్చు అవుతుందని చెప్పి ఇంకొక పద్ధతి ఉంటే చెప్పండి. డ్రాట్ ప్రోన్ ఏరియాలో ఇంకొక ఆధారం లేనటువంటి ఈ ప్రాజక్టులకు ప్రాధాన్యత ఇవ్వకుండా కృష్ణా, గోదావరి నీటిని ఇంకొక చోటకు తీసుకొని పోవడమనేది ఒత్తిడికి లొంగి చేయడం తప్ప ఇంకొకటి కాదు. నేను ఈ 11 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయాలలో లేకుండా కేంద్రంలో ఉన్నప్పుడు కొన్ని విషయాలు తెలిసాయి. శ్రీ కె. ఎల్. రావుగారు విశ్వవిఖ్యాతి చెందిన ఇంజనీరు. ఆయన పార్లమెంటు మెంబరుగా ఉన్నప్పుడు నాగార్జునసాగర్‌ను ఎక్కడికి తీసుకొని పోవాలనే దానిలో, మెట్ట తాలూకాలకు ఇవ్వవలసిన ప్రాముఖ్యతలో ఆయన విఫలం అయ్యారని నేను చెప్పవలసి ఉంది. ఆయన నియోజకవర్గం ప్రాంతం కనుక నందిగామ, తిరువూరు అన్నారు. వెంగళరావుగారు ముఖ్యమంత్రి గనుక ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, వేంసూరుకు నీరు కావాలని, ఆంధ్ర తెలంగాణా గొడవలు లేకుండా నాగార్జునసాగర్‌ను పొడిగించండని అన్నారు ఆ కాలువను అటు నందిగామ ఇవ్వండి, గన్నవరం, చింతలపూడిదాకా తీసుకొనిపొమ్మని అన్నారు, ఇది న్యాయమైన పద్ధతా? అవి ఎందుకు చేసారు? సుందరయ్యగారు వచ్చింది డకొల్లేట్టు ఉఱిన్నారనే ప్రచారంచేయడానికి ఉపయోగపడుతుంది కాని

ప్రయారిటి ఏమిటి?పోలవరం ప్రాజక్టు క్రింద పశ్చిమ గోదావరి ప్రాంతం, ఖమ్మం జిల్లా ప్రాంతం సాగు అయ్యేది. 1952-55లో ఇవస్టీ ఇన్వెస్టిగేషను చేసినప్పుడు మధ్యలో పేచిలేపారు. దానిని తప్పించడానికి ఏమైనా చేయవచ్చు ఇదివరకు దానిని రామపాదసాగర్ ప్రాజక్టు అంటున్నాము. వారు రాయలసీమకన్నా, ప్రకాశంజిల్లాకన్నా, మహబూబ్‌నగర్ జిల్లాకన్నా ఏరకంగా అట్టదరిద్రులు నీరు వీరికి ఏమీలేకుండా ఇది తప్పితే ఇంకొక మార్గములేకపోతే తప్పకుండా అది ఆలోచించవలసిందే. ఆ ప్రయారిటీ ఇచ్చారా? ఏ ముఖ్యమంత్రికి పలుకుబడి ఉంటే అది చేసుకుంటూ జరుగుతుంది. నాకు ఆంధ్ర దేశం అన్నప్పుడు తెలంగాణా, ఆదిలాబాదా, కరీమ్‌నగరా నెల్లూరా అని సమస్యలేదు. మనకు ఉన్న నీరు ఎక్కడనుంచి మొదలు పెట్టాలి,నాకు ఆదిలాబాదు ప్రాంతంకూడా తెలుసు, నిజమే, ఇదివరకు ఎస్టిమేటు కమిటీలో ఉన్నప్పుడు కూడా కడం కాలువ నేను చూశాను, అడవులు కూడా కొన్ని లక్షల ఎకరాలు సాగు అవుతోంది. అడవులు కొట్టి చెన్నూరు దాకా కాలువను తీసుకొని పోతే ఇంకో లక్షా 50 వేల ఎకరాలు, రెండు లక్షల ఎకరాలు సాగు అవుతుంది. దీనికి గోదావరి నాస్తి కాలువ, ఇప్పుడు లక్ష్మి కాలువ అంటున్నారు అనుకోండి, లక్ష్మికాలువో సరస్వతికాలువో ఏదో ఒక కాలువ. వీటిని చేయమని కడమ్ ప్రాజెక్టు కట్టాము. దాని కింద్రి సాగు అవుతున్న భూమిని గ్యారంటీ చేయడానికి ఈ పోచెంపాడునుంచి ఒక కాలువ తీయ్యాలి అంటే నాకు ఏమీ అభ్యంతరము లేదు. ఎందుకంటే ఇదివరకే చేసింది గ్యారంటీ దీనిని. కాని 45 కోట్లు పెట్టి మీరు పెద్ద స్కీము వేశారు. కడం రిజర్వాయరుని స్టెబిలైజు చేసేదానికి కావలసిన తాత్కాలిక ఏర్పాట్లు చేయకుండా గోదావరి హైలెవెల్ కెనాల్, అట్లాగే లక్ష్మీకాలువ-దీనిని ఏమి అంటారో తెలియదు, లేకపోతే సరస్వతీ కాలువ పెట్టి 77 వ కిలో టరు నుంచి ఇది చెన్నూరు దాకా తీసుకొని పోతాము, 45 కోట్లు అవుతుంది అన్నారు నాకు అభ్యంతరంలేదు కాని ఈ రోజు ఆ 45 కోట్లు నాకు మొదటవస్తే నేను ఆదిలాబాదుకి పోను, నేను మహబూబ్‌నగరుకి పోతాను. ఈ పోచంపాడుకి ఇప్పటికి 185 కోట్లు ఖర్చుపెట్టాము. ఇంకో 8 1/2 కోట్లు ఈ మార్చి లోపలాఖరుకి ఖర్చు పెడతాము. 320 కోట్లు అవుతుంది అని అంచానా. ఇంకో 70 కోట్లు దాకా ఖర్చు పెట్టాలి. దీ ట్లో ఈ సంవత్సరం 25 కోట్లు ఇచ్చారు. ఎందు కంటే మన ఇంజనీర్లు ఇక్కడ ఉన్న పరిస్థితిని బట్టి 25 కోట్లు కన్నా మేము ఖర్చు పెట్టలేము అనే స్థితికి వచ్చినప్పుడు వస్తుంది వచ్చినప్పుడు దీట్లో మానేరు దాకా తీసుకువచ్చి పెనుమెటనే, ఆ డబ్బు. ఇంకెక్కడనుంచి వచ్చినా కూడా దీనిని చేసి వరంగల్లుకి నీరు, మరి అదేకాకుండా ఈ మధ్యను ప్లాను ఉందని నాకు తెలుసు ఆ మానేరు నుంచి హైదరాబాదుకి సికింద్రాబాదుకి నీరు తెచ్చేది ని కోసము, ఈ సోమశిని దానికి తెచ్చేదానికన్నా లేకపోతే నాగార్జునసాగరు నుంచి తెచ్చేదానికన్న ఎక్కువ వీలుఉంది అని ఇంజనీర్లు చెప్పారు. అది ఫైనలుగా వారికి వదులుతాము అనుకోండి, ఎట్లా అయినా దానిని తీసుకోవాలని గానిఅది కాకుండా మిగిలిన ప్రాజెక్టులకు డబ్బు ఖర్చుపెట్టడం అనేది మన యొక్క వనరులను

5-10 p. m

దుర్వినియోగంచేయడం తప్ప ఒక రకంగా వేస్టుగా పెదజల్లడం తప్ప ఇంకొకటి ఏమి కాదు. ఆ దృష్టితో చూసినప్పుడు ఏమిటి ఈ రోజు? ఇంతవరకు ప్రభుత్వము ఏమి చేసింది; ఎవరికి అన్యాయం చేసిందా అనేదానికి ఇప్పుడు పోతే లాభం లేదు కొన్ని వందకోట్లు ఖర్చు పెట్టాము. ఇప్పుడు మనం ఇచ్చిన ప్లానుప్రకారం 121 కోట్లు మనం ఇప్పుడు మెదలు పెట్టిన ప్రాజెక్టుకి ఈ నాటి అంచనా. పూర్తి అయ్యేటప్పటికి ఎంతవు పోతుంది మేము చెప్పలేము అంటారు. దీంట్లో 8 కోట్లు ఖర్చు పెట్టాము ఇంకా 100 కోట్లు కావాలి అన్నారు. పోని మీరు ఏమైనా ఈ మేజరు ప్రాజక్టు కోసం ఒక వంద కోట్లు పెట్టుకొని ఆరేళ్లలో పూర్తి చేస్తారా? ఏది ప్రాధాన్యత అనేది మీకు ఏమైనా అయిడియా ఉందా? లేకుంటే ఎవరు అడిగితే వారికి అదే మొదలుపెట్టి, మేజరు అనండి, మీడియం అనండి, మైనర్ అనండి ఏవి కూడా సకాలానికి పూర్తిచేయలేము. అందరికి ఇచ్చినట్లు సంతృప్తి పరిచినట్లు ఉంటుంది. ఏమయ్యా మీకు కాలువ ప్రవ్వుతున్నామా లేదా అంటారు. అంటే అవునయ్యా 10 ఏళ్లనుంచి ప్రవ్వుతున్నారు. ఎప్పటికి పూర్తి అవుతుంది? ఓపిక పట్టమనండి ఇంకో పదేళ్లు. దీనివల్ల. మన ప్రజలకు ఏ రకంగా లాభం? మన దేశానికి ఏ విధంగా లాభం? ఎవరిని సంతృప్తి పరచడానికి చేస్తున్నారు అనేది గ్లేరింగు — నేను చేప్పాను. ఇప్పుడు చేసుకుందాం. నా దృష్టిలో ఇప్పుడు అది చేసుకుందాము అంటాను. నా దృష్టే కాదు, మీరంతా సీరియస్‌గా ఆలోచించమంటాను: కాంగ్రెస్ తరపున, ఇంజనీర్లు, డిపార్టుమెంటు, అందరూ కూడా, కేవలము నా నియోజక వర్గము, నా గ్రామమ ప్రధానంగా కాకుండా మనే ఆ ద్ర దేశము ఆంధ్ర ప్రదేశ్ ఏ రకంగా బాగు పడాలి, ఉన్న డబ్బును దేనికి ప్రాధాన్యత ఇస్తాము అని చూసినట్లయితే ఇప్పుడు నాగార్జున సాగరు ఉంది. దీనిని కంప్లీటు చేయాలి. దీనికి ఇప్పుడు 300 కోట్లు ఖర్చు పెట్టాము. ఇంకో 125 కోట్లు ఖర్చు పెడితే కాని పూర్తి కాదు అంటున్నారు. కాని ఎప్పటికి పూర్తి చేస్తారు అంటే అది కొంత ఇచ్చి—దానిలో కూడా ప్రయారిటీ. నల్గొండ మెట్ట కాలువ చేసేదానికి వీలుందా? లేకపోతే ప్రకాశం కాలువ పూర్తి చేసేదానికి వీలుందా? ప్రకాశం కాలువ కుదిస్తే 27 కోట్లు అన్నారు. దానికి ప్రయారిటీ తప్ప, నాగార్జున సాగరు ఉంచేసి కుదించకుండా మెట్టమొత్తం లెవెలులోనే తీసుకొని పోతే ఇంకా కొంచెము ఎక్కువ కూడా కావచ్చు. ఇంకోదానికి ప్రయారిటీ రాదు. అది మేము చేయలేము అంటే అది వేరే సంగతి. కాని ప్రజలను మాత్రము ఆ రకంగా చేసేదానికి లేదు అయితే సీట్లు ఎక్కడ ఉంది అవి అడగుతాడు. కేంద్ర గవర్నమెంటు నెత్తిమీద కూర్చుని ప్రతిదానికి అడ్డముపడుతూ ఉంటుంది కాబట్టి, ఎగ్రీమెంట్ గీస్తూ ఉంటుంది. మీకు నీరు లేదు ఏమీ లేదు అవి చెప్పి. ఇదివరకు కొంతమంది మిత్రులు చెప్పారు, మేము చెప్పాము, ప్రయివేటుగాను. అసలు ఆ కృష్ణానుంచి మనకు కేటాయించిన నీరు వన ఇంజనీర్లు చెప్పేది ఏమిటంటే రాబోయే 50 ఏళ్ల దాకా మహారాష్ట్ర,కర్నాటక వారికి ఇచ్చిన నీటిని — అసలు క్వయినాలాంటి దానికి విద్యుచ్ఛక్తి కోసం, క్వయినాలాంటి దానికి, సముద్రంలో పడేస్తే తప్ప లేకపోతే ఇరిగేషన్ పర్పస్ కోసం వాళ్లకు ఇచ్చిన దానిని 50 ళ్లు

వంద ఏళ్లు దాకా నీళ్లు ఉపయోగించుకోలేరు, పోనీ 50 ఏళ్లు చాదు, 25 ఏళ్లకే ఉపయోగించుకున్నా ఈ 25 ఏళ్లు నా ప్రాజెక్టు కడితే నేను 25 ఏళ్లు ఉపయోగించుకునేవాడిని అంతేకాదు. అట్లయితే నేను ఇవ్వను నాకు నీళ్లు కావాలి అంటే చెప్పండి, నాకు నాగార్జునసాగరు నుంచి ఇంత టి ఎం సి. ఉన్నాయి నాకు వచ్చిన 810 టి ఎం సి నీరులో, ఆరు మాసాల నీటిని ఇంత నీరు వదులుతున్నాను, ఇది రెండవ పంటకు నీరు ఇవ్వను, ఆరుమాసాల పంటకు నాలుగు మాసాలకే నేను తగ్గిస్తాను ఆ నీరుని తీసుకొని నేను ప్రాజెక్టు కట్టుకుంటాను, ఇట్లా చెబితే ఇక్కడ ఉన్న రైతులకు అంతా నాలుగు మాసాలే నీరు ఇవ్వమని చాదు. వారికి ఒక లెక్క కావాలి కాబట్టి చేస్తున్నాను, మీకు తెలుసు. మహారాష్ట్ర, కర్నాటక వదిలి పెట్టలేదు. వారు ఉపయోగించుకోలేదు. ఉపయోగించుకున్నా ఎట్లాగూ మన నెత్తి మీదకు వస్తూనే ఉన్నాయి. వచ్చినప్పుడు ఆరు నెలలు కాదు, ఎనిమిది నెలలు ఇచ్చుకున్నా ఏమీ చిక్కులేదు, ఇప్పుడు మన గవర్నమెంటు చేసేది ఏమిటి? కృష్ణా గోదావరికి, రెండవ కారిడార్‌కి నాగార్జునసాగరుకి లేదు. ఆ విద్యుచ్ఛక్తికి సంబంధించిన పెయిల్ ఎండ్సు దగ్గర తప్ప మిగిలిన విద్యుచ్ఛక్తికి లేదు. కాని ఈ మెట్ట తాలూకాలకు కాలువలు ప్రవ్వకుండా వచ్చి, ఆ ఉన్న నీటిని వినియోగించకుండా ఇక్కడ పడేసి విజయవాయిలో నీరు ఇస్తున్నారు కాంట్రాక్టి తగలెయ్యడం ఎందుకనిచెప్పి రెండవ పంటకు ఇస్తున్నాము! ప్రభుత్వం దీనికి ఎందుకోసం ప్రత్యేకం, పర్చికాకం కాలువ; రాయలసీమ కాలువ, మహాబూబ్‌నగర్ కాలువలు ఎందుకోసం ప్రత్యేకం, నీరు ఎందుకోసం సద్వినియోగం చెయ్యరు? మీకు ప్రయారిటీ లేదు కాబట్టి. ఇక్కడ ప్రజలు, మీటింగులో ఏదో ఆందోళన చేస్తాము అసెంబ్లీలో కేకలు వేస్తాము. అసెంబ్లీలో కేకలు వేసినంత మాత్రం చేత ముఖ్యమంత్రి అనే వారిలో నేను ఒకడిని, అక్కడ చేత కాకుండా ఇక్కడ కేకలువేసి చేయాల్సిందే తప్ప అక్కడ గట్టిగా చెప్పినంత మాత్రాన్న ఏమి రాదు. అక్కడ కాకపుచ్చేటట్లు అక్కడ ప్రెజరు చేసినప్పుడు ఏమైనా జరుగుతుందని నా అభిప్రాయం. కాని ఇది ప్రయారిటీ ఏనా, ఇదేనా మన దేశం నుంచి పరిహారించేది? నేను ఇదివరకే చెప్పాను మూసేరు దాకా పూర్తి చేయండి అక్కడ నుంచి ఎవరగలుకి గాని లేదా మన హైదరాబాదు, సికింద్రాబాదుకి నీరు వచ్చే దానికి ఉంటే దానికి ప్రయారిటీ ఇవ్వండి. బహుశా: మంత్రిగారు నన్ను పొరబాటుగా అన్నము 5-20 p. m.
చేసుకోరు అనుకుంటాను. వారు ఆదిలాబాదు జిల్లా నుంచి వచ్చారు. కాబట్టి ఆ జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి వీటిని వెనక్కు నెట్టారు అని నేను పరిగణిస్తున్నాను. నేను విమర్శించకుండా ప్రజలు అనుకుంటారు: కరువు ఉన్న ప్రాంతం మహబూబ్‌నగర్ జిల్లానా, ఆదిలాబాదా? కరువు ఉన్నది నల్గొండ మెట్ట తాలూకా, ఆదిలాబాదు జిల్లాలకా? ఆదిలాబాదు జిల్లాకు తప్పకుండా రెండు పంటలు వచ్చేదానికి నీరు ఇవ్వడం అవసరమే? ఏది ప్రయారిటీ అనే సమస్యలోనే వస్తుంది? అదేరకంగా మూడవ ప్రయారిటీకి వచ్చినప్పుకు, అదే కొన్ని ప్రాజెక్టులు మొదలు పెట్టాము. సోమశిల ఫస్టు స్టేజి, వంశధార ఫస్టు స్టేజి, అదే రకంగా మీడియం ప్రాజెక్టులు కొన్ని తీసుకున్నాము. ఇవి అన్నీ కంప్లీటు చేయండి.

మీరు కొత్త స్కీము తీసుకునేప్పుడు, రెండవ స్టేజి మూడవ స్టేజి అని పేరు పెట్టి అందరిని సంతృప్తి పరచేందుకు ఈ ఫస్టు స్టేజిలో వచ్చింది మీరు ఎందుకు తీసుకొని కంప్లీటు చేయరు? ఉన్న డబ్బుని దానికి ఖర్చు పెట్టండి, ఉన్న ఇంజనీర్సుని వాళ్ళని దీనికోసం వినియోగించండి. అది చేయడం లేదు. ఆ తరువాత నేను ఇచ్చే ప్రయారిటీ ఏమిటి? రాయలసీమ, ఇవి అన్నీ ఒకటో ప్రయారిటీ క్రింద వస్తాయి. సరే రాయలసీమ అండి పంపించాము 60 కోట్లకి. కుడి కాలువ ప్రాజెక్టు పంపించాము. ఏమి అయింది దాని గతి? నేను మరల ఇంకో పర్యాయము చెబుతున్నాను. మహారాష్ట్ర కర్ణాటక గవర్నమెంటులు ఆ స్కీమును శాంక్షన్ చేయకుండా వారి పలుకుబడిని అంతా కూడాను కేంద్ర ప్రభుత్వము మీద ఒత్తిడి చేస్తున్నారు. అందుచేతనే మద్రాసుకి నీరు ఇస్తాము అన్న దానికి కావలసిన చిన్న కాలువ ప్రావ్యం చేయండి ఎడమ వైపునుంచేసి ఆ లెఫ్ట్ కెనాలు, మద్రాసు నీటి కాలువ రెండూ కలిపి చేస్తే డబ్బు బాగా మిగులుతుంది. రెండు పద్ధతులకు పనికి వస్తుంది. కాని రాయలసీమ జిల్లాలో 3 లక్షల ఎకరాలలో పని వచ్చే ఆ ఎడమకాలువ నీరు త్రోసిపారేసి దానిని మద్రాసు నీరు కోసము మాత్రము ఒక చిన్న కాలువ 150 కోట్లు ఖర్చు పెట్టి వారితో సంతృప్తి తప్ప మనకు ఎడమ కాలువ ఇవ్వరు, కుడి కాలువ ఇవ్వరు. అందుచేతనే ముఖ్యమంత్రి గారితో మాట్లాడినప్పుడు ఇంజనీర్లు ఉన్నారు అదే రకంగా సుధాకరరావు గారు ఉన్నారు. మన శాసన సభలో వారు స్టేటుమెంటు ఇచ్చారు నేను మరీ మరీ జ్ఞాపకం చేస్తున్నాను ఈ రెండు ప్రాజెక్టులు వారు ఇచ్చినా మాకు ఏమిటి? కుడికాలువను శాంక్షను చేయనంతకాలము మేము మద్రాసుకు నీరు ఇచ్చే సమస్య కాదు. మద్రాసుకి నీరు కావాలి అంటే కుడి కాలువ ద్వారా కూడా మేము ఇవ్వవలసి, ఆ కుడి కాలువ లేకపోయినా మిత్తర్ల కటింగు అయితే కుందేరు మీదుగా సోమశిలకు తెచ్చిన తరువాత ఆ నీరు మద్రాసుకి ఇవ్వవచ్చు. కుడి కాలువ ఎడమ కాలువ అనేది మద్రాసు నీరుకి అనవసరం అనేది స్పష్టంగా చెప్పి అయినా ఉన్న నీరుని దుర్వినియోగం చేయకుండా ఉండేదానికోసం కుడి కాలువ ద్వారా మద్రాసుకి మనం గ్యారంటీ ఇవ్వవలసి వస్తుంది. ఇది శాంక్షను చేయించి తరువాత మరల రెండో మద్రాసు కాలువ అనేది లేకుండా ఎడమ కాలువ మద్రాసు కాలువ రెంటిని కలిపి ఒకే కాలువగా త్రవ్వితే డబ్బు మిగులుతుంది మనకు ఇరిగేషనుకి పనికి వస్తుంది అని చెప్పి దీనికోసము చూస్తాము అన్నారు. ఆ రెండవ కాలువ గురించి ఈ మధ్య పత్రికలో చూశాను. అప్పుడు మనం వాళ్లు డబ్బు యిస్తే మన ఇంజనీర్లు చేస్తారని చెప్పాము. చేసేప్పుడు ఒక కాల్వ చేసేందుకు పరిశోధన చేస్తాము అని చెప్పారు, కాని కుడి కాల్వ ముందు మంజూరు చేస్తారా, ఎడమకాల్వ ముందు మంజూరు చేస్తారా అనడం కాదు రెండు కాల్వల కోసం కొట్లాడాలి. దానికి మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు పేచీపెడితే మనం గట్టిగా దెబ్బలాడాలితప్ప, రాయలసీమకు మొండిచెయ్యి చూపించే కార్యక్రమం మాత్రం మనం ఎప్పుడూ వప్పుకోకూడదు. మహబూబ్ నగర్ కాల్వ ఎందుకు వెనక్కు వేస్తున్నారో తెలియదు. కొంతమంది అనుకుంటారు, మా తెలంగాణా మంత్రులు వచ్చారు గనక తొందరగా అయిపోతుందని.

ఏ మంత్రులు వచ్చినా సరే ఇక్కడ అంగీకారం లేకపోతే రాదు అని చెప్పవలసి వస్తుంది. జూరాల కాల్వ ఎందుకు తీసుకోరు? నీటికి ఇబ్బందిలేదు. డబ్బుకు ఇబ్బందిలేదు. ఉన్న డబ్బు దాని మీద ఎందుకు పెట్టరు? పోలవరం వచ్చేందుకు చాలా టైము పడుతుంది 280 కోట్లు అవుతుంది. మొదటి స్టేజికి. అది తీసుకునే లోపల స్టీలు ఫ్యాక్టరీ మొదలు పెడతారు. కాబట్టి దానికి నీరు కావాలి. అందుకని ఏలేశ్వరం రిజర్వాయరు చేసి సప్లయి చేస్తున్నాము. ఈ సంవత్సరానికి 5 కోటు పెట్టాము అన్నారు, ఇంకో 5 కోట్లో 10 కోట్లో ఖర్చు పెడితే స్టీలు ఫ్యాక్టరీకి నీరు వస్తుంది అనుకున్నాను కాని బడ్జెటును లోతుగా చూస్తే ఆ స్కీముకు 55 కోట్లు కావాలి. స్టీలు ఫ్యాక్టరీ రెండేళ్ళలోనే ఒక రూపానికి రావాలంటే ఈ 55 కోట్లు దీని మీద పెట్టాలి. అది పూర్తి అయ్యేలోగా పోలవరం ఫస్టు స్టేజి వెనక్కు పెట్టవలసి వస్తుంది. దానికి ప్రయారిటీ రాదు. మనకు కావలిసిన నీరు అంతా రావాలంటే ఈ ప్రయారిటీ పెట్టుకొని చేయాలి. మన ప్రాజెక్టులు ఎంత వేస్టుఫుల్‌గా ఉన్నాయి మంత్రుల దృష్టికి ఇంజనీర్ల దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. గోదావరి బేరేజి అంచనా 60 కోట్లు అవుతు ది. ఇప్పటికి 40 కోట్లు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం 10 కోట్లు కేటాయించారు. మొత్తం 50 అవుతుంది. ఇంకా 7 కోట్లు ఉంటుంది. అది 1980 జూన్ లోపల చేస్తామని ప్రకటించడం జరిగింది. అంటే ఏప్రిల్, మే 1980లో ఆ 7 కోట్లు ఇస్తామని చెపుతున్నట్లు. అలా మార్చికి ఇచ్చేట్లు చేస్తే కొంత ఆలస్యం అయినా పూర్తి అవుతుందని దానికి 7 కోట్లు ఎందుకు కేటాయించ కూడదు ? 10 కోట్లు కాకుండా 17 కోట్లు కేటాయించి ఈ సంవత్సరమే పూర్తి చేస్తే బాగుంటుందికదా. అనుకోని పరిస్థితులు వచ్చి ఇంకో రెండు, మూడు నెలల ఆలస్యం కావచ్చు. వంశధార ప్రాజక్టు స్టేజి ఒకటికి 29 కోట్లు అవుతుం దని అంచనా. ఇప్పటికి 18 కోట్లు ఖర్చు అయింది. ఈ సంవత్సరం దానిని పూర్తి చేయాలంటే ఇంకా 10 కోట్లు కావాలి. కానీ 3 కోట్లే కేటా యించారు. ఆ ప్రాజక్టు పూర్తి చేయకుండా 75 కోట్లు ఉన్న రెండవ స్టేజి మొదలు పెడుతున్నారు. ఈ రెండవ స్టేజిలో 75 కోట్లలో ఖర్చు పెట్టింది 40 లక్షలు. మార్చికి ఇంకో 90 లక్షలు ఖర్చు పెడతాము. కోటి 30 లక్షలు అవుతుంది. ఈ సంవత్సరానికి కేటాయించింది 55 లక్షలు 75 కోట్లతో అయ్యే ప్రణాళిక యేమిటి, ఖర్చు పెట్టింది కోటి రూపాయలేమిటి. వచ్చే సంవత్స రము 55 లక్షలు ఇస్తాము అంటే వంశధార చుట్టు పక్కల ఉన్న పరిజలు అంత అమాయకులై, ఆ జిల్లాలోనుంచి వచ్చిన సభ్యులు అంత అమాయకులై, మాకూ ఇచ్చాగులెండి సంతృప్తిపడేట్లయితే ఎవరు చేయగలిగింది ఏమీ లేదు. దురదృష్టం అనుకోడం తప్ప. ఆ 55 లక్షలు ఈ కోటికూడా వంశధార మొదటి స్టేజికే పెట్టండి. లేదా ఇంకో మీడియమ్ ప్రాజెక్టు పూర్తి చేయండి. ఏదో చేస్తున్నాము అనిపించేం దుకు చేస్తే ఎట్లా? వెంటనే వ్యవసాయానికి పనికివచ్చేట్లు ఏదన్నా చిన్న కాల్వ తవ్వివ్వితే ఈ సెకండ్ స్టేజికన్నా మంచిది, అదేరీతిగా నిజాంసాగర్‌కు 18 కోట్లకు ఖర్చు పెట్టింది 10 కోట్లు, ఇంకా 8 కోట్లు ఇస్తే పూర్తి అవుతుంది. దానికి ఖర్చు పెట్టడం, దానికి ఏదో కొంచెం ఇవ్వడం. ఈ రకంగా ఉంది. సోమశిల ప్రాజెక్టు

సేజి ఒకటికి 16 కోట్లు కావాలి, కాని 7 కోట్లు ఇస్తున్నారు. అంటే మన ఇంజనీర్లు 7 కోట్లకన్నా ఎక్కువ డబ్బు ఇస్తే ఖర్చు పెట్టలేము అంటే చేయగలిగింది యేమీ లేదు. కాని ఇరిగేషన్ ప్రాజక్టులు ఈ రకంగా నాలుగైదేళ్ళ వాయిదా వేసుకుంటూ పోతే ఉపయోగం ఏమిటి? మనకు ఉన్న కెపాసిటీని బట్టి ఇంతకన్నా ఎక్కువ చేయలేము అంటే అది వేరే విషయం. కృష్ణాపురం ప్రాజక్టు రెండున్నర కోట్లది ఖర్చుపెట్టింది కోటి 40 లక్షలు. ఇది డ్రీవుట్ ప్రూఫ్ ఏరియా క్రింద తీసుకున్నారు. 60 లక్షలు ఈ సంవత్సరానికి కేటాయిస్తున్నారు ఇంకో 40లక్షలు అయితే పూర్తి అవుతుంది. ఎట్లాగో ఎప్పుడూ దరిద్రం అనుభవించేవారే కాబట్టి ఇంకో సంవత్సరం ముందు అయితే ఏమి, ఒక సంవత్సరం ఆలస్యం అయితే ఏమీ అనుకుంటే తప్ప ఆ 40 లక్షలుకూడా ఇప్పుడే ఇస్తే ఆపని పూర్తిచేస్తే బాగుంటుంది. కానీ ఇతర చిన్న చిన్న పనులకు ఖర్చు పెడతారు. ఉదాహరణకు వల్లూరు 6 కోట్ల ప్రాజక్టు ఖర్చు పెట్టింది కోటి 40 లక్షలు. ఇప్పుడు 70 లక్షలు ఇస్తున్నారు. 6 కోట్లు ప్రాజెక్టును మనం అంత ఎఫిషియెంట్‌గా నడుపుతున్నాం అని అర్థం అవుతుంది, ఏటా 70 లక్షలు ఖర్చు పెట్టుకుంటూ పోతే ఎప్పటికి అది పూర్తి కావాలి? ఇదేనా ప్లానింగ్? ఆరకంగా ఎన్నయినా చెప్పవచ్చు. మొద్దువలస ప్రాజక్టు 7 కోట్లది. ఖర్చుపెట్టింది కోటి 25 లక్షలు. ఈ సంవత్సరం కేటాయించింది 80 లక్షలు. వెలగరాయ సాగర్, స్వర్ణముఖి, గోముఖి ఎనిమిదిన్నర కోట్లు అయితే కోటి 60 లక్షలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు 90 లక్షలు ఇస్తున్నారు. మైనర్ ప్రాజక్టులకు ఇదేరకంగా ఉంది ఇతరాన్నా వేస్టుపుల్ ప్లానింగ్ ఉంటుందా? అలా కొద్దికొద్దిగా ఇస్తూ పోతే 10 ఏళ్లకు పూర్తి అవుతుందని చెప్పి ప్రజలను సంతృప్తి పరిచే మార్గం సరైనదా? ఉన్నదానినిబట్టి నీళ్ళు ఇవ్వబడి వున్న ఏరియాలకు, డ్రీవుట్ ప్రోన్ ఏరియాలకు ప్రయారిటీ ఇచ్చి తీసుకొని చేయకుండా ఉండడం వేస్టుపుల్. చాలావు 300 కోట్లు మీరు ఇరిగేషన్ ప్రాజక్టులమీద ఖర్చుపెడితే డ్రీయిన్ నేజికి ఎంత ఇస్తున్నారు. 5 కోట్లు మాత్రమే ఇస్తున్నారు ఇది ఏమన్నా అర్థం ఉందా? ఇది ప్లానింగా? మీరు రైతులను ఉద్ధరించేందుకు చేస్తున్నారా? మొత్తం ఆంధ్రపరిదేశ్‌కు 5 కోట్లు ఇస్తున్నారు. నీళ్లు ఇవ్వడం మా వంతు పంటలు చెడిపోతే మీవంతు అనేది ఏమి ఇరిగేషనో మాకు అర్థంకాదు. ఈమధ్యన గోదావరి, కృష్ణా డ్రయినేజి బోర్డుకు నన్ను అధ్యక్షుడిగా వేశారు. ఈ 5 కోట్లలో అక్కడ పని చేయమంటే నావల్లకాదు అని చెప్పి బయటికి రావడం తప్ప నిరుపయోగం. పనికి ఆహారం స్కీముక్రింద ఇంకో రెండున్నర కోట్లు వస్తుంది అన్నారు. మొత్తం 7 కోట్లు అవుతుంది. కాని ఆ రెండు ప్రాంతాలలో వంతెనలు, చిన్న చిన్న కల్వర్టులు రిపేరు చేయడానికి ఈ 7 కోట్లు అయిపోతుంది సంవత్సరానికి. నల్లమడ, తుంగభద్ర, రొంపేడు, ఉప్పుటేరు, కొల్లేరు, బుడమేరు, ఈ నాగార్జున సాగర్ నుంచి వచ్చే అదనపునీటి సంగతి కాకుండా పీటికి చేసే దానికి ఈ సంవత్సరము రూ.7 కోట్లు ప్లాన్ చూపించినా అది ఇరిగేషన్ డిపార్టుమెంటు జేబులోంచి

5 30 p.m. అయినా ఇవ్వాలి, లేకపోతే పవర్ నుంచి అయినా ఇవ్వాలి, రాజారామ్‌గారు ఉదారులు, ఆయన వెనుకబడిన వారిని ఉద్ధరించాలని ఎక్కడా కట్ చేసే దానికి వీలులేకపోతే పవర్ నుంచి రూ. 5 కోట్లు ఇచ్చాము అన్నారు, పోనీ వారి దగ్గర నుంచి తీసి, వెనుకబడిన వారి నుంచి కాకుండా బాగా ఎడ్వాన్సు అయిన వారి

నుంచి తీసి పంటలు దెబ్బతినకుండా డ్రెయినేజు పన్నును ఉపరించేట్లుగా ఈ ఏటా ఇచ్చేది రూ. 5 కోట్లు కాకుండా మరొక రూ. 10 కోట్లు లేకపోతే రూ. 15 కోట్లు ఈ డ్రెయినేజి పనులకు, పంటలు చేసి ఇరిగేషను పనులు దెబ్బతినకుండా ఉండడానికి- నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల నుంచి వచ్చే ముంపు కాక ఇప్పుడు ఉన్నముంపు నివారించే దానికి ఇప్పుడు ఉన్న స్టాండర్డు ప్రకారంగా చేసే దానికి రూ. 70 కోట్లు కావాలని అది అయిదు సంవత్సరాల లోపల పూర్తి చేయకపోతే కట్టిన ప్రాజెక్టులు నిరుపయోగం అవుతాయని మేము చెప్పినది కాదు. డిపార్టుమెంటల్ ఇంజనీర్సుతో గవర్నమెంటు చెప్పారు కనీసం అదయినా సరే లేదు అన్న మాట ఉంది. ఎక్కడ నుంచయినా సరే అంటే, తలచుకుంటే ఎక్కడ నుంచయినా ఇవ్వవచ్చు. రూ. 1200 కోట్లు బడ్జెటు పెట్టుకొని డ్రెయినేజికి రూ 20 కోట్లు ఇవ్వలేరంటే అసలు ప్లానింగు అనేది లేదు అనే స్థితికి వస్తుంది తప్ప ఇంకోటి ఏమీలేదు. ఈ రోజు ఎవరికి ఎన్ని ప్రాజెక్టులు ఇస్తున్నాము అన్న లెక్కలు కాదు. రాంగ్ ప్రయారిటీస్ ఇచ్చి ఖర్చు పెట్టే పద్ధతి కూడా రాంగ్ గానే జరుగుతోంది. ఏ ప్రాజెక్టు తీసుకున్నా సరే ఈ సంవత్సరం పూర్తి చేస్తాము అని ఒక సైమ్ బౌండ్ వేసుకొని జిల్లాకు ఒకటి రెండు నాకు అభ్యంతరము లేదు. ఈ సంవత్సర పూర్తి చేస్తాము, లేకపోతే వచ్చే సంవత్సరం పూర్తి చేస్తాము అని ఖచ్చితముగా స్టిక్ ఆన్ కండి. అంతేకాని ఏమంత్రిత్వ వస్తే వారి పలుకు బడితో వారు చెప్పినదే కాని ప్లాను అనేది ఉండదు. ఈ సందర్భములో ఒక సూచ్యాయము చెప్పారు. ఎలూరు కాలువ రిపేర్ చేయాలని చెప్పేసి అక్కడి రైతులచేత దాళవా పద్ధతి, జనవరి నుంచి నీరు ఇప్పిస్తామని దానికి రూ. 70 లక్షలు ఇరిగేషన్ డిపార్టుమెంటు నుంచి డ్రెయినేజికి ఇస్తే కొందరు మంత్రులు 300 ఎకరాల కోసము ఆ కాలువను తెరిపించేసి చేస్తే ఇక ప్రజలు ఏమనుకుంటారు చెప్పండి. 125,000 ఎకరాలు సాగయ్యే ఏలూరు కాలువ రిపేరు చేసే దానికి రైతులు, ప్రజలు, కలక్టరు, డ్రెయినేజి బోర్డు మీటింగులో- జిల్లాలలో వారు చెప్పిన తరువాత, ఇక్కడి సెక్రటెరియట్‌లో ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు చెప్పిన తరువాత, మంత్రులు అలా కాకుండా చేయమని చెపితే దానికి లొంగిపోతే ఇక ఈ ప్రభుత్వం మీద ప్రజలకు ఏమి విశ్వాసము ఉంటుంది. ఈ ప్రభుత్వము అవిశ్వాస తీర్మానము ఎందుకు పెట్టారంటే ఇటువంటివి అన్నీ వస్తుండబట్టే 300 ఎకరాల కోసం 1,25,000 ఎకరాల కాలువను ధ్వంసము చేసిపారేశారు ఎందుకు చేశారు. ఆ మంత్రికి కూడా పెద్దగా గిట్టుబాటు అయినట్లు లేదు. ఎందుకు ఇంత నష్టం చేసినట్లు. ఇటువంటివి జరక్కుండా గట్టిగా ఈ ప్రాజెక్టులకు ఇచ్చిన డబ్బు సక్రమముగా వినియోగించాలని చెపుతూ నేను ముగిస్తున్నాను.

శ్రీ కె. ఎ. యస్. భుక్త (హరిశ్చంద్రాపురం) :-అధ్యక్షా, మన మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ బడ్జెటు డిమాండ్సు చూస్తూ ఉంటే బడ్జెటు కేటాయింపులు చేయడం ఒక ఎత్తు. అవి సరిగా ఉపయోగించుకోవడ అంతకన్నా ముఖ్యమైన విషయముగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, ఇప్పుడు ముఖ్య

ముగా నాగార్జునసాగర్ కు సుమారుగా రూ. 400 కోట్లు దాకా ఖర్చు చేయడం జరిగింది. దీనిలో ఎ తవరకు సక్రమముగా వినియోగం అయింది అంటే మొన్ననే తెలిసింది ఏమంటే 72వ మైలు దాటి ఒక అడుగు కూడా ముందుకు వెళ్ళడానికి నీరు లేదని చెప్పి కమాండు ఏరియా డెవలప్ మెంటు వారి మీటింగులో ఈ ప్రస్తావన వచ్చింది అంటే మరి 160 లో మీటర్ల వరకు కాలువ త్రవ్వడం జరిగితే 72వ మైలు దాటి ఒక అడుగు ముందుకు కూడా నీరు వెళ్ళకపోతే మిగతా త్రవ్విన కాలవలు కాని. అక్కడ ఆయకట్టుకు ఇస్తాము అన్న వాగ్దానము ఏ విధంగా చెల్లించుకుంటాము ఇప్పుడు నీరు ఎక్కడను చి తెచ్చేది అన్నది ఒక విషయం. ఈ ఖర్చు పెట్టిన డబ్బంతా నిరుపయోగమవుతున్నది అన్నది రెండవ విషయం. అందుకోసం ఇలాగ సరియైన ప్లాన్ లేకుండా, సరియైన ఆలోచన లేకుండా డిఫెక్టివ్ ప్లాను చేసినప్పుడు, ఎక్కువగా ప్రాజెక్టుకు డబ్బు నిరుపయోగముగా ఖర్చు పెట్టి నీరు ఇస్తామని రైతులకు ఆశ పెట్టడం జరుగుతూ ఉంది, మనము సక్రమమైన పద్ధతిలో నీరు సప్లయి చేయలేకపోవడం అవుతున్నది.

అలాగే వంశధార ప్రాజెక్టు గురించి కూడా మనవి చేస్తాను. వంశధార ప్రాజెక్టులో ఇప్పుడు ఓపెన్ అయిన కాలువల ద్వారా—రైటు కెనాల్ ద్వారా 20వేల ఎకరాలు, లెఫ్టు కెనాల్ ద్వారా 60 వేల ఎకరాలు సాగవుతున్నవి. ఇప్పుడు ఇచ్చిన డిమాండు స్టేట్ మెంటులో 59 వేల హెక్టార్లకు వంశధార నీరు సప్లయి చేస్తున్నాము అంటున్నారు. అంటే సగము నీరు ఇప్పుడు సప్లయి అవుతున్నది పొలాలలోకి వెళుతోంది. కొత్తగా మనము ఇవ్వగలిచినది ఇంకా సగము. రెండ దశలో సబ్ మెర్జి అయ్యేది 11 వేల ఎకరాలు. 21 గ్రామాలు. సాగవుతున్న భూమి కూడా ముంగి పోతుంది. మరి కాలువల క్రింద 2 వేల ఎకరాలు అంటే మొత్తము 13 వేల ఎకరాలకు మించి ఉండడం లేదు. ఇప్పుడు సప్లయి అవుతున్న దాని స్టెబిలైజు చేయడం తప్పితే— కొత్తగా రూ. 75 కోట్లు రెండవ దశలోను, రూ. 45 కోట్లు మొదటి దశలోనూ మొత్తము రూ. 110 కోట్లు ఈ రోజున అంచనా వేస్తే మనం ఇవ్వదలచిన నీరు ఎంత అంటే ఉన్న ఆయకట్టుకు స్టెబిలైజ్ చేయడం మినహాయించి కొత్తగా ఏ కొద్దిపాటో తప్ప ఎక్కువగా నీరు ఇచ్చే అవకాశం కనపడడం లేదు. సరయిన అంచనా లేని విధముగా — ఈ ప్రాజెక్టు తయారీకి 110, 120 సంవత్సరాలనుంచి ఆలోచిస్తూ ఉండి దీనికి సరయిన అంచనా లేకుండా ఇది ఎందుకు తయారు చేశారు అన్నది మాకు ఈ రోజున అర్థం కావడం లేదు. అందుకోసం ఇలాంటి విషయాలలో సరయిన పద్ధతులలో ముందుగా ఆలోచించి అంచనాలు తయారు చేస్తే డబ్బు రెండవది శ్రమ లేకుండా కట్టుదిట్టముగా చేయడానికి, సవ్యముగా డబ్బు వినియోగించడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. వంశధార ప్రాజెక్టులోని రైతులకు ఇంకొక రకమైన ఇబ్బంది కూడా పెట్టారు. బ్రిడ్జెస్ కట్టినప్పుడు ప్రతి గ్రామము ఉన్న చోట వారి పొలములు కాలువ అవతల ఉంటాయి, ఊరు ఇవతల ఉంటుంది. మరి మైనర్స్, డిస్ట్రిబ్యూటరీస్ వెడుతూ ఉంటే బ్రిడ్జెస్ ఇవ్వకపోతే పొలాలలోకి రైతులు పశువులు తోలుకు పోవడానికి, వ్యవసాయ పరికరాలు పట్టుకు వెళ్ళడానికి, పండిన పంటను ఇంటికి తెచ్చుకోడానికి

నికి అవకాశం ఉండదు కాని ఇప్పుడు ఇరిగేషన్ శాఖ వారిని అడిగితే వారు చెప్పేది ఏమంటే–నాగార్జునసాగర్ పద్ధతిలో 2 కిలో మీటర్లలోపల ఊరు ఉన్నా సరే మేము బ్రిడ్జి ఇచ్చే అవకాశం లేదు అంటున్నారు. ఇది ఏమి పద్ధతి. 2 కిలో మీటర్లు తరువాతనే ఊరు ఉండాలే తప్ప 2 కిలో మీటర్లు లోపల ఊరు ఉన్నా, పొలము ఉన్నా మేము బ్రిడ్జి ఇవ్వలేమని అంటున్నారు. ఈ పద్ధతి చూస్తే రైతు లను చాలా ఇబ్బంది పెట్టిన వారవుతున్నారు అందులో ఒక్కొక్క బోట్ డిప్ కట్ లోతు 40, 50 అడుగుల లోతు అయితే 80 అడుగుల వెడల్పున కాలువ ఉంటే అందులో పసిపిల్లలు, పెద్దవారు వస్తూ వెడుతూ ఉంటే చాలా ప్రమా దాలు అయ్యే అవకాశం ఉంది, అందుకోసం గ్రామము ఉన్న ప్రతిచోట తప్ప కుండా ఒక బ్రిడ్జి ప్రొవైడ్ చేయవలసినదిగా కోరుతున్నాను.

అంతే కాకుండా, క్రాపింగ్ పాటరన్ మారిస్తే తప్ప మనము ఇచ్చే నీరు సక్రమమైన వినియోగానికి రాదని చెప్పి నేను భావిస్తున్నాను. బడికి కానివ్వండి. వెళ్ లాండుకు కానివ్వండి, పూర్వము ఉన్న పద్ధతి ప్రకారం గా వ్యవసాయం చేస్తూ ఉంటే మనకు వచ్చే నీరు, మనము వేసుకొని అచ్చనాకు సరిపోనప్పుడు ప్రాజెక్టులు నిరుపయోగం అవుతున్నాయి. కనక క్రాపింగ్ పాటరన్ మనము మార్చి కొత్త వ్యవసాయ పద్ధతులను అలవర్చుకొనే పద్ధతి ఏర్పాటు చేసుకోవాలి. అనంతపురం జిల్లాలో జరుగుతున్న వ్యవహారం అదే. అక్కడి యస్.ఇ. గారు రైతులకు చాలా జాగ్రత్తగా బోధపరచి, క్రాపింగు పాటరన్ ఉన్న మొత్తం నీరు నిరుపయోగం కాకుండా జాగ్రత్తగా వినియోగించే దానికి ఆయన చేస్తు న్నారు. ఆ పద్ధతిలో అగ్రికల్చరల్ డిపార్టుమెంటు వారు చేయవలసిన అవసరం అవసరం ఉంది.

ఇకపోతే 200 ఎకరాల లోపల ఉన్న చెరువులు అన్నీ కూడా పంచాయతీ రాజ్ డిపార్టుమెంటుకు మారుస్తున్నామని చెప్పి డిమాండులో చెప్పారు. కాని అసలు డబ్బు ఇచ్చే విషయము మాత్రము డిమాండులో చెప్పలేదు. 200 ఎక రాల లోపల ఉన్న చెరువులు ఎన్ని ఉన్నాయి, వాటికి ఎంత డబ్బు అవసరం, ఈ డిపార్టుమెంటుకు కావలసిన పెరసానల్ ఎంత–ఈ లెక్కలు ఏమీ లేకుండా 200 ఎకరాల లోపల ఉన్నవి మారుస్తున్నాము అంటే దాని వల్ల వచ్చే ఉపయోగం లేదు అసలు ఇప్పటికే పంచాయతీ రాజ్ సంస్థలలో ఉన్నటువంటి చెరువులు ఏ విధంగానూ ఉపయోగపడటంలేదు. వీటికి మెయింటినెన్సు సక్రమముగా జర గడం లేదు. సరయిన స్టాఫ్, డబ్బు లేకుండా చెరువులు మార్చిన తర్వాత, పద్ధతి మార్చినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. దీనికి తగిన నిధులు కేటా యించాలని నేను కోరుతున్నాను.

రెండవది యిన్వెస్టిగేషన్, మా శ్రీకాకుళం జిల్లాలో ఈరోజున 5-40 p.m.
రెస్టోరేషన్ కావలసిన 18 వేల చెరువులు వున్నాయి. ఒక్కొక్క డిపార్టుమెంట్ 100 చెరువులు చేసినా 18 సంవత్సరాలు పైన పడుతుంది. స్టాఫ్ను యిచ్చి దానికి సరయిన అవకాశం కల్పిస్తే తప్ప ప్రయోజనం వుండదు. యిరిగేషన్ డిపార్టుమెంట్ పి. డబ్లు. డి. లో, ఒకటి జిల్లాపరిషత్ లో ఒకటి యిచ్చారు. ఆ యిన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ వల్ల పని కావడంలేదు, ఈ చెరువులు రెస్టోరేషన్ యిమీడియేట్గా చేయడంకోసం

వెంటనే మరొకటి క్రియేట్ చేయాలని మంత్రిగారి ద్వారా మనవి చేస్తున్నాను, ఎస్టిమేషన్ 1000 రూపాయలకు మించినప్పుడల్లా రెమ్యూనరేటివ్ కాదు అని రెస్టోరేషన్ చేయడంలేదు. పాత లెక్కల పరిష్కారం యిన్వెస్టిగేషన్ లెక్కలు వేస్తున్నారు. మనం ఇచ్చేది క్రొత్త లెక్కలు. దీనికి చాలీ చాలని వ్యత్యాసం ఉన్నప్పుడు ఈ సంవత్సరం ఒక్క చెరువుకూడా ఎస్టిమేషన్ చేసే అవకాశం లేదని ఇంజనీర్ గారు అంటున్నారు. అదే పద్ధతి కొనసాగనిస్తే యిన్ని చెరువులు రెస్టోరేషన్ అయ్యే అవకాశం లేదు. కాబట్టి వెయ్యి రూపాయలు రెమ్యూనరేటివ్ కాదు అనేది తీసివేసినట్లయితేనే రెస్టోరేషన్‌కు అవకాశం వున్నది శ్రీకాకుళం జిల్లాలో 40 సంవత్సరాలనుంచి ఈ పి.డబ్లు.డి, స్టాఫ్ రెగ్యులరైజ్ కాలేదు. రెగ్యులరైజ్ కాకపోతే ఆ పి.డబ్ల్యు.డి ఇంజనీర్స్‌కు చెక్ డ్రాయింగ్ పవర్ వుండదు మార్చి 81 తో వారికి యిచ్చిన పవర్ ఆఖరు అవుతుంది వారు యింతవరకు పర్మనెంట్ కాలేదు. వారం రోజులుగా చీఫ్ ఇంజనీర్ ఆఫీసుచుట్టూ ఆ ఇంజనీర్లంతా పడిగాపులు పడుతున్నారు. వారిని పర్మనెంట్ చేయాలి సైక్లోన్ వర్క్స్ చేయడానికి స్పెషల్ డివిజన్, సబ్ డివిజన్ క్రియేట్ చేయకపోతే సైక్లోన్ వచ్చినపుడు వరదలు వచ్చినప్పుడు ఈ రెగ్యులర్ డివిజన్‌లో పనిచేసే అవకాశం లేదు. కాబట్టి అది క్రియేట్ చేయాలని కోరుతున్నాను. క్రొత్తగా మద్దువలసలో ప్రాజెక్టు చేశారు. దానికి రు. 60 లక్షలు కేటాయింపు చేశారని చానిలో వున్నది. చాల తక్కువ ఖర్చు కనీసం రెండు కోట్ల రూపాయిలు కేటాయింపు చేయవలసిందిగా కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri H. Satyanarayana (Adoni) :—Mr. Speaker, Sir while supporting the Demands made by the various Ministers for Irrigation (Medium, Minor and Major) I am sorry to remark that unfortunately the Tungabhadra low level canal seem to have missed the attention of the Major Irrigation Minister. He has not made any attempt to allot any funds either for the improvement of the canal system or for any other thing. With the existing canal system, if one or two items are taken up, I hope, that will increase the ayacut by about 15% to 20%. For instance if you improve the canal system by removing the silt and also lining it would benefit to a great extent. We have been telling often times that canal systems have to be lined so that the seepage of water will be less and it may be made used for irrigation.

The next thing is, we should have balancing reservoirs. We have time and again requested the Government that balancing reservoirs are a must In the T.B.P.H.L.C we have got a balancing reservoir but unfortunately in L.L C. we don't have any balancing reservoir I know that number of officials have come to Madhavaram distributary to see whether a balancing reservoir is a feasibility. I learnt from authoritative sources that a balancing reservoir there will go a long way in easing the tension, especially in times of drought. Three or four years ago all of you know that there was acute drought and we

could not get water from Mysore State and after herculean effort we could get and cultivate about 50,000 acres. If a balancing reservoir is constructed it will cost about Rs 40 lakhs or Rs. 45 lakhs somewhere near Jamaldinne in L.L.C. area. This will store water sufficient for the entire canal system for about eight days and in times of drought you will be able to skip off the drought period and we can save the crops. The next point which I would like to urge is, I am told that the regeneration of water in these systems is about 10 in the wet area and about 5%in the I.D. i.e. dry-cum-wet. If this regenerated water is utilised by constructing bunds in places where it is going waste and also form small tanks, I think we will be able to increase the acreage by about 15% as I have already told 10% to the wet ayacut and also 5% in the I.D. ayacut. If the engineering authorities can take this into consideration and go ahead with these suggestions, I hope, we will be able to improve the acreage also. I will now come to the minor irrigation system. Here, as I have already said, if the regenerated water is stopped by using our funds at the disposal of the Minor Irrigation department we can have twin advantages. You all know that in this syttem so many canals cris-cross and much of it will overflow to the detriment of the communications If this water is stopped, bunded and pounded in a tank this water will not overflow into the fields or into the roads so that the communication system will also improve. I don't know whether I have made myself clear or not. So, in addition to this Tungabhadra river is there. We can go in for a number of lift irrigation schemes. I am very happy to thank the department that when I approached for the hydrological clearance I got it immediately. Four or five lift irrigation schemes are practically ready and I hope our Minister Mr. Obul Reddy will lay the foundation stone for all those lift irrigation schemes.

The next thing I would like to urge is relocalisation. When the relocalisation was done about 20 or 22 years ago obviously they did not know the geographical conditions. I don't say the technical authorities were wrong Rightly or wrongly you cannot take the water by sheer geographical conditions of those lands. It is a known fact that about 50% of the I.D. in our area is not developed for the last 25 years. So I made this submission. Why not a High Power Committee be appointed and see that in such cases where water can't go and the owners of those lands have also made representation to the Government that they may be removed from the ayacut so that atleast they can be saved of the money that they have to pay by way of betterment levy. So, if a Committee is formed and if it goes a little deeper into this fact they can straightaway eliminate all those lands which can't get water. In addition to it the owners of those

lands have also put in a petition. As it is those of the lands which don't get water they will be served by this lift irrigation schemes also. So, there will be no difficulty or any detriment to the previous ayacutdars. I hope the Government will take in right earnest all these suggestions which have made. Thank you very much.

5-50 p.m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇరిగేషన్ డిపార్టుమెంటుగాని, ఇంజనీరింగు డిపార్టుమెంటుగాని, ఆర్ అండ్ బి గాని, పిడబ్ల్యుడి గాని-ఇంజనీరింగు అని గుర్తు రాంగానే దాని ప్రక్కనే మనకు కరప్షన్ కూడా గుర్తుకు వస్తుంది. ఏ ప్రాజెక్టుగాని, ఏ చెరువుగాని, ఏ కాల్వగాని మనం ఇప్పుడు ఖర్చు పెట్టే మొత్తంలో ఇంతకు ముందు 40 పర్సంట్ కనీసం దీని మీద ఖర్చు అవుతుంది. మిగతా అరవై పర్సంట్ వృధా అవుతుంది అనే నానుడి వుండేది. కాని యీనాటి పరిస్థితి ఏమిటంటే—ఇది చాలా అధ్వాన్నంగా తయారై, మాటికి 80 వంతులు కూడా ఖర్చుపెట్టని పరిస్థితి యీ నాడు మనం అనేక ప్రాజెక్టులలో చూస్తున్నాం. ఒకరిపై ఇండివిడ్యువల్‌గా చెప్పడం కాదుగాని, పి. డబ్ల్యు డిలో కరప్షన్ మిగతా డిపార్టుమెంట్స్ అన్నింటిలో కంటే చాలా ఎక్కువగా వున్నదనేది నిర్వివాదాంశం. అయితే దీనిని ఎట్లా తొలగించాలి? అని అంటే—దీనిపై ఎవరు చర్య తీసుకోవాలి అని అంటే—పైన వున్న వ్యక్తులను బట్టి, మంత్రుల సామర్థ్యాన్ని బట్టి, ప్రభుత్వం యొక్క నిర్ణయాలను బట్టి అది వుంటుంది. మనం అదృష్టవంతులం యీనాడు ఇరిగేషన్ శాఖా మాత్యులుగా వున్న సుధాకరరావుగారు నిజాయితీ పరుడు, అయితే, మంత్రిగారు నిజాయితీపరుడుగా వున్నంత మాత్రాన్ చేత సరిపోదు. కిందిస్థాయిలో—డిపార్టుమెంటులోని అన్ని లెవెల్స్‌లో అది వున్నప్పుడు మాత్రమే ఏదయినా చేయడం సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను. మనకందరికి తెలుసు, ఆత్మసంతృప్తికొరకు ఏమి అనుకున్నప్పటికీ, ప్రతిఒక్కదానికి పర్సెంటేజ్ చెల్లించనిదే పైల్స్ మూవ్ కావు. ప్రతిదానికీ ఒక రేటు వుంది. ప్రతి ఒక్కదానికీ, ప్రతి ఒక్క ఇంజనీరుకూ ఇంత పర్సెంటేజి అని చెల్లించనిదే ఫైల్స్ మూవ్ కావు అనేది నిర్వివాదాంశం. కానాలంటే యీ విషయంలో రుజువులు కూడా సంపాదించుకోవచ్చు. ఒక ఇంజనీరుకు ఇంత పర్సెంటేజ్ అని వుంటుంది. అది చెల్లించకపోతే కాంట్రాక్టురాదు. కాంట్రాక్టు వచ్చినప్పటికి బిల్లు శాంక్షన్ కాదు. అసలు, పర్సెంటేజ్ డిసైడు అయ్యేంతవరకు బిల్లు ఫైనలైజ్ కావనేది పి. డబ్ల్యు.డి కి సంబంధించినంతవరకూ ఎవరూ కాదనడానికి వీల్లేదని నేను మనవి చేస్తున్నాను.

ఇకపోతే, మనం చెరువులు మరమ్మతు చేస్తాం. కాల్వలు మరమ్మతు చేస్తాం, మరమ్మతు చేసిన సంవత్సరములోనే, లేక చెరువు ఏర్పాటుచేసిన సంత్సరంలోనే మళ్ళీ అవి రిపేరుకు వస్తున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. ఒక దగ్గర ఒక ప్రాంతం అని కాదు, రాష్ట్రమంతటా కూడా యిదే పరిస్థితి ఏర్పడింది. పి. డబ్ల్యు. డి అంటే పబ్లిక్ వేస్టేజి డిపార్టుమెంటు అనే ఫీలింగు జనంలో ఏర్పడింది.

ఇకపోతే, యీనాడు ప్రవేశపెట్టిన డిమాండును చూస్తే-నేను ఎక్కువగా ఇతర విషయాలను గురించి మాట్లాడదలుచుకోలేదు. వెనుకబడిన ప్రాంతానికి చెందినవాడిగా, కలూరు జిల్లాలో దుర్భర దారిద్ర్యంతో బాధతో పీడింపబడుతున్న ఉదయగిరి తాలూకాకు చెందిన ప్రతినిధిగా, యీ మొత్తం బడ్జెటులో రాయల సీమకు సంబంధించిన కేటాయింపులు చూస్తే—కృష్ణాజలాల మళ్ళింపు పథకంగాని, లేక ఏ నది ద్వారా అయినాసరే రాయలసీమ ప్రాంత ప్రజలకు నీళ్ళు ఇచ్చే పరిస్థితి ఎక్కడా యిందులో కనిపించడంలేదు.

అధ్యక్షా, రాష్ట్రంలో వచ్చిన ప్రత్యేక రాష్ట్ర ఆందోళనలు—తెలంగాణా ఆందోళన కానివ్వండి, ఆంధ్ర ప్రాంతంలో వచ్చిన ఆందోళన కానివ్వండి, యీ ఆందోళనలకు మూల కారణం—ఎకనమిక్ ఇనీక్వాలిటీస్, ఎక్స్‌ప్లాయిటేషన్ ఎక్కువ అవుతున్న భావం ప్రజలలో రాబట్టే యివి వచ్చాయి. యివి దానికి మూలఘాతం కావడం జరిగింది. యీనాడు రాయలసీమ ప్రాంత ప్రజానీకానికి అయిదారు జిల్లాల ప్రజానీకానికి, కనీస నీటిపారుదల సౌకర్యం కల్పించకుండా—ప్రతి ముఖ్యమంతి, ప్రతిసారి వచ్చే మంత్రి ఇదిగో వస్తున్నాయి నీళ్ళు రాయలసీమకు అదిగో వస్తున్నాయి రాయలసీమకు నీళ్ళుఅని అనడమేగాని, ఇది కాంక్రీటుగా ఒక స్వరూపాన్ని దాల్చడం మాత్రం జరగలేదు ఈనాడు ఈ బడ్జెట్‌లో దీని గురించి ఏమి ఏర్పాటు చేయకపోవడం,మాట మాత్రంగానైనా కూడా ప్రస్తావించకపోవడం చాలదురదృష్టకరమైన విషయం. మద్రాసు నగరానికి నీళ్ళు తీసుకుపోయే విషయం గురించి మాట్లాడుతున్నారు. మద్రాసు నగరానికీ నీళ్ళు యిచ్చే ముందు—ఎగ్రిమెంటులో ఏమి వున్నప్పటికి కూడా—రాయలసీమ ప్రాంత ప్రజానీకానికి యీ నీటిపారుదల సౌకర్యం కల్పించకుండా అక్కడ నుండి నీళ్ళు తీసుకుపోయే పరిస్థితి లేదు. ఆ ప్రాంతం యొక్క ప్రజానీకం తప్పకుండా దీనిని ఎదుర్కొంటారు. ప్రభుత్వం కూడా ఇబ్బందిలో పడవలసి వస్తుంది. అందుకని ప్రభుత్వం ముందుగానే యీ విషయం గురించి ఆలోచించి, ఏవిధంగా నీటిపారుదల సౌకర్యం కల్పించాలనేది ఆలోచించి ప్రభుత్వం ముందుగానే చర్య తీసుకోవాలి. అదేవిధంగా, ఈ మద్రాసుకు వెళ్లే మంచినీటి పథకంలో సోమశిల నుంచి, నెల్లూరు నుంచి వెళ్ళేటప్పుడు నెల్లూరు జిల్లాలో వున్న దక్షిణాది తాలూకాలు-కరువుకాటకాలతో నిత్యంబాధపడే తాలూకాల ప్రజానీకానికి ఒక కోరిక వుంది, నెల్లూరు జిల్లా పరిషత్తు సమావేశంలో కూడా తీర్మానం పాస్ చేయబడింది, అదేమంటే-యీ డ్రింకింగ్ వాటర్ కొరకు తీసుకెళ్లే మార్గములో, యీ దక్షిణ తాలూకాలకు, యీ మెట్ట తాలూకాలకు కూడా నీటి సౌకర్యం కల్పించాలని, యీ రెండు స్కీమ్సును లింకప్ చేసి, ఆ విధంగా నీటి సౌకర్యం కల్పించాలనే డిమాండు వుంది. దాని గురించి కూడా యిందులో ఏమీ పేర్కొనబడ లేదు. ఇకపోతే కెయల్. రావు గారే చెప్పారు; ఒక నేషనల్ రివర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే మంచిదని వారు సూచించారు. కేంద్రప్రభుత్వం దీనిగురించి ఏ దిశలో ఆలోచిస్తున్నదో, రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా సంప్రదింపులు జరిపిందో, లేదో నాకు తెలియదుకాని, నేను కూడా మనవిజేస్తున్నాను-మనకువున్న వంశధారగాని, లేక గోదావరిగాని, కృష్ణ

గాని, వెన్న గాని, వీటన్నింటినీ కలిపి-ఒక స్టేట్ వాటర్ గ్రిడ్ అనేది ఏర్పాటు చేసి, రాష్ట్రంలో వెనుకబడివున్న, దుర్భర పరిస్థితులలో నున్న ప్రాంతాలకు ముందు ప్రయారిటీ యిచ్చి, ఆ ప్రాంతాలకు ముందు నీళ్లు ఇచ్చినప్పుడుమాత్రమే ఈ ఎకనమిక్ ఇనీక్వాలిటీస్ తగ్గుతాయి. అప్పుడు మాత్రమే-రాష్ట్రంలో దుర్భర దారిద్ర్యంతో బాధపడే ప్రజానీకం గురించి యీ ప్రభుత్వం ఆలోచిస్తున్నదనే నమ్మకం కలుగుతుంది. అలాంటి చర్యల్ను తీసుకునేందుకు మార్గాలు అన్వేషించ వలసిందిగా నేను సుధాకర రావుగారిని కోరుతున్నాను.

ఇకపోతే, డిపార్టుమెంటల్ ఎక్స్‌పాన్షన్స్, మనం చూస్తున్నాం-ఎంతమంది చీఫ్ ఇంజనీర్లు వున్నారో లెక్కలేదు. మొత్తం ఆంధ్ర రాష్ట్రానికంతటికీ కలిపి ఒక చీఫ్ ఇంజనీరు వుంటాడు అనుకునేవాడిని నేను చదువుకునే రోజుల్లో, చీఫ్ మినిస్టర్ లాగా ఒకరే వుంటారు అనుకునేవారం. ఇదేమిటి ? ఎక్కడబడితే అక్కడ చీఫ్ ఇంజనీర్లు. ఏందుకింత ఎక్స్‌పాన్షన్ జరుగుతున్నది. పెద్ద పెద్ద ఆఫీసర్లు తమ పదవులు పెంచుకోవడం కోసం, తమ క్రింద వుండే కేడర్‌ను పెంచుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారు తప్ప, ఇన్వెస్టిగేషన్ లెవెల్‌లో, క్రింద వుండే సూపర్‌వైజర్లు, ఫీల్డులోకి వెళ్ళి పనిచేసే కేడర్ పోస్టుల మాత్రం ఆ ప్రపోర్షన్‌లో ఎక్కువ కావడం లేదు, దానివల్ల ముఖ్యమైన పని ఆగిపోతున్నది. పైన వుండే అధికారులు ఫీల్డులోకి వెళ్ళి పనిచేసే పరిస్థితి లేదు. ఫీల్డులోకి వెళ్ళి పని చేసే వారి పోస్టులు మాత్రం ఎక్కువ కావడంలేదు. ఆ పోస్టులు-ఆ లెవెల్‌లో ఎక్స్‌పాన్షన్ ఎక్కువగా చేయవలసిన అవసరం ఎంతయినా వుందని నేనుతమద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇకపోతే, మైనర్ ఇరిగేషన్ గురించి నేను మనవిచేస్తాను. రూ. 800 కోట్ల రూపాయల బడ్జెట్ వుంటే, ఇరిగేషన్ డిపార్టుమెంటుపై ఎందుకు యింత చిన్నచూపు ? మైనర్ ఇరిగేషన్‌కు ఎందుకని ఇంత తక్కువ యిచ్చారు ? రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించాలంటే, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే అక్కడ నీటి వసతి కల్పించాలి. పోయిన సంవత్సరంకంటే యీ సంవత్సరం ఒక కోటి 50 లక్షలు మాత్రమే పెంపుదల చేశారు మైనర్ ఇరిగేషన్‌కు మంత్రిగారు ఇచ్చిన లెక్కల ప్రకారమే బాగు చేయవలసిన చెరువులు 88 వేలకు పైగా వున్నాయి. ఈ 88 వేల చెరువులు బాగు చేయాలంటే, వీటిని వుపయోగపడేవిధంగా చెయ్యాలంటే 82 కోట్లు ఖర్చు అవుతుందని మంత్రిగారు చెప్పారు. 82 కోట్లు వీటికోసం ఖర్చు కావలసివుండగా, యీ సంవత్సరం ఇచ్చిన ఎలాట్‌మెంట్ ఎంత ? ఈ ఎలాట్‌మెంట్‌తో యీ చెరువులు రిపేర్ చేస్తారా ? నేను ఇక్కడికి వచ్చేముందే మా సూపరింటెండింగ్ ఇంజనీరుగారితో మాట్లాడితే-మీరు ఆ చెరువు ఇన్వెస్టిగేట్ చేయమంటారు, ఈ చెరువు ఇన్వెస్టిగేట్ చేయమంటారు. దానివలన ఏమిటి లాభం, యీ సంవత్సరం మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి గ్రాంటు ఏమీ రావడంలేదు. అందువలన, కొత్త చెరువులు చేపట్టే ప్రసక్తి లేదు అని వారు చెప్పడం జరిగింది. మైనర్ ఇరిగేషన్‌కు ఎందుకు తగ్గించారు ? వంద ఎకరాలపైనవున్న చెరువులు తెలంగాణా ప్రాంతంలో మైనర్

ఇరిగేషన్ డిపార్టుమెంటు తీసుకుంటే, అదేవిధంగా ఆంధ్రా భాగంలో వున్న చెరువులు కూడా మైనర్ ఇరిగేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని అడిగితే, ముఖ్య మంత్రిగారు సానుభూతితో పరిశీలన చేస్తామని 20 ఎకరాలకన్న చెరువులు కూడా, అన్నీ కూడా, పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేశారు. తరిగి వీటిగురించి ఆలోచిస్తామని రాజారాంగారు మొన్న చెప్పారు. నేను చెబుతున్నాను ఇది చాలా అన్యాయం. ఇంతకాలం ఒక ప్రాంతం వారికి వంద ఎకరాలు వుంచి, మరొక ప్రాంతం వారికి 200 ఎకరాలు వుంచి, యీనాడు పబ్లిక్ యాజిటేషన్ వచ్చిన తరువాత, మొదటి వాటికి బెనిఫిట్ వచ్చిన తరువాత, రెండవ వాటికి లేకుండా చేస్తామని చెప్పడం చాలా అన్యాయం. పంచాయతీరాజ్ శాఖ చెరువులు బాగు చేసే పరిస్థితిలో లేదు. వారివద్ద ఫండ్సు లేవు. వారికి మెషినరీ లేదు. వారికి అండర్ స్టాండింగ్ లేదు, అందుచేత, మీరు పంచాయతీరాజ్ శాఖకు ట్రాన్స్‌ఫర్ చేసి, మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటును నిర్వీర్యం చేయడంతప్ప మరొక కారణం కనబడడం లేదు. ఎందుకని ఎలాట్‌మెంట్ తగ్గిస్తున్నారు? ఎందుకని పని తగ్గిస్తున్నారు? మైనర్ ఇరిగేషన్ మంత్రిగారికి పని చాలకా? అనుకుంటున్నారా? లేక, మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు హరిజనుడుకాబట్టి ఆ విధంగా చేస్తున్నారని అనుకునే పరిస్థితి ఏర్పడుతుంది. మీరు డిపార్టుమెంట్సుకు ఇచ్చిన ఫండ్సు ఏమిటి, యీ డిపార్టు మెంటుకు ఇచ్చిన ఫండ్సు ఏమిటి? ఇంక గ్రౌండ్ వాటర్ సర్వే అని, ఎత్తుపోతల కార్యక్రమమని రెండు రకాలుగా స్కీమ్సు డెవలప్ చేస్తామని ఇందులో చెప్పారు. నా నియోజక వర్గంలో ఉదయగిరి తాలూకాలో, కనీసం రెండు మూడు లక్షలు ఖర్చు పెడితే దాదాపు 70 గ్రామాలకు కొత్త చెరువు ఏర్పడే పరిస్థితి వుంది. అక్కడ నీరు వుంది. దాన్ని గురించి పట్టించుకొనేవాడు లేడు ఏమయ్యా అని అడిగితే డబ్బు లేదు. డబ్బుకోసం ఎదురు చూస్తున్నమంటారక్కడ. మూడు సంవత్సరాల క్రిందట శాంక్షన్ అయినవి. అత్తలపాగు, నూతల అప్పసముద్రం యీ విధంగా కనీసం ఆరు స్కీమ్సు నా నియోజక వర్గంలో శాంక్షన్ అయి రెండర్సు పిలిచి డబ్బులేక ఆగిపోయే పరిస్థితి ఉన్నది. ఎలాట్ మెంట్ చూస్తే యీ సంవత్సరం అయినా అవుతుందా అంటే అది కూడా కనబడడం లేదు. ఇక పోతే, ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంటు ఉన్నది, ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంటు వారు చాలా స్లోగా పోతున్నారు. నా నియోజకవర్గంలో నేను శాసన సభ్యుణ్ణి అయిన దగ్గర నుంచి నీటి పారుదల సౌకర్యం కల్పించడం కొరకు వీటికి ఇన్వెస్టిగేషన్ జరిపించమంటే, రెండు మూడు నెలలకు ఒక చెరువుకూడా వారు ఇన్వెస్టిగేట్ చేయలేకపోతున్నారు. ఏమయ్యా, అని గట్టిగా అడిగితే చేస్తే మాత్రం ఏమి ఉపయోగం సార్. పైన డబ్బు లేనప్పుడు మీరెందుకు అనవసరంగా ఖాదపడడం అని వారు చెప్పడం జరిగింది. కాచవారిపల్లె, దళబంధం, గరిమేలపెంట, స్వామిచెరువు, నల్లగండ్ల, పేపిలికుంట, బూదవాడ, కృష్ణంపల్లె, పాములవల్లె మొదలైన ఎన్నో చెరువులు నా నియోజకవర్గంలో బాగు చేయవలసి వుంటే, మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో

107 చెరువులు మేము చేయ బోతున్నామని చెబితే మీరు ఎవ్వరికి న్యాయం చేయబోతున్నారు, నా నియోజకవర్గంలోనే 107 చెరువులు ఉన్నాయి. మొత్తం మైనర్ ఇరిగేషన్ గ్రాంటు అంతా కూడా ఒక్క నా నియోజకవర్గానికి కూడా సరిపోయెంత లేక పోతే, యింక దానికొక డిపార్టుమెంటు ఎందుకు. చీఫ్ ఇంజనీర్ ఎందుకు ? దీనికొక మినిస్టర్‌ను పెట్టి, ఇక్కడ హైదరాబాదులో కూర్చుని మేమేదో చాలా చేస్తున్నామని చెపుతూ వుంటే ఎవ్వరిని మోసం చెయ్యాలని యీ విధంగా చెబుతున్నారని నేను అడుగుతున్నాను

6-00 p. m. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్థిక శాఖామాత్యులు పునరాలోచించి దుర్భిక్ష ప్రాంతాలపైన వెనుకబడిన ప్రాంతాలపైన కాస్త కనికరం చూపించి ఆ ప్రాంతాల ప్రజలు వరిన్నం తినే పరిస్థితి కలిగేట్లా ఎలాట్‌మెంట్స్ పెంచి మైనరు ఇరిగేషను పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాను. నాగార్జునసాగరు ప్రాజెక్టు విషయంలో ఏ జిల్లా ముఖ్యమంత్రి అధికారంలో ఉంటే ఆ ప్రాంతంలో నాగార్జునసాగరు అభివృద్ధి అవుతుందని నానుడి ఉంది. బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా నరసారావుపేటకు నాగార్జున సాగరు వచ్చింది. వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఖమ్మం జిల్లాకు నాగార్జునసాగరు వెళ్ళింది. మా జిల్లాకు ముఖ్యమంత్రి కావాలనే ఆలోచన మాకు లేదు కాని 1957లో ఖోస్లా కమిటీ వారి రిపోర్టును నేను గుర్తుకు తీసుకురాదలచుకున్నాను. అందులో కుడి కాలువను కనిగిరి తాలూకా ఉదయగిరి తాలూకాలకు తీసుకువెళ్లి వెన్నారులో కలపాలని చెప్పారు. ఇన్వెస్టిగేషను జరిగింది ఫీజిబిలిటీ రిపోర్టు కూడా ఇచ్చిన తరువాత ప్రభుత్వం దగ్గర పెట్టుకున్నారు. మేము ముఖ్యమంత్రి గారిని కలిసి దుర్భర దారిద్రంతో భాధపడే అక్కడి ప్రజలకు మేలు చేయమని అడిగాము. ఐనప్పటికి ప్రభుత్వం తీసుకోడంలేదు, డెవలప్ ఐన ప్రాంతాలనే ఇంకా డెవలప్ చేస్తున్నారు. మొదటి పంట ఉన్న వారికి రెండవ పంటకు కావాలంటే ఇవ్వడానికి ఆలోచిస్తున్నారు తప్ప వెనుకబడిన ప్రాంతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది పద్ధతి కాదు. ఖోస్లా కమిటీ రిపోర్టులో సూచించిన ప్రకారంగా నాగార్జునసాగరు కుడి కాలువను కనిగిరి, ఉదయగిరి తాలూకాల నుండి వెన్నారులో కలిపితేనే న్యాయం జరిగిందని వెనుకబడిన జిల్లాల ప్రజలు, ప్రాంతంగం అనుకుంటుంది తప్పలేదు పోతే పొలిటికల్ ప్రెషర్సుతో జరుగుతుందనే అనుకోవలసి ఉంటుంది. సుధాకరరావు గారిని ఈ విషయమై దర్యాప్తు జరిపించి ఖోస్లా రిపోర్టు తెప్పించి, పొలిటికల్ ప్రెషర్సు ద్వారా కాకుండా, వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం కలుగచేయాలని కోరుతున్నాను. లేని పక్షంలో రాబోయే తరాల వారికి జవాబు చెప్పవలసిన బాధ్యత మనపై ఉంటుందని మనవిచేస్తూ ఆర్థిక మంత్రి గారికి మైనరు ఇరిగేషను క్రింద ఎలాట్‌మెంటు పునరాలోచించి ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి.టి.ఎల్.ఎన్. చౌదరి:— అధ్యక్షా, భారీ మరియు చిన్న తరహా నీటి పారుదల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన పద్దులను బలపరుస్తు రెండే రెండు సూచనలు చేసి, తమ అమూల్యమైన కాలాన్ని వెచ్చించకుండా—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మా అమూల్యమైన కాలం కాదు, మీ అమూల్యమైన కాలం.

శ్రీ బి.టి.ఎల్.ఎన్. చౌదరి:— కరువు పరిస్థితి నివారణ పథకం క్రింద కార్యక్రమము మా అనంతపురం జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా జరుగుతోంది. తద్వారా పెద్దా 1 కోట్లు వెచ్చించడం జరిగింది. ఇంకా ఎన్ని కోట్లు ఖర్చు చేస్తారో తెలియదు. 10 కోట్ల ఖర్చును మనము పరిశీలన చేస్తే కరువు నివారణ పనులు అన్నప్పుడు నీటి ఎద్దడిని తొలగించడానికి కాని లేని నీటిని ఎక్కడ నుంచి అయినా మళ్ళించడానికి కాని భూమిపై పొరలలో ఉన్న నీటి మట్టాన్ని పెంచడానికి కాని చేపట్టే కార్యక్రమం దాని క్రిందకు వస్తుంది కాని గొట్రెల పెంపకం, బర్రెల పెంపకం, పాల అభివృద్ధి వంటి చిన్న పనులు ప్రపంచ ఆర్థిక సంస్థ నుంచి తెచ్చిన పెద్ద మొత్తాన్ని వీటికి వ్యయం చేయడం స్వల్ప కాలికమైన ప్రయోజనాలకు చేసినట్లు అవుతుంది కాని దీర్ఘ కాలికమైన ప్రయోజనాలకు న్యాయం చేసినట్లు అవుతుందా అనే సందేహం నాకే కాదు మీకు కూడా కలుగుతుంది దీనిని పరిశీలిస్తే ఎల్లకాలం కరువు ప్రాంతంగా చెబుతూ ఈ కార్యక్రమాలు సాగించడలచుకుంటే వేరు విషయం. దృష్టిలో ఉంచుకొని రాబోయే సంవత్సరంనుంచి అయినా ఈ కార్యక్రమం క్రింద నీటిని వెలికి తీయడం, వ్యవసాయం వైపు నీటి విడుదల మళ్ళించడం వంటి పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఆ పద్ధతిలో ఈ పద్దు క్రింద కేటాయించే డబ్బు కరువు పరిస్థితి నివారణ కార్యక్రమానికి వినియోగించాలని అభ్యర్థిస్తున్నాను ఉదయం నుంచి ప్రతిపక్ష నాయకులు మా ప్రాంతం గురించి చాలా ప్రేమ చూపిస్తున్నారు రాజేశ్వరరావుగారు, వెంకయ్య నాయుడుగారు చెప్పిన మాటలకు చాలా సంతోషం. రాయలసీమను రాళ్ళసీమగా మారుస్తున్నారని కన్నీరు కార్చారు అది మొసలి కన్నీరు కాకుండా వుంటే మంచిది. వారికి ధన్యవాదాలు చెబుతున్నాను రాయలసీమ నుంచి వచ్చిన మేము కూడా మా ప్రజల తరపున మాట్లాడడంలో కాని, వాదించడంలో కాని, పోరాడడంలో కాని, వారికి ఏ మాత్రం తీసిపోమని చెబుతున్నాను. కరువు నివారణ కావాలంటే ఇంతకు ముందు చెప్పిన విధంగా నీటిని వెలికి తీసే కార్యక్రమం, పై పొర నీటి మట్టం పెంచే కార్యక్రమం కావాలని అన్నాం. ఇందుకు ప్రధానమైన ఉపకరణాలు చెక్ డామ్స్

అక్కడ పోయే ప్రతి వాగుకు ఆనకట్టవేసి నిలిపి నీరు ఇంకేట్లు చేయడం. ఎక్కడికక్కడ అయకట్టు లేకుండా నీటిని నిలువ ఉంచే పెర్కొలేషన్ టాంక్స్. మా ప్రాంతంలో క్రొత్త గుంటలు అంటాం. అటువంటి వాటిని నిర్మించడం ఇది ఏ డిపార్టుమెంటులో ఉందో తెలియదు. ఊట చెరువు అంటున్నారు. వీటికి నమూనాలు పిడబ్ల్యుడి వారు తయారు చేసారు. 30-40 లక్షలు ఖర్చు చేయాలట. రెండు మూడు లక్షంతో ఊట కుంట నిర్మించుకోవచ్చును. దీని వల్ల ఎక్కువ మందికి ఉపాధి కలుగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకని వచ్చే సంవత్సరాలు అంచనాలు తయారు చేయాలని కోరుతూ మా కరువు ప్రాంతాన్ని కనికరం చూపి అభివృద్ధి చేయాలని కోరుతూ వెలువు తీసుకుంటున్నాను.

6-10 p. m.

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట) :—అధ్యక్షా, నీటి పారుదల డిమాండ్లను ప్రవేశ పెట్టిన మంత్రిగార్కి నకు శుభాకాంక్షలను తెలియచేస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. దాదాపు 800 కోట్ల రూపాయిలను ఈ పద్దులపై ప్రభుత్వం ఖర్చుచేస్తున్నది. ఐతే జిల్లాల వారీగా చూచినప్పుడు వెనుకబడిన జిల్లాకు ఏ మాత్రం బడ్జెటు రావడంలేదు. నల్గొండ జిల్లా పూర్తిగా వెనుకబడిన ప్రాంతం అక్కడ అన్ని చెరువులు బ్రీచ్ ఐనవి, వాటికి సంబంధించిన ఫైల్సు ఫీఫ్ ఇంజనీర్ వద్దకు రావడం, వారివద్ద డబ్బులేదు. స్కీము రివైజ్ చేసి పంపాలని వాపసు చేసి పంపడం ఎన్నో సార్లు జరిగింది. మోసంపల్లి టాంకు ఉంది, ఐదారు సంవత్సరాల క్రితం బ్రీచ్ ఐనది. దానికి 14 లక్షలు కావాలని ఎస్టిమేటుచేసి పంపారు. 14 లక్షలు వారివద్ద లేవని నాలుగు సార్లు ఫైలు వెనుకకు తిప్పి పంపారు. ఈ సారి 8 లక్షలు ఎస్టిమేటువేసి పంపారు. 1979-80లో నైనా పాస్ చేయించాలని అధికారులతో చాలా సార్లు చెప్పడం జరిగింది. దీనిపై ఇంకావరకు చర్యలేదు. మా ఏరియాలో బృందావన ప్రాజెక్టు ఒకటి ఉంది. దీనివల్ల ఐదారు గ్రామాలకు నీరు పోయే అవకాశం వుంది. కాలువ సరిగా త్రవ్వబడలేదు. ఎక్సకవేషన్ సరిగా జరుగలేదు. అసంపూర్తిగా మిగిలిపోయింది. ఖర్చు చేసినది దుర్వినియోగం ఐనది. రోడ్డు వరకు కాలువ వెళ్లి ఆగిపోయింది. అక్కడనుంచి పైకిపోలేదు. మా ఏరియాలో ఉన్న ఒకే ఒక ప్రాజెక్టు కనుక దీనిని పూర్తి చేయాలని కోరుతున్నాను. అమ్మనబ్రోలు గ్రామంలో దామెర చెరువు అని ఉంది. అది బ్రీచ్ ఐనది. 500 ఎకరాలకు మాగాణి సాగుకు అవకాశం ఉంది. ఫండ్సు లేవని దీనిని కూడా లేకవ్ చేయడం లేదు. మాకు ఎక్కువ ప్రాజెక్టులు లేవు. నాగార్జునసాగరు క్రింద ఒకే తాలూకాలో, మిర్యాలగూడా తాలూకాలో ఉపయోగం ఉంది. అది కూడా పూర్తిగా కాదు. మిగిలిన తాలూకాలకు ఎలాంటి ప్రాజెక్టు నీకర్యం లేదు. మేము ఇటీవల భారి నీటి పారుదల ప్రాజక్టుల శాఖా మంత్రిగారిని కలిసినప్పుడు శ్రీశైలం ఎడమ, కుడి కాలువ నీరు నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు వస్తుందని చెప్పారు చెప్పటం వరకేగాని దీనిమీద నిర్దిష్టమైన కార్యక్రమాన్ని తీసుకొని కొంత ఏరియాకు అయినా నీటిని తీసుకవచ్చే ప్రయత్నాలు జరుగుతాయనే నమ్మకము లేదు. దానిమీద తగు చర్యలు తీసుకోవాలి. వెనుకబడిన ఏరియాలపైన ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. ఎక్కడ పెద్ద ప్రాజెక్టులులేవో ఆ ప్రాంతాలకు ఎక్కువ ఫండ్సు యిచ్చి రసీసము చెరువులు, ఫీడర్ ఛానల్స్ ఇది వరకు నిర్మాణములో వున్నవాటిని రిపేరు చేయడంగాని, కొత్తవి ఏర్పాటు చేయడంగాని చేసే, వెనుకబడిన ఏరియాస్ డెవలప్ అయ్యే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండ్ మీద జరుగుతున్న చర్చలలో కొన్ని స్వల్పమైన సూచనలు చేయదలచుకొన్నాను. మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల తాలూకు నేటి రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన విధానాలలో కేవలము శుష్కవాగ్దానాలు, శూన్య హస్తాలు కన్పిస్తున్నాయి.

బచావత్ కమిషన్ అవార్డు వచ్చింది. ఆ అవార్డు ఫలితంగా వెనుకబడిన తెలంగాణాలో దానిలో పూర్తిగా వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణానది జిల్లాలలో 18 టి.యం.సి వాటర్ జూరాల ప్రాజక్టు నిర్మాణం నిమిత్తము వాడుకొనడానికి అవకాశం ఉందని వారు తీర్పు యిచ్చారు. ఆ తీర్పునుసరించి మాటి రాష్ట్ర ప్రభుత్వం సర్వేకోసం డబ్బు కేటాయించి స్పెషల్‌గా ఒక డివిజన్‌కి నియామకం చేశారు. సర్వే కార్యక్రమాలు పూర్తిగా జరిగిపోయినని వారు రిపోర్ట్ తయారు చేశారు ఎస్టిమేట్స్ సిద్ధము చేశారు. ఆ ఎస్టిమేట్స్ మేరకి ఏ గతి పట్టినది. ప్రారంభము పట్టినదా? దాని అవసర తీవ్రతను గుర్తించలేదా? పూర్తిగా చితికిపోయిన ఆర్థిక పరిస్థితిని అనుభవిస్తున్న దుర్భర దారిద్ర్యానికి గురయిన దుర్భిక్ష ప్రాంతముగా గుర్తించబడిన పీడిత, తాడన ప్రజానీకం వున్న డ్రాట్ ప్రోన్ పరిసరాల ప్రోగ్రామ్ క్రింద సెంట్రల్ అసిస్టెన్స్‌కి అర్హత గలిగిన మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు నిర్మాణ అవసరాన్ని గుర్తించలేని ఈ ప్రభుత్వం ఎంత వరకు న్యాయం చేయగలుగుతుంది? ఈనాడు ప్రవేశపెట్టిన డిమాండులో అన్ని పేజీలు చూశాను ఎక్కడా రేఖా మాత్రంగా కూడా జూరాల ప్రాజక్టు ప్రస్తావనలేదు. దయలేని ప్రభువులు, కరుణలేని ప్రభుత్వం, కాసాయివాని యినా కనికరము ఉంటుంది వీరి లేదా అడుగుతున్నాను ఎందుకు ఈ పరిస్థితికి దిగజారిపోయే అవకాశం ఏర్పడింది. ఒకసారి పునఃపరిశీలన చేయండి. అదిలాబాద్ జిల్లాలో ప్రాజెక్టులు తీసుకువస్తే సంతోషమే. వెనుకబడిన ప్రాంతములో అయినా సరే శాంక్షన్ చేయండి. కమిషన్‌తో పోరాడి సాధించండి. దానితో పాటు నూ మీద కూడ సీతకన్ను వేయ కనిపెట్టండి రాయలసీమ ప్రాంత ప్రతినిధులు చాల సమర్థులు కాబట్టి వారి బాధలు వింటున్నారు. తీరుస్తారు. మా గోడు కూడ వినండీ. జూరాల ప్రాజెక్టు నిర్మాణానికి చిత్తశుద్ధితో సంకల్పిస్తున్నామని ఈ హౌస్‌లో ప్రకటన చేయండి.

అండర్ గ్రౌండ్ వాటర్ సర్వే డిపార్టుమెంటు వుంది. ఈ డిపార్టుమెంటుకు ప్రయారిటీస్ అంటూ ఏమీ లేవు. డ్రాట్ ప్రోన్ ఏరియాస్‌లో అనుదినం దుర్భిక్షాన్ని అనుభవిస్తున్న కరువు ప్రాంతాలలో భూ దృష్టిని కేంద్రీకరించి అండర్ గ్రౌండ్ వాటర్‌ని టాప్ చేయడానికి అవకాశమున్నదో లేదో నిర్ణయించి తగిన పథకాన్ని చేపట్టే అవకాశము కల్పిస్తూ ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ తత్సంబంధమైన యితర అధికారులకు ప్రోపర్ గైడెన్స్ యివ్వడానికి వెనుకబడిన ప్రాంతాలలో కేంద్రీకరించాలని మనవిచేస్తున్నాను. వారి కార్యక్రమాలను రూపొందించి చేపట్టాలి. మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తిలో సర్వే చేక్ ఆఫ్ చేశానున్నారు. మా జిల్లా డ్రాట్ ప్రోన్ ఏరియా కనుక ఆ జిల్లాలోని అన్ని తాలూకాలలోను సర్వే కార్యక్రమం పూర్తి చేస్తే ప్రోపర్ గైడెన్స్ క్రింద డి.పి.ఎ.పి బోర్ వెల్స్ త్రవ్వడము చేసే కార్యక్రమాన్ని తీసుకొనడానికి అవకాశం వుంటుంది. ట్యూబ్ వెల్స్ నిర్మాణం చేసే అవకాశం వుంటుంది.

మైనర్ యిరిగేషన్ విషయం. ఈ డిపార్టుమెంటులో చాల సమర్థులైన సూపర్‌వైజర్లు; ఇంజనీర్లు, వున్నారు. ఇది పేరుకు మైనరు అయినా చాల

అనుభవాన్ని గడించినది. అన్ని డిపార్టుమెంట్స్ కన్నా కూడ మిన్న అయిన డిపార్టుమెంటుగా గుర్తిస్తున్నాను. ఇన్ని సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ డిపార్టుమెంటు నేటికి మన రాష్ట్రములో వారికి వున్న పరిమితమైన పనరులను అభివృద్ధి చేసుకొనడానికి ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి స్కీము సిద్ధము చేసి వాటిని పూర్తి చేసుకునే దశకు చేరుకొనలేదంటే చాలదు దృష్టకరం. ప్రతిసారి ఈ డిపార్టుమెంటు గుర్తింపు లేకుండా పోతున్నది. పనరులు వుండి, అభివృద్ధి పరచుకొనడానికి అవకాశం వుండి కూడా ఏటేటా బడ్జెటు కేటాయింపులలో ప్రభుత్వం అలక్ష్యము చేస్తున్న కారణము వల్ల దీనికి ప్రోపర్ అటెన్షన్ కనపడడం లేదు. కార్యక్రమాలను సకాలములో పూర్తి చేసే అవకాశం కన్పించడం లేదు ఇన్వేషన్ పిరియడ్ చాల తక్కువ అని వ్రాయుకున్నారు. అలాంటి స్కీమును ఎందుకు బ్లేక్ ఆప్ చేయరు? పరిమితమైన చిన్న నీటి వనరులను డెవలప్ చేసుకొనడానికి కాలపరిమితి నిర్ణయించి పూర్తి చేసుకుంటే సాచ్యురేషన్ పాయింట్ రీచ్ కావడానికి అవకాశం వుంటుంది గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం మైనర్ యిరిగేషన్‌కు చాల అధ్యాయం చేశారు తగిన నిధులను అలాట్ చేయలేదు ఆ డిపార్టుమెంటు అధికారులకు అడిగితే వారికి నిధులు రావడములేదని, కొత్త స్కీములను చేక్ అప్ చేసే పరిస్థితులలో లేమని అన్నారు. 2 సంవత్సరాల క్రితం నా నియోజక వర్గములో 50 లక్షల ఎస్టిమేటుతో తయారు చేసిన శ్రీవారి సముద్రం అనే ఫీడర్ ఛానల్ ఆనాటి ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యిచ్చింది, తరువాత ఖర్చు తగ్గించే ఉద్దేశ్యముతో ఆల్టర్ నేటివ్ ఎలైన్‌మెంటును ఇంజనీర్లు సూచించారు, ఆల్టర్ నేటివ్ ఎలైన్‌మెంటు సర్వే చేశారు. ఎస్టిమేట్స్ సిద్ధం చేశారు అది టెక్నికల్ శాంక్షన్ కాలేదు. లెట్ బాట్ కాలేదు మార్చి నెల పూర్తి కావస్తున్నది. గత సంవత్సరం కార్యక్రమాన్ని రూపొందించుకున్నా నేటికి అది కార్యరూపము ధరించలేదు ఎవరికి చెప్పుకోవాలి? ఎందుకు ఇట్లా చేస్తున్నారు? మైనరు యిరిగేషన్ పేరుతో చేసే కార్యక్రమాలు సాధ్యకము కావాలంటే నిర్ణయించిన కాలములో కార్యక్రమాలను తీసుకొన్నపుడే కాస్ట్ ఎక్స్‌కవేషన్ కాకుండా, కేటాయించిన బడ్జెటు మురిగిపోకుండా న్యాయం చేయడానికి అవకాశము వుంటుంది. కనుక ఈ మార్చి నెలాఖరులోపల చెండర్స్ పిలిచే ఏర్పాటు చేయాలి. మైనర్ యిరిగేషన్ డిపార్టుమెంటు అనుభవం గడించిన, పూర్తి అర్హతలు గలిగిన డిపార్టుమెంటు అని మనవిచేశాను ఒక విషయంలో ప్రత్యేకత కలిగిన ఈ డిపార్టుమెంటు యిటీవల 200 ఎకరాల ఆయకట్టు వరకు గల టాంకుల మెయిన్‌టెనెన్స్ బాధ్యతను పంచాయతీ రాజ్‌కు ట్రాన్సఫర్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అది సరియైన నిర్ణయం కాదు ఇటీవల ఒక ప్రశ్న వచ్చినపుడు సభ్యులంతా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ ఆందోళనను వెల్లడి చేశారు. ముఖ్యమంత్రిగారికి మారుగా ఆర్థికమంత్రి రాజారాంగారు గవర్నమెంటు తరపున వాగ్దానం చేశారు. పరిశీలిస్తామన్నారు. వెంటనే చేసిన పొరపాటును అర్థము చేసుకుని నిర్ణయాన్ని మార్చుకొనవలసినదని, ఆజీవోను కాన్సిల్ చేయవలసినదిగాను కోరుతున్నాను.

6-20 p.m.

శ్రీ ఓ. వెంకటేశం శర్మ (ఇచ్ఛాపురం):— అధ్యక్షా, ఇచ్ఛాపురం తాలూకాలో 4 ఫిర్కాలు వున్నాయి. దీనిలో అక్కడ 15 సంవత్సరాలుగా రిపేర్స్ కోసం ఇన్వెస్టిగేషన్ జరిపించారు. హనుమాన్ సాగర్ రిపేర్ చేసి 15 సంవత్సరాలైనది. దాని కింద 8.00 ఎకరాలు సాగు అవుతున్నది. దాని గురించి అనేక మెమోరాండములు యిచ్చాము రాజపుర, బెల్లాం అక్కడ 5000 ఎకరాలు వున్నాయి. అక్కడ ఎటువంటి చెరువు లేదు. పారే నీరే బాహుదా వుంది. అక్కడ రిజర్వాయరు కట్టి 5000 ఎకరాలకు నీరు స్టోర్ చేస్తే ఎప్పటికైనా అవకాశము వుంటుంది. వరదార ప్రాజక్టు పలాసాకు వస్తుంది అది కూడా ఫస్టు ఫేజి, సెకండ్ ఫేజి అంటున్నారు. ఇచ్ఛాపురం, హోంపేట తాలూకాలు మెట్ట ప్రాంతాలు. వంశధార ప్రాజక్టువల్ల కొకర్యము ఇప్పుడు కాకపోయినా 5 సంవత్సరాలలోపల ఇచ్ఛాపురం వరకు ఎక్స్‌టెండ్ అయినప్పుడు 20 వేల ఎకరాలలో పడించడానికి అవకాశం వుంటుంది. బాహుదా నీటి పారుదల ప్రభుత్వ దృష్టిలో వుంది. ఒరిస్సా ప్రభుత్వం కలిసి ప్రాజక్టు కట్టి బాహుదా కింద వున్న 7000 ఎకరాలకు నీరు వ్వలడం లేదు. ఒరిస్సా ప్రభుత్వముతో కరస్పాండ్ చేస్తున్నారు, ఆది ఏమీ తేల్చుకుండా శిస్తులు మూతీము వసూలు చేస్తున్నారు; చాల సార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. బలందరకోట సాగర్ కింద 6.00 ఎకరాలు వుంది. అది కూడా 20 సంవత్సరాలుగా రిపేర్సు కాకుండా వుంది. మెమోరాండములు పెట్టాము. సింకిలి సాగర్ రిజర్వాయరు నిర్మాణం గురించి ప్రజలు 25 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నారు. దాని క్రింద 10,000 ఎకరాలు వుండే అవకాశం వుంది. అక్కడ యిప్పుడు వర్షాలు పడితే పండుతుంది లేకపోతే లేదు. ఆ దువల్ల అక్కడ రిజర్వాయరు నిర్మాణము జరిగితే మొత్తము తాలూకాకు ఉపయోగమవుతుంది.

శ్రీ కె. వర్దారెడ్డి (జనగాం):— అధ్యక్షా, నీటి పారుదల డిమాండ్లను సమర్థిస్తున్నాను జనగాం ప్రాంతములో నీటి కొరత చాల వుంది. ఈ అందరకు తెలుసు. ఈ నీటి కొరతను నివారించే ప్రయత్నాలు ఏమీ యింతవరకు చేయలేదు. నైజాం కాలములో పోచంపాడు ప్రాజక్టు కట్టి నీరు యిస్తే నివారణ జరిగేది. 200 టి.యం.సి ప్రాజక్టును 121 టి.యం.సి ప్రాజక్టుగా తీసుకవచ్చారు. దానితో వరంగల్లు వెస్ట్, జనగాం ప్రాంతాలకు నీరు రాకుండా పోయింది. మానేరు మీద అక్విడెక్టు కట్టి నీరు తీసుకవస్తే తప్ప వేరే మార్గము లేదని చెప్పాను. దాన్ని గురించి బడ్జెటులో సూచన ఏమీ చేయలేదు, ముఖ్యమంత్రిగారు అక్కడకు వచ్చినపుడు మనవిచేశాము. 8 తడుల జలాశా వుంది. నీటికోసము అవస్థపడుతున్నారు. ఆ అక్విడెక్టుకి అయ్యే ఖర్చులో నాలుగవ వంతు భరిస్తామని ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వం ఆలోచించి కొంత డబ్బు కేడాయించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఆదెయ్య (పాయకరావు పేట):— అధ్యక్షా, పెద్ద తరహా, మధ్య తరహా నీటిపారుదల ప్రాజక్టుల పద్దులను సమర్థిస్తూ మా జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలను చెబుతాను. నర్సీపట్నం తాలూకాలో గంటావారి కొత్త

గూడెంలో తాండవ పార్శిజక్టు కట్టారు. అప్పుడు మంత్రిగా వున్న సాగి సూర్య నారాయణ రాజుగారు తమ రాజకీయ పార్శిబల్యాన్ని ఉపయోగించుకుని, ఎలమంచిలి, పాడేరు రావుపేట పార్శింతాలలోని పాత ఆయకట్టు రాగులకు నీరు లేకుండా నర్సిపట్నం తాలూకాలో కట్టిన డాము ద్వారా నీటిని తీసుకుపోయారు. పాత ఆయకట్టు రాగులకు నీరు యివ్వకుండా ఈ కాలువను అక్రమంగా తీసుకుపోవడం జరిగింది. ఏదైనా పార్శిజక్టు కట్టినపుడు పాత ఆయకట్టుదారులకు న్యాయము చేసిన తరువాత ఎక్కువ నీరు వుంటే దానిని కొత్తవారికి యివ్వాలి తప్ప పాత వారికి అన్యాయం చేయడం ఎంత మాత్రము భావ్యము కాదు. తాండవ కట్టేపుడు క్రింది ఆయకట్టుదారులను గమనించలేదు. అందువల్ల 60 గ్రామాల రైతులు ఎప్పుడు కూడ అధికారులయొక్క దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి నీరు లేక ప్రతి సంవత్సరము యిబ్బంది పడుతున్నారు. మా రైతాంగము ప్రతి ఎకరాకు డబులు టాక్స్ చెల్లించే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించి ప్లానెంటు బేసిక్ మీద తాండవ రిజర్వాయరునుండి కెనాల్ ద్వారా దిగువ ఆయకట్టుదారులకు సాకర్యం కల్పించకపోతే ప్రతి ఒకరికి అన్యాయం జరుగుతుంది. పోలవరం బడ్జెట్ విషయంలో రెండు నిమిషాలు చెబుతాను మొట్టమొదటి దశలోనే తుని, ఎలమంచిలి తాలూకాలను కలపకుండా నిర్లిప్తులుండడం వల్ల నీరు పట్టుకుపోయే పరిస్థితి ఘోర అన్యాయం తుని ఎలమంచిలి తాలూకాలను కలుపుతూ టన్నెలింగు ద్వారాలు ద్వారా నీరు పట్టుకు పోవడానికి ప్రభుత్వం పరిశీలన చేయాలని కోరుతున్నాను. చిన్నతరహా నీటిపారుదలకు 16 కోట్లు కేటాయించారు. వెనుకబడిన ప్రాంతాలు, దుర్భిక్ష ప్రాంతాలను మెట్ట ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోకుండా పోయిన సంవత్సరం 24 కోట్లు కేటాయిస్తే, యిప్పుడు 16 కేటాయించారు. తెలంగాణ, రాయలసీమ ఆంధ్ర ప్రాంతములలో దేనికి సరిపోతుంది? ఇది సరైనది కాదు. వెనుకబడిన ప్రాంతాలకు సన్నకారు రైతులకు న్యాయం జరగాలంటే చిన్న ప్రాజెక్టులద్వారా జరుగుతుంది. కాబట్టి వీటికి ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను.

6-30 p.m. (శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్):—అధ్యక్షా, ప్లానింగు లెక్కల ప్రకారము దక్షిణ భారతములో 60 పర్సంటు కరువు ప్రాంతం, అందులో ఆంధ్ర ప్రదేశ్ 60 పర్సంటు, దానిలో రాయలసీమ 60 పర్సంటు కరువు. వారి లెక్కల ప్రకారమే హార్డ్ కోర్ ఏరియా ఏర్పడింది. రాయలసీమ 4 జిల్లాలలో, మహబూబ్‌నగరం, ప్రకాశం జిల్లాలోని 5 తాలూకాలు, యిని అన్ని కూడ హార్డ్‌కోర్ ప్రాంతాలుగా పరిగణించబడినాయి. హార్డ్‌కోర్ ఏరియాలకు, దుర్భిక్ష ప్రాంతాలకు కరువు కాటకాలకు లోను అయ్యే ప్రాంతాలకు యిరిగేషను పద్దు క్రింద ఎంత మొత్తం కేటాయించారు? ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పాలి. ఇటీవల నా ప్రశ్నకు సమాధానం చెబుతూ సుధాకర రావుగారు రైటు కెనాల్ దాదాపు రెండు లక్షల ఎకరాలకు నీటిని యిస్తే మహాగొప్ప విషయమని చెప్పారు. దానివల్ల రాయలసీమ ప్రాంతానికి తీరని నష్టం చేకూరుతుంది వారి మీద ఆరోపణ చేస్తున్నాను.

వారియొక్క బేసిస్ ఏమిటి? రెండు లక్షల ఎకరాలకు పాయపల చేస్తామని చెప్పడానికి? నీరు లేకపోతే మేము చూపిస్తాము. 11 టి యం. సి. నీరు క్రాప్ పేటర్న్‌వల్ల, 8 టి. యం. సి. నీరు రీజ్వేషనువల్ల వస్తుందని వారు చెప్పారు. 11 టి యం. సి. నీరు అంటున్నారు అది తప్పు అని నేను ఖండించి చెబుతున్నాను. బచావత్ తీర్మానములో 81 టి. యం. సి. నాగార్జునసాగరు వాపూర్‌లో క్రింద యిచ్చారు. 81 టి యం సి.లు అవుతుందా చెప్పుకోండి. రెండు వేలవరకు బచావత్ కమిటీ ఎగ్జిమెంటు రిపైజ్ చేయడానికి సాధ్యంకాదు. హక్కు లేదు ఇన్ని సంవత్సరాలు ప్లడ్ వాటరు ఉపయోగించుకోడానికి హక్కువుంది. అందులో ఏ ఏ స్కీమ్‌ను ఆపుచేశానేది మరిచిపోకూడదు. నీరు లేదని చెప్పడం సబబు కాదు. నీరు లేదనుకున్నప్పుడు కృష్ణా డెల్టా క్రింద వున్న రెండవ కారు తగ్గించి రాయలసీమకు నీరు అందించడం ధర్మం, న్యాయం అని చెబుతున్నాను.

రెండవది, శ్రీబాగ్ పాక్ట్ గురించి వారు చెప్పారు చాలా అవమాన కరమైనటువంటి అగౌరవమైనటువంటి ద్రవ్యక్తిచేశారు. మీకు తెలియదు అన్నారు. శ్రీబాగ్ పాక్ట్ లేకపోతే యీనాడు ఆంధ్రప్రదేశ్ లేదు 1937లో రాయలసీమ ఆంధ్ర నాయకులు ఆంధ్ర రాష్ట్రంకొరకు చేసుకున్న పెద్దమనుషుల ఒప్పందం. దానిని గౌరవించడంవల్ల 1953లో ఆంధ్ర రాష్ట్రం వచ్చింది. తరువాత ఆంధ్ర ప్రదేశ్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసినటువంటి అగ్రిమెంటును మన మందరం గౌరవించాలి. ఏవో పది స్కీమ్‌ను పంపుతామన్నారు. ఆ స్కీమ్‌ను ఎవరు ఒప్పుకుంటారు? మీరు యిచ్చినటువంటి నీటి ఆధారముగా కేంద్రము ఒప్పుకోదు. మీ నీరు ఏది అని ప్రశ్నిస్తారు. అప్పుడు 11 టి యం. సి. నీరు క్రాప్ పేటర్న్‌వల్ల, 8 టి. యం. సి. రీజనేషనువల్ల సాధిస్తాం గాబట్టి క్లియరెన్సు యివ్వమంటే యివ్వరు. అది వీక్ పొండేషను. ఆవిధంగా కోరితే రాయలసీమ ప్రజలకు ద్రోహం చేసినట్లు అవుతుంది అందువల్ల పొండేషను అలా వుండకూడదు. 81 టి.యం.సి. నీరు కృష్ణాడెల్టా క్రింద వున్న రెండవ ఆయకట్టులోని ఒక భాగం నీరు వీటికి యివ్వాలనే ఫర్మ్ బేసిస్ మీద రావాలి. రాయలసీమ ప్రజలు చేసిన త్యాగాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరిచిపోకూడదు ఆనాడు నందికొండ ప్రాజెక్టు కొరకు కృష్ణా వెన్నారును బలిపెట్టారు. ఆరున్నర లక్షల ఎకరాలకు నీరు అందించే కృష్ణావెన్నారు ప్రాజక్టును రాష్ట్ర బహుళ ప్రయోజనాలదృష్ట్యా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనేదృష్టితో ఆనాడు రాయలసీమ ప్రజలు నందికొండకు సహాయం చేశారు. ఆ త్యాగానికి మీరు యిచ్చే ప్రతిఫలం శ్రీబాగ్ ఒప్పందమును అవమానించడమా? 18 టి యం.సి. నీరు వుందని చెప్పటమా? రాయల సీమ కరువు ప్రాంతానికి నష్టం అవుతుంది. మైనరు యిరిగేషను పద్దు క్రింద రాయలసీమకు కేటాయించింది ఏమిటి? వరదరాజస్వామి ప్రాజెక్టు కొరకు దీర్ఘ కాలంగా పోరాడుతున్న కర్నూలు ఉత్సాహాన్ని, నందికొట్కూరు ప్రజలకు కన్నీటి తుడుపు మిగిలింది. వారు అన్నట్లు నీరు కాదు. మొసలి కన్నీళ్లు ప్రభుత్వం చూపిస్తున్నదని వినవి చేస్తున్నాను. తుంగభద్ర ఎగువ కాలవ రెండవ దశ 1968లో సాంక్షన్

అయితే యిప్పటికి క్లియరెన్సు రాలేదు. మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది. రాయలసీమట్ల వున్న యిటరెస్టు యిదేనా? 1945లో పాత ప్రభుత్వం వున్నప్పుడు ప్రారంభించిన తుంగభద్ర ప్రాజక్టు యింతవరకు పూర్తి కాలేదు. రెండవ దశకు క్లియరెన్సు రాలేదు. దీనికి, యీ ప్రభుత్వం, యీ తకుముందున్న ప్రభుత్వం జవాబు చెప్పాలి. మేము అనడమే గాదు, వారి పెనుకాల పున్న రాయలసీమ ఎం.ఎల్.ఏ లు యీ విషయాలలో దీన్నంగా ఆలోచన చేస్తున్నారు వారు అధికారములో వుండవచ్చు. అగ్నిపర్వతం మీద కూర్చుని వున్నారు. రాయలసీమ ప్రజలు, వారికి జరిగిన అన్యాయాలను గమనములోకి తీసుకు, చేతనినరిగా మికు ఏ శాస్తి చేయాలో ఆ శాస్తి చేయడానికి సిద్ధముగా వున్నారు. కోటి ప్రజలకు సంబంధించిన విషయం.

ఇక రెండవ కరువు ప్రాంతం మహబూబ్‌నగర్. 17.12 టి. యం. సి. వాటరు జూరాల ప్రాజక్టుకు యిచ్చారు. చేసిన ఎలాట్‌మెంటు ఎంత? క్లియరెన్సు ఏది? సముద్ర మట్టముకంటే అక్కడి భూమి లెవలు పెంచ్చుగా వుంది ఆచరణ యోగ్యము అయిన ప్రాజక్టు కాదని చెబుతున్నారు. ఈ విధంగా చెప్పడం యీ ప్రాంతపు ప్రజలకు చాలా అన్యాయం చేసినవారము అవుతాము ప్రకాశం జిల్లాలో వున్నటువంటి నాగార్జునసాగర్‌ని ఉపయోగించుకు తీసుకుపోవచ్చు దానికి నీరు వుంది, సుధాకరరావుగారు వాగ్దానం చేశారు. ముఖ్యమంత్రిగారు పొదిలిలో వాగ్దానం చేశారు. ఇక్కడ మైనరు యిరిగేషనుకు పెట్టుబడి పెడితే వచ్చే ప్రతిఫలం

6-40 p.m. ఎక్కువగా వుంది. పెట్టుబడి పెడితేదానికి వచ్చేటటువంటి ప్రతిఫలం ఎక్కువగాఉంది. అక్కడున్నటువంటి కోటాయింపులు చాలా తక్కువ ఉన్నాయని మనవిచేస్తున్నాను. దీనిని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేయాలి మీరు ఈ రాష్ట్రాన్ని బాలెన్స్‌డు ఎకానమీగా చూడాలి అన్నప్పుడు ఆర్థికంగా వ్యత్యాసాలు పైదొంగాలంటే లెక్కకుండా నీటిని ఈ కరువు ప్రాంతాలకు ఇవ్వాలి. ఆ విధంగా మీరు బ్యాలెన్స్‌డు ఎకానమీకి తోడ్పడాలి. లేకపోతే ఎకానమిక్ క్రయిసిస్ పర్వడి రాయలసీమలోని కరువు ప్రాంతాలలో తీవ్రమైన ప్రతిఘటన చెలరేగుతుంది. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జయరాములు (వనపర్తి):—మహబూబ్‌నగర్ జిల్లాదుర్భిక్ష ప్రాంతం అని అందరికి తెలుసు. మాజిల్లాలోని రైతులు మెట్ట పొలాలు సాగుచేసుకొని బతికేవారు. మెట్ట పొలాలతో జీవనం గడవక ఎక్కడికో కట్టలు మోయడానికి వెళుతూ ఉంటారు. వారిని పాలమూర్ లేబరు అంటారు ఎక్కడ ఏ ప్రాజక్టులు కట్టినా వారు పోయి పని చేస్తూ ఉంటారు. మహబూబ్‌నగర్ ప్రజలు మట్టి మోయడానికి పనికి వస్తారనే ప్రతీతి ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానది ఎన్నో మైళ్ళు ప్రవహిస్తున్నది, కొల్లాపూర్, ఆత్మకూరు, వనపర్తి గ్రామాలు శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోతాయి. మాకు వచ్చేటటువంటి జూరాల ప్రాజెక్టుమ ఈ సంవత్సరం తీసుకుంటామని ఈ బడ్జెటులో

ఎక్కడా ఒక్క మాట కూడా చెప్పలేదు. అందుచేత మేజర్ ఇరిగేషను మంత్రిగారికి తమద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను. ఈ దుర్భిక్ష ప్రాంతం తరతరాలుగా నిజాం నవాబు క్రింద ఉంది. వనపర్తి, కొల్లాపూరు, అత్మకూరు గ్రామాలు జాగిర్దార్ల క్రింద నలిపివేయబడ్డాయి. అటువంటి గ్రామాలలో ఎటువంటి సౌకర్యాలు కలుగలేదు. ఈ ప్రాజెక్టు వస్తే నీరు వస్తుందని, కష్టం చేసి పంటలు పండించుకొని బ్రతుకుదామనే ఆశ పెట్టుకొని ఉంటే ఈ బడ్జెటులో దానిని గురించి ఒక మాట కూడా చెప్పలేదు. మా ప్రాంతం ప్రజలు నాతో ఒక విషయం చెప్పారు. జూరాల ప్రాజెక్టును ఎప్పుడు చేస్తారో అడుగుటకు అసెంబ్లీ దగ్గరకు వెళతామని అన్నారు. ఇప్పుడు వచ్చే ప్రభుత్వం రానిది, మన ప్రభుత్వం మనకు చేయకపోతే ఎవరికి చేస్తుంది, ఇన్నాళ్ళూ చేయలేదు కదా, ఇప్పుడైనా చేస్తుంది, అందులోనూ ఇది బీదప్రజల ప్రభుత్వ కంటిరా గాంధి ప్రభుత్వం, చెన్నారెడ్డి గారు తప్పకుండా చేస్తారని నేను మా ప్రజలతో చెప్పాను. ఇప్పుడు ఈ బడ్జెటులో దానికి ఏమీ కేటాయించలేదు దానిని అతిత్వరలో ప్రారంభిస్తామని మంత్రిగారు తమ రిప్లయిలో చెప్పాలని కోరుతున్నాను. మా దగ్గర పెద్దపెద్ద వాగులు ప్రవహిస్తూ వుంటాయి ఆ నీరు అంతా వృథాగా పోతున్నది కాబట్టి ఆ వాగులకు అనకట్టలు కట్టి పొలాలవైపు మళ్ళిస్తే పంటలు పండుతాయి. అవిధంగా మెట్ట పొలాలకు నీరు అందుతుందని మనవి చేస్తున్నాను. ఎత్తిపోత కార్యక్రమానికి ఎన్నో పెద్ద వాగులు ఉన్నాయి. అనేక గ్రామాలలో భూగర్భ జలాలను పైకి తీసి లిఫ్ట్ ఇరిగేషను పథకాలు పెడితే కొంత సాగు అవుతుంది. కనుక ఆ భూగర్భ జలాలను పైకి తీసి వాగులద్వారా మెట్ట పొలాలను సుగాణీగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. మల్లికార్జునరావు (గురజాల) :— అధ్యక్షా, ఈమధ్య పేపరులో ఒక వార్త వచ్చింది. రెండువేల సంవత్సరంనాటికి సీటి ఎద్దడి రాబోతున్నదని ప్రపంచ శాస్త్రజ్ఞులు ఒక ప్రకటన చేశారు. కాబట్టి నీటిని ముందు జాగ్రత్తగా వాడాలి. జాగ్రత్తగా పొలాలకు పంపించి రైతులకు ఉపయోగపడేట్లు చేయాలని మనవి చేస్తున్నాను. దీనికి మన ఇంజనీర్లంతా కలసి ప్రణాళిక వేసి దుర్వినియోగం కాకుండా ఏవిధంగా నీటిని వాడుకోవాలో ఆలోచించాలి. ప్రపంచ బ్యాంకువారు మన నాగార్జునసాగర్‌ను చూసినతరువాత రైట్ కెనాల్‌లో 70 వ మైలు వరకు, లెఫ్ట్ కెనాల్‌లో 70 వ మైలువరకు మాత్రమే నీరు వస్తుంది మిగతా ప్రాంతానికి ఎట్టి పరిస్థితులలోను నీరు రాదని అన్నారు. దానినిగురించి ఇంజనీర్లు ఆలోచించాలి. మన డిపార్టుమెంటువారు 10% సీపేజ్ ఉంటుందని అంచనా వేశారుకాని ప్రపంచ బ్యాంకువారు చెప్పినప్రకారంగా అయితే 50% ఉంటుంది. దాని నివారణకు కొన్నిసూచనలు వారు చేసారు. వాటిని పాటిస్తే 70 వ మైలు దాటి 108 వ మైలు వరకు పోవడానికి వీలవుతుంది చేయవచ్చునని చెప్పారు. నాగార్జునసాగర్ అంటే ప్రాజెక్టు ఆఫ్ పాజిబిల్ప్ అని పేరు ఉండి. అది పాజిబిల్ప్‌తో పుట్టింది. 1955 లో ఎంతో ఆందోళనచేస్తే పుట్టింది. అది వచ్చిన తరువాత యిప్పుడు ఎన్నో పాజిబిల్ప్

ఉన్నాయి. డబ్బు కేటాయింపులో బోగ్గిల్లమ్స్ ఉన్నాయి, నీరు పదలిన తరువాత అక్కడి రైతులు ఎన్నో పోగ్గిల్లమ్స్‌ను ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా కేలెండు పోగ్గిల్లం ఉంది. దానిని ఏవిధంగా సాల్వ్ చేస్తారని డిపార్టుమెంటువారిని అడిగితే వారు కమాండు ఏరియా డెవలప్‌మెంటుమీద చెబుతారు. కమాండు ఏరియా డెవలప్‌మెంటువారిని అడిగితే పి.డబ్ల్యు.డి. మీద చెబుతారు. కాబట్టి ఒక ప్రాజక్టు పూర్తి అయినతరువాత అన్నిరకాల విషయాలు ఒక అథారిటీకిందకు తేకపోతే నీరు సక్రమంగా అందించడానికి వీలుంటుంది. పి.డబ్ల్యు.డి వారిని అడిగితే రెవిన్యూ వారిని అడగమంటారు. ఈ మధ్యనుంచి ఎక్కడా బొత్తుకుంటే పరిస్థితి లేదు కనుక ఒక అథారిటి కిందకు ఒక పోగ్గిజక్టు ఏర్పాటు చేయడం మంచిది ఈ కేలెండు పోగ్గిల్లమ్స్‌ను సాల్వ్ చేయడానికి నేను కొన్ని సూచనలు చేస్తాను. నాగార్జునసాగర్‌లో రీ లోకలైజేషను అనేది చాలా ముఖ్యమయినది. దానిని యెప్పుడో చేస్తామని వాగ్దానము చేసారు కాని యీ నాటి వరకు దానిని పూర్తి చేయలేదు రైట్ కెనాల్ ఉన్నటువంటి పార్టీతంలో చాలా వాగులు ఉన్నాయి. ఈ కేలెండు పోగ్గిల్లం సాల్వ్ కావాలంటే ఈ వాగులను డైవర్టు చేస్తే చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అక్కడ గ్రౌండు వాటర్ లెవల్సులో నీరు వడే పరిస్థితి ఉంది. గ్రౌండు వాటర్ లెవల్సును త్రవ్వితే ఎక్కువ నీరు అందించడానికి అవకాశం ఉంది. బొరాబంది సిస్టం అని ఇప్పుడు పోచంపాడులో కమాండు ఏరియా డిపార్టుమెంటువారు ఏర్పాటు చేసారు ఆ పద్ధతిని అమలు చేస్తే చెలె డువరకు నీరు రానడానికి ఏమైనా అవకాశం ఉంటుందేమో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మన డిపార్టుమెంటు వారు గుండ్లకమ్మ రిజర్వాయరును ఏర్పాటుచేసి మైలెవల్ ఛానల్ ద్వారా నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లాలో ఉన్న మెట్ట ప్రాంతాలకు నీరు విడుదల చేస్తామని అన్నారు. కాని ఈ బడ్జెటులో దానిని గురించి ఎక్కడా చెప్పలేదు. కృష్ణా డెల్టాలో ఒక పోగ్గిల్లం రాబోతున్నది దీనికి పుకిచింతల ప్రాజక్టును కట్టి అక్కడ ఒక రిజర్వాయరు తయారుచేసి కృష్ణా డెల్టాకు ఏరకమైనటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. శివరామ కృష్ణారావు (బద్వేల్):—అధ్యక్షా, ఈ నాడు మన ప్రభుత్వం చిన్ననీటి తరహా, పెద్ద నీటి తరహా పద్దులను ప్రవేశపెట్టింది. వీటి గురించి చాలా మంది గౌరవసభ్యులు మాట్లాడారు. మైనర్ ఇరిగేషను ప్రాజక్టుల కిందచూపించిన కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయని అందరూ చెప్పడం జరిగింది. అది యదార్థమైన విషయం పెద్ద తరహా నీటి పారుదలకు కోట్లు ఖర్చు పెట్టి 20, 30 సంవత్సరాలు పనిచేసి లాభం ఎప్పుడో వస్తుందనుకునే దాని కంటె చిన్నచిన్న మొత్తాలతో ఎక్కువ పనులు తీసుకొని వెంటనే ఆ కార్యక్రమానికి సంబంధించిన లాభాలు పొందే అవకాశం ఉన్నప్పుడు మైనర్ ఇరిగేషన్ కిందకేటాయింపు తగ్గిపోయింది. పోయిన సంవత్సరం కంటె ఈ సంవత్సరం చాలా తక్కువ కేటాయింపులు ఉన్నాయి. ఇది దురదృష్టకరమైన సంఘటన. లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సు అని ఉన్నాయి నా జిల్లాలో భారీ నీటిపారుదల లేదు కాని లిఫ్ట్ ఇరిగేషను ఎక్కువగా ఉంది. దానిలో గవర్నమెంటువారు ఒక క్లాజు

చెట్టారు. నీరు ఉన్నా లేకపోయినా జూలై ఒకటవ తేది నుంచి డిశంబరు 30వ తేది వరకు మాత్రమే నీరు ఇవ్వబడుతుంది అన్నారు. నీరు ఉన్నప్పటికి కూడా ప్రభుత్వం వారు ఆ నీరు ఆతరువాత ఇవ్వాలి అంటే రైతుల దగ్గరనుంచి ఎక్స్‌ట్రాసిటీ చార్జెస్ ఎక్కువగా కలెక్టుచేస్తూ ఆ నీరు ఇస్తున్నారు. ఆ నీరు ఉందా లేదా జూలై దాకా అనేది వారికి సంబంధం లేకుగాని ఆరు నెలలు మాత్రమే నీరు ఇస్తాము అంటున్నారు. డిసెంబరు 30 వ తేదీ ఆ లిపు ఆరిగేషను క్లోజు చేస్తున్నారు. ఆతరువాత నీరున్నా కూడా రైతులు వాడుకోవాలి అంటే ఎక్స్‌ట్రాసిటీ చార్జెస్ కట్టాలి అనే భార వెట్టడం దురదృష్టం. వెంటనే దీనిపైన ఆర్డినెన్సుగాని రూలు గాని పాస్ చేసి నీరు ఉన్నంతవరకు లిఫ్ట్ ఇరిగేషను వాడుకోవాలి అనే పద్ధతి ఉండాలి. తరువాత నా తాలూకాలో మైనరు ఇరిగేషను స్కీమ్స్ మిగిలిపోయాయి. వాటికొరకు పది సంవత్సరాలనుంచి డిమాండుఉంది. అవి (ఒకటి) ఇటుకుల్లపాడు స్కీము, (రెండు), నంబిపల్లె స్కీము. దా చా పు పదివేల మంది జనాభాకి నీరు ఇవ్వటంవటి ఈ రెండు స్కీములు కూడా ఈ నాటికి చేపట్టక పోవ ం దురదృష్టం. తరువాత రాయల సీమకు కృష్ణానది జలాలు గురించి అందరికి తెలుసు. తుంగభద్రా నది జలాలవిషయం కూడా తేలింది. కనీసం ఇప్పటికైనా గాని రాయలసీమకు ఈ కృష్ణాజలాలు ఇస్తామని చెప్పి భారీ నీటిపారుదల శాఖామాత్యులు తెలియచేయడం మంచిది. ఊట్లా కాకుండా కేవలం మద్రాసుకి మాత్రమే నీరు తీసుకు పోతాము మీకు ఇచ్చేందుకు వీలు లేదు అని ఇంతకుముందు ఒకసారి చెప్పినట్లు నాకు గుర్తు ఉన్నది. అది జరగకుండా చూడాలి. అది జరిగితే మాత్రం చాల విచార కర పరిస్థితులు వస్తాయని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

6-50 p.m.

శ్రీ బి. రామారావు :—అధ్యక్షా, నీటిపారుదల శాఖామాత్యులు పరిచేశ పెట్టి నటువంటి ఈ బిల్లును బలపుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ముఖ్యంగా నా నియోజక వర్గ లో పోలంపల్లి ప్రాజెక్టు ఉంది. మున్నేటి పైన ఉంది. మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యులు అక్కడకు వచ్చి దానిని సందర్శించారు. అక్కడికి వెళ్లినప్పుడు ఆ ప్రాజెక్టులో నీరు లేవు. దీని క్రింద ఉండేటటువంటి రైతాంగం అంతా కూడా గత 10 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారు. పంట పండించడానికి నీరు లేదు నాగార్జునసాగరు జలాలను ఆ ప్రాజెక్టులోనికి మరలించేందుకు వీలుగా ఒక పథకాన్ని చేపట్టాలి అనేది మంత్రిగారి దృష్టికి తీసుకువ స్తే మరి మంత్రి గారు అక్కడ రైతులయొక్క సమస్యలను తీర్చడం కోసం వారు వచ్చి ప్రత్యేకంగా చూశారు. ఆ పోలంపల్లి ప్రాజెక్టులో నీరు ఉండడంలేదు. ఆ ప్రాజక్టులో అవసరమైనపుడు నీళ్ళు రైతాంగానికి వచ్చేటట్లుగా చేయాలి. ఆ ప్రాజెక్టు క్రింద సుమారు 20 వేల ఎకరాల పైన సాగు చేస్తున్నారు. చివరవరకు నీరు వెళ్ళే పరిస్థితి లేదు. నాగార్జున సాగరు జలాలను ఆ ప్రాజెక్టులోనికి మరలించేటట్లుగా ఒక పథకాన్ని రూపొందించవలసిందిగా అమాత్యవరులకు ఇదివరకే మనవిచేశాము. దీనిని రూపొందించవలసిన విషయం కూడా అధికారులకు ఆదేశాలు ఇచ్చిఉన్నారు. అది ఎంత వరకు వచ్చిందో మాకు అయితే తెలియదుగాని ఈ బడ్జెటులో మాత్రం

దీనిని గురించి ప్రస్తావన లేదు. దీనిని గురించి చర్య తీసుకోవలసిందని బడ్జెటును చూనికి కేటాయించ వలసింది జని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ జ్ఞాన ప్రకాశం(దర్శీ) - मेरी कांस्टीटुवेंसी में तमाम पानी फ्लोरीन से भरा हुआ है। प्रकाशम जिले के हर गांव का पानी फ्लोरीन भरा हुआ है। लेकिन हमारी सरकार को वहां के लोगों पर दया नहीं आती। सिंदरलेडके। लोगों को कम से कम दया आयी कि उन्होंने वहां पर पीने का पानी का इन्तेजाम किया लेकिन हमारे इस बजेट में तो इसके लिए कुछ भी नहीं है। मैंने पिछली बार भी इस ओर ध्यान दिलाया था। इस बजेट में माइनर इरिगेशन के तहत हर जगह फीडर चेनल्स के काम लिए जा रहे हैं। लेकिन हमारे गांव को कोई नजर उठाकर भी नहीं देखता। यह बेकवर्ड और शेड्यूल्ड कास्ट के लोगों को पीने का पानी भी नहीं दिया जा सकता। पिछली बार जब मेजर इरिगेशन मंत्री दर्शी के दौरे पर आये थे। तो वहां हजारों लोगों ने उन से पीने के पानी का इन्तेजाम करने के लिए कहा था। लेकिन आज तक वहां न तो कोई लिफ्ट इरिगेशन स्कीम दी गई और न रिगस लगाए गए है। हमारी बात यह है कि फीडर चेनल आदि के जो काम है डिपार्टमेंट के द्वारा करवाने चाहिए और मेजर मीडयम और माईनर इरिगेशन से प्रइवेई ट्राकटर्स को खतम करना चाहिए और इसके लिए पब्लिक सैक्टर को प्रोत्साहन देना चाहिए जब तक यह काम डिपार्टमेंट के द्वारा न कराए जाए टेल एंड में रहने वालों को पानी नहीं मिल सकता। आप कृपा करके कट्राक्टर्स को खतम कीजिए और पब्लिक सैक्टर को प्रोत्साहन दीजिए।

(శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి (మెదక్):— అధ్యక్షా తెలంగాణాలో ప్రత్యేకంగా మెదక్ జిల్లా అన్ని విధాల అన్ని రంగాలలో చాల వెనుకబడిన జిల్లా. ఇరిగేషను కొరకు డబ్బు ఈ బజెటులో కేటాయించబడలేదు. మా మెదక్ జిల్లాలో మంజీరా నది పోతున్నప్పటికి కూడా అక్కడ వున్న ప్రజానీకం ఒక చుక్క నీరు తీసుకునేందుకు హక్కు లేదని కూడా ఇంతకు పూర్వం కూడా సమావేశంలో చెప్పడం జరిగింది. మళ ఈ రోజు మనం ఈ సమావేశంలో ప్రజలయొక్క కష్టాలు చెప్పుకుంటున్నప్పుడు మరి ఆ కార్య క్రమాలు కూడా వాస్తవంగా ప్రభుత్వోద్యోగులు ఎలాంటి చర్య తీసుకోవడము లేదని చాల బాధకరంగా ఉంది. నా నియోజకవర్గానికి సంబంధించి గత సమావేశంలో కొన్ని సూచనలు చేయడం జరిగింది. కాని ఈ రోజు వరకు ఒక సంవత్సరం అయినప్పటికి అక్కడి అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదు. సమావేశంలో ఉన్న గౌరవ సభ్యులు తమ తమ నియోజకవర్గంలో ఉన్న కష్టాలు చెప్పుకున్నప్పటికి మరల ప్రభుత్వోద్యోగులు ఎలాంటి చర్య తీసుకోనందువల్ల చాల బాధకరంగా ఉందని మనవిచేస్తున్నాను. మంజీరా నది పైన కనుపూరు ఆనకట్ట ఉన్నది, ఆ ఆనకట్ట పైన ఒక పైపు మహబూబ్‌నగర్ కెనాలు రెండవ పైపు ఫతేనగరు కెనాలు అని రెండు కెనాల్సు ఉన్నాయి. దాని యొక్క ఆనకట్ట రైజు చేస్తే చాల బాగుంటుందని గత రెండు మూడు సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రి వెంగళరావు గారు వాయాములో తప్పని సరిగా సర్వే డిపార్టుమెంటు అక్కడ పర్మాటు చేసి ప్రజలకు చాల లాభకరంగా చేస్తామని చెప్పడం జరిగింది. అంతేకాక ఫతేనగరు కెనాలు నుంచి కూడా ఈ రెండు మైళ్ళ వరకు ఈ కాలువ పొడిగింపు చేసి అక్కడ ఉన్న ప్రాంతానికి

ప్రత్యేకంగా, పాపన్నపేట ఇంకా కొన్ని గ్రామాలకు సౌకర్యాలు కలిగిస్తామని చెప్పడం జరిగింది. కాని ఏమీ చేయడం జరగలేదు.

శ్రీ బి. నారాయణస్వామి (కొక్కిలి):— ఈ డిమాండు ఏమో ఇప్పుడు మా శ్రీకాకుళం జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఈ విషయం గురించి అనేక దఫాలుగా అక్కడి ప్రజలు అయితేనేమి, నాలాంటి సభ్యులు అయితేనేమి చేస్తున్న విషయాలు అందరికీ విదితమే, ముఖ్యంగా ఈ వంశధార ఈ రెండు దశలు కలసి వంద కోట్లు పైన ఉన్న ఈ ప్రాజెక్టు పైన 1978-80 కి మూడు కోట్ల 55 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు. అంటే కనీసం 30 సంవత్సరాలు కానిదే గాని ఈ ప్రాజెక్టు నిర్మాణం కాదు. అయితే మేము ముఖ్యంగా కోరుతున్నది వాటి విషయం ఏమిటంటే ఈ ప్రాజెక్టు నుంచి ఎంత కేటాయించారు అన్నటువంటిది కాకుండా ప్రత్యేకంగా కేటాయించి నటువంటి డబ్బు లాప్సు కాకుండా ఆ డబ్బు కూడా సక్రమంగా ఏ సంవత్సరంది ఆ సంవత్సరం అవాలి అన్న బాధ్యత మంత్రివర్గం చూడవలసిన పరిస్థితి ఉంది. వంశధార క్రింద ఎక్వయిర్ చేసిన భూములకు ఇంతవరకు కంపెన్సేషన్ ఇవ్వ లేదు. వారిలో కొందరు సన్నకారు రైతులు కూడా ఉన్నారు. వారికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. కొక్కిలి తాలూకాకు సంబంధించినంతవరకు వంశధార ప్రాజెక్టుకు చాలా ప్రముఖమైన స్థానం ఉంది. ఆ ప్రాజక్టుకు ఇంజనీర్లు ఇచ్చిన సర్వే రిపోర్టు ప్రకారం కొక్కిలి తాలూకాలో ఒక ఫిర్కా, పలాసా తాలూకాలో రెండు ఫిర్కాలు, పాతపట్నం తాలూకాలో ఒక ఫిర్కా ఈ వంశధార ప్రాజక్టు పారుదల నుంచి మినహాయించబడి ఉంది. దాని గురించి ఇటీవల ముఖ్యమంత్రిగారు కొక్కిలి వచ్చినప్పుడు రైతు సంఘం తరపున రైతులు ఆందోళన చేస్తూ ఒక మెమోరాండం సమర్పించారు. మహేంద్ర నది పైన చేపరవద్ద ఆనకట్ట కట్టి కాల్వ ద్వారా కాటరిగడ్డకు ఆ నీరు మళ్ళించి ఈ మూడు తాలూకాల్లో ఉన్న నాలుగు ఫిర్కాలలోని సుమారు 30 వేల ఎకరాల భూమికి నీరు పారుదలకు ఉపయోగించమని ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది. ప్రత్యేకించి ఆ 30 వేల ఎకరాలలో ఉన్నటువంటి రైతాంగం గిరిజనులు. మిగతా జనం వందల పదివత్సరాల నుంచి జమీందార్ల పాలన క్రింద అణగారి పోతున్న సన్నకారు రైతులని గుర్తుచేస్తున్నాను. ఇప్పటికి వంద సంవత్సరాల పైన అయింది. ఆ ప్రాంతంలో సామాన్యమైన రైతాంగానికి కనీస సౌకర్యాలు లేక నానా ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వం ఇప్పటికి వారి పట్ల నిర్లక్ష్యము వహిస్తే అక్కడి ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఉమించరు. విప్లవం చేసి అయినా సరే తమ హక్కులను సాధించుకోడానికి ప్రయత్నిస్తారని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. శేషారెడ్డి (సర్వేపల్లి):—అధ్యక్షా, చిన్నతరహా, మధ్యతరహా, భారీ నీటిపారుదల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. భారీ నీటిపారుదల శాఖామాత్యులు పరిపాలనాధ్యక్షులని, నీతివంతులని పరిపక్షాలవేత కూడా కొనియాడబడిన

సుధాకరరావుగారి పరిపాలనలో కూడా ఈ పి.డబ్ల్యు.డి. శాఖ ఒక్క కొత్తదనాన్ని గానీ రూపురేఖల్ని గానీ దిద్దుకోలేకపోయింది అవినీతికి, ఆశ్రితపక్షపాతానికి నిలయంగా ఈనాటికి ఈశాఖ ఉంది. కొత్త సీసాలో పాత సారా లాగా ఈ పి.డబ్ల్యు.డి. శాఖ ఆ ఇంజనీర్ల పరిపాలనలోనే, ఆ కంట్రాక్టర్ల అజ్మాయిషీలోనే జరుగుతున్నదని చెప్పడానికి విచారంగా ఉంది మా నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు కనుపూరు కాల్వ అనేది 15 సంవత్సరాల నాడు ప్రారంభించి రావడానికి కాష్టంలాగా నత్తనడకలాగా ఏర్పడిన పురోభివృద్ధి చెందకుండానే ఉంది పోయిన సంవత్సరం కొంత కాల్వ పూర్తయినా అది కూడా పక్షపాత ధోరణిలోనే పూర్తయింది. దానిలో మొట్టమొట్టలో ఉన్నటువంటి తిక్కవరపుపాడు బ్రాంచి ఛానెల్ వదలిపెట్టేసి, దాని కొసన ఉన్న బ్రాంచి ఛానెల్‌కు ఈ రోజు కొండర్లు పిలిచి, ఈవిధంగా సన్నకారు రైతాంగం ఉన్నటువంటి తిక్కవరప్పాడు రైతులకు అన్యాయం జరిగింది. తిక్కవరప్పాడు బ్రాంచి ఛానెల్‌ను ముఖ్యంగా పూర్తిచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. సోమశిల ప్రాజెక్టు మొదటి దశకు ఈ సంవత్సరము 8 కోట్లు మాత్రమే కేటాయింపు జరిగింది. ఈ 8 కోట్లలో ఎక్కువ భాగం భూమికి ఇవ్వవలసిన దానికే సరిపోతుంది. పని మాత్రం జరగదు అనే ఒక అపోహ నెల్లూరు జిల్లా ప్రజలలో ఉంది. సోమశిల ప్రాజెక్టుకు ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఇడిమిపల్లి చెరువు ఒకటి ఉంది. ఆ చెరువు పోయిన సంవత్సరం కొట్టి, అక్కడ రింగ్ బండ్ వేసివుంచి ఈ సంవత్సరం అదే చెరువుకు ఎనిమిది దగ్గర తెగి, రింగ్ బండ్లతోనే ఉంది. ఈ విషయమై ఎన్నో విజ్ఞప్తులు చేసినా ఆ చెరువుకు మోక్షం కలుగలేదు. ఆ చెరువును రిపేరు చేయవలసిందిగా కోరుతున్నాను. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అనుభవం కలిగిన ఇంజనీర్లతో స్థానించబడింది. అందులో విద్యాధికులు ఉన్నారు. ఆ అనుభవాన్ని జోడించి దానికి నష్టం లేకుండా లాభదాయకంగా ఉండేట్లుగా ఈ ప్రభుత్వానికి కీర్తి వచ్చేట్లుగా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) కె. వి. కూర్మినాయుడు (బొబ్బిలి):—అధ్యక్షా, వేదవతి, సువర్ణముఖి అనే, పేరుతో రెండు నదులు ఉన్నాయి. వేదవతి నది ఆనకట్టకు సుబ్బారెడ్డిగారు ఉండగా శంఖుస్థాపన చేశారు. కృష్ణమూర్తినాయుడుగారు వచ్చిన తరువాత ఆ నది పైన ఆనకట్ట కట్టడానికి ప్రారంభించి 1975లో పూర్తిచేశారు. పూర్తయినప్పటి నుండి ఎడిషనల్ ఎసెస్‌మెంట్ కట్టమని ప్రభుత్వోద్యోగులు వత్తిడి చేస్తున్నారు. కానీ మాకు నీరు మాత్రం సక్రమంగా రాలేదు. అక్కడ తలుపులు పెట్టారు. ఈ నది నిరంతరం పారేది కాదు. పెద్ద వర్షాలు పడితేనే వరద వస్తుంది. ఆ వరద వచ్చినప్పుడు తలుపులు పడిపోయి నీరు సక్రమంగా పారక పంటలు పోయాయి. 1975-76, 1976-77, 1977-78లో పంటలు పోయినప్పటికి ప్రభుత్వోద్యోగులు రైతులను వత్తిడి చేస్తున్నారు. దాని వల్ల రైతులు చికాకు పడుతూ తమకు ఉన్న అరెకరం, ఎకరం భూమి అమ్ముకోవలసి వస్తున్నది. కాబట్టి

ఈ విషయం ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ ప్రపంచం పునరాలోచన చేసి తప్పక తగు సహాయం చేస్తారని ఆశిస్తున్నాను

శ్రీ ఆర్. ముత్యాలరెడ్డి (రామాయంపేట):-అధ్యక్షా, మెదక్ తాలూకాలో రామాయంపేట నియోజకవర్గంలో హకీంపేట ప్రాజెక్టు అని నిజాం ప్రభుత్వకాలం నుంచి సర్వేచేస్తూ ఇప్పటివరకూడా గ్రావుండ్ వాటర్ వారు, నిజాంసాగర్ వారు ఇన్ని రోజుల నుంచి 14, 15 గ్రామాలకు నీరు వసతి ఇవ్వబోతున్నామని చెప్పి కేస్ ఉందని కౌండింగ్ పెట్టి ఉన్నారు. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు మా పార్లమెంటు వచ్చినప్పుడు వారితో విన్నవించుకున్నాము. అప్పుడు వాటర్ కమిషన్ ఆ బేస్ తొలగించడం, క్లియరెన్సు ఇవ్వడం జరిగింది. ఆ గ్రామాలలో ప్రభుత్వ భూములు నాగు చేసుకుంటున్నారు ఈ ప్రాజెక్టు చేయబోతున్నాము అని చెప్పి ఇప్పటివరకు వాటికి పట్టాలు ఇవ్వలేదు. ఈ మధ్య క్లియరెన్సు ఇచ్చారు కాబట్టి ఈ ప్రాజెక్టు చేపడితే ఆ గ్రామాలకు నీటివసతి ఉండి అక్కడి పల్లెలకు వ్యవసాయాభివృద్ధి ఎవుతుందని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ప్రాజక్టు తయారవుతుందనే ఆశతో అక్కడి ప్రజలు ఉన్నారు. ఎప్పుడు చెప్పుతామే జరుగుతున్నది. మేము వోట్లు వేసి ఈ ప్రభుత్వాన్ని గెలిపించాము, ఈ ప్రభుత్వ కాలంలో కూడా మాకు నీటివసతి కలుగదా అని అక్కడి ప్రజలు అడుగుతున్నారు. కాబట్టి ఆ ప్రాజక్టు తప్పక చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వర్లు (వినుకొండ) :—అధ్యక్షా, మన రాష్ట్రము ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం కాబట్టి సీటిపారుదలను ఎక్కువగా కేటాయింపులు కావాలని కోరుకోవడం సహజం. ఈ సంవత్సరం అన్ని తరహాల సీటి ప్రాజక్టులకు కలిపి 240 కోట్లు కేటాయించారు. ఇది మన మొత్తం బడ్జెట్లులో కేవలం 25 శాతం మాత్రమే. దీనిని ఇంకా పెంచవలసిన అవసరం ఉందని గత సంవత్సరం కూడా మనవిచేశాను. అయితే వనరుల లోటువల్ల దానిని పెంచడానికి సాధ్యం కాదని అంటున్నారు. ఏమి అయినప్పటికి కేటాయించిన డబ్బు మాత్రం సద్వినియోగం చేసుకుంటే చాలు. ఇది సద్వినియోగంగా ఖర్చు పెడుతున్నామా లేక వృధా అవుతున్నదా అని ఆలోచిస్తే నేను ఖచ్చితంగా ఇందులో చాలావరకు 40 శాతం నేస్టు అవుతున్నదని చెప్పగలను. సరిగ్గా ఉపయోగించుకోలేక పోతున్నాము అనేక కారణాలవల్ల. ఉదాహరణకు 6 పాయింట్ ఫార్ములా క్రింద 1978-79కి 570.85 లక్షలు కేటాయించారు. ఇందులో డిసెంబరు 78 నాటికి 241.8 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలిన మూడు మాసాలకు 329 లక్షలు ఖర్చు పెట్టవలసి ఉంది. అంటే 9 మాసాలలో ఖర్చుపెట్టింది 241 లక్షలు, మిగిలిపోయిన మూడు మాసాలకు ఖర్చు పెట్టవలసింది. 329 లక్షలు. 7-10 p.m.

అట్లాగే అనావృష్టి పీడిత ప్రాంతాల కార్యక్రమం క్రింద 1978-79 కి రూ. 278 లక్షలు కేటాయిస్తే డిశంబరు, 1978 నాటికి ఖర్చు పెట్టినది కేవలం రూ. 129 లక్షలు మాత్రమే. ఇంకా మిగిలినది రూ. 148 లక్షలు మరి ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము క్రింద రు. 40 లక్షలు

కేటాయిస్తే 9 మాసాలలో ఖర్చుపెట్టినది 14 లక్షలు. మిగిలిన మూడు మాసాలకు ఖర్చు పెట్టడం కోసం మిగిలినది రూ. 26 లక్షలు. దీనిని బట్టి చూస్తే మనము తొమ్మిది మాసాలు నిద్రపోతున్నాము. కేవలం మూడు మాసాలలో ఇప్పటివరకు మూడవ వంతు మాత్రం ఖర్చు చేయగలిగాము. రెండు వంతులు మూడు మాసాలలో ఖర్చు చేయడానికి అలాగే మిగిలిపోయి ఉన్నది. మనకు సరయిన ప్లాను కాని, పోగ్రామ్ కాని లేనందువల్ల ఈవిధముగా జరుగుతోందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈ డబ్బు అంతా కూడా సెంట్రల్ గవర్నమెంటు నుంచి మనకు అసిస్టెన్సు క్రింద వస్తోంది అసలు మనము సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చినది ఉపయోగించుకోలేకపోతున్నాము. గ్రాంటులు కూడా ఖర్చుపెట్టుకోవడములో చాలా వెనుకబడి పోతున్నాము గ్రాంటులు మురిగిపోతూ మనము అవస్థ పడవలసి వస్తోంది. ఈ చివర మూడు మాసాలలోనూ మొత్తం ఖర్చు పెట్టాలన్న హడావిడిలో సిమెంటో, స్టీలో కొని పారేయడం, లేకపోతే మార్చినెలల్లో కంట్రాక్టర్లకు ఓవర్ పేమెంట్సు చేయడమో, లేకపోతే పనికిరాని మెషనరీ కాని వదలివేయడమో జరుగుతోంది. ఇట్లా జరక్కుండా ఈ మూడు మాసాలలో కూడా సక్రమముగా డబ్బు వినియోగం అయ్యేట్లు చూడవలసినదిగా కోరుతున్నాను, ఉదాహరణకు ఒకటి చెపుతాను. నాగార్జునసాగర్ కట్టడాలకు రెండర్సు పిలిచి, ఏక్సెప్టు చేసి మట్టిపని చేయవలసి ఉంది. నెలో, నెలా పదిహేను రోజుల తరువాత కాని సిమెంటు అవసరం ఉండదు. కాని ఆ కంట్రాక్టర్లకు సిమెంటు ఇవ్వడం వల్ల పని జరగడానికి ముందుగానే ఇచ్చిన సిమెంటులో వారు సగం బ్లాకు మార్కెటులో అమ్ముడం జరిగిపోయింది. ఇలాంటి విషయాలు అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగినా నివారణోపాయం ఏమీ చేయడం జరగలేదు. నాగార్జునసాగర్ 1955లో ప్రారంభించి ఇప్పటికి 22 సంవత్సరాలు అయింది. మొట్టమొదట ప్రాజెక్టుని ప్రారంభించినపుడు రూ. 150 కోట్లు అంచనా వేసుకొంటే అది రూ. 200 కోట్లు, రూ. 250 కోట్లు, రూ. 300 కోట్లు అయి ఈనాటికి రూ. 424 కోట్లు అయింది. ఇంకా మూడు నాలుగు సంవత్సరాలు పని చేసే కాని పూర్తి కాదు. ఈ నాలుగు సంవత్సరాలలో సిమెంటు ధర, స్టీలు ధర పెరిగి, లేబర్ ఛార్జెస్ పెరిగి ఈ రూ. 424 కోట్లు రూ. 500 కోట్లు, రూ. 550 కోట్లు దాకా పెరిగేఅవకాశం ఉంది. ఈ ప్రాజెక్టును మనము ఇలా ఆలస్యం చేసుకుంటూపోతూ ఉండడంవల్ల నష్టపోతున్నాము. అందువల్ల ఇట్లాంటి మేజర్ ప్రాజెక్టుల మీద ఇన్ని వందల కోట్లు ఖర్చు పెడుతూ అలస్యముగా ప్రయోజనం పొందే దాని కంటె ఎక్కువగా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకున్నట్లయితే మనము వెంటనే ప్రయోజనం పొందే దానికి అవకాశం ఉంటుంది. మైనర్ ఇరిగేషన్ క్రింద కేవలం రు. 16 కోట్లు కేటాయించడం అన్నది చాలా అన్యాయం. పోయిన సంవత్సరము కేటాయింపు కన్నా తగ్గిపోయింది. మైనర్ ఇరిగేషన్ మంత్రి దాసు గారు రాయలసీమకు సంబంధించిన వారు. వారు ఈ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంటే ఉత్సాహము చూపిస్తున్నారు. కాని ఈ డిమాండులో ఎందుకు ఇంత తక్కువ కేటాయింపుకు

ఒప్పుకొన్నారో అన్నది నాకు అర్థం కావడం లేదు. ఈ నాగార్జున సాగర్‌కు ఖర్చు పెట్టిన ఈ రు. 400 కోట్లు ఖర్చు పెడితే మొత్తము మన రాష్ట్రములో ఉన్నటు వంటి అన్ని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి సరిపోయేదని నేను మనవి చేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ పథకాలు అన్నీ కూడా పూర్తిగా సర్వే చేసుకొని మనము రెడీగా ఉంచుకుంటే సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎప్పుడు గ్రాంటు వచ్చినా వెంటనే టేకప్ చేసుకోడానికి సిద్ధపడవచ్చు. అలా చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ను క్రింద కొన్ని కొన్ని స్కీమ్ల క్రింద ఒక్కొక్క ఎకరానికి రు. 800 నీటితీరువ క్రింద చెల్లించవలసిన పరిస్థితి వస్తోంది. మరి ప్రభుత్వము లిఫ్టు ఇరిగేషన్ స్కీము క్రింద ఎకరానికి రు. 83 మాత్రమే అని చెపుతోంది. ఖచ్చితముగా లిఫ్టు ఇరిగేషన్ స్కీము క్రింద నీటి తీరువ ఇంత అని రు. 100 కాని, రు. 125 కాని, రు. 150 కాని పెట్టి మిగతా ఖర్చు ఏదయినా ఉంటే ప్రభుత్వము భరించవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టు ప్రాజెక్టుకు నీటితీరువ మార్చకుండా ఒకే పద్ధతిలో ఉంటే బాగుంటుంది. ఈ విషయము గతసారి కూడా మనవి చేశాను దీనిని ఆలోచించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోతే మిత్రులు కొంతమంది చెప్పారు. నాగార్జున సాగర్ కుడికాలువ ఆయకట్టుకు ఎప్పుడూ నీటి సమస్య ఉండనే ఉంది. ఇది ఎవర్ లాస్టింగ్ ప్రాబ్లమ్. నాగార్జున సాగర్ కుడికాలువలో ఉన్నటువంటి రైతులు నీరు అందక విసుగు చెంది మా ఆయకట్టును నాగార్జున సాగర్ నుంచి తీసివేసి, డిలెట్ చేసి మాకువేరే ఏదయినా మైనర్ ఇరిగేషన్ స్కీము సాంక్షను చేయండని అడుగుతూ ఉంటే ఆ కాలువల యొక్క త్రవ్వకాలకు, కట్టడాలకు ఖర్చు పెట్టినది రైతులు చెల్లిస్తే వేరే స్కీము తీసుకుంటామని సమాధానం ఇస్తున్నారు. ఇది ఏమి న్యాయమో నాకు అర్థం కావడం లేదు. వారు త్రవ్విన కాలువలకు వారే బాధ్యత తీసుకోవాలి. ఆయకట్టుదారులను పే చేయమని ఆ ఖర్చును భరించమని అనడం చాలా అన్యాయం. ఈ ఆయకట్టుదారులు ఖర్చు భరిస్తే తప్ప వేరే స్కీము తీసుకోమని చెప్పడం మానుకొని వారికి వేరే పోర్సు ద్వారా నీటితీరువ కల్గించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

నాగార్జునసాగర్ కుడి కాలువ 15 వ బ్లాకులో గత సంవత్సరము చాలా పెద్ద పంటను పెట్టి నీరు వదలడం జరిగింది. ఆనాడు శ్రీపురాంతకానికి ముఖ్య మంత్రిగారు, సుధాకరరావుగారు, మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రిగారు కూడా హాజరయినారు. 15 వ బ్లాకులో నీరు వదిలామని చెప్పారు ఆరోజు నీరు వదలడం జరగలేదు. కారణం ఏమిటంటే మెయిన్ కెనాల్ బ్రీచ్ అయి నీరు రావడం జరగలేదు. ఆ నీరు వదలిన తరువాత పరిస్థితి చూస్తే 15 వ బ్లాకులో ఒక్కచుక్క నీరు పారడం జరగలేదు. కారణం ఏమంటే దాదాపు మూడు సంవత్సరాలక్రితం కన్‌స్ట్రక్షను డిపార్టుమెంటువారు ఆ కాలువను పూర్తి చేసిపోయారు కాని అది బెడ్ లెవెల్ దాకా సరిగా తీసివేయలేదు. ఏమ్‌బాంకు మెంట్సులో ప్రాపర్ కన్సాలిడేషన్ లేనందువల్ల నీరు వదలిపెట్టగానే కట్టలు తెగి

పోవడం జరిగింది. రైతులు నీరు వదులుతారని ఎంతో ఉత్సాహముగా పొలాలను సిద్ధము చేసుకుంటే వారికి నీరు అందలేదు. దానివల్ల అటు వారు మెట్ట పైరులు వేసుకొనడానికి వీలు లేకపోయింది, ఇటు నీరు అందలేదు. రైతులు నానాఅవస్థలకు గురయినారు. ఈ లాప్స్‌కు కారణమయిన ఇంజనీర్సుమీద తగిన చర్య వెంటనే తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు. మరి తెలంగాణాలో పోచంపాడు ప్రాజెక్టు అంచనాలను, ప్రయోజనాలను ఒకసారి మనము పరిశీలిస్తే నాగార్జునసాగర్ ప్రాజెక్టుయొక్క అంచనా రూ. 454 కోట్లు. దానికిందనిచ్చే సాగు 3,82,000 హెక్టార్లు. పోచంపాడు ప్రాజెక్టు యొక్క అంచనా రూ. 318 కోట్లు, దానిక్రింద ఇచ్చే సాగు 2,28,000 హెక్టార్లు. వీటి ప్రకారం ఒక హెక్టారుకు ఖర్చు ఎంత అవుతుంది అన్నప్పుడు నాగార్జునసాగర్ క్రింద ఒక హెక్టారుకు రూ. 4,860 అయితే పోచంపాడు ప్రాజెక్టుక్రింద ఒక హెక్టారుకు ఖర్చు రూ. 14,000 అవుతుంది. అంటే దాదాపు మూడు రెట్లు పోచంపాడు ప్రాజెక్టు క్రింద ఖర్చు యెక్కువ అవుతోంది. ఇంత ఖర్చు అయినప్పటికి తెలంగాణా ప్రయోజనాలను చూసుకుంటే అవసరమని చెప్పి నేను దానికేమీ అభ్యంతరము చెప్పడం లేదు. పోచంపాడు రెండవ దశకుకూడా రూ. 240 కోట్లు అంచనావేసి కేంద్రప్రభుత్వానికి పంపించడము జరిగింది. అనుమతికోసం వెయిట్ చేస్తున్నామని చెప్పారు. పోచంపాడు రెండవ దశలో ఇంక్లూడు చేసిన సరస్వతీ కాలువకు కేంద్రము అనుమతి లేకుండా వెంటనే పని ప్రారంభించడానికి మంత్రిగారు ఇంజనీర్సుకు ఆర్డర్సు యిచ్చామని చెప్పారు. మంత్రిగారు తన పరిధిలములో ఉన్న పోచంపాడు ప్రాజెక్టుమీద తీసుకున్న శ్రద్ధను నాగార్జునసాగర్ ప్రాజెక్టుమీద లేకుండా ఎక్కువ నిర్లక్ష్యము చేయడం జరుగుతోందని చెప్పి మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో చాలా నీరు వృధా అయిపోతోంది. లైనింగు చేయవలసిన అవసరం ఎంతో ఉంది. దీని రెండవదశ ఏమయిందో ఇంతవరకు దానిగురించి ఏ ఒక్కరూకూడా మాట్లాడ లేదు. ఇంతకు ముందు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువను పొడిగించి ఎప్పుడూ దుర్భిక్ష ప్రాంతాలుగా ఉన్న ప్రకాశం జిల్లాలోని కందుకూరు, కనిగిరి, పొదిలి తాలూకాలకు—శాశ్వత కరువు ప్రాంతాలయిన ఆ తాలూకాలకు నీటిని ఇస్తామని శివరాత్రకములో ముఖ్యమంత్రిగారు దర్శిలో సుధాకరరావుగారు ప్రామిస్ చేయడం జరిగింది. హామీ ఇవ్వడంకూడా జరిగింది. కాని యింతవరకు బడ్జెటులో ఈ కాలువను పొడిగించి ఈ మూడు తాలూకాలకు నీరు యిచ్చే నిధి పాయము ఏమీ కనపడడం లేదు. దానిగురించి ఏమీ లేకపోవడం చాలా విచారకరముగా ఉంది. దానికి తగిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

7-20 p.m. మా ఏనుకొండ పట్టణానికి మంచినీటి సరఫరాకోసం సింగారం అనే చెరువు ఒకటి వుంది ఆ చెరువు క్రింద 115 ఎకరాల మాగాణి ఉంది. ఆ చెరువును మంచి నీటి సరఫరాకి సోర్సుగా ప్రభుత్వం నిర్ణయించి మంచినీటి స్కీమును తయారు చేసింది. ఈనాడు ఆ 115 ఎకరాలు నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద లేకుండా తప్ప మంచినీటి సౌకర్యము చేయడానికి వీలులేదన్నిచెప్పి అంటున్నారు.

నాగార్జునసాగర్ పెద్ద బహ్మాండమైన ప్రాజెక్టు. 8.62 లక్షల హెక్టార్స్ చాదాపు 20 లక్షల ఎకరాలలో 100 ఎకరాలు ఏ మూల? 110 ఎకరాలు తీసుకోడానికి అభ్యంతరం చెప్పి మంచి నీటికి కావలసిన వధకాన్ని ఎందుకు ఇంత ఆలస్యం చేశారు. నాలుగుసంవత్సరాల నుంచి దాని మీద చర్య తీసుకోలేకుండా ఉన్నారు. 110 ఎకరాలు నాగార్జునసాగర్ క్రింద తీసుకొని సింగార టాంక్‌ను మంచి నీటి పధకం క్రింద వచ్చి చేయవలసిందిగా కోరుతున్నాను. ఇతర రాష్ట్రాలతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 80 శత కోటి ఘనపుటడుగుల నీరు గోదావరి నుంచి మళ్ళించడానికి ఒప్పందం జరిగింది. 40 శత కోటి ఘనపుటడుగులు మన వాటాకు వచ్చింది. ఆ మొత్తాన్ని గోదావరి నుంచి కృష్ణకు మళ్ళించినట్లయితే కృష్ణ మీద అవసరమైన ప్రాజెక్టులు, జూరాల ప్రాజెక్టు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. నీటి మళ్ళింపు పధకాన్ని వెంటనే తీసుకోవలసిందని కోరుతున్నాను. రాయలసీమ గురించి మిత్రులు చెప్పారు. కుడి కాలవకు కేంద్రం అనుమతి కోసం పంపించిందని రిపోర్ట్ వచ్చారు. రాయలసీమ చాల సంవత్సరాలు గా దుర్భర ఋణ పీడిత ప్రాంతం. దానికి అన్యాయం జరుగుతున్నది. మద్రాసుకు మంచి నీటి వధకానికి కాలవ ఇస్తాము అన్నప్పుడు సుందరయ్యగారు చెప్పారు, శ్రీశైలం ప్రాజెక్టు యొక్క రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ కూడ కాంక్రీట్ చేస్తే తప్ప మద్రాసుకు మంచి నీటి కాలవ త్రవ్వనీయము అని సదుద్దేశ్యంతో చెప్పడం జరిగింది. శాశ్వత కరువు నివారణ కోసం కేంద్రప్రభుత్వం మీద ఈ విషయమై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నాను.

ఫ్లడ్ రిలీఫ్ వర్క్ గురించి కేటాయింపు చాల నామినల్. మీకు తెలుసు. బుడమేరు ఫ్లడ్ వల్ల ఎన్నో వేల ఎకరాలు గోదావరి కృష్ణా జిల్లాలలో ముంపుకు గురి అవుతున్నది. దీనికి కేటాయింపు పెంచవలసి వున్నది. బుడమేరు డైవర్షన్ స్కీమ్, రిజర్వాయర్ స్కీమ్ తీసుకొని చేయకపోతే ప్రతి సంవత్సరం ముంపుకు గురి అవుతాయి. మురుగునీటి పధకం క్రింద నాగార్జునసాగర్ నీరు నల్లమడ డ్రెయిన్‌కు వదలడం జరుగుతున్నది. ఇది అనుకోని సంఘటన. అంతకుముందు కృష్ణ నీరు మురుగు డ్రెయిన్ కాని చేయడానికి నల్లమడ డ్రెయిన్ వున్నది. అదనంగా వచ్చిన డ్రెయిన్-వైడెన్ చేసినా, ఎన్ని కట్టడాలు కట్టినా ఉపయోగం కాదు. నాగార్జునసాగర్ మురుగు మొత్తాన్ని డైవర్షన్ కట్టి. రిజర్వాయర్ కట్టి దానిని ఆయకట్టుకు ఉపయోగిస్తూ, నల్లమడ డ్రెయిన్‌కు వదలకుండా వేరే పధకం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. నాగార్జునసాగర్‌లో డ్రెయినేజ్ వాటర్ చాలా విపరీతంగా వస్తున్నవి. డ్రెయినేజ్ పధకం ఆలోచించకుండా కాలవలు త్రవ్వారు, డ్రైనేజ్ విషయం ఆలోచించలేదు. దానివల్ల అనర్థాలు జరుగుతున్నాయి. వినుకొండ కాన్‌స్టిట్యూయన్సీలో దొండపాడు చెరువు వున్నది. మురుగు నీరు వచ్చి అలుగుపారి, ఎక్కువగా నీరు నిండి ఉండడం, చుట్టుప్రక్కల జనం పల్లెలకు పోయేదానికి వీలులేక ఈ నీరు బ్రీచ్ చేయడం జరిగింది. అది పోలీసు రిపోర్టు యివ్వడం జరిగింది. ఈ మురుగు నీరును చెరువు నుండి ఇప్పటికైనా బ్రీచ్ చేయడానికి ప్రయత్నం జరిగే అవకాశం వున్నది. కాబట్టి అలుగు తగ్గించి ఎప్పటికప్పుడు మురుగునీరు బైటకు పోయే పద్ధతి ఆలోచించాలి.

నీటి పారుదల ఆధునీకరణ గురించి చాలా ప్రస్తావించారు, మంచి ఆలోచన ఎప్పుడో 100 సంవత్సరాల నాడు ఉన్నటువంటి కృష్ణా గోదావరి, చెన్నై డెల్టా నీటి కాలువలు మరమ్మత్తు చేయడానికి, కెపాసిటీ పెంచడానికి, ఆధునికరణ చేయడానికి ప్లాన్. మరి కొన్ని సంవత్సరాలు అయినా ప్రజలు నానా అవస్థలకు గురి కాకుండా ఆధునికరణ చేసి ప్రాపర్‌గా డెవలప్ చేస్తారని ఆశిస్తున్నాను. 78-79, 79-80 లో ఆధునీకరణ కొరకు కేటాయింపు లేదు. వచ్చే సంవత్సరం కొంత కేటాయింపు చేయాలని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ ఆయకట్టు చాలంతా లస్కర్ల చేతిలో బాధపడుతున్నారు. లస్కర్లతో మాట్లాడడానికి వీలు లేదు, ఏ ఊరిలో ఉన్న లస్కర్లు ఆ ఊరిలోనే ఉండి రైతులను నానా బాధలకు గురి చేస్తున్నారు. అడిగినంత డబ్బు యివ్వకపోతే నీరు వదలడం లేదు. ఇంజనీర్స్‌కు చెపుతాము అంటే ఆ ఇంజనీర్స్ వచ్చేది లస్కర్లకు ముందే తెలుస్తుంది కనుక వారు వచ్చినప్పుడు వదులుతారు. అందుచేత ఇంజనీర్లను కూడ లక్ష్యం చేయకుండా రైతులను నానా అవస్థలకు గురి చేస్తున్నారు. లస్కర్లను ఒక సబ్ డివిజన్ నుంచి ఇంకో సబ్ డివిజన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయవలసిన అవసరం వున్నది. దానిమీద చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

వర్క్ చార్జ్‌డ్, ఎస్టాబ్లిష్‌మెంట్: ఎస్.ఎమ్.ఆర్., కంటిజెన్సీ 10, 15 సంవత్సరాలనుంచి ఉంటున్నారు. వారి సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని జాబ్ సెక్యూరిటీ కావాలని ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారు. మనకు తెలుసు. అనేక ప్రాజెక్టులు పూర్తి అయినాయి. కొన్ని ప్రాజెక్టులు పూర్తి కావడానికి దగ్గరలో ఉన్నాయి. పూర్తి అయిన ప్రాజెక్టులకు పర్మనెంట్ మెయిన్‌టెనెన్స్ స్టాఫ్ కావలసి ఉంటుంది. కంప్లీట్ అయిన ప్రాజెక్ట్స్‌తో వర్క్ చార్జ్‌డ్ ఎస్టాబ్లిష్‌మెంట్, ఎస్.ఎమ్.ఆర్. కంటెన్‌జెన్సీ లేబర్‌ను వీలైనంతవరకు పర్మనెంట్ చేసి అక్కడ ఉంచి తప్పనిసరిగా వారి యొక్క సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

7.30 p.m. ఎ.పి. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్. ఎకానమి, ఎఫిషియన్సి, క్వాలిటి, స్పిరిట్, ఈ వాల్యూస్ లక్ష్యాలతో దీనిని ప్రారంభించారు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌కు అనేక కోట్ల రూపాయలు నష్టం వస్తున్నది. అంతే కాకుండా వారు తీసుకొన్న వర్క్ చార్జ్‌డ్ కూడ ఎ. క్లాస్ కాంట్రాక్టర్స్. కోట్ల కొలది పెట్టుబడి పెట్టి చేయగలిగిన కాంట్రాక్టర్స్ ఈ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ పీస్ వర్క్, జాబ్ వర్క్ చేస్తూ అనేక లక్షల రూపాయలు లాభాలు గడిస్తున్నారు. గవర్నమెంట్ ఫర్మ్ అని ప్రైవేటు కాంట్రాక్టర్స్ 80, 40 పర్సంటేజ్ ఎక్సెస్ చెల్లించి ఈ కాంట్రాక్టర్స్‌కు యివ్వడం జరుగుతున్నది. ఈవిధంగా చేయడం వల్ల అసలు ఈ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ పెట్టిన ఉద్దేశ్యం విఫలం అయింది. పీస్ వర్క్స్, పెద్ద పెద్ద కాంట్రాక్టర్స్‌కు యివ్వడం కాకుండా కూలీలను తీసుకొని కూలీలకు తగినంత వేజెస్ యిస్తూ వారు పనులు నేరుగా చేయవలసిందిని కోరుతున్నాను. కోట్ల రూపాయలు పెట్టి కొన్న మెషిన్స్ నాలుగన వంతు కూడ పని

చేయకుండా వర్క్‌షాప్స్‌లో పడి ఉన్నవి. ఇది దుర్భరమైన పరిస్థితి. అనేక కోట్ల రూపాయలు ప్రజల ధనం దుర్వినియోగం అవుతున్న పరిస్థితి. ఆ విషయం ముందు చర్చించడం జరిగింది. చర్యలు తీసుకోలేదు అక్కడున్న మెకానిక్స్, వర్క్‌మెన్ తీసుకొని పోవడం జరుగుతోంది. అక్కడున్న మెషినరీ ఎందుకు కొన్నారు, ఎందుకు పని చేయకుండా ఉన్నది, కారణం ఏమిటి అని తెలుసుకొనేందుకు కమిటీ వేయమని కోరాము. ఇంతవరకు చర్య తీసుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టులో కోటి రూపాయలు పెట్టి కొన్న కెంట్స్ పని చేయకుండా ఉన్నాయి. మెషినరీ కొనడంలో గాని, పని చేయడంలో గాని కుంభకోణం వున్నది, మోసం వున్నది. పైనుంచి కిందిదాకా. తగిన విచారణ జరిపించినట్లయితే బైటపడుతుంది ప్రజాధనం. దుర్వినియోగం కాకుండా పోవడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

చివరగా, ఒక మాట, నాగార్జునసాగర్ ప్రాజెక్టుగాని, పోచంపాడు ప్రాజెక్టుగాని, అక్కడకు వెళ్లి చూస్తే చాలా డైర్టీగా ఉంటుంది. మైసూరు స్టేట్‌లో కృష్ణరాజసాగర్‌ను చాలా బ్యూటిఫై చేసి టూరిస్టులను విశేషంగా ఎట్రాక్టు చేస్తున్నారు, మూడువందలు, నాలుగువందల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టును కడుతున్నారు యాభైలక్షలు ఖర్చు పెట్టి అక్కడ బ్యూటిఫై చేస్తే, టూరిస్టులు ఎట్రాక్టు అవుతారు, దానివలన అనేక లక్షలు ఆదాయం వచ్చే అవకాశం వుంది. ఆ డామ్‌సెట్స్‌ను బ్యూటిఫై చేయవలసినదిగా కోరుతూ, నాకీ అవకాశము ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. దాస్ :—అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ పద్దుపై 27 నుంది గౌరవ సభ్యులు మాట్లాడారు. అందరూ కూడా మైనర్ ఇరిగేషన్ యొక్క ప్రాముఖ్యాన్ని గురించి చాలా మంచి సలహాలు ఇస్తూ, దీనికి కేటాయించిన పద్దు చాలా తక్కువ అని చెపుతూ, అదే సమయంలో ఆయా ప్రాంతాలలో వారికి సంబంధించి తీసుకోవలసిన స్కీమ్స్ను గురించి కూడా తెలియజేశారు. అదేగాకుండా, ఈమధ్యలో ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్య-తెలంగాణా ఏరియాలో వంద ఎకరాల పైబడి ఇరిగేషన్ శాఖ క్రింద వున్నది. ఆంధ్ర ఏరియాలో 200 ఎకరాల పైబడి ఇరిగేషన్ శాఖ క్రింద వుండడం—ఆంధ్రప్రాంతానికి సంబంధించిన సభ్యులు అందరూ కూడా అక్కడ వంద ఎకరాలకు పరిమితం చేయాలని, తెలంగాణా ఏరియాలో 200 ఎకరాలు చేయడం అన్యాయమని చాలా మంది సభ్యులు మాట్లాడటం జరిగింది. 12వ తేదీన నేను ఆ విషయంపై ఒక ప్రశ్నకు జవాబు చెబుతున్నప్పుడు చాలా మంది గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తపరచడం, ఇటు ఆంధ్రా ప్రాంతంలోను, అటు తెలంగాణా ప్రాంతంలోను అందరూ ఆందోళన వెలిబుచ్చడంతో, మధ్యలో ఆర్థిక మంత్రిగారు జోక్యం చేసుకుని, వారి ఆందోళనను గుర్తించి, యీ విషయం పునరాలోచన చేస్తామని చెప్పడం జరిగింది. దీనిమీదట నేను వారికి హామీ ఇవ్వడమేమిటంటే—మేము, పంచాయతీరాజ్ మినిస్టర్, దానికి సంబంధించిన కార్యకర్తలు, ఆర్థిక శాఖా మంత్రిగారు కలిసి ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, తరువాత యీ విషయంపై తప్పక ఆలోచన చేస్తామని నేను కూడా వారికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఆంధ్రా రాష్ట్రంలో మొత్తం 2.20 మిలియన్ హెక్టార్లకు అవకాశం వుంటే సేద్యానికి తీసుకురావడానికి అవకాశం వుంటే, ఇప్పటివరకు నీటి సౌకర్యం కల్పించి, వ్యవసాయ యోగ్యం చేసి .176 మిలియన్ హెక్టార్లను మనం ఆయకట్టులోకి తీసుకొచ్చాము. ఇంకా సేద్యానికి నీటివసతి కల్పించవలసినది 4.4 మిలియన్ హెక్టర్లు వుంది. మనకు, మైనర్ ఇరిగేషన్ కింద కావలసిన నిధి—350 కోట్లు అవసరమున్నది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము మనకు కేటాయించిన నిధుల ప్రకారంగా అయితే, ఈ మాదిరిగా మనం ఈ 44 లక్షల ఎకరాలకు, మొత్తం సేద్యానికి నీళ్ళు ఇవ్వాలంటే సుమారు 20.25 యేళ్ళ కాలం పట్టవచ్చునని మనవిచేస్తున్నాను. నిధులనుబట్టి, అవసరాలనుబట్టి దానిని చేబడతామని నేను మనవిచేస్తున్నాను. 79–80 సంవత్సరానికి, ప్లాన్ ప్రకారం, కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చిన మొత్తం 682.62 లక్షలు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 818 లక్షలు, పంచాయతీ రాజ్ 18.62 లక్షలు, గ్రౌండ్‌వాటర్ 85 లక్షలు – యీవిధంగా 79–80 సంవత్సరానికి ఖర్చు పెట్టబోయేది 948 లక్షలు. 78–79 లో సిక్స్ పాయింట్ ఫార్ములాలో అదనంగా సెంట్రల్ అసిస్టెన్స్ 624.2 లక్షలు మనకు రావడం జరిగింది. డి.పి.ఎ.పి. ప్రోగ్రాం క్రింద 78–79లో 27ర.34 లక్షలు మనకు అదనంగా రావడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ రూరల్ ప్రోగ్రాం క్రింద 43.50 లక్షలు ఇది వరకు ఉన్నది. ఇప్పుడు సిక్స్‌పాయింట్ ఫార్ములా క్రింద మనకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. అయినప్పటికి, మన రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు, యీ సిక్స్‌పాయింట్ ఫార్ములాక్రింద గీనిని పొడిగించి, యీ సహాయం ఆపకుండా కొనసాగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి వ్రాశారు. దీని గురించి ఇంకా

7-40 p.m. ప్రెస్ చేస్తున్నారని మనవిచేస్తున్నాను. డి.పి.ఎ.పి ప్రోగ్రాం కంటిన్యూ అవుతుందని చెబుతున్నారుగాని, దానికింద ఎంత నిధి మనకు వస్తుందో యింకా తెలియలేదు. ఇది కంటిన్యూ అవుతుందని మాత్రం తెలుస్తున్నది. ఇంటిగ్రేటెడ్ రూరల్ ప్రోగ్రాం క్రింద మహబూబ్‌నగర్‌కు వుద్దేశించిన నాలుగు స్కీమ్సులో ఒకటి యిదివరకే తీసుకోవడం జరిగింది, పూర్తిచేయడం జరిగింది. ఈ మార్చిలోపల తక్కినవి పూర్తిచేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ ప్రోగ్రాం క్రింద యీ సంవత్సరం 10.29 లక్షలు కెటాయించడం జరిగింది. ఇదిగాక, మన రాష్ట్ర ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్‌కు నాన్ ప్లాన్ క్రింద 494 లక్షలు ఇరిగేషన్ డెవలప్‌మెంట్; పంచాయతీరాజ్, గ్రౌండ్‌వాటర్ అంతా చేరి 256 లక్షలు మెయిన్‌టెన్స్‌కు, ఎస్టాబ్లిష్‌మెంట్‌కు మొదలయిన వాటికి ఇంతఖర్చు అవుతుందని మనవిచేస్తున్నాను. ఖుక్కగారు మాట్లాడుతూ కాస్ట్ బెనిఫిట్ రేషియోను చూసి, స్కీమ్సు చేకప్ చేస్తున్నట్లుగా చెప్పారు. అదిసరికాదు. ఆ విధంగా ఏస్కీమును నిలుపుదలచేయలేదు, నిధులకొరతవలన నిలుపుదల చేశారేమోగాని, కాస్ట్-బెనిఫిట్ రేషియోను చూసి కాదని, ఆ విధంగా ఏ స్కీమునుకూడ నిలిపివేయడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను.

ఈ సంవత్సరం మనం సుమారు 18760 హెక్టార్లు సేద్యానికి తీసుకున్నాము. 4900 హెక్టార్లకు స్టాబిలైజ్ చేస్తాము. 1979-80వ సంవత్సరానికి 680.28 లక్షలు ఖర్చు చేసి 6850 హెక్టార్లకు నీటి వసతి చేసేట్లు పథకాన్ని తయారు చేసుకున్నాము. డి.పి.ఏ.పి. కి సంబంధించి ఇదివరకే చెప్పినట్లు, 278.84 లక్షలు ఖర్చు చేసి 1978-79 లో 16500 హెక్టార్లకు నీటి వసతి కల్పించినాము. ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ గురించి ఇదివరకే చెప్పాను. మహబూబు నగరం జిల్లాలో నాలుగు స్కీములు చేశాము. బి.టి.ఎల్.ఎన్. చౌదరి గారు పెర్కొలేషన్ టాంక్సు గురించి మాట్లాడారు. వాటిని ఎవో వేరు చెప్పారు. ఇవి చాలా అవసరం. దీనిని గాను 40 లక్షల చిల్లర కేటాయించడం జరిగింది. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క స్కీము ఎక్స్పెరిమెంటల్ గా తీసుకోడం జరుగుతోంది. ఇదివరకే మేము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ఆదేశాలు ఇవడం జరిగింది.వీటికి కొద్ది నియమాలున్నాయి. రెండు పర్సెంటేజ్ కు ఇవి ఉపయోగపడాలి—ఒకటి పట్టా భూములకు వీటివల్ల నీటి మునకడ, సబ్మర్షన్ ఉండకూడదు. ఊట కుంట క్రింద ఇరిగేషను భావులు ఎక్కువగా ఉండాలి. దగ్గరగా ఉన్న గ్రామం నీటి ఎద్దడి గ్రామమై ఉండాలి. ఇటువంటివి ఇంకా కొన్ని పెట్టారు. ఇటువంటి పరిదేశాలను సెలక్టుచేయడంలో కొంత ఆలస్యమైనది. 17 జిల్లాలనుంచి స్కీములు వచ్చాయి. పని ప్రారంభించడానికి ఆదేశాలు ఇవ్వడం జతిగింది. ఇవి కంప్లీటైన తరువాత వీటి పర్యవసానం చూసుకుని ఇతర పరిదేశాలలో ఈ కార్యక్రమము విపులీకృతం చేయాలనే అభిప్రాయంతోనే ఈ స్కీములు చేపట్టడము జరిగింది. ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం క్రింద మైనరు ఇరిగేషనుకు 20 వేల టన్నులు పరిశుత్వం ఇవ్వడం జరిగింది. మాకు 4400 టన్నులు గోధుమలు, బియ్యం రిలీజ్ చేశారు. 20 వేల టన్నుల విలువ 2.5 కోట్లు అవుతుంది. నిధుల కొరత తీర్చడానికి ఇది ఉపయోగపడుతుంది అనుకుంటున్నాము. నిధుల కొరత ఉండడం వల్ల ఫుడ్ ఫర్ వర్క్ తీసుకని కార్యక్రమాలు పూర్తి చేయాలని ఇంజనీర్లకు ఆదేశాలు ఇచ్చాము. సుమారు 60 లక్షల పని చేపట్టడం జరిగింది. మైనరు ఇరిగేషను పనులకుకాని రెస్టొరేషనుకు రిపేర్సుకు నిధుల కొరతను పూర్తి చేయడానికిగతసంవత్సరం ఏ విధంగా పనిచేపట్టామో ఆ విధంగా ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం ఈ సంవత్సరం సమానంగా చేయాలనే అభిప్రాయం మాకు ఉంది. గిరిజనులకు కూడా స్కీములు చేపట్టాము. గిరిజన ప్రాంతాలలో మైనరు ఇరిగేషను స్కీములు చేపట్టడం జరిగింది. 1978-79 లో రాష్ట్ర ప్రణాళిక క్రింద 68 లక్షలు, 6—సూత్రాల పథకం క్రింద 65.5 లక్షలు స్పెషల్ సెంట్రల్ ఎసిస్టెన్స్ క్రింద 40 లక్షలు, మొత్తం 168 5 లక్షలు ఖర్చు చేస్తాము. దీనిపై 28 స్కీములు తీసుకుని 1225 హెక్టార్ల సేద్యానికి గిరిజనప్రాంతాలలో సౌకర్యం కల్పించడం జరుగుతుంది. 109 స్కీములో ఇప్పుడు వర్క్ జరుగుతోంది. 1979 లో వీటికింద 11784 హెక్టార్లకు వ్యవసాయానికి సౌకర్యం కల్పించాలని మా అంచనా. 1978-80 లో రాష్ట్ర బడ్జెటు నుంచి 45 లక్షలు, స్పెషల్ సెంట్రల్ ఎసిస్టెన్సు నుంచి 74.88 లక్షలు మొత్తం 119.88 లక్షలుతో 60 స్కీములు చేపట్టడం జరుగుతుంది. దీనికింద ఆరు వేల ఎకరాలు గిరిజన

పాంతాలలో నీటి వసతి పొందుతాయని మేము ప్లాను వేసుకున్నాము. ఇదే కాకుండా గిరిజన పాంతాలకు ఒక మాస్టర్ ప్లాను అంచనా వేసి అందులో 868 స్కీములు చేర్చాము. దీనివల్ల 70 వేల హెక్టార్లకు నీటి వసతి కల్పించాలని ఉద్దేశం.నిధుల సౌకర్యం బట్టి ఆ పని కూడా మేము చేపట్టి వెనుకబడిన గిరిజనులకు సహాయం చేయాలని అనుకుంటున్నాము. ఇది సెంట్రల్ కార్యక్రమము కిందకు వస్తుంది. ఆ ప్రాంతాల వారికి మేలు చేయాలనే అభిపాయము పభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను.గౌండ్ వాటర్ గురించి చెప్పి తరువాత మెంబర్లు వ్యక్తిగతంగా చెప్పనవాటి గురించి మనవిచేస్తాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరు ఇన్ రైటింగ్ వారికి పంపించవచ్చు.

శ్రీ సి. చాసు:—1978-79 లో 60 లక్షలు గౌండు వాటరుకు సంబంధించి ఖర్చు చేసారు. 1979-80 లో 72 లక్షలు ఖర్చు చేస్తాము. మన రాష్ట్రంలో సుమారు 876 వేల ఇరిగేషను బావులున్నాయి. వాటి కింద 0.55 మిలియన్ల హెక్టార్లు వ్యవసాయం జరుగుతోంది. ఇరిగేషను బావులకు గౌండు వాటరు పొటెన్షియల్ ఎంత ఉందంటే 16 లక్షల 40 వేల బావులకు గౌండు వాటరు ఎవైలబిలిటీ ఉందని ఎక్స్‌పర్ట్స్ మనకు నివేదిక ఇచ్చారని మనవి చేస్తున్నాను. తద్వారా రెండు వేల మిలియన్ల హెక్టార్ల నీటి పారుదల ఇవ్వవచ్చును. టెయిల్ ఎండ్‌లో 87 బావులు త్రవ్వారు. వీటి మూలంగా 500 హెక్టార్లకు నీటి వసతి మనం కలిగిస్తున్నాం. చాలామంది గౌరవ సభ్యులు ఎన్నో విషయాలు చెప్పారు. వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ 6-సూత్రాల పథకం కింద వచ్చిన డబ్బులో కొంతే ఖర్చు చేశారు, మిగతాది ఖర్చు చేయలేదు. అన్నారు. ఒక్క పైసా కూడా మిగిలే వ్యవహారం లేదు. ప్లాను డబ్బు కాని 6-సూత్రాల పథకం కింద వచ్చిన డబ్బు కాని డిపిఎపి కింద వచ్చింది కాని ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ కింద వచ్చిందికాని పూర్తిగా మార్చిలోపల ఖర్చు అవుతుంది. ఇది చాలక అదనంగా రెండు కోట్లు కేంద్ర పభుత్వాన్ని అడిగితే వారు 150 లక్షలు ఇచ్చారు. అది కూడా మార్చి లోపల ఖర్చు చేయడానికి డిస్ట్రిబ్యూట్ చేసాము. వాసుదేవరావు గారు ఇంకా చాలా మంది బావులు చాలా పాడు పడ్డాయి. వాటిని పభుత్వం తీసుకుని రిపేరు చేయాలి అన్నారు. ఇరిగేషను బావులు ఇన్నీ పభుత్వ బావులు కావు, పవేటు బావులు వాటిని మేము తీసుకుని రిపేరు చేయాలంటే చాలా కష్టం. చాలా మంది చాలా విషయాలు చెప్పారు. వాటిని దృష్టిలో పెట్టుకొని నిధులు వచ్చినప్పుడు ఆయా ప్రాంతాలలో పనులు పూర్తి చేయడానికి పయత్నం చేస్తామని ఇప్పుడు ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమాలకు గౌరవ సభ్యులు పోత్సాహం ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

7.50 p.m. 79-80 లో పతి ఏరియాలోని స్కీములకు ఎస్టిమేటు తయారు చేసి పెట్టాము. ఆంధ్ర ఏరియాలో 58 స్కీములు, రాయలసీమలో 29 స్కీములు తెలంగాణాలో 118 స్కీములు మొత్తము 198 స్కీములు తయారుగా వున్నవి. వచ్చే సంవత్సరం తీసుకుని పారంభించాలని మా సంకల్పము. దీనికి 8088.6

లతులు అవుతుంది. దీనికింద 27,955 ఎకరాలు సాగుబడి అవుతుంది. 18,200 ఎకరాలకు సంబంధించిన చెరువులకు నీరు సక్రమముగా యిచ్చి దానికి సౌకర్యం కల్పించాలను కొంటున్నాము. మద్రాసులో ఒక పథకము వుంది. తమిళనాడు ప్రభుత్వం మోడరనైజేషన్ ఆఫ్ టాంక్స్ తయారుచేసి వరల్డ్ బ్యాంక్ నుంచి లోన్ తీసుకొంటున్నారు. మన ఇరిగేషన్ డిపార్టుమెంటు సెక్రటరీగారిని, చీఫ్ ఇంజనీరును తమిళనాడుకు పంపించి వారు ఆ స్కీమును ఎట్లా తయారు చేశారో, వరల్డ్ బ్యాంక్‌లోను ఏవిధంగా పుచ్చుకొంటున్నారో స్టడి చేయించిన తరువాత రెస్టొరేషన్ వర్క్ పూర్తి చేసి రైతులకు మేలు చేయాలనే అభిప్రాయంతో వున్నాం. ఈ పద్దుపైన 15 కట్ మోషన్స్ యిచ్చారు. వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ పద్దును ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతున్నాను.

(శ్రీ బి.టి.యల్.యన్. చౌదరి:—చెక్ డామ్స్ గురించి సమాధానం చెప్పలేదు. వెనుకబడిన ప్రాంతాలలో కొత్త పథకాలను తీసుకోవాలంటే డిపెండబిలిటీ ఆఫ్ పిరియాడికల్ రెయిన్ ఫాల్ అనేది వుంది. దానిలో వున్న నిబంధన 75 పెర్సంటు అనే దానిని 50 పెర్సంట్‌కి తగ్గించాలి. గత బడ్జెటు సమావేశములో చెప్పాను. దానిపైన వివరణ కావాలి.

(శ్రీ సి. దాస్:—రాయలసీమలో, తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో చెక్ డామ్స్ కావాల అవసరం, అక్కడక్కడ ఇపుడు వున్నవి. ఇంకా ఎక్కువ తీసుకోవాలంటే నిధులు అవసరం. నిధులు లభ్యమవడాన్ని బట్టి తీసుకొంటాము. రెయిన్ ఫాల్ గురించి చెప్పారు ఒక ప్రాజెక్టు కాని, చెరువుకాని, కుంట కాని కట్టినపుడు నీరులేకపోతే ప్రయోజనముండదు, వున్న చోట కట్టి వరి కల్పించాలి. కాని లేనిచోట కట్టడం నిష్ప్రయోజనము, నీటివసతినిబట్టి చేపట్టడానికి అవకాశం వుంటుంది.

(శ్రీ బి.టి.యల్.యన్. చౌదరి:—డిపెండబిలిటీ ఆఫ్ పిరియాడికల్ రెయిన్ ఫాల్ అనేది సాంకేతికపరమైనది. వర్షపాతానికి సంబంధం లేదు. మంత్రిగారు ఇక్కడ హామీ యిస్తే వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు సంతృప్తి అవుతుంది.

(శ్రీ సి. దాస్:—సాంకేతికమైన విషయం కనుక ఇంజనీర్లతో ఆలోచిస్తాము.

(శ్రీ బి. టి. యల్. యన్. చౌదరి:—రాయలసీమలోని అనంతపురం జిల్లాలో ఏదైనా కొత్త పథకము తీసుకోవాలంటే 6 పాయింటు ఫార్ములా క్రింద నిధులు కొనసాగితే ప్రస్తుతము వున్న నిబంధన ప్రకారం అయితే కష్టము అవుతుంది. కొన్ని యిరిగేషను స్కీములను తీసుకొనడానికి అవకాశం వుండదు. సంతృప్తికరమైన హామి కావాలి. మంత్రిగారు రాయలసీమ వారు. చిత్తూరుజిల్లా బాగా వుందేమో కాని మా జిల్లాలో అధ్వాన్న పరిస్థితి వుంది.

(శ్రీ సి. దాస్:—దీని విషయం నాకు తెలియదు. ఇంజనీర్లతో ఆలోచించి చేస్తాము. నేను రాయలసీమ వాడినా కాదా అనేది కాదు.

శ్రీ పి. సుబ్బయ్య :—డి.పి.ఎ పి. స్కీము కింద కేంద్రం డబ్బు అలాట్ చేయలేదన్నారు. నూటికి నూరు వంతులు కేంద్రము సహాయం చేసేది కాదు. 50 వంతులు రాష్ట్రము కేటాయించుకోవాలి. అక్కడ నుంచి డబ్బు రాలేదు కాబట్టి మేము చేయలేదు అన్నారు. మన 50 వంతులు మనము డబ్బు కేటాయించుకొని ఆ తరువాత ఆ డబ్బు తీసుకొనడానికి కృషి చేయాలి. కాస్ట్ బెనిఫిట్ రేషియో అనేది కరువు ప్రాంతాలలో తీసివేసి రిటరన్‌తో నిమిత్తము లేకుండా ప్రాజక్టులను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎన్. భుక్త :—కాస్ట్ బెనిఫిట్ రేషియో లేదని చెబుతున్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు రు. 1000 లు దాటిన ఆ ఎస్టిమేట్ చెక్ అప్ చేయము అని చెబుతున్నారు. ఆ విషయంలో ఆర్డర్సు పంపిస్తే మంచిది.

శ్రీ సి. దాస్ :— క్యాన్ తీసివేశారు. కేంద్రప్రభుత్వం డి.పి.ఎ.పి. ప్రోగ్రామ్స్‌కి ఎంత యిస్తుందో దానినిబట్టి రాష్ట్ర ప్రభుత్వం యిస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—కోటా వుంటే రు.50 లక్షలు మనము కేటాయించుకుని 50 లక్షలు కేంద్రాన్ని అడగాలి. కేంద్రము యివ్వకపోతే డి.పి.ఎ.పి. స్కీములు ఆమలు జరపకుండా కరువు ప్రాంతాలను అట్లాగే వుంచుతారా?

శ్రీ సి. దాస్:— ఇది సెంట్రల్ అసిస్టెన్స్‌తో జరిగే ప్రోగ్రామ్. వారు ముందుకు రాకుండా మనమేమీ చేయలేము. వారు యిచ్చే దాన్ని ఆధారం చేసుకుని మనము తరువాత అలాట్ చేసుకుంటాము. దానికి సంబంధించిన మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు.

8.00 p.m.

శ్రీ జి. వి. సుధాకరరావు :—అధ్యక్షా, చర్చలలో పాల్గొన్న గౌరవ సభ్యులందరకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వారంతా అనేక అమూల్య మైన సలహాలను యిచ్చారు. వారి వారి ప్రాంతాల అవసరాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. అప్పుడప్పుడు విమర్శకూడ చేశారు. కాని ఏ కారణమువల్లనో 1,2 అపోహలు, అపార్థాలు కూడ కల్గినవి. వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ పోచంపాడు ప్రాజక్టు ఖర్చు రు. 810 కోట్లు. 2 లక్షల 14 వేల హెక్టార్సు సాగు అవుతుందని చెప్పారు అది పొరపాటు. మొత్తము అయ్యే ఖర్చు 810 కోట్లు. ఇప్పుడు 2 లక్షల హెక్టేర్స్ సాగుతోకి వచ్చింది అని మనవిచేస్తున్నాను. పోచంపాడు ప్రాజెక్టు మొత్తం పూర్తి అయినప్పుడు రు 810కోట్లు అయితే దాని క్రింద 15 లక్షల ఎకరాలు వస్తుంది. ఎకరానికి దాదాపు 2 వేలు ఖర్చు అవుతుంది. మల్లి భార్గవరావు గారు వరల్డ్ బ్యాంకు వారు 72 వ మైలు తరువాత నీరు రాదని చెప్పారు కదా అన్నారు. అది నిరాధారమైన విషయం. వరల్డ్ బ్యాంకు వారు అలా చెప్పలేదు. వెంకయ్యనాయుడు గారు మాట్లాడుతూ భోసా కమిటివారు ఉదయగిరి తాలూకాకు నీరు ఇవ్వవద్దని సిఫారసు చేశారని చెప్పారు. అదికూడా పొరపాటని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుకు నిధులు తక్కువ అయ్యాయని గౌరవసభ్యులు చెప్పింది వాస్తవమే. మేము మొదట

ప్లానింగ్ కమీషన్‌కు పంపిన దానికి కావలసినది 166 కోట్ల రూపాయలు. ఈ సంవత్సరం 133 కోట్లు ఖర్చుపెట్టాము, నాకు 166 కోట్లు కావాలి అని చెబుతున్నాము అలా చెప్పటానికి కారణం సంవత్సరం వత్సరానికి పది పర్శంటు ఎక్స్‌పేషన్ ధరలు పెరగడం, పది పర్శంటు డెవలప్‌మెంటల్ యాక్టివిటి పెరగడం. అందుగల్ల 166 కోట్లు కావాలని చెప్పాము. కేంద్ర ప్రభుత్వం వారు, ముఖ్యంగా ఫైనాన్స్ కమీషన్ ఈ సంవత్సరం పెట్టినదాని కంటే తక్కువ ఖర్చు పెట్టాలని వాదించారు. వారి అనుగ్రహం వలన, మా కృషివలన ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టాలో అంతా ఖర్చు పెట్టటానికి నిర్ణయం అయినది. అంతమాత్రాన నేను కాని, మా ప్రభుత్వం కాని తృప్తిగా లేము కనీసం ఈ సంవత్సరం పెట్టినంత ఖర్చు వచ్చే సంవత్సరం పెట్టగలము అనే ఈ వుంది గౌరవ సభ్యులు ప్రెయారిటి గురించి చెప్పారు. ప్రెయారిటి అనేపదం అత్యుత్తమ కరమైన పదమని మనవిచేస్తున్నాను. పెద్దలు సుందరయ్యగారు ప్రెయారిటి గురించి వివరంగా చెప్పారు. ప్రెయారిటీస్ రెండు రకాలు. Priority lists on projects and priority between the projects and intensity దాని గురించి చెబుతాను. నేను కాని, ఈ రోజు వున్న ప్రభుత్వం కాని ప్రారంభించిన ప్రాజెక్టులు కావు ఇవి. గత 25 సంవత్సరాల నుండి వస్తున్న ప్రాజెక్టులు. ఈ ప్రాజెక్టులలో ప్రెయారిటి అంటే ఎట్లా సాధ్యమవుతుంది? గత సంవత్సరాలలో ప్రారంభించబడిన ప్రాజెక్టులనే మేము నడుపుతున్నాము. వేరే కొత్త ప్రాజెక్టులు ప్రారంభం చేస్తే వచ్చే ఆర్థిక, రాజకీయ పరిణామాలు ఎలా వుంటాయో వూహించండి. ఉదాహరణకు ఈరోజు నాగార్జునసాగర్ ప్రాజెక్టును పడిలిపెట్టి అక్కడ ఖర్చుపెట్టే 15 కోట్ల రూపాయలను ప్రెయారిటి వేర వేరే ప్రాజెక్టుమీద ఖర్చు పెడితే నాగార్జునసాగర్ ప్రాంత ప్రజలు సహించగలరా అని అడుగుతున్నాను. అది సాధ్యంకాదు ఒకసారి ఒక ప్రాజెక్టును ప్రారంభిస్తే దానిని పూర్తిచేసే వరకూ వెళ్ళవలసిందే. ప్రారంభించిన ప్రాజెక్టును ఏ ప్రభుత్వం కూడా మధ్యలో ఆపడం సాధ్యంకాదు ఎన్ని ప్రాజెక్టులు మేము చేపట్టటప్పటికి వున్నాయో వాటిని త్వరగా పూర్తిచేయవలసిన బాధ్యత మా మీద వుంది. వాటిని త్వరగా పూర్తి చేయాలంటే తగిన ఆర్థిక వనరులు కావాలి సుందరయ్య గారు డ్రౌట్ ప్రోన్ ఏరియాలలో ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. నేనూ ఇవ్వాలనే అనుకుంటున్నాను. నాగార్జునసాగర్ నుండి నీరు తీసుకువెళ్ళి పాకాల, దర్శి, కనిగిరి ప్రాంతాలకు ఇవ్వాలంటే నీటిని పైనుండి తీసుకువెళ్ళే అవకాశం లేదు కదా. ఆ ప్రాంతానికి కాలువ పోయినప్పుడే నీరు పోతుంది. కరువు ప్రాంతాలన్నీ ప్రాజెక్టుకు చివరి దశలో వున్నాయి. పోచంపాడు నుండి నల్గొండకు, సూర్యాపేటకు నీరు ఇవ్వాలంటే కాలువ త్రవ్వాలి. సుందరయ్య గారు వరంగల్లుకు నీరు ఇవ్వటానికి పోచంపాడు కుడికాలువ నుండి కడెం నీరు స్టెబిలైజ్ చేయడం సబబు అని చెప్పారు. ఒక చోట నీరులేక చచ్చే పరిస్థితిపై మరోచోట నీటితో మునిగిపోయి అవ్థపడే పరిస్థితి వుంది. పదిహేను సంవత్సరాల నుండి కడెం ప్రాజెక్టు క్రింద ప్రజలు చస్తామా బ్రతుకుతామా అనే స్థితిలో వుండి తరువాత అది ప్రారంభమైంది. కడెం ప్రాజెక్టు క్రింద 25 వేల ఎకరాలకు నీరు వస్తుంది. అది

నిజాం ప్రభుత్వంలో పోచంపాడులో అంతర్గతంగా ఒక రిజర్వాయరుగా చేపట్టిన ప్రాజెక్టు కాని చానలతట అది నీరు సప్లయి చేస్తున్నది కాదు. ఇది ఎప్పుడో మొదలు పెట్టవలసింది. ముందుగా తూము ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది. తూము పూర్తి అయినప్పుడు తూము నుండి నీరు తీసుకోటానికి అవకాశం ఏర్పడింది. అంతేకాకుండా ఉత్తర కాలువ కూడా ప్రారంభించడం జరిగింది. కడెం వరకూ కాకుండా చెన్నూరు ప్రాంతానికి తీసుకువెళ్ళాలనేది ఆలోచించవలసిన విషయం. బహుశా కడెం వరకు తాత్కాలికంగా ఆగవచ్చు. సుందరయ్యగారు మాట్లాడుతూ ఫలానా ఫలానా ప్రాజెక్టులకు కొన్ని కోట్లు ఇస్తే పూర్తి అవుతాయి కదా అని అంటున్నారు. నిజమే కాని ఇది ప్రజాస్వామ్యం. ప్రజలు కోర్కెలు పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది ఒక్కొక్క సారి కొన్నిటికి కఠినస్థానం చేయవలసివస్తుంది రాజకీయం వుండని సుందరయ్యగారు అన్నారు. వారికి రాజకీయాలలో చాలా అనుభవం వుంది, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో రాజకీయాలు వుండవని ఎవరూ

8.10 p. m. అనలేరు. నైజీ మీదరిజర్వాయరు కట్టారు యిరిగేషన్ పొటెన్షియల్ అంటువంటి పోపీస్ ఆంధ్ర ప్రదేశ్‌లో కావాలంటే తప్పకుండా వెంటనే అయినతలో పూర్తి చేసి పరిపంచములో వున్న పేపర్సుకు మ్యాగజైన్సుకు పంచి పెట్టి తృప్తిపరుచుదామంటే మనది పరిశాస్త్రమ్యం ఏదో ఒక ప్రాజక్టు కట్టి పోపీస్ అని చెప్పుకోలేము ఏ ప్రాజక్టులకు డబ్బు తగ్గించి ఏ ప్రాజక్టులకు ఎర్మాన చేయాలి? అన్ని ప్రాజక్టులు ఒకే విధ గా వున్నవి. ఒక ప్రాజక్టు మీద డబ్బు తగ్గించి యింకొక ప్రాజక్టు మీద పెట్టాలంటే గౌరవ సభ్యులు ఆక్షేపణ తెలుపుతారు. జీర్ణశక్తి కూడ ఆలోచించాలి. గోదావరి మీద రూ. 40 కోట్లు పెడితే ప్రాజక్టు అయిపోతుందని వున్న సిబ్బందిని, కూలీ ను పెడితే ఆ ప్రాజక్టు సంవత్సరములో 40 కోట్లు జీర్ణించుకొని సఫలీకృతం అవుతుందా? కాజాలదు. ఏ ప్రాజక్టు అయినా పూర్తిచేయడానికి కొంత సమయం పడుతుంది. సుందరయ్యగారు చెప్పినట్లు నాగార్జునసాగరు 25 సంవత్సరములనుండి జరుగుతున్నది. నాకు బాధ కలుగుతున్నది. కాని ఆర్థిక పరిస్థితి సరిగా లేనందు ల్ల కుంటుకుంటూ మెల్ల మెల్లగా ప్రాజక్టులు నడుస్తూ వుంటాయి. ఆదే సందర్భములో నాగార్జునసాగరు ప్రాజక్టు క్రింద వున్న యిబ్బందుల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ముఖ్యంగా కేలడ్ సమస్యలు వున్నవి. దానికి అనేక పథకాలు ఆలోచనలు వున్నవి Iam ready for the discussions the Hon'ble memhers withHe bas already written to me a letter for which I had replied long back and that letter might have prevented him and given scope for this kind of arguent. యివి అన్నీ వున్నవి. నాగార్జునసాగరు దీర్ఘకాలం పట్టింది కాబట్టి ఎట్లా ఓట్లా నీరు పీల్చే తేఅట్లా నీరు అడుగు మని గతములో పరిభత్వం చెప్పింది. ఆప్రకారం మాగాణి చేసుకుంటున్నారు. దానికి అలవాటు పడి మాగాణి నుండి ఐడి గా మారాలంటే కొంత బాధ కలుగుతుంది. 15వ క్లాకుగురించి వెంకటేశ్వరరావుగారు

చెప్పారు. వర్షకాలములో విరివిగా నీరు ఆరించింని, నీరు పార లేదని చెప్పారు అది యీ రోజు చెప్పి బడులు అయిదారు మాసాల క్రింద చెప్పి వుంటే నీరు పారే ఏర్పాటు చేసేదానికి వీలుండేదేమో. ఏ కారణం చేతనో కొంత సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకరాలేదు. అయినా వారు చెప్పారు, దాని గురించి ఆలోచన చేస్తాము. అదే మాదిరిగా కరువు ప్రాంతాలకు నీరు పోవడం లేదు. బడ్జెటు లేదు అన్నారు ఏ కాలవ ఎంత దూరం ఎన్ని మైళ్లు తవ్వబడుతుంది అనేది ప్రాజక్టు బడ్జెటు క్రింద పోతుంది. 47 కోట్లు నాగార్జునసాగరు మీద పెడుతాం అన్నాము అంటే ఈ కార్యక్రమాల క్రింద పెడుతున్నాం. తప్పనిసరిగా యిన్వెస్టిగేట్ చేయబడుతుంది. 126 మైలు తరువాత కాలవ తవ్వడానికి యిన్వెస్టిగేట్ చేయడానికి ఏర్పాట్లు జరిగినవి. యిన్వెస్టిగేషను జరుగుతుంది.

ఇక ఏలైనుమెంటు గురించి వాదన వచ్చింది 1, 2 3, గౌరవ సభ్యులు, ఆ ప్రాంతానికి చెందిన యిం నీర్లతో సంప్రదించి వారి యిష్టానుసారం ఏలైను మెంటు గురించి యిన్వెస్టిగేషనుకొరకు చెప్పడం జరిగింది. అది యిన్వెస్టిగేషను జరుగుతుంది. అందువల్ల నాగార్జునసాగరు రైటు కెనాలు ద్వారా తప్పకుండా నీరు కరువు ప్రాంతాలకు వెళ్లుతుందని మనవి చేస్తున్నాను. రాయలసీమ నీరు గురించి ప్రశ్న వచ్చింది ముఖ్యంగా పూల సుబ్బయ్యగారు కొంత ఆవేశముతో, ఉద్రేకంగా మాట్లాడారు. దానికి కారణం వారికి తెలుసు. నాకు తెలుసు. వారి పార్టీ కార్యదర్శి యీ సమస్య గురించి నాకు ఒక వుత్తరం వ్రాశారు నేను దానికి సమాధానం వ్రాశాను. బహుశ: ఆ సమాధానం కావచ్చు వారిని యింత పురికొల్పింది. అయినా యిది సమయం కాకపోవచ్చు. ఆ విషయం గురించి చర్చించడానికి నేను సదా సిద్ధముగా వున్నాను ముఖ్యంగా వున్న విషయం. ప్రభుత్వ దృక్పథం, ఏ ప్రాంతం అయినా ఏ జిల్లా అయినా కరువు ప్రాంతముగా వుంటే, నీరు యిచ్చే అవకాశం వుంటే యివ్వాలని. కేవలం రాయలసీమ అని కాదు. అన్ని ప్రాంతాలకు నీరు యివ్వాలనేది ప్రభుత్వ సంకల్పం. మహబూబ్‌నగర్, నల్లగొండ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు, వెస్ట్ గోదావరి, కృష్ణా ఆఫ్‌ల్యాండు ఏరియాస్. యివి అన్నీ కరువు ప్రాంతాలుగా వున్నవి. నీరు ఎక్కెట్ల వస్తే అట్లా యివ్వాలని ప్రభుత్వ సంకల్పం. కేవలం రాయలసీమ అంటే మాత్రం అంత పెద్ద ప్రయోజనం వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి సుబ్బయ్య :—అధ్యక్షా, మంత్రిగారికి ఆంధ్ర ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం కరువు ప్రాంతం అనే విచక్షణ తెలియడం లేదు. రాయలసీమ ఆంధ్ర ప్రాంతం. వర్షాధారం 20, 20 అంగుళాల లోపు వున్న ప్రాంతం. రాష్ట్రములో అంతకంటే తక్కువ వుండే ప్రాంతం ఎక్కడా లేదు. స్వాతంత్ర్యం వచ్చిన నుండి 17 సార్లు కరువు వచ్చిన ప్రాంతం. దానికి కృష్ణా గుంటూరు జిల్లాల లోని వెనుకబడిన ప్రాంతాలతో పోల్చడం. కరువు ప్రాంతాలను వెనుకబడిన ప్రాంతాలతో పోల్చడం సరికాదు. కరువు ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా

వెనుకబడిన ప్రాంతాలను వెనుకబడిన ప్రాంతాలుగా చూడాలి. అది ప్లానింగు కమీషను వుద్దేశము కూడ.

శ్రీ జి. వి. సుధాకరరావు :— అధ్యక్షా, పూల సుబ్బయ్య గారు రెండు చెప్పారు కాని డ్రాట్ ఏరియా డ్రాట్ ఎఫ్టెక్టెడ్ ఏరియా ఒకటి, డ్రాట్ ప్రాన్ ఏరియా రెండు, బేక్‌వర్డు ఏరియా అని ఎనిమిది వున్నవి. ఈ విచక్షణ నాకు కొంత తెలుసునని అనుకుంటాను. కరువు ప్రాంతం డ్రాట్ ఏరియా, బేక్‌వర్డు ఏరియా అంటే ఏమిటో కొంత తెలుసును. వారు శ్రీబాగ్ పాక్టు గురించి చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు గురించే గాని దాని అనుకూలంగా జరిగిన ఒప్పందంగురించి గాని దాని పరిస్థితుల గురించి గాని విమర్శించడం లేదు. శ్రీబాగ్ పాక్టు వుంది అదే మాదిరి జాయింటు రిపోర్టు నంచికొండ ప్రాజక్టు గురించి చెబుతాను. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కర్నాటక ప్రభుత్వము ఆంధ్ర ప్రభుత్వము మధ్యన జరిగిన ఒప్పందము విషయం చెబుతాను. అదే మాదిరి కేంద్ర ప్రభుత్వము యిచ్చిన ఆశ్వాసం విషయం చెబుతాను. ఇవి అన్నిటి గురించి చెబుతాను. ఒకదానికి ప్రాముఖ్యం వుందని ఒకదానికి లేదని చెప్పను. అవి అన్ని ప్రభుత్వము దృష్టిలో పెట్టుకోవలసి వస్తుంది. దేనికి తగిన ప్రాముఖ్యం, దేనికి ఏ పరిస్థితులలో ఏ ఒప్పందం జరిగింది దాని ఎంతవరకు అమలు చేయగలం, అమలు చేయకపోతే ఎవరిని ఒప్పించుకోవాలి అవి అన్నీ సమగ్రంగా ఆలోచించుకోవలసి వస్తుంది

శ్రీ ఆర్. ఎం. మనోహర్ (అచ్చంపేట) :— అధ్యక్షా, పూజ్యులు మాత్రి వర్యులు అచ్చంపేట బహిరంగ సభలో సర్పంచులు మీటింగులో మాట్లాడుతూ శ్రీశైలం నీరు మహబూబ్‌నగరకు హైదరాబాదుకు వస్తుందని హామీ యిచ్చారు. దాని గురించి చెప్పాలి.

శ్రీ జి. వి. సుధాకరరావు :— కరువు ప్రాంతం అన్నప్పుడు సగర్వంగా చెప్పగలను రాయలసీమలో కరువు ప్రాంతము అని దేనికి అయినా చేయవలసి వుందంటే అది అనంతపురం అని నా భావన. అనంతపురము కొరకు యిప్పటికే పెన్నా రిజర్వాయరు ప్రారంభించాం, మెట్టుకొండ రిజర్వాయరు ప్రారంభించాం, సుబ్బరాయసాగరు పూర్తి చేశాము, కడప బైరవాని చేశాము. అంతకంటే తుంగభద్ర హైలెవెలు కెనాల్ ద్వారా వీలు అయితే పది టి. యం సి. వాటరు ఎక్కువ తీసుకొని అక్కడ ఇక్కడ బేలన్స్‌డ్ రిజర్వాయర్సుకట్టి అయిన తవరకు అనంతపురమునకు నీటి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అంతేగాకుండా గ్రౌండు వాటరు గురించి పరిశోధన జరుగుతున్నది. కరువు ప్రాంతం అయిన యీ అనంతపురముకు ఏమి చేసినా సరిపోదనే భావముతో అనంతపురము జిల్లాను చేపట్టి చేయాలనే వుద్దేశముతో ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను.

8-20 p. m. రాయలసీమ రైట్ కెనాల్ గురించి గౌరవ సభ్యులు శ్రీ సుందరయ్య గారు ఒక సూచన కూడా చేసారు. ఎంతవరకు అయితే మీరు ఈ రైట్ కెనాల్‌ను ఒప్పుకోరో అంతవరకు మద్రాసుకు నీటిని పోనివ్వమని గట్టిగా చెప్పాము. ఆ పరిస్థితి వస్తే చెప్పడమే కాకుండా చేసి చూపిస్తామని అన్నారు.

ఆ పరిస్థితి రాదని అనుకుంటాను తప్పకుండా రైట్ కెనాల్ శాంక్షను అవుతుంది దానిని గురించి మన పార్లమెంటు సభ్యులు కృషి చేస్తున్నారు. ఆ విషయం గురించి ఇన్ఫర్మేషను ఇమ్మని కేంద్ర ప్రభుత్వంనుంచి 2, 3 సార్లు మనకు వచ్చింది. మేము పంపించాము. అందుకే రైట్ కెనాల్ తప్పకుండా ప్రారంభం అవుతుంది దానిని గురించి ఏమీ సందేహం లేదు. శ్రీ సుబ్బయ్య గారు మాట్లాడుతూ 19 టి ఎమ్ సి లో ఏర్లైన్ హెడ్ పోయిందని అన్నారు. శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు చేటాయించిన వాటర్‌ను 50 సంవత్సరాలకు కూడా ఉపయోగించుకోలేని అన్నారు. నిజమే, వారు ఉపయోగించుకోరు. కాని మానవ స్వభావం మనకు బాగా తెలుసు. వారికి అవసరం లేకపోయినా వాళ్లు వాడుకునే ప్రయత్నం తప్పకుండా చేస్తారు. మనకు నీరు కావాలని మనం ఏ విధంగా ఆవేదన పడుతున్నామో ఆ విధంగానే వారు కూడా ఆవేదన పడతారు మనం ఏ పథకం ఆలోచించినా అది సెంట్రల్ వాటర్ కమీషను ముందుకు పోవాలి. వారు సరిగా ఆలోచించాలి. ఆ సమయంలో మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు దాని విషయంలో అభ్యంతరం తెలిపే వీలుంది. ఉదాహరణకు జూరాల ప్రాజెక్టు ఉంది. ఇది సింగూర్ ప్రాజక్టు కర్ణాటక ముఖ్యమంత్రిగారు వచ్చి ఇక్కడ సింగూరు ప్రాజక్టుకు పునాదిరాయి వేశారు. మన ముఖ్యమంత్రిగారు వెళ్లి కర్నాటకలో ఒక ప్రాజక్టుకు పునాదిరాయి వేసారు భాయి, భాయి అనుకున్నాగు. మేము సెంట్రల్ వాటర్ కమీషనుకు సింగూర్ ప్రాజక్టును గురించి పంపించినప్పుడు కర్నాటక వారు అభ్యంతరం చెప్పారు, మా ప్రాంతంలో భూమి ముంపుకు గురుతుంది. మా అనుమతి లేనిదే ఇంకొకటి కట్టుకోవడానికి వీలు లేదని అన్నారు. ఇంత ప్రేమతో పునాదిరాయి వేసుకున్నప్పుడు-మన ప్రాజక్టు గురించి పోతే అనుమతి ఎవ్వడని అన్నారు. ఈ పరిస్థితి ఇలాగుంటే పెద్ద ప్రాజక్టులకు మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు అంత సులభంగా ఒప్పుకుంటారా? యనడంలో సందేహ పడవలసి వస్తుంది. వారు 50 సంవత్సరాల వరకు నీరు వాడుకోలేరు. అంతవరకు మేము వాడుకుంటాము అంటే వారు ఒప్పుకుంటారా మనం కూడా 15, 20 సంవత్సరాలవరకు వాడుకోలేము కదా. ఏ ప్రాజక్టు కట్టాలన్నా 10, 15 సంవత్సరాలు అవుతుంది. ఆ ఇబ్బంది మనకు కూడా ఉంది. తరువాత జూరాల ప్రాజక్టు గురించి చెప్పారు. దీనిని నిర్లక్ష్యం చేయాలని ప్రభుత్వం దృష్టిలో ఎప్పుడూ లేదు. అది మహబూబ్ నగర్ జిల్లాకు చాలా అవసరమైన ప్రోజక్టు. అక్కడి అవసరాలు గుర్తించి కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ఎవార్డులో 17.5 టి ఎమ్. సి. ఇచ్చారు. అయితే అక్కడ ఫౌండేషను సమస్య వచ్చింది. ఫౌండేషను సరిపడలేదు. తొందరపాటున పునాదిరాయి వేస్తే పెద్ద ప్రమాదం. ఇన్వెస్టిగేషను జరుగుతున్నది. దానిని గురించి జియోజికల్ సర్వే వారితో సంప్రదింపులు జరుగుతున్నాయి. ఆ ప్రోజక్టు ఇన్వెస్టిగేషను స్టేజిలో ఉంది. ఇంకొక సమస్య కూడా ఉంది. జూరాల ప్రోజక్టు వల్ల కర్నాటక ప్రాంత భూమి కూడా ముంపుగుతుంది. దానికి కర్నాటక ప్రభుత్వం అభ్యంతరం చెప్పింది. ఒకవేళ ఆ జూరాల ప్రోజక్టుకు ఫౌండేషను వేసినా సింగూర్ ప్రోజక్టు మాదిరిగా అభ్యంతరం చెబుతారు. డిశంబరులో

జూరాల ప్రాజక్టు సమస్య కూడా అంతర్ రాష్ట్ర సమస్యగా పరిష్కారం అయింది. కర్నాటక ప్రాంతంలో మునిగిపోయే భూముల గురించి ఒప్పందం అయింది. వారు ఒప్పుకున్నారు. ఇక్కడ భూమిడేపను కూడా క్రింద దొరుకుతున్నది సెప్టెంబరు 1979 నాటికి ప్రాజక్టు రిపోర్టు తయారు అవుతుంది. అది వెంటనే కేంద్రానికి పంపించబడుతుంది. కేంద్రంనుంచి అంగీకారం తెచ్చుకునే ప్రయత్నం జరుగుతుంది. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ గురించి చెప్పారు. మేము 166 కోట్లతో రైట్ కెనాల్ ఈ రోజు ప్రారంభిస్తే ఇప్పుడున్నటువంటి ఆర్థిక పరిస్థితినిబట్టి వీన్ని సంవత్సరాలలో అవుతుంది అని అనుకున్నప్పుడు లెఫ్టు కెనాల్ ఎలాగ ప్రారంభిస్తాము? లెఫ్టు కెనాల్ ఇన్వెస్టిగేషను కూడా జరుగుతుంది. తమిళనాడు ప్రభుత్వం చేస్తుంది. వారి ఖర్చుతో మన ఇంజనీర్సు ఇన్వెస్టిగేషను చేస్తున్నారు అది పూర్తి అయినతరువాత అంతర్ రాష్ట్ర ఒప్పందాలకు అడ్డం రాకుండా ప్రయత్నం చేసి మన ఆర్థిక పరిస్థితి అప్పటికి మెరుగుపడితే లెఫ్టు కెనాల్ ప్రారంభం చడానికి నాకు మాత్రం అభ్యంతరం ఉంటే తమిళనాడు ప్రభుత్వానికి ఉండాలి, కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలి ఈ పరిస్థితుల్ని మనం నిరాకరించే వీలులేదు. మనం ఎంత బాధ పడినా, ఎంత అవసరం అనుకున్నా మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలను ఒప్పించుకోవలసిన బాధ్యత ఉంటుంది. ఒప్పించనిదే మనం చేయడానికి వీలులేదు లెఫ్టు కెనాల్‌ను మేము పోనివ్వమని చెప్పవచ్చు కాని ఏమి జెరిగించినా వారిని ఒప్పించుకోవలసిన అవసరం ఉంది. వారిని కాదని మనం ఈ పని ప్రారంభించజాలం శ్రీ సుబ్బయ్యగారికి నేను లంగరులో వ్రాసాను. ఈ రైట్ కెనాల్ ఇప్పుడు పడ్డై తే నేబట్టామో అది సాధ్యమైనంత త్వరలో పూర్తిచే స్తే కరువు ప్రాంతమైన రాయలసీమకు మా ప్రభుత్వం విద్యుత్ ధర్మాన్ని నెరవేర్చినది అవుతుందని, సంతృప్తిపడే అవకాశం ఉంటుందని చెప్పాను, దానిలో లెఫ్టుకెనాల్ లేదని కాదు. చేయమని కాదు లెఫ్టు కెనాల్‌కు కొన్ని సమస్యలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం పోతే వచ్చే ప్రభుత్వం చేస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య:— గత అసెంబ్లీలో చెబుతూ రైట్ కెనాల్‌కు, లెఫ్టు కెనాల్‌కు మేము రిపోర్టు కేంద్రానికి పంపిస్తున్నాము, అగస్టులో పంపుతాము అని చెప్పారు. పంపించలేదు. తరువాత నవంబరుకు తప్పకుండా పంపిస్తాము అని మాకు హామీ ఇచ్చారు. ఇప్పటికి రైట్ కెనాల్‌కే పంపి లెఫ్టు కెనాల్‌కు పంపించకపోవడంవల్ల మీ దురుద్దేశం బయట పడిందికదా. లెఫ్టు కెనాల్‌కు కూడా మీరు త్వరగా ఎందుకు పంపరు?

శ్రీ జి. వి. సుధాకరరావు:—అధ్యక్షా, నా దురుద్దేశమో లేకపోతే పూల సుబ్బయ్యగారి పక్షపాతమో నాకు తెలియదు. మరి నా దురుద్దేశము అయినట్లయితే, మీరు ఎం.ఎల్.ఏ. రికార్డును చూసినట్లనయితే, రైటు కెనాలు, లెఫ్టు కెనాలు, రెండూ అని నేను చెప్పలేదు. సుందరయ్యగారికి జ్ఞాపకం ఉండవచ్చును. నేను రైటు కెనాలు గురించి చెప్పాను. లెఫ్టు కెనాల్ గురించి చెప్పలేదు. రికార్డును చూస్తే మీకు తెలుస్తుంది.

8-30 p.m.

(శ్రీ పి. సుందరయ్య :—చెప్పినది చేస్తే చాలు. చెప్పినది చేయకపోతే పరవాలేదు. ఇంజనీర్లతో కూర్చున్నప్పుడు ఇంజనీర్లు స్పష్టంగా చెప్పింది ఏమిటంటే ఆగస్టు నెలలో రెండు ప్రాజెక్టులు పరిశీలించి పంపించడం అసంభవము అన్నారు. కొంతమంది అడిగారు, రెండింటినీ కూడా ఆగస్టులో పంపించాలి అని. ఈ రెండు ఒకటే పర్యాయము పంపించాలి అంటే 6 మాసాలు మాకు వ్యవధి ఇస్తేగాని చేయలేము అన్నారు. శాసనసభలో సెప్టెంబరులో పంపుతాము అన్నారు. సెప్టెంబరుకాదు నవంబరు అన్నారు ఇది కుడి కాలువకి సంబంధించినదే తప్ప ఎడమ కాలువకి సంబంధించింది ఏమీకాదు.

(శ్రీ జి.వి. సుధాకరరావు :—ధన్యవాదాలు సుందరయ్యగారు.

(శ్రీ పూల సుబ్బయ్య :—చీఫ్ ఇంజనీరుగారు చెప్పారు.

(శ్రీ ఆర్.ఎం. మనోహర్ :—మంత్రివర్యులు అచ్చంపేటలో బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీశైలము నీరు మాహబూబ్‌నగరు తరువాత హైదరాబాదుకి తెస్తామని హామీ ఇచ్చారు. మీకు తెలుసు. మహబూబ్‌నగరులో వేలాది ఎకరాలు సబ్ మెర్జి అయిపోయింది. అయోమయ పరిస్థితిలో హైబ్రిడ్ పథకం అచ్చంపేట ఉంది. మహబూబు నగరులో కూడా నీరులేదు. తెలంగాణా రీజియన్‌ని వారు స్పెషల్‌గా ఇగ్నోరు చేస్తున్నారని మనవి చేస్తున్నాను. If there are no fuuds with the Government of Andhra Pradesh I would appeal to them to bring funds from the world Bank. It is an immediate and urgent task. I appeal to the Minister to commit here and now.

(శ్రీ జి.వి. సుధాకరరావు :—అధ్యక్షా, బాధ్యతా రహితమైన వాగ్దానాలు చేసే స్వభావము నాకు లేదు. ముఖ్యంగా ఇంత పెద్ద ప్రాజెక్టును ఇంత జటిలమైన సమస్యలతో కూడుకున్న ప్రాజెక్టును గురించి ఇంత సులభంగా ఏ సభలో ఎక్కడైనా ఏ మంత్రి అయినా హామీలు ఇచ్చుట సబబుకాదు.

(శ్రీ బి.టి.ఎల్.ఎన్. చౌదరి :—మా రాయలసీమలోని శ్రీశైలం నుంచి మద్రాసు వరకు ఒక కాలువ ద్వారా మద్రాసు నగరానికి మంచినీటి కోరకు అని ఒక ఒప్పందం జరిగిందని విన్నాము. ఆ శ్రీశైలము దగ్గర 15 టి ఎం.సి. వాటరు ఇస్తారట ఆ ఒప్పందంమేరకు. మద్రాసు చేరేవరకు తైనుడు కెనాలులో తీసుకు పోతాము అంటున్నారు. మా రాయలసీమ కళ్ళముందు పోతూఉంటుంది కాలువ. తైనుడు కెనాలు అయితే స్వీవేజి బెనిఫిట్ కూడా ఉండదు. దానివల్లో నీళ్ళు కూడా వెరగవు ఆత్మహత్యకు మాత్రం పనికివస్తుంది. కాబట్టి అన్‌లైనడు కెనాలు ఎందుకు చేయరో వివరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ జి.వి. సుధాకరరావు :—మొదట మనోహరుగారు చెప్పిన విషయం చెబుతాను. లెఫ్ట్ కెనాల్ శ్రీశైలము మొదలు ఆలోచించినప్పుడు దానిని ఫ్లో ఇరిగేషను సాధ్యం కాదని, లిఫ్టు ఇరిగేషను చేయాలని అదికూడా 14 మైళ్ళు గుట్టలలోపల నుండి నీరు తేవలసివస్తుంది అది సాధ్యమైన స్కీమా అని

అనుమానం వచ్చింది. మళ్ళీ ఆలోచించి దానిని గురించి కొంత పరిశీలన చేసిన తరువాత ఈ కెనాలు రాయలసీమ తీసుకొని వెళ్ళేదానికి ఎంత ఖర్చు అవుతుందో అంటే 7.8 వేల రూపాయలు ఎకరానికి అవుతుందో అంటే 7,8 వేల రూపాయలు పెట్టినట్లయితే ఈ కాలువ అవుతుంది అని అనిపించింది. అది సాధ్యం అవుతుంది అని తెలియజేశారు. ఇందులో కేవలం ఇంజనీరింగు సమస్యేకాదు. మిగతా సమస్యకూడా ఉంది. నీరు సమస్య కూడా ఉంది. మరి నీరు ఎట్లా పోవాలి ఏమిటంగతి ఉంది పోయిన బడ్జెట్ సమావేశములోనే నేను చెప్పింది అన్ని పార్టీ ప్రతినిధులను, నాయకులను సమావేశపరచి మన దగ్గర నీరు ఏమిటి అవసరాలు ఏమిటి ఎట్లా పంపకం జరగాలి అన్న విషయం నేను చెప్పి ఉంటిని. ఈ మధ్యకాలంలో ఎక్కడెక్కడ నీరుపడే అవకాశాలు ఉన్నాయో, ఏమి స్కీమ్సు అని ఇవి అన్నికూడా పరిశోధన జరిగింది, బహుశా: ఏప్రిల్ లేకపోతే మేలో ఈ సమావేశం జరుగుతుంది. దీనిలో మన సర్ప్లస్ వాటరు ఎంతఉంది, అది ఏ ప్రాంతానికి ఏవిధంగా ఎట్లా మనం చేయగలుగుతాము అని గౌరవనీయ సభ్యులతో, ప్రతిపక్ష నాయకులతో మాట్లాడుతాను. వాగ్దానం కదివరకే ఉంది. అది పూర్తి చేస్తాను. ఈ మధ్యలో పథకాలు తయారు అవడం ఆలస్యం అయింది. కాని దాదాపు అన్ని స్కీమ్సు ప్రిలిమినరీ ఇన్ వెస్టిగేషన్ మాత్రం అయింది. ఏప్రిల్, మే లో ఈ విషయం గురించి తప్పకుండా చర్య జరుగుతుంది. ఇది రైటు కెనాల్ గురించి మంచిదే శ్రీశైలము నీరు ఉన్నట్లయితే అక్కడికి వెళ్ళే రైటు కెనాల్ ద్వారా తెలంగాణా ప్రాంతానికి ఇంకా ఎక్కువ లెఫ్టు కెనాల్ ద్వారా మన రాయలసీమకు తీసుకువెడితే అంతకంటే సౌభాగ్యం ఎవరికి ఉంటుంది. ఒకటి ఏమిటంటే సాధ్యం అవుతుందా? నీరు ఉందా? అన్న సమస్య. అది పరిశీలిస్తాము. ఆలోచిస్తాము.

పోలవరం గురించి చెప్పారు. పోలవరం రిపోర్టు పంపడం జరిగింది. ఇది ఎస్సెంబ్లీలో ఈ ప్రశ్న వేయబడింది పోలవరం రిపోర్టు పంపారా అని. ఇప్పుడు వెంకటేశ్వరరావు గారు అదే ప్రశ్న వేసారు. ఇప్పుడు పోచంపాడు మొదలు పెడుతున్నారు. సెకండు స్టేజి, మీరు పోలవరం ఏమి చేయడం లేదు మీరు అని. ఇదేమో శాంక్షన్ స్కీము. పోచంపాడు గాని, వరదారగాని, గంగావతిగాని ఇవి అన్ని శాంక్షన్ స్కీమ్సు. దానిలో ఆర్థిక పరిస్థితులను బట్టి స్టేజి బై స్టేజి ఉంది తప్ప అది నీళ్ళను గురించి గాని మరేవిధంగాను గాని వివాదాస్పదమైన సమస్య కాదు. అయితే పోలవరం అంతర్ రాష్ట్రీయ వివాదాస్పదముగా ఉండి ఒరిస్సా చాల పట్టుపట్టి 145 అడుగులు ఎత్తుకంటే మించి కట్టేదానికి వీలులేదు అన్నారు. కాని సంతోషమైన మాట ఏమిటంటే ఒరిస్సాతో కూడా మాకు ఒప్పందం అయింది. వారు 150 ఫీట్లు ఎత్తుకు ఒప్పుకున్నారు. దాని పైన ప్రోజెక్టు రిపోర్టు చేసి పంపడం అయింది. ప్రయారిటీస్ని దృష్టిలో పెట్టుకుంటే భాగుంటుంది లేకుంటే మరల లేపు అన్యాయం జరిగిపోతుంది. అందుకొరకు స్టీలు ప్లాంటుకి నీరు అవసరమే. దానిని గురించి రెండు మూడు స్టేజిలు ఉన్నాయి. కన్స్ట్రక్షన్ మొదటలో వాళ్ళకు, కన్స్ట్రక్షన్ పీరియడ్లో వారికి

నీరు ఇచ్చి, రాయవాడ, మనుగోడుగడ్డ రిజర్వాయరు నుంచి, ఆ నీటిని ఇచ్చే దానికి ఏర్పాటు జరుగుతుంది. ఎందుకంటే ఏలూరు ప్రాజెక్టు బాగా ఉంది. దాని ద్వారా కూడా నీరు సప్లయి చేయడం అవుతుంది. ఏ పరిస్థితిలో కూడా నీరు లేని కారణం వల్ల వైజాగు స్టీలు ప్లాంటు ఆగిపోయింది అని చెప్పే దానికి అవకాశం లేకుండా మా ఇరిగేషను డిపార్టుమెంటువారు ఆ ప్రాజెక్టుకి నీరు సప్లయి చేయడానికి సిద్ధముగా ఉన్నారని మనవి చేస్తున్నాను. కృష్ణాగా సుందరయ్యగారు చెప్పారు. ఇంతకుముందు వారు మాట్లాడేటప్పుడే ఉంటారు. ఇప్పుడు వారు చైర్మన్ ఆఫ్ ది వైజాగ్ బోర్డుగా అయ్యారు కూడా. అది జటిలమైన సమస్య. దానికి సరిపోలా న డబ్బు ఇవ్వలేకపోతున్నాము నిజమే నోటికి వచ్చేన ంట వరదం పాలు అయిపోతున్నది దానికోసము చేసిన వ్యయం జరుగుతుంది. సుందరయ్యగారు చాల విషయాలు గల వారు. వారు వదిలిపెట్టరు. ఎక్కడికెళ్లో అప్పో సప్పో బుణమో చేసి దానికి మాత్రం డబ్బు తెచ్చి ఇవ్వవలసి వస్తుందేమో అనుకుంటాను. నాగార్జున సాగరుకి కూడా మేము నేడు ఇప్పుడు వైజాగ్ గురించి 11 కోట్ల రూపాయలు ఇచ్చాలి అని నిర్ణయించుకున్నాము. ఎందుకంటే మొన్న కరప్టు బ్యాంకువారు వచ్చినప్పుడు కావ్యా కనిపించి కోంత అది కూడా చర్చకు వచ్చింది, నాగార్జున సాగర్ కి ది మిగులు పడే రూపాయలలో 48 కోట్లు రూపాయలు డ్రయినేజి మీద పెట్టేందుకు తరువాత వరల్డు బ్యాంకు వారు ఒప్పుకున్నట్లయితే ఇంకా కనీసం నాగార్జున సాగరుకి కేటాయించిన డ్రయినేజి నిలుపుదల, కృష్ణా డెల్టా డ్రయినేజికి సమస్య పెద్ద సమస్య డబ్బు సమస్య లేకుండా పోతుంది, పరోవిధ గా డబ్బు కేటాయించవలసి వస్తుంది అని ఆశిస్తున్నాను. అనేక విషయాలుచెప్పారు. గౌరవసభ్యులు చెప్పిన ఒక్కొక్క విషయానికి సమాధానం చెప్పాలంటే కాలం సరిపోదు, డిపార్టుమెంటులో కరప్షను గురించి చెప్పారు. మా ప్రభుత్వ హయాంలో మాత్రం డిపార్టుమెంటులో కరప్షను పెరిగిందని ఏ గౌరవసభ్యుడు కూడా ఆరోపించలేదు. కరప్షను ఉంది. లేదని నేను అనను కానీ పెరగలేదని మాత్రం చెప్పుతున్నాను.

Sri R. M. Manohar:—It is a serious matter. 8-40 a.m.

Sri G. V. Sudhakara Rao:—I can assure the Hon'ble Member that this is a matter which is taken more seriously. కంటాక్టర్సు సిస్టం మార్చాలి, రివైజుడు ఎస్టిమేటు సిస్టం మార్చాలని తీవ్రంగా ఆలోచిస్తున్నాము. బహుశా కొంత కాలంలో వీటిగురించి తగు నిర్ణయం తీసుకోబడుతుంది. కంటాక్టు సిస్టంలో లోపాలు ఉన్నాయని, ఆ లోపాలు సవరించాలని ఉంది. కేరళలో జరిగిన ఆలిండియా ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో కూడా ఈ విషయం వచ్చింది. ఈ విషయం వచ్చినప్పుడు వారు ఒక ఆదర్శమైన స్కీము పంపుతామన్నారు. అది కూడా వస్తుందని అనుకుంటున్నాను. ఈవిధంగా కరప్షనును చాలావరకు సరిదిద్దడం జరుగుతుంది. మిషినరీ

గురించి చెప్పారు. మెషినరీ వాడకం లిమిటెడ్ పిరియడ్‌కు ఉంటుంది. సంవత్సరం పొడవునా మెషీనరీ వాడే వీలుండదు. మూడు, నాలుగు యాసాలే వాడడం అవుతుంది కానీ పని ఉండి కూడా మెషినరీ వాడకుండా ఉండడం జరగడం లేదు. ఎక్కడ పని ఉంటే అక్కడికి మెషినరీ పంపడం జరగుతున్నది. కొన్ని కోట్ల వ్యయంతో కొన్న మెషినరీ. అందువల్ల తప్పకుండా దానిని సద్వినియోగం చెయ్యాలని ప్రయత్నం జరుగుతున్నది. అంతే కాదు చీఫ్ ఇంజనీరు, మెకానికల్‌కు సంపూర్ణమైన బాధ్యత వప్పగించాలని అలోచన కూడా ఉంది. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ గురించి చెప్పారు. ముఖ్యంగా దాని నష్టం గురించి, దానిలో పిస్ రేట్ వర్క్ ఇస్తున్నారని చెప్పారు. రిపోర్టుప్రకారం మొత్తం 6 కోట్లు నష్టం వచ్చింది. ఈ 6 కోట్లు ఎట్లా వచ్చింది. ఎందుకు వచ్చింది. అన్న అంశాలు ఉన్నాయి. వారి దగ్గర నుంచి కారణాలు తెలుసుకుంటున్నాము. పి. ఆర్, డబ్ల్యు. ఎస్. గురించి చెప్పారు. ఇక్కడ కోటీశ్వరులు అయిన కంట్రాక్టర్లకు పనులు ఇచ్చి ఇంకా కోటీశ్వరులను చేస్తున్నారు అన్న విషయం నాకు తెలియదు. కానీ పి. ఆర్. డబ్ల్యు. ఎస్. ప్రతి పెద్ద ఆర్గనైజేషన్‌లో కూడా ఉంటుంది. ప్రయివేటు ఆర్గనైజేషన్సులో కూడా ఉంటుంది. ఎందుకంటే ఏ సంస్థ అయినా మొత్తము పని వారే చేయలేరు. చేయాలంటే కొన్ని కోట్లు కావలసి వస్తుంది. అందువల్ల కొంత పి.ఆర్.డబ్ల్యు.ఎస్. ఉంది. దానిలో కూడా క్లాసు-ఎ కంట్రాక్టర్సుకు ఇవ్వడాన్ని, క్లాసు-సి కంట్రాక్టర్సుకు 50 వేల నుంచి లక్ష వరకు ఇవ్వాలని ఉంది. దాంట్లో కొంత అవకతవకలు జరిగుంటే జరగవచ్చు. నాగార్జున సాగర్ లిఫ్టు కెనాల్ గురించి వాసుదేవరావుగారు చెపుతూ లిఫ్టు ఇరిగేషన్ గురించి, నదికొండ ప్రాజెక్టు గురించి చెప్పారు. నాగార్జునసాగర్ క్రింద కోపరేటివ్ లిఫ్టు ఇరిగేషన్ అని చెప్పి 38 వేల ఎకరాలకు 27 సొసైటీలు ఉన్నాయి. ఆ సొసైటీస్ సరిగా పనిచేయలేదు. నష్టంలో జరిగాయి. నందికొండ రిపోర్టు ప్రకారము యీ ప్రభుత్వం నిర్ణయం కూడా ఏమంటే ఈ కోపరేటివ్ సొసైటీస్ నుంచి తీసుకొని వీలైతే ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ను ప్రాజక్టు ద్వారానే నడపాలని, ప్లో ఇరిగేషన్ క్రింద ఏ శిస్తు అయితే చెల్లిస్తున్నారో అదే శిస్తు లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కూడా తీసుకుంటే బాగుంటుందని. లేకపోతే పక్షపాతం చేసినట్లు అవుతుందని ఉంది. ఒకే ప్రాజెక్టుకు ప్లో ఇరిగేషన్‌కు 30 రూపాయలు అయితే లిఫ్ట్ ఇరిగేషన్‌కు 150, 200 రూపాయలు అయితే చాలా అన్యాయంగా ఉంటుంది. దాని గురించి కూడా ఆలోచన జరుగుతున్నది, నేను, మా ప్రభుత్వము, మా ఇంజనీర్లు అంతా కృషి చేస్తున్నాము. దేశాన్ని సశ్యశ్యామలం చేయాలనే ఉద్దేశం మాకు ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన చాలా సలహాలు లాభదాయకంగా ఉంటున్నాయని విశ్వసిస్తూ, ఇప్పుడు నేను గౌరవసభ్యులతో మనవిచేసేది ఏమంటే, కట్ మోషన్స్‌లో ఉన్న సమస్యల గురించి వివరంగా మాట్లాడాను కనుక కట్ మోషన్సు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఆదయ్య :— మంత్రిగారు మా విశాఖపట్టణం విషయము ఏమీ చెప్పలేదు. తాండవ ప్రాజక్టు విషయంలో క్రింద ఉన్న ఆయకట్టుదార్లు

సౌకర్యం కోసం ఒక కాల్వ ఏర్పాటు చేయాలని కోరాము. ఆ విషయం వారు ఏమీ ప్రస్తావించలేదు. ఒక కాల్వ ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేస్తారా?

(శ్రీ జి. వి. సుధాకరరావు :—వారి అవసరాలు ఏమేమి ఉన్నాయో గౌరవ సభ్యులు మాకు చెపుతూ ఉంటారు. నేను వారి అవసరాలు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తూనే ఉంటాను. ఈ తాండవ రిజర్వాయరు క్రింద ఉన్న ఆయకట్టుదార్లకు ఇబ్బంది ఉంటే తప్పకుండా మా ఇంజనీర్లు పరిశీలన చేస్తారు. అవసరమైన చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తాను.

(శ్రీ పూల సుబ్బయ్య :—అవుట్ గోయింగు ప్రాజక్టులకు డబ్బు ఖర్చు పెట్టాలని మంత్రి చెపుతున్నారు. కాని తుంగభద్ర రెండవ స్టేజి కూడా అవుట్ గోయింగు ప్రాజక్టే కదా. 1966 నుంచి ఇప్పటివరకు ఆ అవుటు గోయింగు ప్రాజక్టుకు డబ్బు ఎందుకు కేటాయించలేదు? నాగార్జునసాగర్ 1955 లో ప్రారంభమైతే ఈ తుంగభద్రా ప్రాజక్టు 1945 లో ప్రారంభం అయింది. కాబట్టి ఇది వివక్షత కదా?

(శ్రీ జి. వి. సుధాకరరావు :—వారు మంచి సమస్య చెప్పారు. 1966 నుంచి 1979 వరకు ఈ మాదిరి చరిత్ర ఎట్లాజరుగుతూ వచ్చిందో నాకుతెలియదు. కొన్ని సందర్భాలలో ఒక సమస్య పాతది అయినప్పుడు మరిచిపోయే అవకాశం ఉంది. కాని ఇప్పుడు వారు ఈ సమస్యను దృష్టికి తెచ్చారు కాబట్టి వారితో సంప్రదించి ఏమి చేయాలి ఆ కార్యక్రమం నిర్ణయిస్తాను.

(శ్రీ బి. రామారావు :—పోలంపల్లి ప్రాజక్టు గురించి మంత్రి దృష్టికి తీసుకువచ్చాను. సాగర్ నీరు పోలంపల్లి ప్రాజక్టులోకి తరలించే విషయం వారు చెప్పలేదు.

(శ్రీ జి. వి. సుధాకరరావు:—రామారావుగారికి తెలుసు. ఈ విషయంలో నేను వారి ఊరికి వెళ్లి చూశాను. ఇంజనీర్లకు చూపించాను. 29-38 కెనాల్ క్రింద నాగార్జునసాగర్ లెఫ్టు కెనాల్ క్రింద ఈ మున్నేరు ప్రాజక్టును చేర్చుకోమంటే ఇంజనీర్లు చెప్పింది ఏమంటే ఒకసారి కాల్వలో నీరు పరివహించడం ప్రారంభం అయినట్లయితే ఆ సీపేజి వాటర్, ఓవర్ ఫ్లో వాటర్ మున్నేరు చేరుకుంటాయి. ఇప్పుడు మున్నేరులో నీరుకు కొరత ఉండదు, ఒక రెండు సంవత్సరాలు పరిశీలించి చూద్దాము, అప్పటికి కూడా మున్నేరులో నీటికి ఇబ్బంది ఉన్నట్లయితే తప్పకుండా నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రింద కలుపుకుందాము అని చెప్పారు. ఆ సమాధానం వారికి చెప్పడం జరిగింది. అందువల్ల దానిగురించి సమస్య లేదు. సంతోషమైన విషయం, ఈ సంవత్సరం బ్రహ్మాండమైన పంటలు పండాయని రామారావుగారు చెప్పారు. 3-50 p. m.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :—(1) నాగార్జునసాగర్ కుడికాలువ నుంచి పర్తిపాడు కనిగిరి, కందుకూరు తాలూకాలకు నీరు ఇచ్చే విషయం గురించి దర్శిపుతోపాటు ఉదయగిరి తాలూకా కొనవరకు నీటిని తీసుకెళ్లి సోమశిలలో

కలిపే ప్రతిపాదన విషయములో దర్యాప్తు చేయిస్తారా ? (2) నెల్లూరు జిల్లా నుంచి మద్రాసుకు తీసుకు వెళ్ళే మంచి నీటి పథకముతోపాటు దక్షిణ తాలూకాలకు నీరు ఇచ్చే పథకాన్ని రెండింటిని జోడిస్తారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—నాగార్జున సాగర్ నీళ్లు మొదటిలో అనుకొన్న మేరకు తీసుకువెళ్లి సోమశిలలో కలపాలన్నది అసాధ్యమైన విషయము. ఎందుకంటే 126వ మైలు పరుచూరు తరువాత కాలువలో 15 0 క్యూసెక్కు మాత్రమే ఉండదు. అందుకొంకు 1500 క్యూసెక్కు నీటిని దర్శి, కనిగిరి, పొదిలి, కందుకూరు — వీలైన ప్రదేశాలకు నీరు పోతుంది. వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు ఉదయగిరి ప్రాంతానికి నీరు వెళ్లేది అసాధ్యమని ఇంజనీర్లు చెపుతున్నారు. ఎందుకంటే ఉదయగిరి పేరుకు తగ్గట్లుగా ఎత్తు ప్రదేశములో ఉంది. కాబట్టి అక్కడికి నీరు చేర్చలేమని చెపుతున్నారు.

శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిరి) :— ఇదివరకు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు మూసీకు నీరు హైదరాబాదుకు పామిరుపేట ద్వారా తీసుకువచ్చే కార్యక్రమం చేపడతామని అన్నారు. దానికి ఈ సంవత్సరం బడ్జెటు కేటాయింపులు ఏమయినా చేస్తున్నారా, ఈ సంవత్సరం ఆ పని మొదలు పెడతారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :— హైదరాబాదుకు నీరు తప్పనిసరి అవసరం తప్పక ఉంటుందని కనీసం 10 టి.యమ్.సి. నీరు అయినా సింగూరు ప్రాజెక్టు నీళ్లు పోగా కనీసం మేము 10 టి.యమ్.సి. అవసరం ఉంటుందని అయితే ఆ నీరు శ్రీశైలం నుంచి తీసుకురావలెనా లేక గోదావరి మానేరు డామ్ నుంచి తీసుకురావలెనా ఏది అందుబాటులో ఉంటుందని ఆలోచన ఇన్ వెస్టిగేషను జరుగుతుంది. ప్రిలిమినరీ ఇన్ వెస్టిగేషను జరుగుతుంది. దానితోపాటు నిర్ణయం తీసుకోవచ్చు.

Mr. Dy. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

వరదబాధ నుండి నివారణ నిమిత్తం ఉద్దేశించిన సానికాలువ పథకం వైజాగ్ డిస్ట్రిక్ట్ క్రిందటి ప్రభుత్వం ఆమోదించినప్పటికీ, ఏదోసాకుతో నేటివరకూ ఈ కార్యక్రమం అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

మెదకుజిల్లా నర్సాపూర్ సమితిలో బండపోతునక అమ్మాదునగరము, మూసాపేట, విల్లాపూరు గ్రామములలో మైనరు వాటర్ పథకములు మంజూరు చెయ్యనందుకు మరియు ఎలాంటి జాప్యము లేక పనులు ప్రారంభించనందుకుగాను నిరసనగా.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

రాష్ట్రంలో చిన్న నీటివనరుల నిర్మాణములకు సరిపోవు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 16,92,99,000/ for Minor Irrigation by Rs. 100/

మెదకుజిల్లా నర్సాపూర్ తాలూకాలో దుర్దృష్టవశాత్తున అసంపూర్ణాలన చెరువులకు గండ్లు పడినవి, వాటికి సరిపడు డబ్బులు కేటాయించకిందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

For the gross negligence towards the Minor Irrigation facilities and for completing the hundreds of schemes estimated.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

For not alloting sufficient amount to minor irrigation schemes in the state against the policy.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

శ్రీవారి సముద్రం, సింగపట్నం (కొల్లాపురం తాలుకా), ఫీడర్ ఛానల్, ఎస్టిమేట్సు, శాంక్షనుచేసి లే అవుట్ చేయకుండా కాలయాపన చేస్తునందుకు.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

పెద్దవాగు, యాపట్ల,కడ మధ్యతరహా రిజర్వాయర్ నిర్మాణమునకు డిపైల్డు సర్వేచేసి ఎస్టిమేట్సు సిద్ధం చేయకుండా అలసత్వం చేస్తునందుకు.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

చాకలిరేవుకత్వ, యాపట్ల మరమ్మత్తు గేజింగ్ చేసి కూడా డిపైల్డు సర్వే చేసి మరమత్తు చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

అనాదిగా గండ్లు పడియున్న పెద్ద చెరువు కామదేనువుపల్లి, కొల్లాపురం తాలూకా, నేటికి మరమ్మత్తుకు నోచుకోనందుకు.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by. Rs. 100/-

యాపట్లకడ (కొల్లాపురం తాలూకా) వాగుపై చాకలిరేవు కత్వ నేటికిని డిపైల్డు సర్వేచేసి కూడా మరమ్మత్తు చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irrigation by Rs. 100/-

శనిగరం ప్రాజెక్టులోకి లోయర్ మానేరు డామ్ నుండి లిప్టు యిరిగేషన్ స్టాక్ ప్రవేశ పెట్టనందుకు విమర్శనగా.

To reduce the allotment of Rs. 16,92,99,000l- for Minor Irr ga-tion by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గములో కల శింగరయ్య ప్రాజెక్టు పని చేపట్టనందుకు విమర్శగా.

To reduce the allotment of Rs. 16,92,99,000/. for Minor Irriga. tion by Rs. 100/-

Lack of activity on the proposed diversion scheme (under minor Irrigation) on vagus (continues flow of water) sevage water on the N.S.P. area of right canal, this resulted in great distress to the tail end small and marginal farmers.

To reduce the allotment of Rs. 16,92,99,000/- for Minor Irriga-tion by Rs. 100/-

విశాఖపట్నం జిల్లా, ఎలమంచలి తాలూకా లోని, ఉప్పరగెడ్డ మురుగు కాల్వ పథకము, సానికాల్వ పథకము, శేషంగడ్డ రిజర్వాయిరు పథకములను చేపట్టనందున.

To reduce the allotment of Rs. 82,20,40,000/- for Multi Purpose River Projects by Rs. 100/-

నిత్యము కరువు కాటకాలతో దర్భిక్షముతో కటకటలాడుతున్న విశాఖ జిల్లాకు గోదావరి నదీజలాలను తరలింపు చేసే పోలవరం ప్రాజెక్టుని సత్వరముగ నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 181,11,28,000/- for Irrigation by Rs. 100/-

Is it fact that many representations made by the farmers of Turkapalem, Gonepudi, Pedaturkapalem, Uppalapadu, Yellamanda (all are minorities - complete Muslims and Harijans) for a diversion scheme on Vogeru vagu, where lot of of water is going a waste and it is tail end when they did not use a drop of water till today though it was included in N.S.P. area. Every year C.A.D. people will tell that they will give water when this relocalisation problem will be solved in N.S.P. area by putting a ommittee. It is burning problem of tail end.

To reduce the allotment of Rs. 181,11,28,000/—for Irrigation by Rs. 100/—

విశాఖపట్నంజిల్లా, అనకాపల్లి తాలూకా, భట్లపూడి. శృంగవరపు కోట తాలూకా ధర్మవరంగ్రామాదులలో లిఫ్ట్ ఇరిగేషను స్కీము అమలు చేయనందున

To reduce the allotment of Rs. 181,11,28000/— for Irrigation by Rs. 100/—

మెదకు జిల్లాలో 'ఆల్ది' ప్రాజెక్టు ఇంకవరకూ చేపట్టనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 181,11,28,000/— for Irrigation by Rs. 100/—

మెదకు జిల్లాలో మేజరు ప్రాజెక్టు యింతవరకూ చేపట్టనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 181,11,28.000/— for Irrigation by Rs. 100/—

Since the Government have not taken steps expeditiously to divert Krishna river to Rayalaseema; to build high level canal at Nagarjuna Sagar left bank; and not completing Zoorala Project, and not diverting water to Hyderabad City either from Krishna or Godavari for drinking and far not ensuring the diversion of 2.60 TMS ft. water from Krishna as per Bachavath Committee decision.

To reduce the allotment of Rs. 181,11,28,000/— for Irrigation by Rs. 100/—

జూరాల ప్రాజెక్టు ఎస్టిమేట్సు నేటికి ప్లానింగ్ కమిషను అనుమతికై పంపకుండా జాప్యం చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 181,11,28,000/— for Irrigation by Rs. 100/—

శ్రీశైలం ప్రాజెక్టు జలాశయ నిర్మాణం పూర్తయినచో ఆ నీటిచేరువన యుండే కొల్లాపురం తాలూకా తీర ప్రాంతములో లిఫ్టు ఇరిగేషను స్కీములు సర్వే చేసి సిద్ధంగా యుంచకుండా జాప్యం చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 181.11.28,000/— for Irrigation by Rs. 100/—

లోయరు మానేరు డామ్‌లో మునిగే గ్రామాలలో కొలతల సందర్భంలో జరుగుతున్న అధికారుల అవివేతిని ఎరికట్టలేనందుకు నిరసనగా.

To reduce the allotmnet of Rs. 181,11,28,/000/— for Irrigation by Rs. 100/—

లోయరు మానేరు డామ్‌లోకి రాబడు పోచంపాడు కాల్వకు యెలగందుల మావి నుండి పారువెల్లకు అక్కడి నుండి ఖాసింపేట మాదాపురం బంగపెల్లి రేణుకుంట, కొత్తపెల్లి, ముల్లకూరు, చిగురుమామిడి, లొమ్మనపల్లి, మీదుగా, హుజూరాబాదు తాలూకాలో వరంగల్ కాల్వకు కల్పటానికి నీటి పారుదల కాల్వను 15 వేల ఎకరాల పారుకను చేర్చగలందులకు ప్రతిపాదనల్సు చేయనందుకు ఎమర్మనగా.

To reduce the allotment of Rs. 181,11,28,000/— for Irrigation by Rs. 100/—

సమగ్ర పోచంపాడు ప్రాజెక్టునిర్మాణానికి భంగం కల్గించినందుకు.

The cut motions were lost.

Mr. Deputy Speaker;—The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 16,92,99,000 under Demand No. XXXV— Minor Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs. 82,20,40,000 under Demand No. XLIV— Multipurpose River Projects".

"That the Government be granted a sum not exceeding Rs. 181,11,28,000 under Demand No XLV— Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs. 17,93,67,300 under Demand No. —Compensations and Assignments to local Bodies and Panchayat Institutions."

The Motions were adopted and the Demands passed.

9-00 p.m. Mr. Deputy Speaker —The House stands adjourned till 8.30 a.m. tomorrow.

(The House, then adjourned to meet again at 8.30 a.m. on Friday the 16th March, 1979.)